ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
శ్రీకాకుళం
: fb.com/vaartha Digital
Published from Srikakulam Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,
25-7-2025 శుక్రవారం సంపుటి: 31 సంచిక: 174 పేజీలు: 16 వెల: 6.50

ముంబయి పేలుళ్ల కేసుపై సుప్రీం స్టే

లోయలో పడిన బస్సు: ఏడుగురి మృతి

5లో

# రూ. 70 వేల కోట్ల పెట్టుబడులు

## ప్రాజెక్టులు ప్రారంభమైతే లక్ష ఉద్యోగాలు


- ఎలక్ట్రానిక్స్ తయారీ పాలసీకి కేబినెట్ ఆమోదం
- 4.45 ఎకరాల్లో పీనం పీపుల్ సంస్థ ఏర్పాటు
- విశాఖలో సిఫి భారీ డేటా సెంటర్
- పరదేశిపాలెంలో సిఫికి 50 ఎకరాలు కేటాయింపు
- సిఎం చంద్రబాబు అధ్యక్షతన కేబినెట్ సమావేశం



గురువారం సచివాలయంలో జరిగిన మంత్రి మండలి సమావేశంలో సిఎం చంద్రబాబు, మంత్రులు

**విజయవాడ,జూలై 24,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రాభివృద్దికి జగన్,వైఎస్సార్సీ నేతలు ఎన్ని అడ్డంకులు పెట్టినా పెట్టుబడులు రాకుండా అడ్డుకోలేక పోయారని సిఎం చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేసారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన గురువారం సచివాలయంలో కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై మంత్రులతో సిఎం చర్చించారు.వాటితో పాటు తన సింగపూర్ పర్యాటనంశాల గురించి మాట్లాడారు. మంత్రి మండలి భేటీలో దగ్గరదగ్గర 50 వరకు అజెండా అంశాలపై చర్చించారు. వెనుకబడిన ప్రాంతాల్లో ఎక్కువ పెట్టుబడులు వచ్చేలాచూడాలని సిఎం చంద్రబాబు సూచించారు. తిరుపతి తొక్కిసలాట ఘటనలో విశ్రాంత న్యాయ మూర్తి నివేదిక ప్రకారం బాధ్యులపై చర్యలు తీసుకుంటామన్నారు. నాలా ఫీజు అంశంపైనా చర్చించారు. రెవెన్యూతో పాటు పంచాయతీ శాఖ అంశాలు నాలాతో ముడిపడి ఉండటంతో వచ్చే కేబినెట్‌లో మరోసారి చర్చించాలని నిర్ణయించారు. ఏపిలో మొత్తం రూ.70 వేల కోట్లు పెట్టుబడులకు కేబినెట్ ఆమోదం తెలిపింది.
వీటన్నింటినీ గ్రౌండ్ చేయించిన పక్షంలో, లక్షమందికి ఉద్యోగాలు వస్తాయని సిఎం తెలిపారు. వీటిని మనం వెంటబడి గ్రౌండ్ చేయించాలని సూచించారు. ఐటి, రెన్యూవబుల్ ఎనర్జీ, ఎలక్ట్రానిక్, డ్రోన్, ఆటోమొబైల్స్ రంగాల్లో ఈ పరిశ్రమలు వస్తున్నాయని ముఖ్యమంత్రి వివరించారు. త్వరలో ఇల్లు లేని నిరుపేదలకు గ్రామాల్లో మూడు సెంట్లు, పట్టణాల్లో రెండు సెంట్లు ఇచ్చే కార్యక్రమం వెంటనే చేపట్టాలని.. ఈ విషయంపై అందరూ దృష్టి సారించాలని మంత్రులకు మార్గనిర్దేశం చేశారు సిఎం చంద్రబాబు. క్వాంటం వ్యాలీ మాదిరిగా మనం గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీలో కూడా అందరి కంటే ముందు ఉండాలని, దీనివల్ల మనకు ప్రయోజనం ఎక్కువగా ఉంటుందని చెప్పుకొచ్చారు. సింగపూర్‌తోసంబంధాలపై సిఎం

>>2



గురువారం లండన్‌లో బ్రిటన్ ప్రధాని కీర్‌స్టార్మర్‌తో భేటీ అయిన ప్రధాని మోడీ

# భారత్, బ్రిటన్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం

**ఉభయ దేశాల మధ్య ఐదేళ్లలో 120 బిలియన్ డాలర్ల వాణిజ్యం**

**సుంకాల తగ్గింపుతో చౌకగా వివిధ వస్తువులు**

**వస్త్రాలు, తోలు, రత్నాలు, ఆభరణాలు, ఇంజినీరింగ్ వస్తువుల ధరలు బాగా తగ్గే అవకాశం**

**లండన్,జూలై 24:** భారత్‌బ్రిటన్‌లమధ్య జరిగిన స్వేఛ్ఛా వాణిజ్య ఒప్పందం వల్ల ఇరుదేశాలకు పరస్పరం ప్రయోజనం చేకూరనుంది. ముఖ్యంగా ఇరుదేశాల ఎగుమతులు, దిగుమతులపై భారీగా విధిస్తున్న సుంకాలను తొలగించడం లేదా తగ్గించడమే లక్ష్యంగా ఈ ఒప్పందం జరిగింది. ఈ ఒప్పందంవల్ల యుకెలో భారతీయ ఉత్పత్తులు, భారత్‌లో యూకే ఉత్పత్తులు చౌక ధరకు లభించే అవకాశం ఏర్పడుతుంది. అందుకే 2030 నాటికి ఇరుదేశాలు తమ వాణిజ్యాన్ని 120 బిలియన్ యూఎస్ డాలర్లమేర పెంచుకోవాలని కోరుకుంటున్నాయి. ఈ డీల్ వల్ల భారత్ నుంచి యుకెకు జరిగే దాదాపు 99 శాతం ఎగుమతులపై సుంకాలను తొలగించడం లేదా తగ్గించడం జరుగుతుంది. దీని వల్ల భారత్‌కు ఎంతో ప్రయోజనం చేకూరనుంది. ముఖ్యగా వస్త్రాలు, తోలు, పాదరక్షలు, క్రీడా వస్తువులు, బొమ్మలు, సముద్ర ఉత్పత్తులు, రత్నాలు, ఆభరణాలు, ఇంజినీరింగ్ వస్తువులు, ఆటో విడిభాగాలు, ఇంజిన్లు, సేంద్రీయ రసాయ

>>2

# విశాఖ, విజయవాడ మెట్రో ప్రాజెక్టులకు నేడు టెండర్లు

## మొత్తం రూ. 21,616 కోట్ల వ్యయం, రెండు దశల్లో నిర్మాణం

**విజయవాడ,జూలై 24,ప్రభాతవార్తప్రతినిధి:** విశాఖపట్నం, విజయవాడ మెట్రో రైలు ప్రాజెక్టలకు శుక్రవారం టెండర్లు పిలవాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ప్రాజెక్టు వ్యయంలో 40 శాతం పనులకు తొలుత టెండర్లు పిలవనుంది. మొత్తం రూ.21,616కోట్లతో ఈ రెండు ప్రాజెక్టలకు టెండర్లు ఆహ్వానించనున్నారు.
విశాఖ మెట్రోరైలుకు రూ.11,498కోట్లతో, విజయవాడ మెట్రోకు రూ.10,118 కోట్లతో టెండర్లు పిలవనున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల 50:50 భాగస్వామ్యంతో ఈప్రాజెక్టుల నిర్మాణాలు జరగనున్నాయి. విశాఖ మెట్రోకు రాష్ట్ర ప్రభుత్వ వాటా కింద విఎంఆర్డీఎనుంచి రూ.4,101 కోట్లు ఇవ్వాలని నిర్ణయించారు. విజయవాడ మెట్రోకు సిఆర్డీఏ నుంచి రూ.3,497 కోట్లు కేటాయించనున్నారు. విశాఖ, విజయవాడ మెట్రోరైల్ ప్రాజెక్టుల తొలిదశ డిపిఆర్‌కు ఇప్పటికే ప్రభుత్వం ఆమోదం తెలిపింది. విశాఖ తొలిదశలో 46కిలోమీటర్ల మేర 3 కారిడార్లను నిర్మించనున్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ నుంచి కొమ్మాది వరకు 34 కిలోమీటర్లు ఒకటో కారిడార్, గురుద్వారనుంచి పాతపోస్టాఫీస్ వరకు 5 కిలోమీటర్లు 2వకారిడార్, తాడిచెట్లపాలెం నుంచి చిన వాల్తేర్‌వరకు 6 కిలోమీటర్లు 3వ కారిడార్ నిర్మించనున్నారు. రెండోదశలో కొమ్మాదినుంచి భోగాపురం వరకు 30 కి.మీ మరో కారిడార్ నిర్మించనున్నారు. విజయవాడ మెట్రో రైల్ రెండు దశలుగా చేపట్టాలని ప్రభుత్వం భావిస్తోంది. మొదటి దశలో రెండు కారిడార్‌లు, రెండో దశలో మరో కారిడార్ నిర్మాణం చేపట్టేలా ప్రణాళికలు రూపొందించారు. మొదటి దశలో కారిడార్ 1ఏగా గన్నవరం నుంచి పండిట్ నెహ్రూ బస్టాండ్ వరకూ, కారిడార్ 1 బిగా పండిట్ నెహ్రూ బస్టాండ్ నుంచి పెనమలూరు వరకూ మెట్రోరైల్ ప్రాజెక్టు చేపట్టనున్నారు. ఇక రెండో దశలో కారిడార్ 3గా పండిట్ నెహ్రూ బస్టాండ్ నుంచి అమరావతి వరకూ ప్రాజెక్టు నిర్మించాలని నిర్ణయించారు. మొదటి దశ కారిడార్ 1ఏ, 1బిలను 38.4 కిలోమీటర్ల మేర నిర్మించాలని డిపిఆర్‌లో ప్రతిపాదించారు.

# ఏవియేషన్ హబ్‌గా ఏపి

## రూ. 600 కోట్లు పెట్టుబడులకు 'స్కైబర్డ్' సుముఖత

## హెలీటాక్సీ సంస్థ నుంచి రూ. 210 కోట్ల పెట్టుబడులు: మంత్రి జనార్ధన్ రెడ్డి



**విజయవాడ,జూలై24,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపి రాబోయే రోజుల్లో 'ఏవియేషన్ హబ్' గా మారబోతుందని.. రాష్ట్ర పెట్టుబడులు, మౌలిక సదుపాయాలు, రోడ్లు మరియు భవనాల శాఖ మంత్రి బిసి జనార్ధన్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.. నేడు సచివాలయంలోని ఆర్ బీ శాఖా కార్యాలయంలో మంత్రి బిసి జనార్ధన్ రెడ్డిని పలువురు పెట్టుబడిదారులు, పారిశ్రామికవేత్తలు మర్యాదపూర్వకంగా కలిశారు.. ఈ సందర్భంగా రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు 3 సంస్థలు తమ ఆసక్తిని మంత్రికి తెలియజేయడం జరిగింది.
రాష్ట్రంలో గతేడాది కాలంలో విజనరీ లీడర్ సిఎం చంద్రబాబునాయుడు, యువనేత లోకేష్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో పెట్టుబడులకు సానుకూల వాతావరణం ఏర్పడిందని.. దీంతో రాబోయే రోజుల్లో ఎపి పెట్టుబడులకు స్వర్గధామంగా మారబోతుందని మంత్రి బిసి జనార్ధన్ రెడ్డి తెలిపారు.. ముఖ్యంగా నేడు దేశంలో ప్రముఖ ఏవియేషన్ సంస్థలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి సానుకూలత వ్యక్తం చేయడం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికే తలమానికమని మంత్రి సంతోషం వ్యక్తం చేశారు. నేడు ఆయా ఏవియేషన్ సంస్థల ప్రతినిధులతో మంత్రి జనార్ధన్ రెడ్డి జరిపిన చర్చలు ఫలప్రదం కావడంతో, రాష్ట్రంలో పెట్టుబడి పెట్టేందుకు ఏవియేషన్ సంస్థలు సుముఖత తెలపడం జరిగింది. ఈ సందర్భంగా ఆయా సంస్థల ఆలోచనలు, దీర్ఘకాలిక వ్యూహాలతో కూడిన సమగ్ర నివేదికను మంత్రికి అందజేయడం జరిగింది. రాబోయే రోజుల్లో పూర్తిస్థాయి ప్రతిపాదనలతో ముందుకు వస్తే, రాష్ట్రంలో ఆయా సంస్థల ఏర్పాటుకు త్వరిత గతిన అనుమతులు మంజూరు చేస్తామని ఆ సంస్థ ప్రతినిధులకు మంత్రి బిసి జనార్ధన్ రెడ్డి హామీ ఇవ్వడం జరిగింది.

**రూ. 600 కోట్ల పెట్టుబడులకు స్కై బర్డ్ ఏవియేషన్ ప్రవేట్ లిమిటెడ్ సుముఖత**

మంత్రి జనార్ధన్ రెడ్డితో జరిగిన సమావేశంలో స్కై బర్డ్ ఏవియేషన్ ప్రవేట్ లిమిటెడ్ సంస్థ రూ. 600 కోట్లతో ఫుల్ ఫ్లైట్ సిమ్యులేషన్ సెంటర్ ఏర్పాటుకు ఆసక్తిని కనబర్చింది. రూ. 210 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ఎఫ్‌టీఓ హెలీ టాక్సీ సర్వీసెస్ సంస్థ సుముఖత వ్యక్తం చేసింది.
రాష్ట్రంలో ఔత్సాహిక యువతకు పైలెట్‌లుగా శిక్షణ ఇవ్వడానికి ఫ్లైయింగ్ ట్రైనింగ్ ఆర్గనైజేషన్ ఏర్పాటు చేయడానికి పెలిక్సీ ఏవియేషన్ అకాడమీ తమ ఆసక్తిని వ్యక్తం చేయడం జరిగింది.
ఏవియేషన్‌రంగంలో అపారఅనుభవం ఉన్న ఇటువంటి జాతీయ స్థాయి గుర్తింపు పొందిన సంస్థలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ముందుకు రావడం నిజంగానే ఆంధ్రప్రదేశ్‌కు శుభపరిణామమన్నారు. ఇప్పటికే ఈప్లెన్ కంపెనీ బ్లూజే ఏవియేషన్, మాగ్నమ్‌వింగ్స్, సరళ ఏవియేషన్ సంస్థ, గోల్డెన్ ఎప్యూలెట్స్ ఏవియేషన్ అకాడమీ సంస్థ హరిబన్ ఏరోనాటిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ వంటి ప్రముఖ సంస్థలు మంత్రి బిసి జనార్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రంలో భారీ ఎత్తున పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి కనబర్చడమే కాదు, గతంలో మంత్రిని స్వయంగా కలిసి వారి ఆలోచనలు, కార్యాచరణ ప్రణాళికలు తెలియజేయడం జరిగింది. మొత్తంగా రాష్ట్రంలో ఏవియేషన్ రంగంలో 9 ఫ్లైయింగ్ ట్రైనింగ్ ఆర్గనైజేషన్స్ సంస్థలు, 2 ఫ్లైట్ మ్యాన్యుఫ్యాక్చరింగ్ కంపెనీలు,

>>2

# ముగ్గురు పిల్లల్ని కంటే ఆస్తిపన్ను మినహాయింపు

## మాతృత్వ సెలవులు 12కు పెంపు

**విజయవాడ.జూలై24,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయాన్ని తీసుకుంది. ముగ్గురు పిల్లల్ని కంటే ఆస్తిపన్ను మినహాయించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఐవిఎఫ్ చికిత్స ఖర్చును భరించి మాతృత్వ సెలవులను 6 నుంచి 12 నెలలకు పెంచాలని, తల్లులకు వర్క్ ఫ్రం హోం సౌకర్యంకల్పించాలని ప్రభుత్వం భావిస్తుంది. ఎక్కువ మంది పిల్లలను కన్నవారే నిజమైన దేశభక్తులు అన్న సిఎం చంద్రబాబు మాటలకు అనుగుణంగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. రాష్ట్ర జనాభాను పెంచేందుకు పలు ప్రతిపాదనలతో పాపులేషన్ మేనేజ్‌మెంట్ పాలసీ ముసాయిదా సిద్ధమవుతుంది.రాష్ట్రంలో సంతానోత్పత్తి తగ్గుదల, వృద్ధ జనాభా పెరుగుదల వంటి సవాళ్లను దృష్టిలో ఉంచుకుని ఆంధ్రప్రదేశ్ పాపులేషన్ మేనేజ్‌మెంట్ పాలసీ ముసాయిదాను ప్రభుత్వం సిద్ధం చేస్తోంది. స్వల్ప, మధ్య, దీర్ఘకాలాల్లో అనుసరించాల్సిన వ్యూహాలను అధికారులు రూపొందిస్తున్నారు. సంతానోత్పత్తి రేటునుపెంచే చర్యల్లో భాగంగామేధావులు, నిపుణుల సలహాలు, సూచనలను పరిగణనలోకి తీసుకుని పలు ప్రోత్సాహకాలను ముసాయిదాలో ప్రతిపాదించారు. రాష్ట్రంలో రెండుపాయింట్ ఒకటిగాఉండాల్సిన సంతానోత్పత్తిరేటు ఒకటి పాయింట్ ఐదుకు తగ్గింది. ఈపరిణామం ఆందోళన

>>2

# రాష్ట్రంలో వెయ్యి కోట్లతో కొత్త రోడ్లు

- మరో రూ. 500 కోట్లతో రహదారులకు మరమ్మతులు
- ప్రతి 50 కి.మీకి సిసి కెమెరా: సిఎం చంద్రబాబు

**విజయవాడ, జూలై 24,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని 2,000 కిలోమీటర్ల మేర రాష్ట్ర, జిల్లా రహదారులను రూ.1,000 కోట్లతో కొత్తగా నిర్మించాలని సిఎం చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ఇందుకు సంబంధించి అంచనాలు, టెండర్ల ప్రక్రియను వెంటనే మొదలుపెట్టాలని సూచించారు. మరో రూ.500 కోట్లతో రాష్ట్రంలో దెబ్బతిన్న మిగిలిన రహదారుల మరమ్మతులు వర్షాకాలంలోనూ కొనసాగించాలని... వీలున్నంత త్వరగా వీటిని పూర్తి చేయాలని స్పష్టం చేశారు. గురువారం సచివాలయంలో ఆర్ అండ్ బి అధికారులతో సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి... రాష్ట్రంలోని రహదారుల పరిస్థితిపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.
గత ప్రభుత్వంలో ఐదేళ్ల పాటు రహదారుల నిర్మాణం, మరమ్మతులపై తీవ్ర నిర్లక్ష్యం చూపడంతో అధ్వాన్నంగా తయారయ్యాయని ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్రంలో ఇంకా ఎన్ని రోడ్లు మరమ్మతులు చేయాలి.. ఏవి కొత్తగా నిర్మించాలి.. నిర్వహణకు ఏ రహదారులు ఇవ్వాలి... అనేదానిపై 15 రోజుల్లోగా నివేదిక సమర్పించాలని ముఖ్యమంత్రి నిర్దేశించారు. సంప్రదాయ విధానంలో రోడ్లు నిర్మించడం వల్ల ఆర్థికంగా భారం కావడంతో పాటు, నాణ్యత విషయంలోనూ అనుకున్నంత స్థాయిలో లేవని... అందుకే, రహదారుల నిర్మాణంలో అత్యాధునిక విధానాలను అనుసరించాలని సూచించారు. మరోవైపు ఇప్పటికే రాష్ట్రంలో 20,000 కి.మీ. మేర రహదారులను గుంతలు లేకుండా మరమ్మతులు పూర్తి చేశామని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు.

**జాతీయ ప్రమాణాలతో రాష్ట్ర రహదారులు**

జాతీయ రహదారుల తరహాలో రాష్ట్ర రహదారులు ఉండాలి. ప్రతీ రహదారి నిర్దేశిత ప్రమాణాలతో నిర్మించాలి. వర్షాకాలం ముగిసిన వెంటనే నవంబర్ నుంచి కొత్త రహదారుల నిర్మాణం చేపట్టాలి. ఏ రోడ్డు ఏకాంట్రాక్టర్ నిర్మించారు, ఎవరు మెయింటైన్ చేస్తున్నారు.. అనే వివరాలు ఆన్‌లైన్‌లో ఉంచాలి. ప్రతీ 50 కి.మీ. చొప్పున అన్ని రహదారులపై సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలి. రాష్ట్రంలోని అన్ని రహదారుల్లో మరమ్మత్తుల నిర్వహణను కాంట్రాక్టర్లకు అప్పగించి.. వర్షాకాలంలో రోడ్లు పాడవ్వకుండా కాపాడుకునేలా చర్యలు తీసుకోవాలి అని ముఖ్యమంత్రి అన్నారు.

**పిపిపి విధానంలో రోడ్ల అభివృద్ధికి ప్రతిపాదనలు**

12,653 కి.మీ పొడవున రాష్ట్ర హైవేలు ఉండగా.. ఇందులో 20కి.మీ. కన్నా పొడవైన రోడ్లను పిపిపి విధానంలో అభివృద్ధిచేయడానికి ఆస్కారం ఉందని అధికారులు ముఖ్యమంత్రికి తెలి

>>2



# చైనా సరిహద్దుల్లో కూలిన రష్యా విమానం

## 49 మంది మృత్యువాత!

**మాస్కో, జూలై 24:** రష్యాకు చెందిన ఎఎన్-24 విమానం రాడార్ నుంచి సంబంధాలు తెగిపోయి చైనా సరిహద్దుల్లోని తూర్పు ప్రాంతంలో కుప్పకూలింది. ప్రమాద సమయంలో విమానంలో దాదాపు 49 మంది వరకు ప్రయాణికులు ఉన్నారని తెలుస్తోంది. తొలుత విమానం అదృశ్యమైనట్లు వార్తలు రాగా, కాసేపటి క్రితమే కూలిపోయిందని అధికారులు నిర్ధరించారు. రష్యన్ వార్తా కథనాల ప్రకారం.. గురువారం తెల్లవారుజామున 49 మంది ప్రయాణికులతో వెళ్తున్న రష్యా విమానం తొలుత అదృశ్యమైంది. సైబీరియాకు చెందిన అంగారా ఎయిర్‌లైన్స్ ఎఎన్-24 విమానం బ్లాగోవెష్‌చెన్స్క్ నుంచి చైనా సరిహద్దుల్లో ఉన్న టిండా ప్రాంతానికి బయల్దేరింది. మరికొద్ది సేపటికి ల్యాండింగ్ అయ్యే సమయానికి ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్లతో విమానానికి సంబంధాలు తెగిపోయాయి.
దీంతో అప్రమత్తమైన యంత్రాంగం వెంటనే ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టింది. అదృశ్యమైన కొద్దిసేపటికే రష్యా అత్యవసర పరిస్థితుల మంత్రిత్వ శాఖ విమానం 'కూలిపోతున్న ఫ్యూజ్‌లేజ్' కనుగొన్నట్లుతెలిపింది. అయితే ఆ విమానం ల్యాండ్ అయ్యేందుకు 15 కిలోమీటర్ల దూరంలో ఉండగా కూలిపోయినట్లు

>>2

# సిట్ విచారణకు శ్రావణ్ కుమార్

## స్కాంలో తెలంగాణ కీలక వ్యక్తుల పాత్ర

**విజయవాడ,జూలై24,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో వెలుగు చూసిన లిక్కర్ స్కామ్ అనేక మలుపులు చోటు చేసుకుంది.తెలంగాణలోని కీలక వ్యక్తుల పాత్రకూడా ఈ స్కామ్‌లో వెలుగు చూస్తోంది. తాజాగా ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితుడిగా ఉన్న శ్రవణ్‌రావు లిక్కర్ స్కామ్‌లో కూడా జోక్యం చేసుకున్నట్టు తేలింది. దీంతో ఆయనకు నోటీసులు ఇచ్చిన సిట్ అధికారులు విచారణకు పిలిచారు. సిట్ పిలుపు మేరకు శ్రవణ్‌రావు విజయవాడలో విచారణకు హాజరయ్యారు. ఆంధ్రప్రదేశ్‌లో వెలుగు చూసిన లిక్కర్ స్కామ్‌లో డబ్బులను హవాలా రూపంలో చేతులు మారినట్టు సిట్ తేల్చింది. ఇలాంటి డబ్బులను మార్చేందుకు చాలా పెద్ద నెట్‌వర్క్ పని చేసిందని మొన్న కోర్టుకు సమర్పించిన ఛార్జ్‌షీట్‌లో పేర్కొంది. ఇలాంటి నెట్‌వర్క్‌లోని కీలకవ్యక్తులకు ఈ

>>2

# బంగాళాఖాతంలో అల్పపీడనం కేంద్రీకృతం

## మరో 48 గంటలు వర్షాలు

**విజయవాడ,జూలై24,ప్రభాతవార్తప్రతినిధి:** ఉత్తర బంగాళాఖాతంలో అల్పపీడనం కేంద్రీకృతమై ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ వెల్లడించారు. ఇది రానున్న 24 గంటల్లో పశ్చిమవాయువ్య దిశగా కదులుతూ పశ్చిమబెంగాల్, బంగ్లాదేశ్ తీరాలను ఆనుకుని ఉన్న వాయువ్య బంగాళాఖాతంలో మరింత బలపడే

>>2

# క్వాంటం వ్యాలీలో క్యుపిఐఎఐ భాగస్వామ్యం

## సిఎం చంద్రబాబుతో సంస్థ వ్యవస్థాపకుడు నాగేంద్ర నాగరాజన్ భేటీ



గురువారం సిఎం చంద్రబాబుతో క్యూపిఐఎఐసంస్థ వ్యవస్థాపకులు భేటీ దృశ్యం

**విజయవాడ జూలై 24,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అమరావతి క్వాంటం వాలీలో క్యూపిఐఎఐ భాగస్వామ్యం కానుంది. నేషనల్ క్వాంటం మిషన్‌లో భాగంగా దేశంలోనే తొలిసారిగా అమరావతిలో ఏర్పాటుచేస్తున్న క్వాంటంవ్యాలీలో క్యూపీఐఎఐకూడా భాగస్వామ్యం వహించనుంది. దీనిలో అధునాతన 8 క్యూబిట్ క్వాంటం కంప్యూటర్ ఏర్పాటుకు క్యూపిఐఎఐ సంస్థ ముందుకు వచ్చింది. ఈ అంశంపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఆ సంస్థ వ్యవస్థాపకులు నాగేంద్ర నాగరాజన్‌తో చర్చించారు. ప్రజల ప్రయోజనాల కోసం ఉపకరించే ఆవిష్కరణలు, అలాగే, విద్యార్థుల పరిశోధనలకు ఉపయోగపడేలా ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని సిఎం అన్నారు. దీనితో పాటు అమరావతిలో సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి క్యూపిఐఎఐను కోరారు. తద్వారా విద్యార్థులు, పరిశోధకులు,స్టార్టప్‌లు, క్వాంటంఅల్గారిథంలు, అప్లికేషన్‌లను రూపొం

>>2

25-7pg2exHMNWJQE.qxd:25-7pg2exHMNWJQE.qxd 1/1/02 6:49 AM Page 1





గురువారం న్యూఢిల్లీలో రాష్ట్రపతి ముర్మును కలిసిన పలువురు కళాకారులు

# కూలిన రష్యా విమానం

>> అధికార వర్గాలు తెలిపాయి.

**సహాయక చర్యల్లో పాల్గొన్న రెస్క్యూ సిబ్బంది**

చైనా సరిహద్దుల్లోని టిండా విమానాశ్రయానికి చేరువలోనే విమానప్రమాదం జరిగింది. ప్రమాద సమయంలో విమానంలో ఐదుగురు పిల్లలు, ఆరుగురు సిబ్బందితోపాటు 34 మంది ప్రయాణికులు ఉన్నారని రష్యన్ మీడియా కథనాలు తెలిపాయి. సహాయ చర్యల కోసం ప్రత్యేక దళాలను ఏర్పాటు చేశామని అధికారులు తెలిపారు. కాగా, ఘటనా స్థలంలో భారీగా మంటలు చెలరేగాయి. రెస్క్యూ సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకొని సహాయక చర్యల్లో పాల్గొన్నారు. విమానం తొలుత ల్యాండింగ్‌కు ప్రయత్నించగా అది విఫలం కాగా, మరోసారి ల్యాండింగ్ చేసేటపుడు ప్రమాదానికి గురైనట్లు తెలుస్తోంది. కాగా, ఈ ప్రమాదంలో ఎవరూ బతికే అవకాశం లేదని రష్యా వార్త కథనం ఒకటి ప్రకటించింది. ఘటనాస్థలిలో విమాన శకలాలకు సంబంధించిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. పైలట్ తప్పిదం, ల్యాండింగ్ సమయంలో వాతావరణం అనుకూలించకపోవడమే ప్రమాదానికి కారణం కావచ్చని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. గత సంవత్సరం సెప్టెంబరులో, ముగ్గురు వ్యక్తులతో వెళ్తున్న రాబిన్సన్ ఆర్66 హెలికాప్టర్ ఇదే అమూర్ ప్రాంతంలో అదృశ్యమైంది. ఈ ప్రాంతంలో మాస్కోకు తూర్పున దాదాపు 6,600 కి.మీ దూరంలో ఉంది.



గురువారం సండ్రింగ్‌హామ్ ప్యాలెస్‌లో కింగ్ ఛార్లెస్-3ని కలుసుకున్న ప్రధాని మోడీ

# రూ. 70 వేల కోట్ల పెట్టుబడులు

>> చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విడిపోయినప్పుడు మనం చూపించిన చొరవతో సింగపూర్ ప్రభుత్వం ముందుకు వచ్చి మనకు సహాయం చేసిందని గుర్తుచేశారు. సింగపూర్ ప్రభుత్వం కూడా అలానే సహాయం చేసిందని ఉద్ఘాటించారు సిఎం చంద్రబాబు. గతంలో అమరావతి రాజధానిలో స్టార్టప్ ఏరియా అభివృద్ధికి సింగపూర్ కన్సార్టియం ముందుకు వచ్చిందని.. ప్రభుత్వం మారిన తర్వాత ఆ కంపెనీ నిర్వాహకులను అప్పటి సిఎం జగన్ వెళ్లగొట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ కంపెనీ నిర్వాహకులపై జగన్ ప్రభుత్వం అవినీతి ముద్ర వేసిందని ధ్వజమెత్తారు. సింగపూర్ కన్సార్టియం నిర్వాహకులపై కేసు పెట్టేందుకు కూడా ప్రయత్నం చేశారని.. దీంతో వాళ్లు ఎపిపై పూర్తిగా అసంతృప్తి వ్యక్తం చేశారని అన్నారు. సింగపూర్‌తో సంబంధాలు అన్నింటిని కూడా జగన్ చెడగొట్టారని.. అందుకనే వాళ్లతో మళ్లీ మన సంబంధాలను పునరుద్ధరించుకోవాలని సూచించారు సిఎం చంద్రబాబు. సింగపూర్ కన్సార్టియం నిర్వాహకులు సీడ్ క్యాపిటల్ మినహా ఏ ప్రాజెక్ట్ అయినా చేపడతామని అంటున్నారని సీఎం గుర్తుచేశారు. 2024 నుంచి 2025 సంవత్సరానికి నీటి పన్నుపై వడ్డీని పూర్తిగా రద్దు చేయాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. తిరుపతి తొక్కిసలాటపై జస్టిస్ సత్యనారాయణ మూర్తి ఇచ్చిన కమిషన్ నివేదికపై చర్చించారు. ఇరువురు అధికారులపై చర్యలు తీసుకోవాలని మంత్రి మండలి ఆదేశాలు జారీ చేసింది. గో సంరక్షణ అధికారి, మరో డిఎస్పీపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కేబినెట్ ఆదేశించింది. అప్పటి తిరుపతి ఎస్పీ సుబ్బరాయుడుకి క్లీన్ చిట్ ఇచ్చింది ఏక సభ్య కమిషన్. భవనాల క్రమబద్ధీకరణ విషయంలో మరోసారి చర్చించి నిర్ణయం తీసుకోవాలని, అలాగే ఒక స్పష్టమైన చట్టం తేవాలని కేబినెట్ భావించింది. ఈ సారి క్రమబద్ధీకరణ చేసిన తర్వాత చట్టం తీసుకువచ్చి భవిష్యత్‌లో ఏలాంటి అక్రమ నిర్మాణాలు చేయకుండా చూడాలని నిర్ణయించింది కేబినెట్. ఇలా ఎన్ని రోజులు క్రమబద్ధీకరణ చేసుకుంటూ వెళ్తామని కేబినెట్‌లో వ్యాఖ్యానించారు మంత్రి నాదెండ్ల మనోహర్. అందువల్లే మరోసారి చర్చించి నిర్ణయం తీసుకుందామని సీఎం చంద్రబాబు వెల్లడించారు.

16వేల 466 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు సిఫీ సంస్థ అంగీకారం, సిఫీకి భూకేటాయింపు, ప్రభుత్వ సహకారం, పలు కంపెనీలకు భూకేటాయింపులు విశాఖను ఐటీ హబ్ గా మార్చేలా కార్యాచరణ, ఏపీలో సిద్ధమవుతోన్న పాపులేషన్ మేనేజ్మెంట్ పాలసీ.. వీరికి ఆస్తి పన్ను మినహాయింపు, ఐవీఎఫ్ చికిత్స, తల్లులకు వర్క్ ఫ్రం హోం. ఎలక్ట్రానిక్స్ తయారీ పాలసీకి ఆమోదం, ఏపీలో దాదాపు 150 బిలియన్ డాలర్ల వ్యాపారం లక్ష్యంగా పాలసీ, 4.45 ఎకరాల్లో పీనం పీపుల్ సంస్థ ఏర్పాటుకు ఆమోదం పీనం సంస్థ ద్వారా 207 కోట్ల రూపాయల పెట్టుబడులు, విశాఖలో సిఫి సంస్థ రూ.16వేల 466 కోట్లతో డేటా సెంటర్ ఏర్పాటు, పరదేశిపాలెంలో సిఫి సంస్థకు 50 ఎకరాలు కేటాయింపు, మధురవాడలో సిఫి సంస్థకు 3.6 ఎకరాలు ఇవ్వడానికి ఆమోదం, మధురవాడలో సత్వ నిర్మాణ సంస్థకు 30 ఎకరాలు ఆమోదం. మంత్రిమండలి భేటీలో నాలా ఫీజు అంశంపై చర్చించారు. రెవెన్యూతో పాటు పంచాయతీ శాఖ అంశాలు నాలాతో ముడిపడి ఉన్నాయి. దీంతో వచ్చే మంత్రివర్గ సమావేశంలో ఈ విషయంపై లోతుగా చర్చించి కీలక నిర్ణయం తీసుకుందామన్నారు.. తిరుపతి తొక్కిసలాటపై విశ్రాంత న్యాయమూర్తి నివేదిక ప్రకారం బాధ్యులపై చర్యలు తీసుకుంటామని చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ మేరకు డిఎస్పీ, గోసంరక్షణాధికారిని విచారణ కమిటీ బాధ్యుల్ని చేసింది. ఈ నివేదిక ఆధారంగా వారిపై క్రిమినల్ చర్యలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. విశాఖలో ఐటీ సేవల కోసం పలు కంపెనీలు ప్రతిపాదనలు ఇచ్చాయన్నారు. ఎస్ఐపీబీ పెట్టుబడులకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది 4.45 ఎకరాల్లో పీనం పీపుల్ సంస్థ ఏర్పాటుకు కేబినెట్ సమ్మతించినట్లు వివరించారు. ఈ సంస్థ ద్వారా రూ.207 కోట్ల పెట్టుబడులు, 2500 మందికి ఉపాధి లభించనుందని పార్థసారథి వెల్లడించారు.

# భారత్, బ్రిటన్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం

>> నాలు వంటి రంగాలకు ప్రయోజనం చేకూరనుంది. మరోవైపు యుకెకు కూడా ఈ ఎఫ్‌టీఏ వల్ల ప్రయోజనం చేకూరుతుంది. ఎలా అంటే, యూకే నుంచి భారత్‌కు దిగుమతి అయ్యే దాదాపు 90 శాతం ఉత్పత్తులపై దశల వారీగా సుంకాలను తగ్గిస్తారు. అయితే తక్షణమే 64 శాతం సుంకాల కోత ఉంటుంది. ఈ డీల్ వల్ల బ్రిటీష్ వారికి చెందిన ఆహార, పానీయాల రంగం తక్షణమే లబ్ధి పొందనుంది. ముఖ్యంగా యుకె నుంచి భారత్‌కు వచ్చే స్కాచ్, విస్కీలపై సుంకాలు తగ్గనున్నాయి. ప్రస్తుతం యుకె స్కాచ్, విస్కీలపై భారత్ 150 శాతం మేర టారిఫ్‌లు వసూలు చేస్తోంది. కానీ కొత్త ఒప్పందం ప్రకారం, విస్కీ, జిన్‌పై సుంకాలు 75 శాతం మేర తగ్గుతాయి. రానున్న పదేళ్ల కాలంలో ఈ సుంకాలు 40శాతానికి తగ్గుతాయి.

అంతేకాదు ఈ ఒప్పందంలో ఐటి, ఆర్థిక, వృత్తిపరమైన సేవలు (ఆర్కిటెక్చర్, ఇంజినీరింగ్‌తో సహా), విద్యా సేవలపై కూడా సుంకాలు తగ్గనున్నాయి. ఈ డీల్ వల్ల భారతీయ నిపుణులు యుకెకు వెళ్లే అవకాశం సులభతరం అవుతుంది. తాత్కాలిక ప్రాతిపదిన యూకేకు వెళ్లే భారతీయ కార్మికులకు, వారి యజమానులకు సామాజిక భద్రతా సహకారాల నుంచి 3 సంవత్సరాల మినహాయింపును ఇస్తుంది. మరీ ముఖ్యంగా ఎఫ్‌టిఎ తర్వాత సోషల్ సెక్యూరిటీ కంట్రిబ్యూషన్స్ చెల్లింపు రెండు చోట్ల కాకుండా కేవలం భారతదేశంలో మాత్రమే జరుగుతుంది. టారిఫ్ రేటు కోటా వ్యవస్థ కింద ఆటోమోటివ్ సుంకాలను కూడా 100 శాతం నుంచి 10 శాతానికి తగ్గించనున్నారు. దీని వల్ల భారత ఆటోమొబైల్ రంగానికి పెద్ద సవాల్ ఏర్పడుతుంది. కచ్చితంగా చెప్పాలంటే ఇది మేక్ ఇన్ ఇండియాకు విరుద్ధంగా ఉండనుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

భారత్ 2028 నాటికి ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. అందులో భాగంగా యూకేతో ఇప్పుడు ఎఫ్‌టీఏ చేసుకుంది. అయితే ఆటో కోటా వివరాలు, కార్బన్ సరిహద్దు పన్నుల లాంటి సమస్యలు ఇంకా వెల్లడి కావాల్సి ఉంది.

భారత్, యూకే మధ్య ద్వైపాక్షిక పెట్టుబడి ఒప్పందం (బీఐటీ)పై కూడా చర్చలు జరుగుతున్నాయి. ఇరుదేశాలు సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని పెంచుకోవడానికి ప్రయత్నిస్తున్నాయని ప్రధాని మోడీ యూకేకు వెళ్లే ముందే చెప్పారు. "మా సహకారం వాణిజ్యం, పెట్టుబడి, సాంకేతికత, ఆవిష్కరణ, రక్షణ, విద్య, పరిశోధన, స్థిరత్వం, ఆరోగ్యం, ఇరుదేశాల ప్రజల మధ్య సంబంధా లతో సహహా విస్తృత శ్రేణి రంగాలకు విస్తరించిందని అన్నారు. ఇరుదేశాల శ్రేయస్సు, వృద్ధి, ఉద్యోగాల సృష్టిని పెంపొందించే లక్ష్యంతో పనిచేస్తున్నామని తెలిపారు. యూకే పర్యటన తరువాత మోడీ మాల్దీవులను సందర్శించనున్నారు.

# ఎఫ్‌టిఎపై సంతకాలు చేసిన బ్రిటన్, భారత్ వాణిజ్య మంత్రులు

**లండన్, జూలై 24:** భారత్ బ్రిటన్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదిరింది. భారత ప్రధాని నరేంద్ర మోడీ, బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ సమక్షంలో రెండు దేశాల వాణిజ్య మంత్రులు పీయూష్ గోయల్, జోనాథన్ రేనాల్డ్స్ ఎఫ్‌టిఎపై సంతకాలు చేశారు. ఒప్పందంతో రెండు దేశాల మధ్య వాణిజ్యం 34బిలియన్ డాలర్లకు చేరుతుందని అంచనా వేస్తున్నారు. ఒప్పందంపై సంతకాలు చేసిన అనంతరం మాట్లాడిన ప్రధాని మోడీ, భారత్ బ్రిటన్ భాగస్వామ్యంలో విజన్ 2035 లక్ష్యంగా సాగుతున్నామని అన్నారు. బ్రిటన్, భారత్ భాగస్వామ్యంతో కొత్త అధ్యాయం ప్రారంభమవుతోందని తెలిపారు. రక్షణ, భద్రత, ఏఐ, విద్య తదితర రంగాల్లో బ్రిటన్, భారత్ కొత్తపుంతలు తొక్కనుందని అభిప్రాయపడ్డారు. ఆరు బ్రిటన్ వర్సిటీలు భారత్‌లో క్యాంపస్‌లు ఏర్పాటు చేస్తున్నాయని వెల్లడించారు. పహల్గాం ఘటనను ఖండించిన బ్రిటన్ ప్రధానికి ధన్యవాదాలు. తీవ్రవాదం విషయంలో రెండు అభిప్రాయాలు ఉండే అవకాశం లేదు. ప్రజాస్వామ్య స్వేచ్ఛను దుర్వినియోగం చేసేవారి పట్ల కఠినంగా ఉంటాం. అహ్మదాబాద్ విమాన దుర్ఘటన మృతుల్లో బ్రిటన్‌లోని ఎన్నారైలు ఉన్నారు. అహ్మదాబాద్ విమాన దుర్ఘటన మృతులకు మరోసారి సంతాపం తెలుపుతున్నా. ఎన్నారైలు భారత సంస్కృతి సంప్రదాయాలను కాపాడుతున్నారు. క్రికెట్ అనేది కేవలం ఆట కాదు. క్రికెట్ అంటే ఓ పాషన్. క్రికెట్ తరహాలో భారత్‌బ్రిటన్ దీర్ఘకాల భాగస్వామ్యం మేం కోరుతున్నాం. బ్రిటన్ ప్రధాని ఆతిథ్యానికి ధన్యవాదాలు. భారత్‌కు రావాలని ఆహ్వానిస్తున్నానని నరేంద్ర మోడీ అన్నారు. ఇరుదేశాల సంబంధాల్లో ఇది చారిత్రాత్మక రోజు. నాకు సంతోషంగా ఉంది. కొన్నేళ్ల తర్వాత ఇరుదేశాల మధ్య సమగ్ర ఆర్థిక వాణిజ్య ఒప్పందం జరిగింది. ఈ ఒప్పందం కేవలం ఆర్థికపరమైనదే కాదు. సహజ సమృద్ధి పథకం కూడా అని నరేంద్రమోడీ అన్నారు.

# ఊర్లు, మండలాల పేర్లు మార్పులపై కీలక నిర్ణయం

**విజయవాడ, జూలై24, ప్రభాతవార్తప్రతినిధి:** ఊర్లు, మండలాల పేర్లు మార్పులపై ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇందు కోసం ఇప్పటికే మంత్రివర్గ ఉపసంఘాన్ని నియమించింది. ప్రజలనుంచి వచ్చే వినతులను పరిశీలించి, తగు సిఫార్సులు చేసేందుకు ఈ మంత్రివర్గ ఉప సంఘాన్ని ప్రభుత్వం నియమించింది. ఊరి పేరు చివర పెంట అని కానీ, ముందు పంది అనికానీ ఉంటే వాటినిపలకడానికి ఆయా గ్రామాల ప్రజలకు ఇబ్బందిగా ఉంటుంది. ఈ విధమైన పేర్లను మార్చాలని ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తులను ప్రభుత్వం పరిష్కరించనుంది. కాగా రాష్ట్రంలోని పలు గ్రామాలు, మండలాలు, జిల్లాలపేర్లు, సరిహద్దుల్ని మార్చాలంటూ ప్రజలు, ప్రజాప్రతినిధులు, వివిధ వర్గాల నుంచి ఏప్పటి నుంచో విజ్ఞప్తులు వస్తున్న విషయం తెలిసిందే. వీటిని పరిశీలించి తగు సిఫారసులు చేసేందుకు ఏపీ ప్రభుత్వం ఏడు గురు మంత్రులతో ఉపసంఘాన్ని నియమిం చింది. ఈ కమిటీలో పి.నారాయణ, వంగల పూడి అనిత, అనగాని సత్యప్రసాద్, బీసీ జనార్దన్‌రెడ్డి, నిమ్మల రామానాయుడు, నాదెండ్ల మనోహర్, సత్యకుమార్ యాదవ్‌లను సభ్య లుగా నియమించింది. రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కన్వీనర్‌గా వ్యవహరించను న్నారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయతో దశాబ్దాలుగా తమ గ్రామాల పేర్లు మార్చా లని డిమాండ్‌చేస్తున్నవారి ఆకాంక్ష నెరవేరనుంది.

# అమరావతి ఔటర్ రింగ్‌రోడ్డు నిర్మాణ పనులు ఆరు నెలల్లో ప్రారంభం!

**భూమి కోసం 5,200 కోట్లు...మొత్తం అంచనా వ్యయం 21వేల కోట్లు**

**అనుమతుల కోసం కేంద్ర పర్యావరణ, అటవీ శాఖలకు లేఖలు**

**విజయవాడ, జూలై24. ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి అవుటర్ రింగ్ రోడ్డును (ఓఆర్ఆర్)140 మీటర్లకు విస్తరించి, గ్రీన్‌ఫీల్డ్ ప్రాజెక్టుగా పట్టాలెక్కించడానికి జాతీయ రహదారుల సంస్థ (ఎన్‌హెచ్)శరవేగంగా అడుగులు వేస్తోంది. ప్రాజెక్ట నిర్మాణంలో అత్యంత కీలకమైన తొలి అడుగు ఆర్థిక ప్రతిపాదనల రూపకల్పనకు సిద్ధమవుతుంది. సాధారణంగా ఒక గ్రీన్‌ఫీల్డ్ రహదారి ప్రాజెక్టును పట్టాలెక్కించాలంటే కనిష్టంగా ఏడాది కాలం పడుతుంది. అయితే అమరావతి ఓఆర్ఆర్ నిర్మాణ పనులను ఆరు నెలల్లో ప్రారంభించాలని అధికారులు భావిస్తున్నారు. టెండర్ల దశకు ప్రాజెక్టును వీలైనంత త్వరగా తీసుకొని వెళ్లాలని భావిస్తున్నారు. టెండర్లు పిలిచిన తర్వాత ఆలస్యం కాకుండా పనులు ప్రారంభం కావాలంటే భూములు సిద్దంగాఉండాలి. అందుకనే భూ సేకరణలో భాగంగా నోటిఫికేషన్ ఇవ్వాల్సిందిగా ఎన్‌హెచ్ అధికారులు ఐదు జిల్లాల జాయింట కలెక్టర్లను ఇప్పటికే కోరారు.. అందులో భాగంగా కన్సల్టెన్సీ సంస్థ ఇప్పటికే క్షేత్రస్థాయిలో సర్వే చేస్తోంది. అమరావతి డివిజన్ ఎన్‌హెచ్ అధికారులు గతంలో 70 మీటర్ల వెడ్పాతో ఓఆర్ఆర్ నిర్మాణానికి ఆర్థిక ప్రతిపాదనలు రూపొందించారు. వాటిలో ప్రధానంగా భూ సేకరణ, నిర్మాణ వ్యయం అంతర్భాగంగా ఉంటాయి.

ప్రాజెక్టుకు మొత్తంగా రూ.16,200 కోట్లు ఖర్చవుతుందని, అందులో భూసకరణకు రూ.2600 కోట్లు అవసరమవుతాయని అంచనా వేశారు. కేంద్రప్రభుత్వం ఆమోదించింది. ఓఆర్ఆర్ వెడల్పును 140 మీటర్లకు విస్తరించడానికి కేంద్రం ఆమోదన తెలిపిన నేపథ్యంలో తిరిగి ఆర్థిక ప్రతిపాదనలను రూపొందించాల్సి వచ్చింది. రెట్టింపు భూసేకరణ చేయాల్సి ఉండటంతో అందుకు గతంలో కేటాయించిన దానికంటే రెట్టింపు.. అంటే సుమారుగా రూ.5,200 కోట్లు వ్యయం అవుతుందని భావిస్తున్నారు. దీనితో పాటు సహజంగానే నిర్మాణ ఖర్చు కూడా పెరుగుతుంది. మొత్తం మీద 140 మీటర్ల వెడల్పున ఓఆర్ఆర్‌ను విస్తరించాలంటే సుమారుగా రూ.21 వేల కోట్లు వ్యయాన్ని ఎన్‌హెచ్ వర్గాలు అంచనా వేస్తునానయి. కన్సల్టెన్సీ సంస్థ సర్వే రిపోర్టులను క్రోడీకిరించి, రెండు నెలల్లోగా కేంద్ర ప్రభుత్వానికి నివేదిక పంపిచాలని ఎన్‌హెచ్ అధికారులు బావిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి గ్రీన్ సిగ్నల్ రాగానే క్షేత్రస్థాయిలో పనులకు శ్రీకారం చుడతారు. ఓఆర్ఆర్ గ్రీన్‌ఫీల్డ్ ప్రాజెక్టు, దీనిని పట్టాలెక్కించడానికి ప్రభుత్వాల లోని పలు శాఖలతో సమన్వయం చేసుకోవాల్సి ఉంటుంది.

# కొత్త రోడ్లు

>> పారు. 20 కి.మీ. కన్నా పొడవైన రాష్ట్ర హైవేలు మొత్తం 260 వరకు ఉన్నాయి. అంటే 10,200 కి.మీపొడవైన రాష్ట్ర హైవేలను పిపిపి విధానంలో చేపట్టేందుకు వీలుంది. వీటిలో అత్యధిక రద్దీ ఉన్న 1,332 కి.మీ పొడవైన 18 రహదారులను ఫేజ్ 1, ఏ కింద..., 40 కి.మీ. కన్నా ఎక్కువ పొడవున్న 67 రహదారులు మొత్తం 3,854 కి.మీ మేర ఫేజ్ 1, బీ కింద..., అలాగే, 20 నుంచి 40 కి.మీ. మధ్య ఉన్న 175 రహదారులు మొత్తం 5,039 కి.మీ. ఫేజ్ 2 కింద... అదనంగా 115 కి.మీ పొడవున్న యలమంచిలి గాజువాక, గాజుల మండ్యం (శ్రీసిటీ(సెజ్)రోడ్లు కూడా పిపిపి విధానంలో నిర్మించేందుకు ప్రతిపాదనలు రూపొందించారు. దీనిపై మరింత అధ్యయనం చేసి తుది నివేదిక ఇవ్వాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు.

# అల్పపీడనం కేంద్రీకృతం

>> దుకు పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయన్నారు. ఇది ఆ తదుపరి 48 గంటల్లో పశ్చిమ బెంగాల్, ఉత్తర ఒడిశా తీరాల వైపు కదులేందుకు అవకాశం ఉందని ప్రఖర్ జైన్ పేర్కొన్నారు. దీని ప్రభావంతో కోస్తాంధ్రలో ఆదివారం వరకు అక్కడక్కడ భారీ వర్షాలు నమోదయ్యేందుకు ఛాన్స్ ఉందన్నారు. మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లరాదని సూచించారు. పిడుగులతో కూడిన వర్షాల నేపధ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండి తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

అల్పపీడనం ప్రభావంతో శుక్రవారం శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురంమన్యం, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లోపలుచోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల్లో మోస్తారు నుంచి భారీ వర్షాలు కురిసేందుకు అవకాశం ఉందని వెల్లడించారు. మిగతా జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురిసేందుకు ఆస్కారం ఉందని తెలిపారు.

## వారం - వర్జ్యం

25-07-2025, శుక్రవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
శ్రావణ మాసం, దక్షిణాయణం
వర్ష ఋతువు, శుక్లపక్షం
పాడ్యమి రా.11.27
పుష్యమి సా.4.05
వర్జ్యం : తె.4.48-6.24
దు.ఉ.8.22-9.14, 2) మ.12.41-1.33
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం:** చర్చలు మందకొడిగా సాగుతాయి. బంధువుల నుండి కీలక సమాచారం అందుతుంది. అందరిలోనూ గుర్తింపు పొందుతారు.

**వృషభం:** ఉద్యోగులలో బాధ్యతలు పెరిగినా సమర్థవంతంగా నిర్వహిస్తారు. మీ ప్రయత్నాలు అనుకూలిస్తాయి.

**మిథునం:** కాంట్రాక్టులు దక్కించు కొంటారు. సేవాకార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు. ఇంటాబయటా అనుకూలం.

**కర్కాటకం :** జీవిత భాగస్వామ్య సలహాతో నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**సింహం:** సన్నిహితుల నుండి కీలక సమాచారం అందుకొంటారు. కుటుంబ సభ్యుల నుండి సాయం అందుతుంది.

**కన్య :** ఆర్థిక లావాదేవీలు కొంత నిరాశ పరుస్తాయి. ముఖ్యమైన పనులలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి.

**తుల :** సోదరులను కలిసి ఆనందంగా గడుపుతారు. ఆదాయమార్గాలు మెరుగు పడును. ఇంటా బయటా ప్రోత్సాహం.

**వృశ్చికం:** కళాకారులు, రాజకీయ, పారిశ్రామిక రంగాల వారికి ప్రభుత్వ రంగాల నుండి ఆహ్వానాలు అందుతాయి.

**ధనుస్సు:** ఆస్తి వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి. గృహ నిర్మాణ ఆలోచనలు కలిసి వస్తాయి.

**మకరం:** ఎంతో కాలంగా వేధిస్తున్న సమస్యలు కొంతవరకు తీరుతాయి. వృత్తి, వ్యాపారాలు లాభిస్తాయి.

**కుంభం:** కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన వుంటుంది. విలువైన వస్తు వస్త్రాభరణాలు కొనుగోలు చేస్తారు.

**మీనం :** దూరప్రాంతాల నుండి శుభ వార్తలు అందుకొంటారు. ప్రముఖులతో ఉత్తర ప్రత్యుత్తరాలు సాగిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# ఏవియేషన్ హాబ్‌గా ఎపి

>> 5 ఈవీ టోల్స్ కంపెనీలు, 2 ఎమ్ ఆర్ ఓ, 3 సిమ్యులేషన్స్ సెంటర్లు రానున్నాయి.

**మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనతో పెట్టుబడుల వరద..**

రాష్ట్రంలో మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనతో సుస్థిరమైన, నమ్మకమైన కంపెనీలు సంస్థలు, పరిశ్రమలు, భారీగా పెట్టుబడులు పెట్టడానికి రాష్ట్రానికి క్యూ కట్టడం, తద్వారా స్థానికంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరగడం ద్వారా నిరుద్యోగానికి అడ్డుకట్ట వేయగలమనేది మంత్రి బీసీ జనార్థన్ రెడ్డి విశ్వాసం. రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధే లక్ష్యంగా.. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పేరుగాంచిన సంస్థలతో అనునిత్యం ప్రత్యేకంగా చర్చలు జరపడం జరుగుతోంది.. గత వైసీపీ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ బ్రాండ్ ఇమేజ్‌ను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పూర్తిగా దిగజార్చిన క్రమంలో.. నేడు పెట్టుబడిదారుల్లో సడలిన నమ్మకాన్ని తిరిగి నిలబెట్టి, వారికి భరోసా కల్పించాల్సిన అవసరం కూటమి ప్రభుత్వంపై పడింది.

# ఆస్తిపన్ను మినహాయింపు

>> కలిగిస్తోందని నిపుణులు తెలుపుతున్నారు. 2047 నాటికి రాష్ట్రంలో వృద్ధులు 23 శాతంకి చేరే అవకాశం ఉందని సూచిస్తున్నారు. ప్రస్తుతం 13-15 శాతం మధ్య ఉన్నట్లు నిర్ధారించారు. రాష్ట్రంలో 12 శాతం మంది దంపతులకు పిల్లలు పుట్టే విషయంలో లోపాలున్నాయి. వీరిలో కొందరు సమస్య పరిష్కారానికి ఇన్ విట్రో ఫెర్టిలైజేషన్ ఐవీఎఫ్ చికిత్స కోసం వైద్యులను సంప్రదిస్తున్నారు. ఈ చికిత్స ఖర్చుతో కూడుకున్నది. సాధారణంగా మూడు సైకిల్స్‌లో చికిత్సను చేస్తారు. ఒక్కో సైకిల్‌కు రూ.85వేలు వరకు ఖర్చు అవుతుందని అంచనా. ఐవీఎఫ్ తర్వాత కొందరికి పిల్లలు పుడుతున్నారు. ఈ చికిత్సకు ప్రభుత్వ పరంగా ఆర్థికసాయం అందించాలని ముసాయిదాలో చేర్చారు. ముగ్గురు లేదా నలుగురు పిల్లలు కలిగిన వారికి ఆస్తి పన్ను మినహాయించాలని, మూడో బిడ్డను కన్న తల్లులకు ప్రోత్సాహకంగా రూ.50 వేల చొప్పున ఇవ్వాలని నాలుగోబిడ్డకూ ఈవిధానాన్ని కొనసాగించాలని నిర్ణయించినట్లు సమాచారం!

# రేపటినుంచి సిఎం సింగపూర్ పర్యటన

**విజయవాడ, జూలై 24, ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులను ఆకర్షించటమే లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సింగపూర్‌లో పర్యటించనున్నారు. ఈ నెల 26 నుంచి 31 తేదీ వరకు 6 రోజుల పాటు ఆయన ఆ దేశంలో పర్యటించి దిగ్గజ సంస్థల ప్రతినిధులు, యాజమాన్యాలు, ప్రముఖులు, పారిశ్రామిక వేత్తలతో భేటీ కానున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత దావోస్ పర్యటనకు వెళ్లిన సిఎం...రెండో విదేశీ పర్యటనగా సింగపూర్‌కు వెళుతున్నారు. బ్రాండ్ ఎపి ప్రమోషన్ తో రాష్ట్రానికి పెట్టుబడులను సాధించేందుకు ఈ పర్యటనను వేదిక చేసుకోనున్నారు. ప్రభుత్వం తీసుకు వచ్చిన నూతన పారిశ్రామిక పాలసీలు, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాలను వివరించి పెట్టుబడుదారులను ఆహ్వానించనున్నారు. పోర్టులు, ఎయిర్ పోర్టులు, హైవేలు, హార్బర్లు, భూముల లభ్యత, కనెక్టివిటీ, 1053 కి.మీ తీర ప్రాంతం, నిపుణులైన మానవ వనరులు గురించి వివరించనున్నారు. అలాగే పారిశ్రామిక వేత్తలను పెట్టుబడులు పెట్టాల్సిందిగా కోరనున్నారు. 6 రోజుల పర్యటనలో సీఈఓలు, కంపెనీల ప్రతినిధులతో భేటీ కానున్నారు. మొదటి రోజు సింగపూర్ సహా సమీప దేశాల్లో నివసిస్తున్న ప్రవాసాంధ్రుల సంఘం నిర్వహించే తెలుగు డయాస్పోరా సమావేశంలో ముఖ్యమంత్రి పాల్గొననున్నారు. ఎపిలో పెట్టబడులపై ఆయా దేశాల వారిని ఆహ్వానించనున్నారు.

# మంత్రి నిమ్మలపై దాడి కేసు సిఐడికి అప్పగింత

**పాలకొల్లు, జూలై 24, ప్రభాతవార్త :** గత వైఎస్సార్సీ ప్రభుత్వంలో మంత్రి నిమ్మల రామానాయుడుపై జరిగిన దాడికి సంబందించిన కేసును సిఐడికి అప్పగించారు. అప్పట్లో దాడి ఘటనపై పాలకొల్లు పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా, వైఎస్సార్సీ రాజకీయ ప్రమేయంతో కేసు నమోదు చేయలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే 2022లో చేసిన ఫిర్యాదును కేసుగా నమోదు చేశారు. నర్సాపురం డిఎస్పి విచారణనేపద్యంలో తాజాగా దీనిపై లోతుగాదర్యాప్తు జరిపేందుకు సిఐడికి బదలాయిస్తూ డిజిపి ఉత్తర్వులు జారీ చేశారు. విజయవాడ సిఐడి డిఎస్పీ మోహన్ నేతృత్వంలో అయిదుగురు సభ్యులతో కూడిన సిట్ ను ఏర్పాటు చేశారు. ఈ కేసుకు సంబందించి పూర్తి వివరాల్లోకి వెళ్తే 2022 లో వైసిపి ప్రభుత్వంలో పాలకొల్లు పట్టణ టిడ్కో గృహాల కాలనీ వద్ద జరిగిన గృహాల పంపిణీ కార్యక్రమం జరిగింది. అప్పటి మంత్రులు ఆదిమూలం సురేష్, కారుమూరి నాగేశ్వరరావు, కొట్టు సత్యన్నారాయణ, మరియు అప్పటి నర్సాపురం ఎమ్మెల్యే ముదునూరి ప్రసాద రాజు గార్లు పాల్గొన్నారు. ప్రొటోకాల్ ప్రకారం నాటి అధికారిక ఇళ్ళ పంపిణీ సభకు స్దానిక శాసన సభ్యుడు డాక్టర్. నిమ్మల రామానాయుడు అధ్యక్షత వహించవలసి ఉండగా, అధికారుల పిలుపు మేరకు సభాకార్యక్రమంలో పాల్గొనడానికి, సభావేదికపైకి అప్పటి స్దానిక ఎమ్మెల్యేగా ఉన్న నిమ్మల రామానాయుడు, అప్పటి ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ వేదిక పైకి ఎక్కుచుండగా, ప్రొటోకాల్ లేకుండా సభావేదిక కు సంబందం లేని, వైసిపి కార్యకర్తలు మరికొంతమంది కిరాయి మూకలను కుట్రపూరితంగా వేదికపై ఉంచి స్దానిక శాసనసభ్యులు నిమ్మల రామానాయుడు, ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ ను, వేదిక పైకి వస్తుండగా, వారిని రాకుండా నిరోధించి వారిపై భౌతిక దాడికి పాల్పడ్డారు.

# క్యూపిఐఎఐ భాగస్వామ్యం

>> దించు కునేందుకు అవకాశం ఏర్పడుతుందని ముఖ్యమంత్రి అభిప్రాయం వ్యక్తం చేశారు. వివిధ రంగాల్లో క్వాంటం కంప్యూటింగ్ సేవలు రాష్ట్రంలో వివిధ పంటల సాగులో కచ్చితత్వం, తెగుళ్లకు సంబంధించిన అంశాలను అంచనా వేసేందుకు క్వాంటం కంప్యూటింగ్ ఉపకరించాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. అదే సమయంలో వ్యవసాయ ఉత్పత్తి పెరిగేలా సూచనలు, సలహాలను సకాలంలో ఇవ్వటం ద్వారా రైతుల ఆదాయాలను మెరుగుపడేందుకు ఈ సాంకేతికత దోహద పడాలని సీఎం పేర్కొన్నారు. రాష్ట్రంలో నీటి వనరులను సమర్ధంగా నిర్వహించేందుకు వీలుగా క్వాంటం టెక్నాలజీని వాడాలన్నారు. వ్యాధుల నిర్ధారణ, మెడికల్ లాజిస్టిక్స్ తదితర అంశాల్లోనూ క్వాంటం సిమ్యులేషన్‌ను సమర్ధంగా వినియోగించవచ్చని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. యువతకు నైపుణ్యాలనుకల్పించే అంశంలోనూ క్వాంటం టెక్నాలజీ సహకారాన్ని తీసుకునేలా ప్రభుత్వం యోచన చేస్తోంది. క్వాంటం లాంటి ఆధునిక సాంకేతికత ద్వారా సామాన్య ప్రజల సామాజిక, ఆర్థిక పరిస్థితుల్ని మెరుగు పర్చేలా ప్రభుత్వం కార్యాచరణ చేస్తోంది. విద్య, పరిశోధన, ఇన్నోవేషన్ రంగాల్లో డీప్‌టెక్ ద్వారా సమాజానికి విస్తృత ప్రయోజనాలు కల్పించటమే ఉద్దేశంగా క్యూపిఐఎఐ, నేషనల్ క్వాంటం మిషన్, అమరావతి క్వాంటం వ్యాలీ పనిచేస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు.

# సిట్ విచారణకు శ్రావణ్ కుమార్

>> శ్రవణ్‌కుమార్ షెల్టర్ ఇచ్చినట్టు స్పష్టమైంది. దుబయ్‌లో తనకు ఉన్న ఫ్లాట్‌లోనే నిందితులుగా ఉన్న చాణక్య, కిరణ్‌కు ఆశ్రయం ఇచ్చారని తేల్చారు. ప్రస్తుతం శ్రవణ్ రావు తెలంగాణలో దర్యాప్తు జరుగుతున్న ఫోన్ ట్యాపింగ్‌లో కేసులో కీలక నిందితుడిగా ఉన్నారు. బిఆర్ఎస్ హయాంలో ఐటి సలహాదారుగా పని చేసిన శ్రవణ్‌రావు ఆంధ్రప్రదేశ్‌లో లిక్కర్ స్కామ్‌లో జోక్యం చేసుకున్నారని సిట్ అధికారులు అనుమానిస్తున్నారు. అందుకే ఆయనకు రెండు రోజుల క్రితం నోటీసులు ఇచ్చారు. గురువారం విచారణకు రావాలని ఆదేశించారు. దీంతో ఆయన ఇవాళ విచారణకు హాజరయ్యారు. లిక్కర్ ద్వారా వచ్చిన సొమ్మును దుబయ్ చేరవేయడంలో కిరణ్‌కుమార్ కీలక పాత్ర పోషించారని సిట్ ఇప్పటికే ఛార్జ్‌షీట్‌లో పేర్కొంది. కిరణ్‌తోపాటు చాణక్య కొరియర్లుగా వ్యవహరించాలని తెలిపింది. కిరణ్ అనేవ్యక్తి ఇప్పటి వరకు 29 సార్లు దుబయ్ వెళ్లినట్టు కూడా తెలిపింది. వెళ్లినప్పుడల్లా శ్రవణ్ ఫ్లాట్‌లోనే ఉన్నట్టు నిర్ధారించారు. దాన్ని షెల్టర్‌గా లిక్కర్ స్కామ్ నిందితులు వాడుతున్నట్టు తేల్చారు. వీళ్లంతా ఆ ఫ్లాట్‌లో ఉన్నప్పటికీ ఖాళీగా ఉన్నట్టే శ్రవణ్ చూపించారని స్పష్టమైంది. దీంతో ఆయన్ని పిలిచి ఈ విషయాలపై ప్రశ్నిస్తున్నారు.

శ్రవణ్ కేవలం ఫ్లాట్ అద్దెకు ఇచ్చారా లేకుంటే హవాలలో కూడా ఆయన పాత్ర ఉందా అనే కోణంలో ప్రశ్నిస్తున్నారు. అక్కడకు వచ్చిన తర్వాత కిరణ్, చాణక్య ఏం చేసేవాళ్లు. వీళ్లతో ఆయనకు ఏమైనా ఆర్థిక లావాదేవీలు జరిగాయా అనే విషయంపై ఆరా తీస్తున్నారు. ఇప్పటికే ఆ ఫ్లాట్‌లో వీళ్లు ఉన్నట్టు సాంకేతిక ఆధారాలు సేకరించిన అధికారులు వాటిని ఆయన ముందు పెట్టి ప్రశ్నించనున్నారు. బ్యాంకు అకౌంట్ వివరాలు కూడా చెక్ చేసే అవకాశం ఉందని తెలుస్తోంది. మద్యం కుంభకోణంలో ప్రధాన నిందితుడైన రాజ్ కసిరెడ్డికి కూడా శ్రవణ్‌కుమార్‌కు సాన్నిహిత్యం ఉందని తేలింది. ఆ వివరాలపై కూడా కూపీ లాగతున్నారు.

25-07Pg3exHMNWJQEKLTP.qxd:25-07Pg3exHMNWJQEKLTP.qxd 1/1/02 7:55 AM Page 1





పవన్ కల్యాణ్‌కు కరచాలనం చేస్తున్న సిఎం చంద్రబాబు

## హరిహర వీరమల్లు సూపర్‌హిట్ కావాలి

### - సిఎం చంద్రబాబు

**విజయవాడ,జూలై 24,ప్రభాతవార్త ప్రతినిధి:** పవన్‌కళ్యాణ్ నటించిన హరిహర వీరమల్లు' సూపర్‌హిట్ కావాలని సిఎం చంద్రబాబు ఆకాంక్షించారు. చిత్రం విడుదల సందర్భంగా ఎక్స్ వేదికగా శుభాకాంక్షలు తెలిపారు. 'పవన్ అభిమా నులు, ప్రేక్షకులు ఎన్నాళ్ళుగానో ఎదురుచూస్తున్న హరిహరి వీరమల్లు వారి ముందుకు వచ్చింది. డిప్యూటీ సిఎంగా కీలక భాధ్యతలు నిర్వర్తిస్తూనే...సమయాన్ని సర్ధుబాటు చేసుకొని పవన్ నటించిన ఈ సినిమా అన్ని వర్గాలనూ ఆకట్టుకోవాలని ఆకాంక్షిస్తున్నాను' అని చంద్రబాబు పేర్కొన్నారు. చంద్రబాబ మాటలు విజయ సంకేతాలు -డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్ గత పదేళ్ళలో సిఎం చంద్రబాబుతో పలుసార్లు సమావేశమైనా ఎప్పుడూ సినిమాల ప్రస్తావన రాలేదు. ఈ రోజు హరిహర వీరమల్లు చిత్ర విజయాన్ని కాంక్షించినందుకు ఆయనకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. ఆ మాటలు విజయ సంకేతాలు. నా భాధ్యతలు నిర్వర్తిస్తూనే...సినిమాలో నటించే వెసులుబాటు కల్పించారు'అని హరిహర వీరమల్లు సినిమా విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ సిఎం చంద్రబాబు పెట్టిన పోస్టుపై పవన్ కళ్యాణ్ స్పదించించారు. ఇక మంత్రి మండలి సమావేశం సందర్భంగా ఎదురుపడ్డ సీఎం చంద్ర బాబు,డీసీఎం పవన్ కల్యాణ్‌ను ఆప్యాయంగా పలకరించారు.కరచాలనం చేసారు.

## ఆందోళన వద్దు.. త్వరలోనే మిగిలిన సొమ్ము జమచేస్తాం

### సాంఘిక సంక్షేమ శాఖ డైరెక్టర్

**విజయవాడ,జూలై 24.ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్ పాఠశాలలు/కళాశాలల్లో 9, 10 తరగతులు, ఇంటర్మీడియట్ 1, 2వ సంవత్సరం చదువుతున్న షెడ్యూల్డ్ కుల విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు సాంఘిక సంక్షేమ శాఖ డైరెక్టర్ విజ్ఞప్తి చేసారు.ఈ మేరకు సాంఘిక సంక్షేమశాఖ ఒక ప్రకటనను విడుదల చేసింది.

రాష్ట్రంలో 9,10 తరగతులు, ఇంటర్మీడియట్ 1,2 సంవత్సరం చదువుతున్న ఎస్సీ విద్యార్థులు 3.93 లక్షల మంది ఉన్నారు. తల్లికి వందనం పథకంలో వీరికి సంబంధించి కొంత వాటాను కేంద్రం భరిస్తుంది. ఆ సొమ్ము బ్యాంక్ లింకేజి అయిన విద్యార్థులు/ తల్లి దండ్రుల అకౌంట్ లో మరో 20రోజుల్లో జమ అవుతుంది. విద్యా సంవత్సరం ప్రారంభంలోనే వారికి ఆర్థిక వెసలుబాటు కల్పించాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఆ కేటగిరీలోని విద్యార్థులకు తమ వాటా నిధులు రూ.382.66 కోట్లు జమ చేసింది. ఈ కారణంగా 9, 10 తరగతులు చదివే ఎస్సీ డే స్కాలర్ విద్యార్థులకు సంబంధించి వారి తల్లి బ్యాంకు ఖాతాకు రూ.10,900/ , హాస్టల్ విద్యార్థుల తల్లి బ్యాంకు ఖాతాకు రూ.8,800/ చొప్పున జమ చేయడం జరిగింది.

అదేవిధంగా ఇంటర్మీడియట్ 1, 2వ సంవత్సరం చదువుతున్న ఎస్సీ విద్యార్థులకు రూ.5,200/ నుండి రూ.10,972/ వరకు నేరుగా విద్యార్థుల సొంత బ్యాంకు ఖాతాలకు జమ చేయబడింది.

## జనాభా పెరుగుదల మేరకు ఆహార ఉత్పత్తులు పెంచాలి

### - వ్యవసాయ అనుబంధరంగాలలో 8.8 శాతంవృద్ధిరేటుతో అగ్రస్థానంలో రాష్ట్రం : గవర్నర్ అబ్దుల్ నజీర్



విద్యార్థినికి పట్టా ప్రధానం చేస్తున్న గవర్నర్

**గన్నవరం, ఉంగుటూరు, జులై 24, ప్రభాతవార్త :** శరవేగంగా పెరుగుతున్న దేశ జనాభాకు అనుగుణంగా ఆహార ఉత ్పత్తు_లను పెంచాల్సిన ఆవశ్యకత ఉందని రాష్ట్రగవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ అభిప్రాయం వ్యక్తం చేసారు. ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం 57వ స్నాతకోత్సవాన్ని గురువారం ఉదయం కృష్ణాజిల్లా, ఉంగుటూరు మండలం ఆత్కూరు గ్రామంలోని స్వర్ణభారత్‌ట్రస్ట్ ఆడిటోరియంలో నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన గవర్నర్ వ్యవసాయపరిశోధనలో ప్రతిభ కనపరచిన శాస్త్రవేత్తలకు బహుమతులు అందించారు. 46 మందికి డాక్టరేట్‌లు, 196మందికి పోస్టుగ్రాడ్యుయేట్, 1420మంది గ్రాడ్యుయేట్‌లకు పట్టాలు ప్రధానం చేసారు. ఈసందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ 2050 నాటికి దేశజనాభా 1.6 బిలియన్‌లకు పెరిగే అవకాశం ఉందని, ఈమేరకు ఆహార ఉత్పత్తులకు డిమాండ్ 400 మిలియన్ టన్నులకు చేరుకుంటుందన్నారు. పెరుగుతున్న జనాభాకు సరిపడా ఆహారధాన్యాలు, పప్పుదినుసులు తదితర ఆహార ఉత్పత్తులను పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకోసం తక్కువ స్థలంలో అధిక దిగుబడులిచ్చే నూతన వంగడాలను సృష్టించాలని వ్యవసాయ శాస్త్రవేత్తలకు సూచించారు. 2024-25 సంవత్సరంలో వ్యవసాయ అనుబంధ రంగాలలో మన రాష్ట్రం 8.8శాతం వార్షిక వృద్ధిరేటు సాధించి దేశంలోనే ప్రధమస్థానంలో నిలవటం అభినందనీయమన్నారు. దేశ జిడిపికి వ్యవసాయ రంగం 16శాతం వరకు దోహదపడిందని, ఈరంగంలో దేశవ్యాప్తంగా 46.1శాతం మందికి ఉపాధినిస్తున్నట్లు వివరించారు. మనదేశం తృణధాన్యాల ఉత్పత్తిలో స్వయం సంవృద్దిని సాధించిందని, పోషకాహారలోప సమస్యల నివారణకు పప్పుధాన్యాల ఉత్పత్తిపై దృష్టిసారించాల్సిన అనవరం ఉందని తెలిపారు. ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం మన ఒక్కరాష్ట్రానికే కాకుండా దేశం వ్యాప్తంగా సేవలు అందిస్తుందన్నట్లు గవర్నర్ పేర్కొన్నారు. ఈవిశ్వవిద్యాలయం శాస్త్రవేత్తల నిరంతర కృషి ఫలితంగా 2023-24లో జాతీయస్థాయిలో అధికదిగుబడినిచ్చే 25 రకాల మేలైన వంగడాలను విడుదల చేసినట్లు చెప్పారు. తద్వారా రైతుల ఆదాయం పెంపొందించటంలో సహాయపడినట్లు తెలిపారు. ఈవిశ్వవిద్యాలయం వివిధ పంటలలో 10,215 క్వింటాళ్ళ బ్రీడర్ విత్తనాలు, 17,240 క్వింటాళ్ళ ఫౌండేషన్ ధృవీకరణ విత్తనాలు ఉత్పత్తి చేయటంతోపాటు వాటిని ప్రభుత్వ ప్రయివేటు సంస్థల ద్వారా రైతులకు అందించినట్లు గవర్నర్ తెలిపారు. కృషివిజ్ఞాన కేంద్రాలు, ఏరువాక కేంద్రాలు, క్షేత్రపరిశీలనలు, చీడపీడల నిర్ధారణ సర్వేల ద్వారా అధిక ఉత్పాదకతను, ఆహార భద్రతను సాధించటానికి ఈవిశ్వవిద్యాలయం చేసిన కృషి మరువలేనిదన్నారు.

మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా పంటలు సాగుచేసుకుని రైతులు లాభాల బాట పట్టాలని రైతులకు సూచించారు.

## దేశంలోనే అత్యుత్తమంగా మంగళగిరి జెమ్స్ అండ్ జ్యుయలరీ పార్కు!

### అధికారులతో మంత్రి నారా లోకేష్ సమీక్ష



**మంగళగిరి,జులై 24, ప్రభాతవార్త :** దేశంలో అత్యుత్తమ మోడల్ లో మంగళగిరి జెమ్స్ అండ్ జ్యుయలరీ పార్కు నిర్మాణం చేపట్టాలని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. మంగళగిరి జెమ్స్ అండ్ జ్యుయలరీ పార్కు ఏర్పాటుపై అధికారులతో మంత్రి సమీక్షి ంచారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... మంగళగిరిలో ఏర్పాటు చేయబోతున్న జెమ్స్ అండ్ జ్యుయలరీ పార్కుతో పాటు కేంద్ర ప్రభుత్వ సహకారంతో కామన్ ఫెసిలిటీ సెంటర్ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశించారు. ఇందులో ఆభరణాల తయారీలో ప్రపంచస్థాయి శిక్షణ అందించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. దేశంలో టాప్ 20 ఆభరణాల తయారీసంస్థలు మంగళగిరి పార్కులో తయారీ యూనిట్లు, రిటైల్ షాపులు స్థాపించేలా అవసరమైన సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. ఉడిపిలోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ జెమ్స్ అండ్ జ్యుయలరీ (ఐఐజిజె) పనితీరును అధ్యయనం చేయాలని అధికారులకు సూచించారు. దీనిపై స్కిల్ డెవలప్ మెంట్ సిఇఒ గణేష్ కుమార్ స్పందిస్తూ త్వరలో ఏర్పాటుచేసే కామన్ ఫెసిలిటీ సెంటర్, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ద్వారా ప్రతిఏటా 4వేలమందికి అధునాతన ఆభరణాల తయారీలో శిక్షణ ఇచ్చేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు.

## నవయుగ కవిచక్రవర్తి గుర్రం జాషువాకు వైఎస్ జగన్ నివాళులు

**విజయవాడ,జూలై24,ప్రభాతవార్తప్రతినిధి:** నవ యుగ కవిచక్రవర్తి గుర్రం జాషువా వర్ధంతి సందర్భంగా వైఎస్సార్‌సిపి అధినేత వైఎస్ జగన్‌మోహనరెడ్డి ఆయనకు ఘన నివాళు లర్పించారు. వైఎస్ జగన్ ట్విట్టర్ వేదికగా జాషువాను జగన్‌ను స్మరించుకున్నారు. కవిత్వం ద్వారా సామాజిక విప్లవానికి బీజం వేసిన నవయుగ కవి చక్రవర్తి గుర్రం జాషువా అన్నారు.జలన్యాయానికి వ్యతిరేకంగా,దళితుల హక్కుల కోసం ధైర్యంగా నిలబడి రచనలు చేసిన గొప్ప వ్యక్తి ఆయన'అని నివాళు లర్పించారు. తెలుగు సాహిత్యానికి విశ్వవ్యాప్త గుర్తింపు తీసుకుని వచ్చిన మహనీయుడు జాషువా అన్నారు.ఆయన ప్రతి రచన జీవితానుభవాలనుంచి వచ్చిందన్నారు.

## 120కిలోల గంజాయితో 8మంది అరెస్ట్

### - నిందితుల నుండి మూడు కార్లు, 9 సెల్ ఫోన్లు స్వాధీనం - పరారైన మరో నిందితుడిని అరెస్టు చేసేందుకు చర్యలు - విజయనగరం ఎస్పీ వకుల్ జిందాల్

**విజయనగరం, జూలై 24 ప్రభాతవార్త ప్రతినిధి:** విజయనగరం జిల్లా భోగాపురం మండలం రాజాపులోవ వద్ద భోగాపురం పోలీసులు మరియు ఈగల్ పోలీసులకు వచ్చిన ఖచ్చితమైన సమాచారం మేరకు విజయనగరం నుండి మూడు కార్లలో వస్తున్న 8మంది వ్యక్తులను అదుపులోకి తీసుకొని, వారి వద్ద నుండి 47 ప్యాకెట్లలోగల 120కిలోల గంజాయిని,



తొమ్మిది సెల్ ఫోన్లను సీజ్ చేసినట్లు గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో వివరాలను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ వెల్లడించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ జూలై 24న భోగాపురం పోలీసులకు వచ్చిన ఖచ్చితమైన సమాచారంతో రాజాపులోవ జంక్షన్ వద్ద వాహన తనిఖీలు చేపట్టగా, విజయనగరం నుండి మూడు కార్లలో వస్తున్న ఎనిమిది మంది వ్యక్తులను అదుపులోకి తీసుకొని, వారి వద్ద నుండి 47 ప్యాకెట్లులో గల 120కిలోల గంజాయి, 9 సెల్ ఫోన్లు, ఒడి 05 హెచ్ 8352 నంబరుగల ఆల్టో కారు, ఓఆర్ 15ఎం 7782 నంబరు గల సాంత్రో కారు, యుపి 24 బిఎల్ 0902 నంబరు గల షిఫ్ట్ కారును సీజ్ చేసామన్నారు. పట్టుబడిన నిందితుల్లో కొర్రా కిరణ్ (21), మనోజ్ బిసాయ్ (20), బిజేంద్ర (46), పాజిల్ (30), ముఖ్తర్ అహ్మద్ (43), రామ్మోహన్ (21), సోను (34), శిల్పి (30)లుగా విచారణలో గుర్తించామన్నారు. నిందితులు గంజాయిని ఉత్తర ప్రదేశ్, ఢిల్లీలకు రవాణా చేయాలనే ఉద్దేశ్యంతో ఒడిస్సా రాష్ట్రంకు చెందిన గంజాయి వ్యాపారులతో సంబధాలున్నాయన్నారు. అజిత దడక అలియాస్ ఒజి అలియాస్ మహేష్ దడక అనే నిందితుడు పరారయ్యారని, అతడిని త్వరలో పట్టుకుంటామని జిల్లా ఎస్పీ తెలిపారు. ఢిల్లీ, ఉత్తర ప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన నిందితులకు ఒడిస్సాలో గంజాయి వ్యాపారులతో ఉన్న పరిచయాలతో గంజాయిని ఒడిస్సాలో కొనుగోలు చేసి, ట్రెయిన్, కార్లలో ఢిల్లీ, ఉత్తర ప్రదేశ్ రాష్ట్రాలకు తరలించేందుకు ప్రణాళిక రూపొందించుకున్నట్లుగా తెలిపారు.

## మద్యం ముడుపుల కేసులో శర్వాణి డిస్టిలరీస్ డైరెక్టర్ చంద్రారెడ్డికి నోటీసులు

**విజయవాడ,జూలై24,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ మద్యం ముడుపుల కేసులో శర్వాణీ డిస్టిలరీస్ డైరెక్టర్ చంద్రారెడ్డికి ఈడీ నోటీసులు పంపింది. అక్రమ నగదు లావాదేవీల నిరోధక చట్టానికి (పీఎంఎల్ఏ) చట్టం క్రింద ఈడీ కేసు దర్యాప్తు చేసోస్తుంది. ఈ నెల 28న విచారణకు హాజరుకావాలని చంద్రారెడ్డికి నోటీసులు ఇచ్చింది. ఇప్పటికే సిట్ అధికారుల నుంచి పూర్తి సమాచారం సేకరించిన ఈడీ...సిట్ ప్రిలిమినరీ ఛార్జిషీటు వేయడంతో దర్యాప్తు ప్రారంభించింది.ఆంధ్రా బ్రాండ్ పేరిట భారీగా మద్యం తయారీ అయింది. ఏపీ బేవరేజెస్ కార్పొరేషన నుంచి ఈ బ్రాండ్ భారీగా కొనుగోళ్ళు జరిగాయి. ఇపపటికే సిట్ అధికారుల నుంచి మద్యం కేసుకు సంబంధించి పూర్తి సమాచారం ఈడీ సేకరించింది. ఇక వరుసగా దర్యాప్తు ప్రారంభించాలని ఈడీ నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే సిట్ ప్రిలిమినరీ ఛార్జిషీటు వేయడంతో దర్యాప్తు ప్రారంభించింది.

## అసాంఘిక శక్తులకు అడ్డాగా మారిన రైల్వే కాలనీలు

### - కాలనీలను సందర్శించిన డిఆర్ఎం గుప్తా

**గుంతకల్లు రైల్వే, జూలై 24,ప్రభాతవార్త** అసాంఘిక శక్తులకు రైల్వే డివిజనల్ ప్రధాన కేంద్రమైన గుంతకల్లు రైల్వే కాలనీలు అడ్డాగా మారింది. పట్టణంలో అధికభాగం రైల్వే ప్రాంతాలతోనే ఉంది. ముంబై-చెన్నై ప్రధాన రైలు మార్గం దక్షిణాదిన పోర్టర్ లైన్, శాంతినగర్, అరవింద్ నగర్,రైల్వే కోర్టు, ట్విన్‌లైన్,రైల్వే గ్రౌండ్,కమ్యూనిటీహాల్, డివిజనల్ రైల్వే ఆసుపత్రి, విద్యుత్ లోకోషెడ్,డీజిల్ షెడ్,డిటిటిసి,ఇంజనీరింగ్ ట్రైనింగ్ సెంటర్,డిఇఎన్ సెంట్రల్ తదితర కార్యాలయాలు వందలాది రైల్వే సిబ్బంది,క్వార్టర్సు లు ఉన్నాయి. అలాగే ముంబై-చెన్నై ప్రధాన రైలు మార్గం ఉత్తరాదిన డిఆర్ఎం కార్యాలయం, రైల్వే ఎస్పీ కార్యాలయం,వివి నగర్,ప్రభాత్ నగర్,మోహిద్దీనాబాద్,హనుమాన్ నగర్‌లలో వివిధ రైల్వే కార్యాలయాలు,రైల్వే సిబ్బంది నివాసగృహాలు,అతిథి గృహాలున్నాయి. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా సంబంధిత రైల్వే అధికారులు ఇటీవల కాలంలో రైల్వే ప్రాంతాలలో సిసి కెమెరాలను ఏర్పాటు చేయడంతో పాటుగా ప్రహారీగోడలను సైతం నిర్మిస్తున్నారు. అర్బన్ సిఐ మనోహార్ పర్యవేక్షణలో వన్‌టౌన్ పోలీసులు,రోజుకు రెండు పర్యాయాలు రైల్వేకాలనీలలో గస్తీ తిరుగుతున్నారు. ముఖ్యంగా డీజిల్ షెడ్ రోడ్డులోని అంబేద్కర్ పార్ క్, సమీప ప్రాంతాల్లో శాంతినగర్ వాటర్ ట్యాంకుల వద్ద పట్టపగలు బహిరంగంగా మద్యం సేవించడం, గంజాయి,డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలు సేవించి మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నారు. సమయం చూసి కాపుకాసి ఇళ్లలో చొరబడటం దొరికింది. దొరికినకాటికి చోరీలకు పాల్పడటం సర్వసాధారణమైంది. ఇటీవల ఓ లోకోపైలట్ ఇంటిలో చొరబడిన వ్యక్తులను ఇంటి యజమాని పట్టుకొని వన్‌టౌన్ పోలీసులకు అప్పగించారు.

## తిరుమలలో మరో మినీసచివాలయం!

### - పాత అన్నపూర్ణ క్యాంటీన్ స్థానంలో అధునాతన సిఆర్‌ఒ

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** రాష్ట్రప్రభుత్వం తరహాలో అనేక శాఖలతో పాలనసాగించే సచివాలయం తరహాలో హిందూ ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానంలో మినీసచివాలయం(తిరుపతిలోని పరిపాలనభవనం)లాగే తిరుమలలో కూడా మరో మినీసచివాలయం నిర్మాణానికి అధికారులు కసరత్తు మొదలుపెట్టారు. ఇప్పటికే తిరుమలలో ఉన్న కేంద్రీయ విచారణ కార్యాలయం (సిఆర్‌ఒ)భవనం పాతది కావడం ,భక్తుల సేవలకు తగ్గట్లు సౌకర్యాలు లేకపోవడంతో నూతన సిఆర్‌ఒ భవనాన్ని అత్యాధునిక హంగులతో అన్ని విభాగాలు ఒకే ప్రాంగణంలో ఉండేలా నిర్మాణం చేయనున్నారు. దీనిపై తాజాగా టిటిడి పాలకమండలి ఛైర్మన్ బిఆర్‌నాయుడు ఆమోదముద్ర వేశారు. తిరుమలలో ప్రధానంగా వసతి కల్పన, దర్శనం, పరకామణి పర్యవేక్షణ, అదనపు ఇఒ కార్యాలయం, జెఇఒ కార్యాలయం ,డిప్యూటీ ఇఒలు, రెవెన్యూ,పంచాయతి విభాగాలు,కీలకమైన విజిలెన్స్ విభాగం, కమాండ్ కంట్రోల్ రూమ్ ఇతరత్రా విభాగాలు ఒక్కోచోట ఉన్నాయి. వీటన్నిటినీ ఒకే గొడుగుక్రిందకు తీసుకువచ్చేలా అందరు అధికారులు ఒకేప్రాంగణంలో అందుబాటులో ఉండి భక్తులకు సేవలందించడంలో సమన్వయంగా పనిచేసేలా చూడాలనేది ప్రస్తుత బోర్డు ,అధికారుల ఆలోచన. దీనిపై ఇప్పటికే తీసుకున్న నిర్ణయం మేరకు డిఎంబి రోడ్డులోని పాత అన్నపూర్ణక్యాంటీన్ భవనాన్ని సిఆర్‌ఒగా అధునాతనంగా నిర్మించేందుకు ప్రతిపాదనలు తయారుచేశారు. ఈభవనం చుట్టూ సరైన పార్కింగ్ సౌకర్యం కూడా కల్పించేదిశగా అడుగులు వేయనున్నారు. ఈ విషయంపై టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ప్రత్యేక దృష్టి సారించారు.. టిటిడిలో ప్రస్తుతం 7,300మంది వరకు వివిధ హోదాల్లో ఉద్యోగులు, అధికారులు, సిబ్బంది పనిచేస్తున్నారు. వీరిలో 2వేలమంది వరకు తిరుమలలోనే ఉన్నారు. టిటిడి పరిపాలనలో మినీసెక్రటేరియట్ పరిపాలన కార్యాలయం సముదాయం ఉండాలనే ముందుచూపుతో అధికారులు ఆలోచన ఉంది.

## బిసి హాస్టళ్లలో క్రీడలను ప్రోత్సహించే ప్రణాళిక : మంత్రి సవిత

**విజయవాడ,జూలై24,ప్రభాతవార్తప్రతినిధి:** క్రీడల్లో బీసీ హాస్టళ్ల విద్యార్థులు రాణించేలా ప్రణాళికలు రూపొందించామని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. హాస్టళ్లలో క్రీడా వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యమిస్తున్నామన్నారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో మంత్రి సవితను శాప్ ఛైర్మన్ రవినాయుడు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బీసీ హాస్టళ్లలో క్రీడా వసతుల కల్పనపై ఇరువురు చర్చించారు. అనంతరం మంత్రి సవిత మాట్లాడుతూ, విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలు ఎంతో అవసరమన్నారు. తల్లిదండ్రులకు, ఇంటికి దూరంగా ఉండే విద్యార్థులకు క్రీడలు ఎంతో ఉపశమనం కలిగిస్తూ మానసిక ఒత్తిడిని దూరం చేస్తాయన్నారు. అదే సమయంలో క్రీడల్లో సత్తా చాటే విద్యార్థులకు బంగారు భవిష్యత్తు ఉంటుందన్నారు. ఈ నేపథ్యంలో, బీసీ హాస్టళ్లు, ఎంజేపీ స్కూళ్లో క్రీడలకు అధిక ప్రాధాన్యమిస్తున్నామన్నారు. ఇప్పటికే స్పోర్ట్స్ కిట్లు విరివిగా అందజేస్తూ, మండల, జిల్లా, జోనల్, రాష్ట్ర స్థాయి పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. ఎందరో విద్యార్థులు పలు క్రీడల్లో సత్తా చాటుతున్నారన్నారు.

# తిరుమల సమాచారం

## వేంకటేశ్వరస్వామి సేవలో జీవితం అంకితం

### - హైదరాబాద్ వనస్థలిపురంలోని 'ఆనందనిలయం' టిటిడికి విరాళం - విశ్రాంత ఐఆర్ఎస్ అధికారి భాస్కర్‌రావు భక్తిభావం



**తిరుమల,జూలై 24ప్రభాత వార్తప్రతినిధి:** తన జీవితం దేవదేవుడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి సేవలో అంకితం కావాలని ఆకాంక్షించిన విశ్రాంత ఐఆర్ఎస్ అధికారి స్వర్గీయ వైవిఎస్ఎస్ భాస్కర్‌రావు తనకు చెందిన 3కోట్ల రూపాయలు విలువైన నివాసగృహాన్ని, 66లక్షలు రూపాయలు నగదు విరాళంగా వీలునామాతో ప్రకటించారు. హైదరాబాద్ వనస్థలిపురంలోని 3,500 చదరపు అడుగులు గల "ఆనందనిలయం"భవనాన్ని ఆధ్యాత్మిక కార్యకలాపాల కోసం ఉపయోగించాలన్న ఉద్దేశ్యంతో ఆయన టిటిడికి విరాళంగా ఇస్తున్నట్లు వీలునామారాశారు. అంతేగాక ఆయన ఫెన్షన్ బ్యాంకు ఖాతాలో ఉన్న 66లక్షలు రూపాయలు నగదును వివిధ పథకాలకు అందేలా చూసుకున్నారు. ఈ మొత్తాన్ని గురువారం మధ్యాహ్నం ఆయన కోరిక మేరకు ట్రస్టీలు ఎం.దేవరాజ్‌రెడ్డి,వి.సత్యనారాయణ, బి.లోకనాథ్‌లు వీలునామా ప్రకారం టిటిడికి చెందాల్సిన ఆస్తి పత్రాలు, చెక్కులను శ్రీవారి ఆలయంలోపల రంగనాయకుల మండపంలో టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరికి అందజేశారు. తన ఖాతాలో బ్యాంకులో దాచుకున్న నగదును టిటిడి ఎస్వీ అన్నప్రసాదం ట్రస్ట్‌కు 36లక్షలు, ఎస్వీ సర్వశ్రేయస్‌ట్రస్ట్‌కు 6లక్షలు, ఎస్వీ వేదపరిరక్షణ ట్రస్ట్‌కు 6లక్షలు, ఎస్వీ గోసంరక్షణ ట్రస్ట్‌కు 6లక్షలు, ఎస్వీ విద్యాదానట్రస్ట్‌కు 6లక్షలు, శ్రీవాణిట్రస్ట్‌కు 6లక్షలు విరాళంగా అందించాలని ఆయన వీలునామాలో కోరారు. ఈమేరకు ట్రస్టీలు ఈ మొత్తాన్ని టిటిడికి అందించారు. ఈ సందర్భంగా తిరుమలలో భాస్కర్‌రావు ట్రస్టీలను టిటిడి అదనపు ఇఒ వెంకయ్యచౌదరి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

## సాలకట్ల బ్రహ్మోత్సవాలకు ఆలయ గోపురాలు, ప్రాంగణం అలంకరణలు



**తిరుమల,జూలై 24ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలలో ఏడాదిలో తొమ్మిదిరోజులు వరుసగా జరిగే వార్షిక బ్రహ్మోత్సవాలకు కలియుగవైకుంఠంగానే టిటిడి అలంకరణలతో తీర్చిదిద్దుతుంది. ఇందులో భాగంగానే సెప్టెంబర్ 23నుండి మొదలుకానున్న శ్రీవారి సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలకు తిరుమలలో ఏర్పాట్లు వేగంగా సాగుతున్నాయి. తొమ్మిదిరోజులు పాటు జరిగే దేవుని ఉత్సవాలకు దేశవిదేశాల ఉండి అశేషంగా భక్తులు తరలివస్తారనే ముందుచూపుతో అన్ని విధాలా అవసరమైన ఏర్పాట్లు, సౌకర్యాలు,గ్యాలరీలు నిర్మాణం, ఆలయానికి ఎదురుగా చలువపందిళ్ళు, జర్మన్‌షెడ్లు,ఆస్థాన మండపం వద్ద భక్తులు వానకు తడవకుండా ఉండేలా షెడ్లు నిర్మాణం జరుగుతోంది. ఆలయం పై బాగంలో విద్యుత్‌అలంకరణలు, ఆలయ ప్రాంగణం ప్రహారీగోడలపై ఆధ్యాత్మికత ఉట్టిపడేలా విద్యుద్దీపాల చిన్నపాటి కటౌట్లు ఏర్పాటుచేసే పనులు మొదలయ్యాయి. గురువారం ఉదయం టిటిడి విద్యుత్‌శాఖ సిబ్బంది ఈ పనులు చేపట్టడం మొదలుపెట్టారు. మాఢవీధుల్లో ఎండకు.వానకు రక్షణగా గ్యాలరీలు నిర్మితమవుతున్నాయి. ఇంజనీరింగ్ పనులు జోరుగా సాగుతున్నాయి. ఈ ఏడాది సాలకట్ల బ్రహ్మోత్సవాలు మాత్రమే జరగనున్నాయి.ఈ వాహనసేవలను భక్తుల మధ్య జరిపించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం సిద్దమవుతోంది. ఆలయం పరిసరాలు ,మాఢవీధుల్లో గ్యాలరీలు, ఇనుప పైపులతో నింపేస్తున్నారు. బ్రహ్మోత్సవాలకు కొండను సర్వాంగసుందరంగా ముస్తాబుచేసే పనులు ఆరంభమయ్యాయి.

## అన్నప్రసాదం ట్రస్ట్‌కు భూరి విరాళం - రూ.2కోట్లు అందజేత



తిరుమల,జూలై 24ప్రభాతవార్తప్రతినిధి: ధార్మికసంస్థ తిరుమలతిరుపతిదేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పలు ట్రస్ట్‌లు, పథకాలకు భక్తులైన దాతలు తమ వంతుగా విరాళాలందించి అవసర మైన వారికి సేవ లందించేందుకు ముం దుకు వస్తున్నారు. ఇందులో భాగంగా తిరుమలకు వచ్చిన భక్తులు ఆకలిఅనేది తెలియకుండా రుచిగా శుచిగా అన్నప్రసాదాలు అందిస్తున్న ఎస్వీ అన్నప్రసాదం ట్రస్ట్‌కు ఓ దాత భూరీగా 2కోట్ల రూపాయలు విరాళం అందించారు. గురువారం ఉదయం హైదరాబాద్‌కు చెందిన ట్రినిటి కంబైన్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఎస్వీ అన్నప్రసాదం ట్రస్ట్‌కు వేర్వేరుగా చెక్కుల రూపంలో ఆ సంస్థ ప్రతినిధులు 2కోట్లు విరాళాలను టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరికి అందజేశారు. దాత ప్రతినిధులను ప్రత్యేకంగా అభినందించారు.

## దేవుని దర్శనంతో సంతోషం: ప్రముఖులు



**తిరుమల,జూలై 24ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ మంచి జరగాలని, ప్రజలు సంతోషంగా ఉండాలని స్వామివారిని వేడుకున్నట్లు పలువురు ప్రముఖులు తెలిపారు. గురువారం ఉదయం విఐపి బ్రేక్‌లో రాష్ట్ర ఎస్సీఎస్టీకమిషన్ ఛైర్మన్ డివిజి శంకర్‌రావు, తమిళనాడు డిజిపి శంకర్‌జీవాల్. నటుడు రఘుకారుమంచి, భారతీయ వ్యవస్థాపకరాలు జెట్‌సెట్‌గో ఛైర్మన్ కనికా టేక్రివాల్ వేర్వేరుగా ఆలయంలోనికి చేరుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు దర్శనం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## అలిపిరి తనిఖీ కేంద్రానికి ఆధ్యాత్మిక శోభ - విస్తరణ పనులు మొదలు

**తిరుమల,జూలై 24ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకు ప్రతినిత్యం లక్షమందివరకు వస్తున్న భక్తులు తొలుత ప్రవేశించే ప్రధాన ద్వారం అలిపిరి తనిఖీ కేంద్రానికి ఆధ్యాత్మిక శోభ తీసుకువచ్చే పనులు మొదలయ్యాయి. అంతేగాక ఈ తనిఖీకేంద్రం మార్గాలను కూడా విస్తరించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. తిరుమల క్షేత్ర వైభవాన్ని అలిపిరిలోనే భక్తులు తెలుసుకునేలా బేస్‌క్యాంప్ ఏర్పాటుతోబాటు మహామండపంలోకి వచ్చేలాగా కొత్త డిజైన్లతో మార్పులు చేయనుంది.

### కామన్‌వేడినీళ్ల స్నానపుగదులు క్లోజ్

**తిరుమల,జూలై 24ప్రభాత వార్తప్రతి నిధి:** తిరుమ లలో సామాన్య భక్తులకు వేడినీళ్ళు అందించే కామన్‌స్నానపుగదుల ు మూతబడ్డాయి. ఈ గదులు గత నెల రోజులుగా తెరచు కోలేదు. వినియోగం లోకి తీసుకురాక మూతబడినవి.


ANDHRA PRADESH CAPITAL REGION DEVELOPMENT AUTHORITY
Lenin Center, Governorpet, Vijayawada - 520 002 (A.P.)
E PROCUREMENT TENDER NOTICE

| NIT No. | Name of work | Estimate Cost |
|---|---|---|
| 59/MAU61-USI0TT(RRW)/5/2025-TT | Providing BT Hot mix Road and central divider with Street lighting for Extension of Mahanadu Road from Ballemvari Street to Poranki – Nidamanuru main Road. | Rs.3355.00 Lakhs |
| 60/MAU61-USI0TT(RRW)/6/2025-TT | Widening & Providing BT Hot mix Road with central divider lighting at Ballemvari Street Road from Bandar Road to HT Line Road Junction. | Rs.2980.00 Lakhs |
| 61/ MAU61-USI0TT(RRW)/7/2025-TT | Widening & Providing BT Hot mix Road, Central Divider and Street Lighting to HT Line Road from Ballemvari Street Junction to Nidamanuru Main Road Junction. | Rs.3495.00 Lakhs |

APCRDA invites tenders for the following works for which the bids can be downloaded on AP e-procurement portal from 25.07.2025 to 11.08.2025 upto 14:00 Hrs. Due date for submission of Bid 11.08.2025 up to 15.00 Hrs, Technical bid opening 11.08.2025 @16.00 Hrs. For further details please refer to www.apeprocurement.gov.in and www.crda.ap.gov.in

Sd/- Commissioner, APCRDA, Vijayawada

25-7Pg6exHMNWJQE.qxd:25-7Pg6exHMNWJQE.qxd 1/1/02 6:51 AM Page 1



# ఆగస్టు 15 నాటికి 15 లక్షల బంగారు కుటుంబాల దత్తత పూర్తి చేయాలి: సిఎస్



స్వర్ణ ఆంధ్ర పి4 ఫౌండేషన్,సిటీ గ్యాస్ పంపిణీ నెట్ వర్కుకు సంబంధించిన అంశాలపై సీఎస్ సమీక్ష

**విజయవాడ,జూలై 24,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ఆగస్టు 15 నాటికి 15 లక్షల బంగారు కుటుంబాలను మార్గదర్శులు దత్తత తీసుకునే విధంగా లక్ష్యాన్ని పూర్తి చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి(సిఎస్) కె.విజయానంద్ జిల్లా కలెక్టర్లు,సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.స్వర్ణ ఆంధ్ర పి4 ఫౌండేషన్,సిటీ గ్యాస్ పంపిణీ నెట్ వర్కుకు సంబంధించిన అంశాలపై గురువారం రాష్ట్ర సచివాలయం నుండి ఆయన జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వర్ణ ఆంధ్ర పి4 కార్యక్రమానికి సంబంధించి రాష్ట్రంలో ఆగస్టు 15 నాటికి 15లక్షల బంగారు కుటుంబాలను మార్గదర్శులు ద్వారా దత్తత చేసుకోవాలని లక్ష్యం కాగా ఇప్పటి వరకు 6 లక్షల 57వేల బంగారు కుటుంబాలను మార్గదర్శులు దత్తత తీసుకోవడం జరిగిందని అన్నారు.మిగతా లక్ష్యాన్ని కూడా త్వరిత గతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అదే విధంగా నీడ్ అసెస్మెంట్ సర్వేను ఆగస్టు 5వ తేదీ లోగా పూర్తి చేయాలని కలక్టర్లను ఆదేశించారు.ఇప్పటికే బంగారు కుటుంబాలను,మార్గ దర్శకులను గుర్తించినందున మార్గదర్శులచే బంగారు కుటుంబాల దత్తత ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని సిఎస్ విజయానంద్ కలెక్టర్లు ఆదేశించారు. రాష్ట్రంలో సుమారు 540 వరకు కీపెర్ఫార్మెన్స్ ఇండికేటర్లను గుర్తించి అన్ని శాఖలకు పంపడం జరిగిందని వాటి గురించి జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించి వాటి లక్ష్య సాధనకు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను సిఎస్ విజయానంద్ ఆదేశించారు .రానున్న కలక్టర్ల సమావేశంలో కీపెర్ఫార్మెన్స్ ఇండికేటర్లపై ప్రత్యేకంగా చర్చించడం జరుగుతుందని కావున దీనిపై కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని చెప్పారు.తదుపరి అనంతపురం, చిత్తూరు, కడప,సత్యసాయి, తిరుపతి జిల్లాల్లో సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ నెట్ వర్కుకు సంబంధించిన అంశాలపై సిఎస్ విజయానంద్ ఆయా జిల్లాల కలక్టర్లు ఇతర అధికారులతో సమీక్షించారు. ఈసమావేశంలో రాష్ట్ర ప్రణాళికా మరియు ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శి పియూష్ కుమార్ మాట్లాడుతూ స్వర్ణ ఆంధ్ర పి4 ఫౌండేషన్ పై ఆగస్టు మొదటి వారంలో ముఖ్యమంత్రి సమీక్షించనున్నారని కావున బంగారు కుటుంబాల దత్తత ప్రక్రియ లక్ష్యాన్ని వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు.అదే విధంగా కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్లకు సంబంధించి 540 ఇండికేటర్లను గుర్తించి అన్ని జిల్లాలకు వివరాలను తెలియజేయడం జరిగిందని చెప్పారు. ఆజాబితా సిపిఓల వద్ద ఉందని కావున వెంటనే సిపిఓ,జిల్లా అధికారులతో సమావేశమై జిల్లా అధికారులకు తెలియజేసి వాటి లక్ష్య సాధనకు కృషి చేయాలని చెప్పారు.

# ప్రతి ఒక్కరికి మేలు జరిగేలా కూటమి పాలన: మంత్రి టిజి భరత్



సుపరిపాలన తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో మంత్రి టిజి భరత్, జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్

**జగ్గయ్యపేటపెనుగంచిప్రోలు, జూలై 24, ప్రభాతవార్త** : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి మేలు జరిగేలా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వ పరిపాలన కొనసాగుతుందని ఏపి పరిశ్రమలు, కామర్స్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖల మంత్రి టిజి భరత్ అన్నారు. ఎన్టిఆర్ జిల్లా జగ్గయ్యపేట అసెంబ్లీ పరిధిలోని పెనుగంచిప్రోలు మండలం తోటచర్ల గ్రామంలో మండల, గ్రామ పార్టీ ఆధ్వర్యంలో జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) సారధ్యంలో గురువారం నిర్వహించిన సుపరిపాలన తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్ర మంలో మంత్రి భరత్ పాల్గొ న్నారు. ఎమ్మెల్యే రాజగోపాల్‌తో పాటు మంత్రి భరత్ గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంవత్సర కాలంలో చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరిస్తూ వాటికి సంబంధించిన కరపత్రాలు పంచిపెట్టారు. మంత్రి భరత్ విలేకరులతో మాట్లాడుతూ రైతులకు ఉచిత విద్యుత్, పెన్షన్ల పెంపు, మహిళల డ్వాక్రా రుణమాఫీ, యువతకు ఉద్యోగ-ఉపాధి అవకాశాలు కల్పించటం వంటి పలు అంశాల్లో ప్రభుత్వం ప్రగతిశీల నిర్ణయాలు తీసుకున్నదన్నారు. ఈ విషయాలను ప్రతి ఇంటికి వెళ్ళి తెలియజేయటమే ఈకార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యమన్నారు. ఎమ్మెల్యే రాజగోపాల్ మాట్లాడుతూ ప్రజల భాగస్వామ్యంతోనే సుపరిపాలన సాధ్యమవుతుందన్నారు. ప్రజల అభి ప్రాయాలను స్వీకరిస్తూ మరింత ప్రజానుకూల పాలనకు అంకితమవుతామన్నారు. కార్యక్రమంలో తోటచర్ల గ్రామ ప్రజలు చూపిన ఆదరణకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. కాగా పెనుగంచిప్రోలు మండల టిడిపి అధ్యక్షులు చింతల సీతరామయ్య, తోటచర్ల మాజీ సర్పంచ్ వేముల సైదేశ్వరకరావు, పార్టీ నాయకులు వేముల వెంకటేశ్వరరావు, క్లస్టర్ చుంచు రమేష్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం మంత్రి భరత్‌ను ఎమ్మెల్యే రాజగోపాల్ జగ్గయ్యపేటలోని తన నివాసానికి ఆహ్వానించారు. మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర కూడా పాల్గొన్నారు.

# లిక్కర్ స్కాం లో సిట్ విచారణ కొండను తవ్వి ఎలుకను పట్టినట్లుంది :ఎపి పిసిసి చీఫ్ షర్మిల

**విజయవాడ,జూలై 24,ప్రభాతవార్త ప్రతినిధి:** లిక్కర్ స్కాం లో సిట్ విచారణ కొండను తవ్వి ఎలకను పట్టినట్లుందని ఏపీ పీసీసీ చీఫ్ షర్మిల వ్యాఖ్యానించారు. ఎంతసేపు డిస్టిలరీ ల చుట్టే విచారణ సాగుతుంది.. లిక్కర్ స్కాం వెనుక కమీషన్లు మాత్రమే చూపుతున్నారన్నారు. కానీ క్యాష్ రూపంలోనే లావాదేవీలు నిర్వహించి.. పన్నులు చెల్లించని మద్యాన్ని పెద్ద ఎత్తున అమ్మారని ఆరోపించారు. డెన్ లు ఉన్నాయని, కిక్ బ్యాగ్స్ అందాయని,నెలకు 50 నుంచి 60 కోట్లు ముడుపులు అందాయని అంటున్నారు.. లిక్కర్ స్కాం ఇంతకే పరిమితం కాదని స్పష్టం చేశారు. లిక్కర్ స్కాం లో 3500 కోట్లు మాత్రమే కాదున్నారు. డిస్టిలరిల దగ్గర నుంచి కన్స్యూమర్ వరకు మద్యం చేరడం మొత్తం కుంభకోణం మే .. లిక్కర్ స్కాంలో ప్రపంచంలో ఎక్కడ లేని అవినీతి జరిగిందని స్పష్టం చేశారు. డిజిటల్ పేమెంట్స్ లేకుండా ఓన్లీ క్యాష్ పద్ధతి ప్రపంచంలో ఆంధ్ర రాష్ట్రంలో మాత్రమేనని.. డిజిటల్ పేమెంట్స్ ఉండాలని చెప్పే ఈ యుగంలో కూడా ఓన్లీ క్యాష్ అనడం బహుశా ఎక్కడా జరగలేదన్నారు. ఓన్లీ క్యాష్ పద్ధతిలో మద్యం అమ్మకాలు చేసింది అనధికార అమ్మకాల కోసమేనని.. నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ ను భారీగా అమ్మారు అనధికార మద్యం అమ్మి వేల కోట్లు దోచేశారన్నారు. అసెంబ్లీ వేదికగా ముఖ్యమంత్రి చంద్రబాబు లిక్కర్ స్కాం మీద శ్వేతపత్రం ఇచ్చారని.. లక్ష కోట్ల మద్యం అమ్మకాలు జరిగితే డిజిటల్ పేమెంట్స్ కేవలం 600 కోట్లు వచ్చాయన్నారు. 99 వేల కోట్లు ఎక్కడ పోయాయో తెలియదు అన్నారని. ఒక్క శాతం కూడా లిక్కర్ సొమ్ము ప్రభుత్వానికి రాలేదు అన్నారన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి హోదాలో చేసిన ఆరోపణలో విచారణ జరపాల్సి ఉందని డిమాండ్ చేశారు. లక్ష కోట్ల లిక్కర్ స్కాం పై నిజాలు నిగ్గు తేల్చాలన్నారు. ద్రిశి హయంలో ట్రస్టెడ్ లిక్కర్ అమ్మలేదు.. హానికరమైన మద్యాన్ని అమ్మారు .. అటువంటి కంపెనీలకే అనుమతులు ఇచ్చారు.. రాష్ట్రంలో ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడుకున్నారని మండిపడ్డారు.

రాష్ట్రంలో 30 లక్షల మందికి కిడ్నీ,లివర్ సమస్యలు వచ్చాయని కూటమి ప్రభుత్వం చెప్పింది. రాష్ట్రంలో హానికరమైన మద్యాన్ని తాగి 30 వేల మంది వరకు చనిపోయారని చెప్పారు. లక్షల మందికి నరాల బలహీనత సమస్యలు వచ్చాయని మీరు నియమించిన కమిటీలు రిపోర్ట్ ఇచ్చాయి. ఈ అంశంపై కూడా దర్యాప్తు జరగాలన్నారు.క్యాష్ పద్ధతిలో ఎందుకు అమ్మకాలు చేశారో విచారణ జరగాలి... ట్రస్టెడ్ కంపెనీ ల లిక్కర్ ను ఎందుకు నిషేధించారో విచారణ జరగాలి.

## బాలల హక్కులపై రాష్ట్ర స్థాయి సమీక్ష సమావేశం

### - అన్ని విభాగాల యాక్షన్ ప్లాన్ పునర్విచారణ

**తిరుపతి కలెక్టరేట్, జూలై 24 ప్రభాతవార్త** : రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ సంఘం సభ్యురాలు ఎల్. పద్మావతి తిరుపతి జిల్లాలో పర్యటించి, 2025 జూలై 24న జిల్లా స్థాయి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశం ప్రధాన ఉద్దేశ్యం జిల్లాలో బాల్య వివాహాల నివారణ, బాలల హక్కుల అమలు, చైల్డ్ రిలేటెడ్ యాక్ట్స్ పై వివిధ శాఖల సమన్వయంతో సమీక్షించారు. కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించబడిన ఈ కార్యక్రమానకి జిల్లాలోని వివిధ విద్యా సంక్షేమ, ఆరోగ్య, పోలీస్, మహిళా శిశు సంక్షేమ శాఖల అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో బాలల హక్కుల పరిరక్షణ, చట్టాల అమలు, అధికారుల సమన్వయంపై స్పష్టత కలిగించిందని, అన్ని శాఖల సమిష్టి చర్యలతోనే బాల్య వివాహాలు, బాల కార్మికులు, డ్రాప్ అవుట్స్ వంటి సమస్యలను ఎదుర్కోనగలమని అధికారులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి కేవీఎన్ కుమార్, సమగ్ర శిక్షణ అదనపు ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ గౌరిశంకర్ రావు, ఆర్ఐవోలు, డీవీఈవోలు, ఎంఈలు, అన్ని యాజమాన్యాల పాఠశాలల హెచ్ఎంలు, కేజీబీవీ ప్రిన్సిపాల్స్, రెసిడెన్షియల్ స్కూల్ ప్రిన్సిపాల్స్ లు, ఇతర లైఫ్ డిపార్ట్‌మెంట్ అధికారులు, ఎన్‌జీఓ ప్రతినిధులు పాల్గొన్నారు.

# దుర్గమ్మ ఆలయంలో ఆగస్టు 8 నుండి పవిత్రోత్సవాల సందర్భంగా ఆర్జిత సేవలు రద్దు - నేటినుండి శ్రావణమాసం ఉత్సవాలు

**ఇంద్రకీలాద్రి, జూలై 24, ప్రభాతవార్త** దుర్గమ్మవారికి శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం లో పనిచేస్తున్న ఉద్యోగులందరూ ఇఓ వికె శీనా నాయక్ నేతృత్వంలో గురువారం ఆషాడ మాసం సారె నందించారు. ఆలయ వైదిక బృందం రు.4,25,000లతో 40 గ్రాముల బంగారు హారాన్ని సారెతో పాటు అందించారు. వేదమంత్రాలు, మేళతాళాలు, మంత్రపఠనాలతో డోలు, సన్నాయిలతో శ్రీ అమ్మవారి కీర్తనలను పలికిస్తూ దుర్గమ్మవారికి ఆషాడమాసం చివరిరోజు సారెను అందించారు. కార్యక్రమంలో ఇఓ వికె శీనా నాయక్ ఇతర అధికారులు, వైదిక బృందం, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు. - చివరిరోజు వెల్లువెత్తిన భక్తబృందాలు: ఆషాడమాసం చివరిరోజు అమావాస్య నాడు దుర్గమ్మవారికి సారెను అందించడానికి భక్తబృందాలు వెల్లువెత్తాయి. - నూతన యాగశాలలో చండీహోమములు ప్రారంభం: చండీహోమం, విఘ్నేశ్వర, సరస్వతి, తదితర హోమాది క్రతువులు దేవస్థానంలో శ్రీకృష్ణ, రాద ల మూర్తులు వేంచేసియున్న ప్రాంతంలో నూతనంగా నిర్మాణమైన యాగశాలలో నిర్వహించడం వేదోక్తంగా గురువారం ప్రారంభించారు. - ఆగస్టు 8 నుండి పవిత్రోత్సవాలు: దుర్గమ్మవారి ఆలయంలో ఆగస్టు 8 నుండి 10 వరకు 3 రోజులపాటు పవిత్రోత్సవాలం నిర్వహిస్తామని ఇఓ వికె శీనా నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆ మూడు రోజులు ఆర్జితసేవలు అన్ని రద్దు చేస్తున్నామన్నారు. -ఆగస్టు8న వరలక్ష్మి వ్రతం: దుర్గమ్మవారి ఆలయంలో ఆగస్టు8న వరలక్ష్మి వ్రతం ఏకాంతంగా నిర్వహిస్తామని ఇఓ తెలిపారు. ఈ సందర్భంగా దుర్గమ్మవారు వరలక్ష్మి వ్రతం సందర భంగా వరలక్ష్మీదేవిగా భక్తులను అనుగ్రహిస్తారన్నారు. - 22న సామూహిక వరలక్ష్మి వ్రతాలు: ఆగస్టు 22న సామూహిక వరలక్ష్మి వ్రతాలు నిర్వహిస్తామన్నారు. రు.1500 ఉభయంతో ఆర్జిత సేవగా ఉదయం 7 నుండి నిర్వహిస్తామన్నారు.



దుర్గమ్మవారికి ఆషాడం సారెతో పాటు బంగారుహారం అందిస్తున్న దృశ్యం

ఉచితంగా వ్రతంలో పాల్గొనే భక్తులకు ఉదయం 10.30 నుండి 11 వరకు సామూహిక ఉచిత వరలక్ష్మి వ్రతాలు జరుగుతాయని భక్తులు పాల్గొని దుర్గమ్మవారి అనుగ్రహానికి పాత్రులవ్వాలన్నారు. పాల్గొనదలచిన భక్తులు ఆగస్టు 18 నుండి దరఖాస్తులు ఇస్తామన్నారు. - ఆగస్టు 16న శ్రీకృష్ణాష్టమి వేడుకలు: దుర్గమ్మవారి ఆలయంలో ఆగస్టు 16న శ్రీకృష్ణాష్టమి వేడుకలు నిర్వహిస్తామని ఇఓ తెలిపారు.

## మద్యం కుంభకోణం నిందితులకు రెడ్‌కార్నర్ నోటీసులు!

### యుఎఇ,థాయ్‌లాండ్‌లలో 8 మంది ఉన్నట్లు గుర్తింపు

**విజయవాడ,జులై 24,ప్రభాతవార్త** ప్రతినిధి విదేశాలలో ఉన్న మద్యం కుంభకోణం కేసు నిందితుల్ని భారత్‌కు రప్పించే చర్యలను సిట్ ప్రారంభించింది. ఇంటర్‌పోల్ ద్వారా వీరిపై త్వరలో రెడ్‌కార్నర్ నోటీసులు జారీ చేయించనుంది. కేసులో నిందితులు,అనుమాని తులైన 8 మంది యూఏఈ(దుబాయ్ )థాయ్‌లాండ్‌లలో ఉన్నట్లు సిట్ గుర్తించింది. వారిని ఎక్స్‌ట్రాడిషన్(నేరగాళ్ళ అప్పగింత) లేదా డిపోర్టేషన్(ఆయా దేశాల నుంచి బహిష్కరణ)ద్వారా భారత్‌కు తీసుకురావాలని నిర్ణయించింది. ఇందుకు అవసరమైన సాయం, సమన్వయం కోసం తాజాగా మన విదేశాంగ శాఖకు లేఖ రాసింది.

## రాష్ట్రంలో పెట్టుబడులకు ఎలక్ట్రానిక్స్ పరిశ్రమల ఆసక్తి

### : మంత్రి కొలుసు పార్థసారధి

**విజయవాడ,జూలై24,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో పెట్టుబడులకు ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలు ఆసక్తి చూపుతున్నాయని సమాచార శాఖా మంత్రి కొలుసు పార్థసారధి తెలిపారు. ఎలక్ట్రానిక్ పాలసీ ద్వారా పరిశ్రమలకు కేంద్రం, రాష్ట్రం నుంచి అనేక ప్రోత్సాహకాలు అందుతాయని పేర్కొన్నారు. విశాఖలో ఐటీ సేవల కోసం పలు కంపెనీలు ప్రతిపాదనలు ఇచ్చాయన్నారు. గురువారం ఏపీ పబ్లిసిటీ సెల్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ పెట్టుబడులకు గమ్యస్థానంగా ఏపీ నిలిచేలా పాలసీలకు ముఖ్యమంత్రి అధ్యక్షతన నేడు జరిగిన కేబినెట్ ఆమోదం తెలిపినట్లు మంత్రి పార్థసారధి పేర్కొన్నారు. ఏపీ ఎలక్ట్రానిక్స్ తయరీ పాలసీకి మంత్రిమండలి ఆమోద ముద్ర వేసినట్లు చెప్పారు. తద్వారా యూపీ, గుజరాత్, తమిళనాడు లబ్ధి పొందాయన్నారు.

## నదులు అనుసంధానంతోనే రాష్ట్రం సస్యశ్యామలం

### : మంత్రి నిమ్మల రామానాయుడు

**విజయవాడ,జూలై 24.ప్రభాతవార్త ప్రతినిధి:** జలవనరుల సద్వినియోగంతోనే ఏ ప్రాంతాన్ని అయినా సస్యశ్యామలం చేయవచ్చని, కరవు కాటకాలను పారదోలవచ్చని సర్ ఆర్థర్ కాటన్ మహాశయుడు నిరూపించారని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ప్రశంసించారు. ఆయన స్ఫూర్తిని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదర్శంగా తీసుకుని రాష్ట్రంలో నదుల అనుసంధాన ప్రక్రియకు శ్రీకారం చుట్టారని స్పష్టం చేశారు. నదుల అనుసంధానం ద్వారా రాష్ట్రాన్ని కరువు రహిత ప్రాంతంగా మార్చవచ్చని, ప్రతి ఎకరాకు నీరిచ్చి సిరిసంపదలు సృష్టించవచ్చని కార్యాచరణకు దిగినట్లు మంత్రి చెప్పారు.

# 14 నెలల పాలనలో ఒక్క వర్గానికైనా మేలు జరిగిందా?

### - ప్రభుత్వపథకాలు కనుమరుగయ్యాయి.. హామీలు తుడిచి పెట్టుకు పోయాయి: వైఎస్ఆర్ సిపి ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి

**విజయవాడ,జూలై24.ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజల సంక్షేమాన్ని కూటమి ప్రభుత్వం విస్మరించిందని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి అన్నారు. ప్రజలు, రైతులు, మహిళలు, విద్యార్థులు, వ్యాపారస్తులు అన్ని వర్గాల వారిని బాగోగుల కోసం కృషిచేయడం లేదన్నారు. అధికారం లోకి వచ్చి పధ్నాలుగు నెలలు పూర్తి అవుతున్నా ఎంత సేపూ రాజధాని నిర్మాణంతో అద్భుతాలు జరుగుతాయని భ్రమింపచేయడమని శ్రీకాంత్‌రెడ్డి మీడియాతో అన్నారు. లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడులు, లక్షల ఉద్యోగాలు వచ్చాయంటూ అసత్య ప్రచారాలను అవే వాస్తవాలుగా పత్రికలలో కనిపించే విధంగా చేస్తున్నారన్నారే తప్పితే క్రింది స్థాయిలలో ఏఒక్క వర్గానికి, ఏ ఒక్కరికీ మేలు జరిగినట్లుగా కన్పించడం లేదన్నారు.ప్రజల స్థితిగతులను పూర్తిగా మరచిపోయి, లేనివి వున్నట్లుగా భ్రమింప చేసేందుకు లిక్కర్ స్కామ్ అనో, అక్రమ కేసులు పెడుతూ ప్రజల ఆలోచనలను దారిమళ్లించడం తప్పితే ప్రజల కు మేలు చేయడం కోసం దృష్టి సారించడం లేదన్నారు. లా అండ్ ఆర్డర్ అదుపులో లేకుండా పోయిందన్నారు. పార్టీల పరంగా, వ్యక్తుల పరంగా పోలీసులకు ప్రభుత్వం ఆదేశాలిస్తూ ఏమర్జెన్సీ పాలనను తలపిస్తోందన్నారు. అంతకు ముందు 30 వేలమంది మహిళల గురించి మాట్లాడిన పవన్ కళ్యాణ్ ఇప్పుడు నోరు తెరవడం లేదన్నారు. రోజుకు అనేక సంఘటనలు జరుగుతున్నాయని, మహిళల ను దారుణాతి దారుణంగా అత్యాచారాలకు గురవుతున్నారని, ఏ ఒక్క కేసును ఛేదించలేకపోయారని, నంద్యాల జిల్లా ముచ్చుమర్రి సంఘటన అతీగతీ లేదని, మొన్న సమాజం భయపడేవిధంగా గండికోట సంఘటన ఇలా చెప్పుకుంటే పోతే ఎన్నో సంఘటనలు జరిగాయన్నారు. మహిళలు, బాలికలకు రక్షణ లేకుండా పోతోందన్నారు.

# నోవా ఎయిర్‌తో శ్రీసిటీ ఒప్పందం పారిశ్రామికవాడలో నైట్రోజన్ గ్యాస్ పైపులైన్ ఏర్పాటు

**సత్యవేడు, జూలై 24 ప్రభాతవార్త:** పారిశ్రామిక కేంద్రంలో ప్రపంచ శ్రేణి మౌలిక సదుపాయాల కల్పనలో శ్రీసిటీ మరో ముందడుగు వేసింది. నైట్రోజన్ గ్యాస్ పైపులైన్ ఏర్పాటులో భాగంగా నోవా ఎయిర్ టెక్నాలజీస్ ప్రైవేటు లిమిటెడ్‌తో శ్రీసిటీ ఒప్పందం కుదుర్చుకుంది. దీని ద్వారా ఈ ప్రాంతంలోని తయారీ రంగ పరిశ్రమలకు స్థిరమైన, నాణ్యమైన నైట్రోజన్ గ్యాస్‌సరఫరా అవుతుంది. ఒప్పందం మేరకు, నోవా ఎయిర్ సంస్థ సొంతంగా పైపులైన్ వ్యవస్థ ప్రణాళిక, నిర్మాణం, నిర్వహణ చేపడుతుంది. పారిశ్రామికవాడ అంతటా సమర్థవంతమైన గ్యాస్ పంపిణీని అనుమతిస్తూ అవసరమైన ప్రత్యేక హక్కులను కంపెనీకి మంజూరు చేసింది. కొనసాగుతున్న పారిశ్రామిక కార్యకలాపాలకు అంతరాయం లేకుండా దశలవారీగా ఈ ప్రాజెక్టు అమలు చేయబడుతుంది. ఈ ఒప్పందం పట్ల నోవా ఎయిర్ టెక్నాలజీస్ ఎండీ, సీఈవో గజానన్ నబార్ సంతోషం వ్యక్తం చేశారు. యూటిలిటీ పైపులైన్ నెట్‌వర్క్ సదుపాయం అభివృద్ధి చెందిన దేశాల్లోని పారిశ్రామిక పార్కుల్లో సర్వ సాధారణమైనది కాగా, భారతదేశంలో ఈ తరహా చొరవ ఇదే మొదటి సారి కావచ్చని వ్యాఖ్యనించారు. వినియోగదారులకు స్థిరమైన, నాణ్యమైన గ్యాస్ సరఫరా పరిష్కారాలను అందించడానికి, ఉత్పాదకతను పెంచడానికి ఈ వ్యూహాత్మక భాగస్వామ్యం తమకు వీలు కల్పిస్తుందని పేర్కొన్నారు. కీలకమైన ఈ సదుపాయం శ్రీసిటీ పారిశ్రామిక పర్యావరణ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తుందని పై రెండు సంస్థలు స్పష్టం చేస్తున్నాయి.




శ్రీసిటీ పారిశ్రామికవాడలో నైట్రోజన్ గ్యాస్ పైపులైన్ ఏర్పాటు

# జాతీయ స్థాయిలో కమిటీ బీటెక్ కోర్సుల్లో స్పేస్ టెక్నాలజీ ఎడ్యుకేషన్ :వైసిపి ఎంపి మేడా రఘునాథరెడ్డి

**రాజంపేట, జూలై 24 ప్రభాతవా ర్త** దేశవ్యాప్తంగా బీటెక్ కోర్సులలో ఫేస్ టెక్నాలజీ పాఠ్యాంశాలను ప్రవేశపెట్టినందుకు కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని ఈ మేరకు అఖిల భారత సాంకేతిక విద్యా మండలి కూడా అందుకు ఆమోదం తెలిపిందని ప్రధానమంత్రి కార్యాలయం స్పష్టం చేసింది. ఆంధ్ర రాష్ట్రంలో స్పేస్ టెక్నాలజీకి సంబంధించి తొమ్మిది 9 స్టార్టప్‌లు లిస్టింగ్ అయినట్లు వెల్లడించింది. రాజ్యసభలో వైసిపి ఎంపీలు మేడా రఘునాథరెడ్డి బీదర్ మస్తానావు అంతరిక్ష సాంకేతిక పరిజ్ఞానంలో ఆంధ్రప్రదేశ్ సామర్థం గురించి ప్రశ్నలు సంధించారు.

భారతదేశ అంతరిక్ష సాంకేతిక తయారీలో, అభివృద్ధిలో ఆంధ్రప్రదేశ్ పాత్రను ప్రశ్నించారు. ఈ మేరకు ప్రధానమంత్రి కార్యాలయం నుంచి డాక్టర్ జితేంద్ర సింగ్ ఎంపీలు అడిగిన ప్రశ్నకు లిఖితపూర్వక సమాధానం పంపారు.అంతరిక్ష తయారీ క్లస్టర్‌ను స్థాపించడంలో ఆసక్తిని కోరుతూ ఆంధ్రప్రదేశ్‌తో సహా వివిధ రాష్ట్రాలను కేంద్రం సంప్రదించిందన్నారు.

## ఘనంగా తెలంగాణ సాయుధ పోరాట యోధుడు వాసిరెడ్డి నాగేశ్వరరావు 66వ వర్ధంతి

**విజయవాడ,జూలై 4,ప్రభాతవార్త ప్రతినిధి:** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు అమరుడు వాసిరెడ్డి నాగేశ్వరరావు 66వ వర్ధంతి కార్యక్రమాన్ని కొడవటికల్లులో గల ఆయన అమర స్థూపం వద్ద రైతుకూలీ సంఘం అధ్వర్యంలో ఘనంగా జరిగింది. ముందుగా అమర స్థూపం వద్ద ఎర్రజెండాను రైతుకూలీ సంఘం ఉమ్మడి కృష్ణాజిల్లా అధ్యక్షులు యం.రాంబాబు ఎగురవేసి జోహార్లు తెలిపారు. అనంతరం నాగేశ్వరరావు చిత్రపటానికి మేదరమెట్ల కోటయ్య,వై.నాగేశ్వరరావు,స్త్రీ విముక్తి సంఘటన నాయకురాలు కామేశ్వరీ మొదలగు వారు పూలదండలు పూలతో ఘనంగా నివాళులర్పించారు.జోహార్లు తెలిపారు. ఈ సందర్భంగా రైతు కూలీ సంఘం అధ్యక్షుడు రాంబాబు మాట్లాడుతూ ఈ దేశంలో దోపిడీ,పీడన,అణచివేతలు లేని ప్రజలంతా సమానంగా బ్రతికే సమసమాజం ఏర్పాటు కోసం ఎందరో మహనీయులు తమ ప్రాణాలను త్రుణప్రాయంగా అర్పించారని అన్నారు. దున్నేవానికి భూమిపై హక్కు ఉండాలని అనేక జమిందారీ,భూస్వామ్య కమ్యూనిస్టు పార్టీ సాధించిందని గుర్తు చేశారు.నేటి పాలకులు స్వాతంత్రోద్యమ స్ఫూర్తికి భిన్నంగా,రైతాంగ భూములను అంబానీ-అదానీలకు,కార్పొరేట్ సంస్థలకు లక్షలాది ఎకరాలను చట్టబద్ధంగా అప్పజెబుతూ రైతాంగాన్ని భూమి నుంచి దూరంగా గెంటివేసే చర్యలు తీసుకున్నారన్నారు. విజన్ 2047 నాటికి ఆ ప్రకారం 50 ఎకరాల లోపు ఉన్న రైతులనే వారిని లేకుండా చేయాలన్న నిర్ణయం తీసుకున్నారన్నారు. ఈ దశలో అమరులు చూపిన బాటలో పయనిస్తూ పాలకవర్గ ప్రభావాలకు లోనుకాకుండా సమస్త పీడిత ప్రజలతో రైతాంగం ఐక్యమై నూతన ప్రజాస్వామిక వ్యవర్థ కోసం ఉద్యమించాలని ముగించారు.ఈ కార్యక్రమంలో రైతుకూలీ సంఘం జిల్లా నాయకులు వై.నాగేశ్వరరావు, ఎ.నాగమల్లేశ్వరి,యం.నర్సింహారావు,కామేశ్వరి తదితరులు నాయకత్వం వహించారు.

# రిలయన్స్ సిబిజి ప్లాంట్ల నిర్మాణం వేగవంతం చేయాలి: మంత్రి గొట్టిపాటి రవి కుమార్



**విజయవాడ.జూలై24,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో రిలయన్స్ సంస్థ ఏర్పాటు చేస్తున్న కంప్రెస్డ్ బయోగ్యాస్ (సీబీజీ) ప్లాంట్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తయ్యే విధంగా పనులను వేగవంతం చేయాలని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ రిలయన్స్ ప్రతినిధులను కోరారు. రిలయన్స్ గ్రీన్ ఎనర్జీలో భాగంగా సీబీజీ ప్లాంట్లు నిర్మాణాలు ప్రాజెక్టులకు స్థలాల కేటాయింపు తదితర అంశాలపై గురువారం సచివాలయంలో రిలయన్స్ సంస్థ ప్రతినిధులతో మంత్రి గొట్టిపాటి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ ఉమ్మడి ప్రకాశం జిల్లాను ఇంటిగ్రేటెడ్ సీబీజీ హబ్ గా అభివృద్ధి చేస్తున్నట్లు వెల్లడించారు. సీబీజీ ప్లాంట్లతో రైతులకు మెరుగైన కౌలు, యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని మంత్రి తెలిపారు. రిలయన్స్ గ్రీన్ ఎనర్జీ పెట్టుబడులు, ప్లాంట్ల నిర్మాణాలకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. "ప్రకాశం జిల్లాలోని వాయుమడుగు, పీసీ పల్లి ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తున్న ప్లాంట్లను 26 మార్చి 2026 నాటికి ప్రారంభించాలి. రిలయన్స్ సీబీజీ ప్లాంట్ల నిర్మాణంపై ప్రతీ 15 రోజులకు సమీక్ష నిర్వహిస్తాం. ప్లాంట్ల పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్ష జరుగుతుంది. ఈ రెండు ప్లాంట్లు మాత్రమే కాకుండా జిల్లాలో మరిన్ని ప్లాంట్లు ఏర్పాటు చేసి ఉమ్మడి ప్రకాశం జిల్లాను సీబీజీ హబ్‌గా అభివృద్ధి చేస్తాం. నిరుపయోగంగా ఉన్న భూములకు వినియోగంలోకి తెస్తున్నాం. ప్రభుత్వ భూమికి ఎకరానికి రూ.15 వేలు, ప్రైవేట్ భూమికి రూ.31వేలు కౌలు చెల్లింపు జరుగుతుంది. ప్లాంట్ల ఏర్పాటు ద్వారా జిల్లాల్లో ఉపాధి అవకాశాలు మెరుగుపడుతాయి. తదుపరి దశలో నెల్లూరు జిల్లాలోని కందుకూరు, ఆత్మకూరు, ఉదయగిరి నియోజకవర్గాల్లో కూడా ప్లాంట్లు ఏర్పాటవుతాయి" అని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ స్పష్టం చేశారు.

# భార్యపై అనుమానం.. ఫీల్డ్ అసిస్టెంట్‌పై హత్యాయత్నం

### తిరుపతి రేణిగుంటలో ఘటన

**రేణిగుంట జూలై 24 ప్రభాతవార్త** భార్యపై అనుమానంతో ఓ వ్యక్తి తన అన్నతో కలిసి ఫీల్డ్ అసిస్టెంట్‌పై హత్యాయత్నానికి పాల్పడిన సంఘటన గురువారం ఉదయం తిరుపతి జిల్లా రేణిగుంట మండలం కరకంబాడి పంచాయతీ దొడ్ల మిట్ట నందు సంచలనం రేపింది.. పోలీసుల కథనం మేరకు..దొడ్ల మిట్ట గ్రామానికి చెందిన రామాంజనేయులు అనే ఆటో డ్రైవర్ తన భార్యకు ఫీల్డ్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న నవీన్ ప్రసాద్‌తో వివాహేతర సంబంధం ఉందని అనుమానపడ్డాడు. ఈ అనుమానం కాస్త పెనుభూతంగా మారి నవీన్ ప్రసాద్‌ను హత్య చేయడానికి పాల్పడే వరకు దారితీసింది. ఫీల్డ్ అసిస్టెంట్ నవీన్ ప్రసాద్ వద్ద ఉపాధి హామీ కూలిగా రామాంజనేయులు భార్య పనిచేస్తోంది. గత మూడు నెలల క్రితం భర్త తనకు ఫీల్డ్ అసిస్టెంట్ తో వివాహేతర సంబంధం ఉన్నట్లు అనుమానిస్తున్నాడని పని వెళ్లడం మానేసింది. అయినప్పటికీ రామాంజనేయులు అనుమానం తీరలేదు. భార్యను రకరకాలుగా వేధించడంతో ఆమె ఒకటిన్నర నెల క్రితం తన పుట్టింటికి వెళ్ళిపోయింది. నవీన్ ప్రసాద్ వల్లే తన భార్య వెళ్ళిపోయిందన్న కోపంతో రామాంజనేయులు తన అన్నతో ఆదినారాయణతో కలిసి నవీన్ హత్య చేయడానికి పథకం రూపొందించారు. ఈ క్రమంలో బుధవారం రాత్రి రెండు గంటల సమయంలో అన్నదమ్ములిద్దరూ కలిసి సీసాలో పెట్రోల్ నింపుకొని దొడ్లమిట్టలో వారు ఉంటున్న ఇళ్ళకి 50 గజాల దూరంలో ఉన్న నవీన్ ప్రసాద్ ఇంటి బెడ్ రూమ్ వద్దకు వెళ్లి కిటికీ నుండి సీసాలోని పెట్రోల్ బెడ్రూంలో పోసి నిప్పంటించారు.

# ఎపిటిఎస్ ఆధ్వర్యంలో సైబర్ సెక్యూరిటీ అవగాహన సదస్సులు

### - ఎపి టెక్నాలజీ సర్వీసెస్ చైర్మన్ మన్నవ మోహన కృష్ణ

**విజయవాడ,జూలై24,ప్రభాతవార్తప్రతినిధి:** సైబర్ నేరగాళ్ల నుంచి ప్రజలను రక్షించేందుకు ఏపీటీఎస్ ఆధ్వర్యంలో సైబర్ సెక్యూరిటీ అవగాహన సదస్సులు నిర్వహిస్తామని ఆంధ్రప్రదేశ్ టెక్నాలజీ సర్వీసెస్ చైర్మన్ మన్నవ మోహన కృష్ణ తెలిపారు. గురువారం విజయవాడ ఆర్ అండ్ బి బిల్డింగ్ లోని ఆంధ్రప్రదేశ్ టెక్నాలజీ సర్వీసెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో చైర్మన్ మన్నవ మోహన కృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో 24 గంటలూ ఐటీ ఇన్ ఫ్రాస్టక్చర్ ను పర్యవేక్షిస్తూ ముందస్తు హెచ్చరికలు అందిస్తూ ఆంధ్రప్రదేశ్ టెక్నాలజీ సర్వీసెస్ (ఏపీటీఎస్) కీలక భూమి పోషిస్తుందన్నారు. సైబర్ మోసాలపై ప్రజల్లో అవగాహన, తీసుకోవాల్సి న జాగ్రత్తలపై రాష్ట్రవ్యాప్తంగా సైబర్ సెక్యూరిటీ అవగాహన సదస్సు లు నిర్వహిస్తావ న్నారు. దీనివల్ల సైబర్ నేరాలకు నేరగాళ్లు ఏ విధంగా నేరాలకు పాల్పడుతున్నారు అనే విషయాలతో పాటు మోసాన పోయిన అనంతరం ఎలా ఫిర్యాదు చేయాలి అనే విషయాలపై అవగాహన సదస్సుల్లో తెలియజేస్తామన్నారు. ఇటీవల కాలంలో ప్రపంచవ్యాప్తంగా సైబర్ నేరాలు విపరీతంగా పెరిగిపోయాయని సాంకేతికత ద్వారా వీటిని అరికట్ట వలసిన అవసరం ఉందన్నారు. సైబర్ సెక్యూరిటీ రంగంపై ఆసక్తి ఉన్న గ్రాడ్యుయేషన్ పూర్తి అయిన విద్యార్థులు మరియు ఐటీ నిపుణులకు శిక్షణ కోసం రాష్ట్రస్థాయి సైబర్ సెక్యూరిటీ హ్యాకథాన్ (బీతిదిరీతిగిబీవీవి 2025) ను నిర్వహించడం జరిగిందని, అందులో ఎంపికైన వారికి ఆరు నెలలపాటు సైబర్ సెక్యూరిటీ లో శిక్షణ ఇచ్చామని, శిక్షణా కాలంలో నెలకు రూ. 10 వేల స్టయ్ ఫండ్ అందించామన్నారు. అనంతరం ఇంటర్న్ షిప్ పూర్తిచేసిన 30 మందికి సర్టిఫికెట్స్ ను అందించామన్నారు. సైబర్ సెక్యూరిటీ లో నిపుణులుగా శిక్షణ పూర్తి చేసుకున్న వారికి దేశ, విదేశాల్లో అనేక ఐటీ కంపెనీల్లో అవకాశాలు న్నాయన్నారు. సైబర్ నేరగాళ్ల డేటాను దొంగిలించటం, బెట్టింగ్ యాప్‌ల ద్వారా తప్పు దోవ పట్టించి దోచుకుంటున్నారన్నారు.



25-7Pg5.qxd:25-7Pg5.qxd 1/1/02 5:48 AM Page 1



# థాయ్, కంబోడియా మధ్య 'వార్'!



## గ్యాస్‌స్టేషన్లపై రాకెట్లతో దాడులు.. 12 మంది మృతి

### ఆగ్నేయాసియాలో పరిస్థితులు ఉద్రిక్తం

**బ్యాంకాక్, జూలై 24:** రష్యా-ఉక్రెయిన్, ఇజ్రాయెల్- ఇరాన్, ఇజ్రాయెల్-హమాస్ తర్వాత ఇప్పుడు మరో రెండు ఆసియా దేశాలు యుద్ధం బారిన పడ్డాయి. థాయ్‌లాండ్, కంబోడియా దేశాలమధ్య చాలా యేళ్లుగా కొనసాగుతున్న సరిహద్దు వివాదం మళ్లీ తీవ్రమైంది. ఇప్పటివరకు అందిన సమాచారం ప్రకారం.. రెండు దేశాల మధ్య సరిహద్దుల్లో కాల్పులు జరిగాయి. అదే సమయంలో థాయ్‌లాండ్ వైమానిక దళం కంబోడియాలోని రెండు సైనిక స్థావరాలపై దాడి చేసింది. ఈదాడుల్లో కంబోడియా సైనిక స్థావరాలు పూర్తిగా ధ్వంసమయ్యాయి. కంబోడియా దాడిలో థాయ్‌లాండ్‌లోని ఒక గ్యాస్‌స్టేషన్ ధ్వంసమైంది. దీని తర్వాత అనేక మీడియా నివేదికలలో థాయ్‌లాండ్ కంబోడియాపై వైమానికదాడులు చేసిందనికూడావార్తలు వస్తున్నాయి. థాయ్‌లాండ్‌లోని గ్యాస్‌స్టేషన్‌పై కంబోడియా బిఎం-21 రాకెట్‌తో దాడిచేసింది. దీంతో బ్యాంకాక్‌లో కలకలంరేగింది. ప్రాణాలు కాపాడుకోవడానికి సైనికులు అనేక చోట్ల నేలపై పడుకని ఉన్నారు. ఈ సమయంలో చాలా మంది ప్రజలు గాయపడినట్లు నివేదికలు వస్తున్నాయి. ఇప్పటి వరకు అందిన ధ్రువీకరించని నివేదిక ప్రకారం.. ఈ ఘర్షణల్లో 12 మంది మరణించారు. చాలా మంది పిల్లలు, సాధారణపౌరులు గాయపడ్డారు.

**అమెరికా తన పౌరుల కోసం అడ్వైజరీ జారీ**

థాయ్‌లాండ్, కంబోడియా దేశాలమధ్య యుద్ధం ప్రారంభమైన తర్వాత అమెరికా రాయబార కార్యాలయం తన పౌరుల కోసం భద్రతా అడ్వైజరీని జారీ చేసింది. థాయ్‌లాండ్‌లోని అమెరికా కాన్సులెట్ తన పౌరులకు ఈ నెల 24న థాయ్ లాండ్, కంబోడియాలో రాకెట్, అర్టిలరీ గన్‌లతో దాడులు జరిగినట్లు సమాచారం అందిందని వెల్లడించింది. సరిహద్దు ప్రాంతాల్లో ఉన్న అమెరికా పౌరులందరికీ ఆ ప్రాంతాన్ని వెంటనే ఖాళీ చేయాలని, థాయ్‌లాండ్ ప్రభుత్వ అడ్వైజరీని పాటించాలని సలహా ఇచ్చారు. కంబోడియా రక్షణ ప్రతినిధి జనరల్ మాలి సొచెటా మాట్లాడుతూ.. థాయ్ సైనికుల చొరబాటు తర్వాత తాము ప్రతీకార చర్యలు తీసుకున్నామని చెప్పారు. కంబోడియా ప్రధాని మాట్లాడుతూ.. థాయ్‌లాండ్ తమ ఓడార్ మీంచే, ప్రేయ విహార్ ప్రావిన్స్‌లలోని ఆలయాలు, సైనిక స్థావరాలపై దాడి చేసిందని అన్నారు. తాము ఎల్లప్పుడూ శాంతియుత పరిష్కారాన్నే కోరుకుంటున్నామని ఆయన అన్నారు. అసలు ఈ సరిహద్దు వివాదంతోనే థాయ్ ప్రధాని ఏకంగా పదవిని కోల్పోయారు. ఉభయ దేశాల మధ్య 508 మైళ్ల సరిహద్దు ఉంది. దీనిలో అత్యధిక భాగాన్ని ఫ్రాన్స్ పాలన కింద ఉన్నప్పుడే గుర్తించారు. ఇరు దేశాలు శాంతియుతంగా కలిసి ఉంటు టన్నప్పటికీ.. సరిహద్దులు మాత్రం తరచూ ఘర్షణలతోరగులుతున్నాయి. ముఖ్యంగా ప్రముఖ ఆలయాలు ఉన్న ప్రీహ్ విహార్, ట మోన్‌థోమ్, ట మ్యూన్ థోమ్ ఉన్న పర్వతాలు, అరణ్యాలు కలగలిసిన ప్రాంతాల కోసం ఈ పోరాటం జరుగుతోంది. వీటిల్లో 9వ శతాబ్దానికి చెందిన ప్రీహ్ విహార్ కీలకమైంది. దీనిని ఖెమర్ పాలకులు నిర్మించారు. డాంగ్రెక్ పర్వతాల శిఖరం థాయ్‌ల్యాండ్‌కు అత్యంత సమీపంలో ఉంటుంది. ఈ ఆలయం కంబోడియాకు చెందుతుందని 1962లో అంతర్జాతీయ న్యాయస్థానం తీర్పు ఇచ్చింది. దానిని థాయ్‌ల్యాండ్ అంగీకరించింది. కానీ, ఆ దేవాలయం కేంద్రంగా స్థానిక సెంటిమెంట్లు తరచూ వివాదాలకు కారణమవుతున్నాయి.



# ముంబై పేలుళ్ల కేసుపై సుప్రీం స్టే!

## బాంబే హైకోర్టు తీర్పుపట్ల అభ్యంతరం

**న్యూఢిల్లీ,జూలై 24:** దాదాపు రెండు దశాబ్దాల క్రితం జరిగిన ముంబయి రైలు పేలుళ్ల కేసులో నిందితులుగా ఉన్న 12 మందిని నిర్దోషులుగా ప్రకటిస్తూ బాంబేహైకోర్టు ఇటీవలఇచ్చిన తీర్పుపై తాజాగా సుప్రీంకోర్టు స్టే విధించింది. అయితే హైకోర్టు ఆదేశాలతో జైలు నుంచి విడుదలైన నిందితులను మళ్లీ అరెస్టు చేయాల్సిన అవసరం లేదని అత్యున్నత న్యాయస్థానం గురువారం ఉదయం వెల్లడించింది. మహారాష్ట్ర ప్రభుత్వం చేసిన అప్పీల్‌పై తమ స్పందన కూడా తెలియజేయాలంటూ నిందితులకు నోటీసులు జారీ చేస్తూ ఆదేశించింది. 2006 జులై 11వ తేదీన ముంబయి పశ్చిమ రైల్వేలైన్‌లోని పలు సబర్బన్ రైళ్లలో ఒక్కసారిగా వరుసగా బాంబు పేలుళ్లు చోటు చేసుకున్నాయి. దీంతో యావత్ దేశమంతా ఉలికిపడింది. ఆ మారణహోమంలో 189 మంది అమాయక పౌరులు ప్రాణాలు విడిచారు. మరో 800 మందికి పైగా గాయాలపాలయ్యారు. అయితే ఆ ఘటనపై సుదీర్ఘ దర్యాప్తు అనంతరం 2015 అక్టోబరులో ప్రత్యేక కోర్టు, 12 మంది నిందితులను దోషులుగా తేల్చింది. రైళ్లలో బాంబు అమర్చారన్న అభియోగాలపై ఐదుగురికి మరణశిక్ష విధించింది. మిగతా ఏడుగురికి జీవితఖైదు విధిస్తూ అప్పట్లో తీర్పు వెలువరించింది.

అయితే దోషుల్లో కమాల్ అన్సారీ అనే వ్యక్తి 2021లో కొవిడ్ కారణంగా నాగ్‌పుర్ జైల్లోనే చనిపోయాడు. ఆ తర్వాత ప్రత్యేక కోర్టు ఇచ్చిన తీర్పుపై దోషులు బాంబే హైకోర్టును కొన్నాళ్ల క్రితం ఆశ్రయించారు. దీనిపై సుదీర్ఘంగా విచారణ జరిపి ఉన్నత న్యాయస్థానం, ఆ 12 మందిని ఇటీవల నిర్దోషులుగా తేల్చింది. వారిపై ఉన్న అభియోగాలను నిర్ధరించడంలో ప్రాసిక్యూషన్ ఘోరంగా విఫలమైందని పేర్కొంది. అదే సమయంలో ఘటనలో ఎలాంటి పేలుడు పదార్థాలు వాడారన్నది నిరూపించలేకపోయారని తెలిపింది. దీంతో వారిని విడుదల చేయాలని ఆదేశాలు జారీ చేసింది. ఆ తర్వాత హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ మహారాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో అప్పీల్ చేసింది. దీనిపై విచారణ జరిపిన జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కె వినోద్ చంద్రన్, జస్టిస్ ఎన్‌వీ అంజారియాలతో కూడిన త్రిసభ్య ధర్మాసనం, హైకోర్టు ఇచ్చిన తీర్పుపై తాజాగా స్టే విధించింది.



# లోయలో పడిన బస్సు

## ఏడుగురు మృతి, 20 మందికిపైగా గాయాలు

**సిమ్లా, జులై 24:** హిమాచల్‌ప్రదేశ్ మండీ జిల్లాలో ఘోర ప్రమాదం జరిగింది. గురువారం ప్రమాదవశాత్తూ ఒక బస్సు లోయలో పడింది. ఈ దుర్ఘటనలో ఏడుగురు ప్రయాణికులు మృతిచెందగా పలువురు తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాద ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు, జిల్లా ఉన్నతాధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని స్థానికుల సహాయంతో సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. హిమాచల్ ప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థకు చెందిన బస్సు మాండీ నుంచి సర్కాఘాట్‌కు వెళ్తుండగా ఈ ప్రమాదం సంభవించిందని పేర్కొన్నారు. ఈ ప్రమాదంలో ఐదుగురు ప్రయాణికులు అక్కడికక్కడే మరణించారని మరో ఇద్దరు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ చనిపోయారని పోలీసులు తెలిపారు. ఈ ప్రమాద ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని మండి జిల్లా ఎస్పీ సాక్షివర్మ వివరించారు. అయితే ఈ ప్రమాదానికి గల కారణాలు అన్వేషిస్తున్నామన్నారు. సుమారు 25 మీటర్ల లోతుకు బస్సు దూసుకెళ్లింది.

## భారతీయులను నియమించుకోవడం

# ఇక ఆపేయండి: ట్రంప్

**వాషింగ్టన్, జూలై 24:** గూగుల్, మైక్రోసాఫ్ట్ వంటి భారీ టెక్ కంపెనీలు భారతీయులను నియమించుకోవడం నిలిపివేసి అమెరికన్లపై ఫోకస్‌పెంచాలని అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ సందేశం పంపించారు. టెక్ కంపెనీల గ్లోబలిస్టు మైండ్‌సెట్‌ను ఆయన విమర్శించారు. దేశంలో లభించిన స్వేచ్ఛను వాడుకుని చాలా టెక్ కంపెనీలు ఇతర దేశాల్లో పెట్టుబడులు పెడుతున్నాయన్నారు. తనపాలనలో ఆరోజులు ముగుస్తాయని హెచ్చరించారు. చాలా భారీ టెక్‌కంపెనీలుచైనాలో కంపెనీలు నిర్మిస్తూ భారతీయ ఉద్యోగులను నియమించుకుంటూ ఐర్లాండ్‌ను అడ్డంపెట్టుకుని తక్కువ లాభాలు చూపిస్తూ స్వేచ్ఛను అనుభ వించాయని, ఇక్కడిప్రజల అవకాశాలను పట్టించుకోకపోవడం నిర్లక్ష్యంచేయడం వంటివి చేసారని ఇక నాపాలనలో ఆరోజులు ఉండవని, ఎఐ రేసులో విజయం సాధించాలంటే సిలికాన్ వ్యాలీలో సరికొత్త దేశభక్తి అవసరమని అన్నారు. ఇక్కడఉన్న టెక్నాలజీ కంపెనీలు మొత్తం అమెరికా కోసమే దేశానికే మొదటి ప్రాధాన్యం ఇస్తూ పనిచేయాలి. మీరూ అదిచేయాలి. అదేనేను కోరుతున్నానని ట్రంప్‌అన్నారు.

# నటుడు దర్శన్‌కు బెయిల్ మంజూరు

## న్యాయాధికారం దుర్వినియోగమైందని వ్యాఖ్యానించిన సుప్రీంకోర్టు!



**బెంగళూరు, జులై 24:** రేణుకాస్వామి హత్య కేసులో నిందితుడిగా ఉన్న కన్నడ నటుడు దర్శన్‌కు కర్ణాటక హైకోర్టు బెయిల్ మంజూరుచేయడంపై సుప్రీంకోర్టు ఘాటు వ్యాఖ్యలు చేసింది. న్యాయాధికారం దుర్వినియోగం అయిందని వ్యాఖ్యానించింది. హైకోర్టుచేసిన తప్పునే తాముపునరావృతం చేయబోమని ఆగ్రహం వ్యక్తంచేసింది. దోషిగా లేక నిర్దోషిగా ప్రకటించేందుకు తాము ఎలాంటి తీర్పును ఇప్పుడే ఇవ్వబోమని ప్రధాన నిందితురాలు పవిత్రగౌడ తరఫు న్యాయవాదికి స్పష్టం చేసింది. అరెస్టుకు తగిన ఆధారాలు లేవని బెయిల్ ఇచ్చినప్పుడు తీర్పు కాపీలో హైకోర్టుపేర్కొన్న భాషపైనా విచారం వ్యక్తం చేసింది.'ట్రయల్ కోర్టు ఇలాంటి పొరపాటు చేసిందంటే దానిని పరిగణనలోకి తీసుకోవచ్చు. కానీ ఒక హైకోర్టు న్యాయమూర్తి అలా చేయడం ఆమోదయోగ్యమైంది కాదు' అని అత్యున్నత న్యాయస్థానం తీవ్రంగా స్పందించింది. వారం క్రితం కూడా ఈ కేసుపై సుప్రీంలో విచారణ జరిగింది. 'వాస్తవంగా చెప్పాలంటే హైకోర్టు తన విచక్షణాధికారం ఉపయోగించిన తీరుతో మేం ఏకీభవించలేకపోతున్నాం. బెయిల్ రద్దు చేయాలని వాళ్లు కోరుతున్నారు. మీ క్లయింట్ బెయిల్‌పై ఉన్నందున మీ వాదన వింటాం. హైకోర్టు ఇచ్చిన తీర్పును మీరు చూసే ఉంటారు' అని దర్శన్ తరఫు న్యాయవాది కపిల్ సిబాల్‌ను ఉద్దేశిస్తూ జస్టిస్ పార్దీవాలా వ్యాఖ్యానించారు.

# ఆస్ట్రేలియాలో జాత్యహంకారుల వెర్రి చేష్టలు



## ఆలయంపై పిచ్చి రాతలు

**కాన్‌బెర్రా, జూలై 24:** ఆస్ట్రేలియాలో ఓ భారతీయ విద్యార్థిపై ఇటీవల దాడి చేసిన కొందరు దుండగులు జాత్యహంకార వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. ఈ ఘటన మరువకముందే ఆ దేశంలో మరో జాత్యహంకార ఘటన చోటుచేసుకుంది. మెల్‌బోర్న్‌లోని బోరోనియాలో ఓ హిందూ ఆలయంపై గుర్తుతెలియని వ్యక్తులు విద్వేషపూరిత వ్యాఖ్యలు రాశారు. స్వామినారాయణ్ ఆలయం వద్ద ఈ నెల 21న ఈ ఘటన జరిగినట్లు తెలుస్తోంది. ఆలయం గోడలపై హిట్లర్ చిత్రాన్ని ఉంచి, దానిపై 'గో హోమ్ బ్రౌన్..' అని రాశారు. ఇక, ఇదే ప్రాంతంలోని ఆసియన్లు నడిపే హోటళ్లపై కూడా ఇలాంటి విద్వేషపూరిత రాతలే రాసినట్లు స్థానిక మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి. హిందూ కౌన్సిల్ ఆఫ్ ఆస్ట్రేలియా అధ్యక్షుడు మకరంద్ భగవత్ ఈ ఘటనను ధ్రువీకరిస్తూ ఓ ప్రకటనను విడుదల చేశారు. ఇది తమను దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు. దేవాలయాలు శాంతి, భక్తి, ఐక్యతకు నిలయంగా ఉంటాయని, అలాంటి వాటిని లక్ష్యంగా చేసుకొని ఇలా జాత్యహంకార చేష్టలకు పాల్పడటం సరైనది కాదన్నారు.

విక్టోరియా ప్రీమియర్ జసింత్ అల్లన్ దీనిపైస్పందిస్తూ.. ఈచర్యను ఖండిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులకు లేఖ రాశారు. అందులో విద్వేషంతో కూడిన ఈ జాత్యహంకార ఘటన తనను కలిచి వేసిందన్నారు. ఇది కేవలం విధ్వంసంమాత్రమే కాదని, ఉద్దేశపూర్వకంగా చేసిన ద్వేషపూరిత చర్య అని ఆమె పేర్కొన్నారు. ఇలాంటి దాడులకు విక్టోరియాలో చోటులేదన్న ఆమె.. జరిగిన ఘటనపై విచారణకు ఆదేశించారు. ఈ విషయాన్ని పోలీసులు తీవ్రంగా పరిగణించి కారకులపై చర్యలు తీసుకోవాలన్నారు. కాగా, ఈ ఘటనపై విచారణను ప్రారంభించినట్లు పోలీసులు తెలిపారు.

## ఎయిరిండియా ప్రమాదం తర్వాత 112 మంది పైలట్లు సిక్‌లీవ్

**న్యూఢిల్లీ,జూలై 24:** అహ్మదాబాద్‌లో ఎయిరిండియా విమాన ప్రమాదం జరిగిన అనంతరం ఆ సంస్థకు చెందిన 100 మందికి పైగా పైలట్లు సిక్‌లీవ్‌తీసుకున్నారని కేంద్ర ప్రభుత్వం పార్లమెంటుకు తెలియజేసింది.

గత నెల 12న ప్రమాదం సంభవించిన తర్వాత ఎయిరిండియాలో సిక్ లీవ్‌ల సంఖ్య పెరిగినట్లు ప్రభుత్వం పేర్కొంది. నాలుగు రోజుల వ్యవధిలో సెలవులు తీసుకున్న వారి సంఖ్య 112కు చేరుకుందని వెల్లడించింది. సిక్‌లీవ్ తీసుకున్న వారిలో 51 మంది కెప్టెన్లు (పైలట్ ఇన్ కమాండ్), 61 మంది పైలట్లు (ఫస్ట్‌ఆఫీసర్లు) ఉన్నారని పౌర విమానయాన శాఖ సహాయ మంత్రి మురళీధర్ లోక్‌సభకు తెలియజేశారు. 2023లో విమాన యాన సంస్థలకు జారీ చేసిన నోటీసుల గురించి కూడా ఆయన లోక్‌సభకు వివరించారు. సిబ్బందికి వైద్యపరీక్షలు నిర్వహించే సమ యంలో మానసిక ఆరోగ్యాన్ని త్వరితగతిన అంచనా వేయడానికి అవసరమైన పద్ధతులు ఉండాలని ఆ నోటీసులలో పేర్కొన్నట్లు తెలిపారు.

# ధన్‌ఖడ్‌కు వీడ్కోలు సత్కారంపై ఎన్డీయే మౌనం

## అధికారిక నివాసాన్ని ఖాళీచేయనున్న ఉపరాష్ట్రపతి



**న్యూఢిల్లీ,జూలై 24:** ఉపరాష్ట్రపతిపదవికి రాజీనామా చేసిన జగ్‌దీప్ ధన్‌ఖడ్‌కు ఘనంగా వీడ్కోలు పలకాలని కాంగ్రెస్ పార్టీ కోరగా, కేంద్రం స్పందించలేదని సమాచారం. గురువారం రాజ్యసభలో ఏడుగురు సభ్యులకు వీడ్కోలు కార్యక్రమం ఉంది. ఈ నేపథ్యంలో బిఎసి సమావేశంలో కాంగ్రెస్ సీనియర్‌నేత జైరాం రమేశ్ ధన్‌ఖడ్‌కు కూడా వీడ్కోలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. అయితే దీనిపై కేంద్రం స్పందించలేదు. కేంద్ర మంత్రులు కిరణ్ రిజిజు, జెపి నడ్డాకూడా ఈ అంశంపై ఏమీ మాట్లాడలేదని అధికార వర్గాలు తెలిపాయి. అదే సమయంలో జైరాం రమేశ్ డిమాండ్‌కు మిగిలిన ప్రతిపక్ష నేతల నుండి కూడా మద్దతు లభించలేదని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా, ధన్‌ఖడ్ రాజీనామాపై ప్రతిపక్షాలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నాయి. ఇలాంటి సమయంలో జైరాం రమేశ్ డిమాండ్‌పై కేంద్రం స్పందించకపోవడం గమనార్హం. ఉపరాష్ట్రపతి పదవికి రాజీనామా చేస్తున్నట్లు ధన్‌ఖడ్ సోమవారం ప్రకటించారు. ఆయన హఠాత్‌నిర్ణయం అందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది. వ్యక్తిగత కారణాలవల్ల తాను రాజీనామా చేస్తున్నట్లు ఆయన తెలిపారు. అయితే ధన్‌ఖడ్ రాజీనామా వెనుక ఏదో పెద్ద కారణమే ఉందని ప్రతిపక్షాలు అనుమానం వ్యక్తం చేస్తున్నాయి. ధన్‌ఖడ్ రాజీనామాను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మంగళవారం ఆమోదించారు.

**అధికారనివాసం ఖాళీచేస్తున్న ధన్‌ఖడ్**

ఉపరాష్ట్రపతి పదవికి రాజీనామా చేసిన జగ్‌దీప్ ధన్‌ఖడ్ త్వరలో తన అధికారిక నివాసాన్ని ఖాళీ చేసే యోచనలో ఉన్నారు. ధన్‌ఖడ్ రాజీనామాను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదించారు. ధన్‌ఖడ్ తన వస్తువులను ప్యాక్ చేసుకోవడం ప్రారంభించినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. పార్లమెంట్ హౌస్ కాంప్లెక్స్ సమీపంలోని చర్చి రోడ్డులో నూతనంగా నిర్మించిన వైస్ ప్రెసిడెంట్ ఎన్‌క్లేవ్‌కు ధన్‌ఖడ్ గత ఏడాది ఏప్రిల్‌లో మారారు. ఉప రాష్ట్రపతి అధికారిక నివాసం, కార్యాలయంగా ఉండే ఈ ఎన్‌క్లేవ్‌ను సెంట్రల్ విస్టా డెవలప్‌మెంట్ ప్రాజెక్టులో భాగంగా నిర్మించారు. గత 15 నెలలుగా జగ్‌దీప్ ధన్‌ఖడ్ అక్కడే నివాసం ఉంటున్నారు. ధన్‌ఖడ్‌కు లుటియన్స్ ఢిల్లీలో టైప్ -8 లేదా మరో ప్రాంతంలో బంగ్లా ఇచ్చే అవకాశం ఉందని పురపాలక శాఖ అధికారులు చెబుతున్నారు.

# అనిల్ అంబాని కంపెనీల్లో ఇడి సోదాలు!

**ముంబయి,జూలై 24:** ప్రముఖ పారిశ్రామికవేత్త అనిల్ అంబానీని ప్రభుత్వరంగ బ్యాంక్ ఎస్‌బీఐ ఫ్రాడ్ అని ప్రకటించిన రెండు రోజుల్లోనే ఆయనకు సంబంధించిన కంపెనీల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) సోదాలు చేపట్టింది. గురువారం ఢిల్లీ, ముంబయిలోని అనీల్ అంబానికి సంబంధించిన సంస్థల్లో ఇడి అధికారుల సోదాలు నిర్వహించారు. రూ.3 వేల కోట్ల రుణాలకు సంబంధించిన కేసులో అనీల్ అంబానీ కంపెనీల్లో పాటు ఎస్ బ్యాంకులోనూ సోదాలు చేపట్టింది. మనీలాండరింగ్ కేసులో భాగంగా 50 ప్రాంతాల్లో ఇడి సోదాలు చేపట్టినట్లు తెలుస్తోంది. ఏకకాలంలోనే 35 ప్రదేశాల్లో ఇడి అధికారులు తనిఖీలు నిర్వహించారు. 25మందిని ప్రశ్నించారు. సిబిఐ నమోదు చేసిన రెండు ఎఫ్ఐఆర్‌లు, హౌసింగ్ బ్యాంక్, సెబీ, నేషనల్ ఫైనాన్షియల్ రిపోర్టింగ్ అథారిటీ, బ్యాంక్ ఆఫ్ బరోడా సమర్పించిన నివేదికల ఆధారంగా సోదాలు నిర్వహించినట్లు ఇడి అధికారులు తెలిపారు. బ్యాంకులు వాటాదారులు, పెట్టుబడిదారులు, ఇతర ప్రభుత్వ సంస్థలను మోసం చేయడం ద్వారా ప్రజా ధనాన్ని మళ్లించడానికి చేసిన పథకం వేసినట్లు ఈడీ ప్రాథమిక దర్యాప్తులో వెల్లడైందని చెప్పారు. ఎస్ బ్యాంక్ ప్రమోటర్‌తోసహా బ్యాంకు అధికారులకు లంచాలు ఇవ్వడం వంటి విషయాలు కూడా పరిశీలనలో ఉన్నాయని పేర్కొన్నారు.

2017-19 మధ్య కాలంలో ఎస్ బ్యాంకు నుంచి అనధికారికంగా రూ.3వేల కోట్ల రుణాలను ఇతరత్రా మార్గాల్లో మళ్లించారని ఆరోపణలపై దర్యాప్తు కొనసాగుతోంది. రుణం మంజూరు చేయడానికి ముందు యాస్ బ్యాంక్ ప్రమోటర్లకు సంబంధిత



సంస్థల్లో నిధులు బదిలీ అయి నట్లు ప్రాథమికంగా గుర్తించినట్లు ఇడి వర్గాలు తెలిపాయి. అనిల్ అంబానీ సంస్థలకు ఎస్ బ్యాంక్ ఇచ్చిన రుణాల్లో క్రెడిట్ అప్రూవల్ మెమోరాండమ్‌లు పాతవి. ఎటువంటి ఆర్థిక విశ్లేషణ లేకుండా పెట్టుబడులు ప్రతిపాదించడం బ్యాంక్ క్రెడిట్ పాలసీని ఉల్లఘంటన వంటి విషయాలను ఈడీ గుర్తించింది. ఈ రుణాలను నిబంధనలను విరుద్ధంగా గ్రూప్ సంస్థలు, షెల్ కంపెనీలకు మళ్లించారని ఈడీ వర్గాలు పేర్కొన్నాయి. ఆర్థికంగా బలహీనంగా ఉన్న సంస్థలకు రుణాలు, వాటికి సరైన డాక్యుమెంటేషన్ లేకపోవడం, రుణ గ్రహీతలకి ఒకే చిరునామా, సాధారణ డైరెక్టర్లు, ప్రమోటర్ సంస్థలకు నేరుగా రుణాల మళ్లింపు, జీపీసీ రుణాలను ఎవర్ గ్రీనింగ్ చేయడం, ఒకే రోజున రుణం దరఖాస్తు, మంజూరు, రుణాల మంజూరుకు ముందే డబ్బులు విడుదల, ఆర్థిక వివరాలను తప్పుగా చూపించడం వంటివి ఉన్నాయి.

# బంగారం దుకాణంలో దొంగతనం.. పట్టిచ్చిన పావ్‌బాజీ



## కర్ణాటకలో ఘటన!

**బెంగళూరు, జులై 24:** ఒక్కోసారి చిన్న చిన్న పొరపాట్లే భారీ కుంభకోణాలను, దొంగతనాలను బయటపెడుతుంటాయి. కర్ణాటకలోని కలబురిగిలో ఇదే తరహా ఘటన చోటు చేసుకుంది. పావ్‌బాజీ తినాలన్న కోరిక దాదాపు రూ.2.15 కోట్ల దొంగతనాన్ని బయటపెట్టింది. జులై 11న జరిగిన ఈ ఘటనకు సంబంధించిన వివరాలను పోలీసులు తాజాగా వెల్లడించారు. కలబురిగిలోని మారాతుల్లా మాలిక్‌కు చెందిన బంగారు దుకాణంలో పట్టపగలే నలుగురు వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. ప్రధాన సూత్రధారి ఫరూక్ అహ్మద్ మాలిక్ దుకాణం బయట గమనిస్తుండగా మిగతా ముగ్గురూ మాస్కులు ధరించి లోపలికి వెళ్లి యజమాని కాళ్లు, చేతులు కట్టేసి తుపాకీతో బెదిరించి బలవంతంగా లాక్ ఓపెన్ చేయించారు. డబ్బు, బంగారంతో అక్కడినుంచి పరారయ్యారు. మారాతుల్లా మాలిక్ ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు, ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి దర్యాప్తు చేపట్టారు. దుకాణం ముందున్న సిసిటివి ఫుటేజీలను పరిశీలించగా లోపలి నుంచి వచ్చిన ముగ్గురు నిందితులు బయట ఉన్న ఫరూక్ అహ్మద్ దగ్గరికి వచ్చి ఏదో మాట్లాడారు. అక్కడి నుంచి నలుగురు కలిసి వెళ్లిపోయారు. కొంత దూరం వెళ్లిన ఫరూక్ మళ్లీ వెనక్కి వచ్చి ప్లేట్ పావ్‌బాజీ తిని దుకాణదారుకు రూ.30ఫోన్‌పే చేశాడు. అదే అతడిని పట్టించింది. ఆ లావాదేవీ ద్వారా ఫోన్ నెంబర్‌ను గుర్తించిన పోలీసులు అతడిని అదుపులోకి తీసుకుని విచారించగా దాదాపు 3 కిలోల బంగారం, కొంత నగదును దొంగిలించినట్లు అంగీకరించాడు. అయితే పోలీసులు మళ్లీ తన దుకాణంపైనే సోదాలు నిర్వహిస్తారేమోనన్న భయంతో కేవలం 805 గ్రాముల బంగారం, కొంత నగదు పోయినట్లు మారాతుల్లా ఫిర్యాదు చేశారని పోలీసులు తెలిపారు.

# సంక్షిప్తంగా..

## టాటాసన్స్ ఛైర్మన్ జీతం రూ.155.81 కోట్లు



**న్యూఢిల్లీ,జూలై 24:** టాటా సన్స్ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ ఎన్ చంద్రశేఖరన్ 2024-25 ఆర్థిక సంవత్సరంలో రూ. 155.81 కోట్ల జీతం అందుకున్నారు. గతేడాదితో పోలిస్తే ఆ మొత్తం 15 శాతం పెరిగింది. 2023-24 ఆర్థిక సంవత్సరానికి చంద్రశేఖరన్ వేతనంగా రూ. 135 కోట్లు అందుకున్నారు. కంపెనీ వార్షిక రిపోర్టు ద్వారా ఈ విషయం బయటకు వచ్చింది. 2025 ఆర్థిక సంవత్సరంలో ఆయన వేతనం రూపంలో రూ. 15.1 కోట్లు, ఇతర కమీషన్, లాభాల్లో భాగంగా రూ. 140.7 కోట్లు ఆర్జించారు. ఇక, టాటా సన్స్‌లో చేస్తున్న ఇతర ఉద్యోగుల్లో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సౌరభ్ అగర్వాల్ 2025 వార్షిక సంవత్సరంలో రూ. 32.7 కోట్లు జీతంగా పొందారు. గతేడాదితో పోలిస్తే ఇది 7.7 శాతం అధికం. రతన్ టాటా మృతి తర్వాత టాటా సన్స్‌లో చేరిన నోయల్ టాటాకు రూ. 1.42 కోట్ల కమీషన్ వచ్చింది.

## మరోసారి రూ. లక్షదాటిన బంగారం

**ముంబయి,జూలై 24:** బంగారం, వెండి ధరలు తిరిగి పెరిగాయి. పసిడి ధర మరోమారు రూ. 1 లక్ష మార్కును అధిగమించగా, కిలో వెండి ధర రూ. 1.15 లక్షలకు చేరి సరికొత్త గరిష్ఠస్థాయిని నమోదు చేసింది. అంతర్జాతీయ పరిస్థితులు, దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లలో నెలకొన్న అనిశ్చితి కారణంగా వీటి ధరలు పెరిగాయి. ఇండియన్ బులియన్ అండ్ జ్యువెల్లర్స్ అసోసియేషన్ విడుదల చేసిన సమాచారం ప్రకారం, 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.99,508 నుండి రూ.1,00,533కు పెరిగింది. 22 క్యారెట్ల బంగారం ధర కూడా గణనీయంగా పెరిగింది. నిన్న రూ.91,149గా ఉన్న పసిడి ధర ఈరోజు రూ. 92,088కి చేరుకుంది. 10 గ్రాముల 18 క్యారెట్ల పసిడి ధర రూ. 74,631 నుండి రూ. 75,400కు పెరిగింది.

## దక్షిణాఫ్రికాలో ఏనుగు దాడి, సిఇఒ మృతి!

**న్యూఢిల్లీ, జులై 24:** ఏనుగు దాడిలో ఒక సంపన్న సిఇఒ ప్రాణాలు కోల్పోయారు. ఆయన దక్షిణాఫ్రికాలో విలాసవంతమైన గోండ్వానా ప్రైవేట్ గేమ్ రిజర్వ్‌కు సహ యజమానిగా వ్యవహరిస్తున్నారు. ఏనుగును పక్కకు తోలుతుండగా ఈ ఘటన చోటుచేసుకుందని అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. ఆ గేమ్ రిజర్వ్ సిఇఒ పేరు ఎఫ్‌సి కాన్రాడీ(39). దక్షిణాఫ్రికా ఎకోటూరిజంలో ఆయన అందరికీ సుపరిచితులు. రోజులాగే కార్యకలాపాలు పరిశీలిస్తుండగా ఈ ఘటన చోటు చేసుకుంది. టూరిస్టు లాడ్జిలకు దూరంగా ఏనుగుల గుంపును తోలుతుండగా ఒకటి మాత్రం విపరీతంగా ప్రవర్తించింది. తన దంతాలతో నెట్టి, పలుమార్లు తొక్కిందని, పక్కనే ఉన్న రేంజర్లు కాన్రాడీని రక్షించేందుకు ప్రయత్నించినా ఫలితం లేకపోయిందని వెల్లడించారు.

## పాక్‌డ్రోన్లను కూల్చివేసిన సరిహద్దు భద్రతా దళం

**అమృత్‌సర్, జూలై 24:** పాకిస్థాన్ కవ్వింపు చర్యలకు పాల్పడుతూనే ఉంది. తాజాగా పంజాబ్‌లోని అమృత్‌సర్ సమీపంలో భారత్-పాకిస్థాన్ సరిహద్దు గుండా ఆయుధాలు, మత్తు పదార్థాలను మన దేశంలోకి పంపించేందుకు కుట్ర పన్నింది. ఈ క్రమంలో పాకిస్థాన్ పంపించిన ఆరు డ్రోన్లను బిఎస్ఎఫ్ కూల్చివేసింది. ఈ ఘటనలో మూడు తుపాకులు, మ్యాగజీన్లతో పాటు ఒక కిలో హెరాయిన్‌ను స్వాధీనం చేసుకుంది. ఈ మేరకు బిఎస్ఎఫ్ అధికారులు మీడియాకు వివరాలు వెల్లడించారు. బుధవారం రాత్రి అనుమానాస్పద వస్తువులు భారత్ భూభాగంలోకి వస్తున్నట్లు గుర్తించిన బీఎస్ఎఫ్ సిబ్బంది అప్రమత్తమైంది. అవి పాక్‌కు చెందిన డ్రోన్లుగా గుర్తించి వెంటనే ప్రతిస్పందించి వాటిని కూల్చివేసింది.

## కుప్పకూలిన మరో చిన్న విమానం, ఇద్దరు మృతి

**రోమ్,జూలై 24:** ఇటలీ ఉత్తరప్రాంతంలోని ఎ21 కోర్డామోల్లె ఒస్పిటేల్ హైవేపై తేలికపాటి చిన్నవిమానం కుప్పకూలి మొత్తం దగ్ధం అయిపోయింది. గురువారం ఉదయం జరిగిన ఈప్రమాదంలో విమానంలో ఉన్న ఇద్దరూ కూడా స్పాట్‌లోనే చనిపోయారు. అయితే హైవేపై కూలిపోయి మంటలు వ్యాపించడం రోడ్డుపై ఉన్న ఇద్దరుడ్రైవర్లు కూడా తీవ్ర గాయాల పాలయ్యారు. గాలిలోనే ఈ విమానానికి మంటలు వ్యాపించినట్లు చెపుతున్నారు. విమానంలో ఉన్న ఇద్దరు సెర్గియో రవాగ్లియా(75), అన్నా మారియా డి స్టెఫానో(50) అని గుర్తించారు. ఈ ప్రమాదంలో హైవేపై రెండు వాహనాలు దగ్ధం అయ్యాయి. ఒక డ్రైవర్‌ను ఆసుపత్రిలోచేరిస్తే మరో డ్రైవర్‌కు స్పాట్‌లోనే చికిత్సను అందిస్తున్నారు.

Main tab page 2_2_Main tab page 2_2.qxd 7/24/2025 10:59 PM Page 1



## సుపరిపాలనలో తొలి అడుగు, ఇంటింటికి తెలుగుదేశం

### మున్సిపాలిటీ పరిధిలో 27 బూత్‌లో పూర్తి: దంట్ల వెంకటస్వామి

**ఎలమంచిలి, జూలై 24, ప్రభాతవార్త**



మున్సిపాలిటీ పరిధిలో పట్టణంలోని 27వ బూత్ లోని సుపరిపాలన లో తొలి అడుగు, ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 27 వా బూత్ ఇంచార్జ్, తెలుగుదేశం పార్టీ వైస్ ప్రెసిడెంట్ దంట్ల వెంకటస్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం పూర్తి.. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంత్రి నారా లోకేష్ సీనియర్ తెలుగుదేశం నాయకులు మాజీ ఎంపీ పప్పల చలపతిరావు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నియోజవర్గ ఇన్చార్జి ప్రగడ నాగేశ్వరరావు పట్టణ అధ్యక్షుడు గొర్లె నానాజీ ఆదేశాలు మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారంలోకి వచ్చి ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం తీసుకువచ్చిన సంక్షేమ అభివృద్ధి కోసం చేపట్టిన పలు భవిష్యత్తులో చేయబోయే కార్యక్రమాలను ప్రతి ఇంటింటికీ వెళ్లి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు బొద్దపు, ఐ టి డి పి అశోక్, స్మాల్ చైర్మన్ మహేశ్వరరావు, భాస్కరరావు, సంతోష్, రంజిత తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముమ్మరంగా శానిటేషన్ పనులు..!

**నక్కపల్లి, ప్రభాతవార్త**





మండలం లోని గోడిచెర్ల గ్రామంతోపాటు పలు గ్రామాల్లో ఎంపీడీవో దెందుకూరు సీతారామరాజు, డిప్యూటీ ఎంపీడీవో చలపతిరావులు కలిసి ముమ్మరంగా జరుగుతున్న శానిటేషన్ పనులను పరిశీలించారు. మండలంలోని అన్ని గ్రామాల్లో పారిశుధ్య మెరుగుపరిచే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయడమే ప్రతి ఒక్కరు లక్ష్యం అని ఎంపీడీవో చెబుతూ ఇందుకోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. అనంతరం బీసీ వెల్ఫేర్ హాస్టల్ లను పరిశీలించారు. మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు వైబోయిన వెంకటరమణ గ్రామంలో పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు అనంతరం చెత్త నుంచి సంపద తయారుచేసే కేంద్రాన్ని పరిశీలించారు. కార్యదర్శి కిరణ్ ఉన్నారు.

## ఘనంగా అయ్యంకి వెంకట రమణయ్య జయంతి

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలంలోని చిన దొడ్డి గళ్ళు గ్రంథాలయములో అయ్యంకి జయంతి కార్యక్రమం నక్కపల్లి మండలం చినదొడ్డిగల్లు శాఖ గ్రంథాలయంలో గురువారం గ్రంథాలయాధికారి కే జనార్ధన్ ఆధ్వర్యంలో గ్రంథాలయ పితామహుడు పద్మశ్రీ అయ్యంకి వెంకట రమణయ్య జయంతి కార్యక్రమం నిర్వహించారు. ముందుగా అయ్యంకి చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన గావించి నివాళులు అర్పించారు.

## సుపరిపాలనతో ప్రజలకు మేలు

**అనకాపల్లి, జూలై 24, ప్రభాతవార్త**



ముఖ్యమంత్రి చంద్రబాబు ఏడాది పాలనపై పెట్టుబడిదారులకు నమ్మకం కలిగి విశాఖపట్నంలో ఐటీ రంగంలో 20, 216 కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు సిఫీ, సత్వా, బివిఎం, ఏఎన్ఎస్ఆర్, వాటి ద్వారా 50,600 మందికి నిరుద్యోగులకు ఉపాధి లభిస్తుందని మాజీ శాసన మండలి సభ్యులు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బుద్ధ నాగ జగదీశ్వరరావు అన్నారు. గురువారం 81 వార్డులో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా విల్లూరి పరంధామయ్య పీలా నాయుడు వీధి, ఉమెన్స్ కాలేజ్ ఏరియా లో ఇంటింటి ప్రచార కార్యక్రమంలో ప్రచ్నార చేసి ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు వివరించామని నాగ జగదీష్ అన్నారు. భవిష్యత్తులో పెట్టుబడులు అవసరాలకు అనుగుణంగా విశాఖ మాస్టర్ ప్లాన్ తయారు చేస్తున్నారని, అవసరాలు అనుగుణంగా మోలిక వసతులు సమస్య లేకుండా ప్రణాళికలో ఉండాలని విమానాశ్రయం రైల్వే కనెక్టివిటీ జాతీయ రహదారులు, మెట్రో అన్ని విషయాల్లో ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని నాగ జగదీష్ అన్నారు. ఈ కార్యక్రమంలో చదరం శివ పెంటకోట శివరాం పొలిమేర నాయుడు మల్ల గణేష్ కోరుకొండ అప్పారావు కొణతాల సత్యనారాయణ బుద్ధ లక్ష్మి అప్పారావు వేగి నాయుడు కర్రి వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

## తప్పిపోయిన బాలుడిని తల్లిదండ్రులకు అప్పగించిన సీఐ స్వామి నాయుడు

**కసింకోట, జూలై 24, ప్రభాతవార్త**



మండలంలోని వెదురుపర్తి గ్రామానికి చెందిన ఉల్లింగుల గౌతం అనే విద్యార్థి స్థానిక ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్నాడు. ఈనెల 22న బుధవారం పాఠశాలకు వెళ్లి ఉదయం 11 గంటల సమయంలో వెదురుపర్తి గ్రామం నుండి బయలుదేరి వెళ్లిపోయినట్లు గౌతం తండ్రి శేఖర్ కసింకోట పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కసింకోట సీఐ అల్లు స్వామి నాయుడు, ఎస్సై లక్ష్మణరావు స్పందించి బాలుడు ఆచూకీ కోసం ఆరా తీయగా విద్యార్థి గౌతమ్ కాసింకోట బజార్ వీధి మీదుగా, స్థానిక స్టేట్ బ్యాంకు, శ్రీ పడమటమ్మ ముఖద్వారం నుండి జాతీయ రహదారి 16 గూండా ఎలమంచిలి వైపు వెళ్లిపోయినట్లు సీసీ కెమెరాలు ద్వారా గుర్తించారు. వెను వెంటనే 24 గంటల్లోపు బాలుడి ఆచూకీ తెలుసుకొని సీఐ స్వామి నాయుడు, ఎస్సై లక్ష్మణరావు బాలుడు గౌతమ్ ని గురువారం తల్లిదండ్రులకు అప్పగించారు.

## పేకాట స్థావరాలపై పోలీసుల దాడి

**మాకవరపాలెం, జూలై 24, ప్రభాతవార్త**

మాకవరపాలెం మండలం మామిడిపాడు గ్రామ సమీపంలో పేకాట స్థావరంపై దాడి చేసి, పదివేలు నగదు ఐదుగురిని అదుపులో తీసుకున్నట్లు స్థానిక ఎస్సై పి దామోదర్ నాయుడు తెలిపారు. ఈ మేరకు గురువారం మారుమూల మామిడిపాలెం సమీప గ్రామంలో గుట్టు చప్పుడు కాకుండా పేకాట ఆడుతున్న స్థావరాలపై స్థానిక పోలీసులు ముందస్తు సమాచారం మేరకు దాడి చేశారు. దాడిలో పదివేల రూపాయలు, 52 పేక ముక్కలు, ఐదుగురు జ్యోతరులను అదుపులో తీసుకున్నట్లు ఎస్సై తెలిపారు.

## జీవీఎంసీ ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా కాపాడండి

### - నగర మేయర్ పీలా శ్రీనివాసరావు

**విశాఖపట్నం, జులై 24, ప్రభాతవార్త**

జీవీఎంసీ ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు జీవీఎంసీ పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, జీవీఎంసీ ముఖ్య పట్టణ ప్రణాళిక అధికారి ప్రభాకర్ లతో కలిసి జీవీఎంసీ ప్రధాన కార్యాలయం సమావేశ మందిరంలో పట్టణ ప్రణాళిక అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ జీవీఎంసీ ఆస్తులు ఆక్రమణకు గురికాకుండా కాపాడవలసిన బాధ్యత పట్టణ ప్రణాళిక అధికారుల పై ఉందని తెలిపారు. జి వి ఎం సి పరిధిలో జోనల్ వారీగా



ఎన్ని ఖాళీ స్థలాలు, పార్కులు ఉన్నాయని, వాటిలో ఆక్రమణకు గురైన స్థలాలు, కోర్టు కేసులు , తదితర అంశాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అన్ని జోన్లలో కలిపి 48 కోర్టు కేసులకు సంబంధించిన పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు. కోర్టు కేసులు ఉన్న స్థలాల యొక్క డాక్యుమెంటేషన్ సరైన పద్ధతిలో కోర్టులో ప్రవేశ పెట్టడం ద్వారా ఆయా స్థలాలను మనం కాపాడుకోగలుగుతామని పేర్కొన్నారు. జీవీఎంసీ పరిధిలో ఉన్న ఖాళీ స్థలాల పరిరక్షణకు ఆయా జోనల్ అధికారులు బాధ్యత తీసుకొని పరిరక్షించాలన్నారు. ఫుట్ పాతులు ఆక్రమించి వ్యాపారాలు నిర్వహిస్తున్నందున చాలావరకు రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని ఫుట్ పాత్ ల ఆక్రమణలను వెంటనే తొలగించాలని మేయర్ ఆదేశించారు. అనంతరం జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ జీవీఎంసీ ఆస్తుల పరిరక్షణకు పట్టణ ప్రణాళిక అధికారులు కృషి చేయాలని, ఖాళీ స్థలాలు, పార్కులు ఆక్రమణ జరగకుండా కాపాడాలని, కోర్టు కేసులో ఉన్న స్థలాల యొక్క వివరాల తోపాటు ఆక్రమణ జరిగిన ప్రాంతాల యొక్క ఫొటోలు మేయర్ తో కలిసి పరిశీలించడం జరిగిందని తెలిపారు. ఫుట్ పాత్ ల ఆక్రమణ వలన రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నందున ఫుట్పాతులు రోడ్లను ఆక్రమించే వ్యాపారాలు నిర్వహిస్తున్న వాటిని వెంటనే తొలగించాలని ఆదేశించారు. రోడ్డు ప్రక్కన ప్రభుత్వ స్థలం ఆక్రమించి వ్యాపారాల నిర్వహిస్తున్న వారికి భారీ స్థాయిలో అపరాధ రుసుము వసూలు చేసి ఆయా దుకాణాలను తొలగించాలని, భవన నిర్మాణదారులు రోడ్డుపై నిర్మాణ సామాగ్రి అయిన రాళ్లు,ఇసుక, సిమ్మెంటు వంటివి వేసేవారి నుండి అపరాధ రుసుము వసూలు చేసి వెంటనే ఆ డెబ్రీస్ ను తొలగించాలని ఆదేశించారు. ఆక్రమణలపై ప్రజా సమస్యల పరిష్కార వేదికలో చాలా ఫిర్యాదులు వస్తున్నందున ఆక్రమణలపై ప్రత్యేక దృష్టి చారించి వాటిని నియంత్రించాలని అధికారులను ఆదేశించారు. లే అవుట్ లలో జీవీఎంసీ నుండి ఎటువంటి అనుమతులు లేకుండా పార్కులు, జిమ్ లు,ఆట స్థలాలు ,టెన్నిస్ కోర్టు లాంటివి ఏర్పాటు చేసి ఫీజులు వసూలు చేసే వాటిని గుర్తించి వెంటనే తొలగించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిటీ ప్లానర్ లు మీనా కుమారి, ధనుంజయ రెడ్డి, డిసిపి లు హరిదాసు, రామ్మోహన్, ఏసీపీలు, టిపివోలు ఇతర పట్టణ ప్రణాళిక అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## 26న గాయని చిత్ర సినీ సంగీత విభావరి

### - గాయని రాధకు చిత్ర బిరుదు ప్రధానం

### - పోస్టర్ ఆవిష్కరించిన మేయర్ పీలా శ్రీనివాస్

**విశాఖపట్నం జూలై 24 ప్రభాతవార్త**




ప్రముఖ సినీ నేపథ్య గాయని చిత్ర పుట్టినరోజు సందర్భంగా ఈనెల 26 న చిత్ర సినీ గీతాలతో సినీ సంగీత విభావరి నిర్వహిస్తున్నట్టు ఘంటసాల స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ వ్యవస్థాపక కార్యదర్శి చెన్నా తిరుమలరావు తెలిపారు. దీనికి సంబంధిన వాల్ పోస్టర్ ను జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో గురువారం ఉదయం మేయర్ పీలా శ్రీనివాసరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చెన్నా తిరుమలరావు మాట్లాడుతూ 26 న సాయంత్రం 6 గంటలకు ద్వారకానగర్ విశాఖ పౌర గ్రంధాలయంలో కీబోర్డ్ సోమేశ్ సంగీత నిర్వహణలో జరిగే సంగీత విభావరిలో గాయకులు చిత్ర పాడిన గీతాలు ఆలపిస్తారన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయురాలు, గాయని జికె రాధ కు విశాఖ చిత్ర బిరుదు ప్రధానం చేయనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సంగీత ప్రియులు, కళా సంస్థల ప్రతినిధులు హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో గాయకుడు బి. మురళీ ధర్ రావు పట్నాయక్ పాల్గొన్నారు.

## విపత్తులకు ధీటుగా పౌరులు సిద్ధం కావాలి

### - జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్

**విశాఖపట్నం జూలై 24 ప్రభాతవార్త**




విపత్తుల పట్ల నగర ప్రజలు జాగ్రత్తలు వహించాలని, విపత్తులకు దీటుగా పౌరులు సిద్ధంగా ఉండాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ పేర్కొన్నారు. గురువారం ఆయన 3వ జోన్ పరిధిలోని ద్వారకా నగర్ లో జీవీఎంసీ, విపత్తు నిర్వహణ ఆర్థిక నిధులతో సివిల్ డిఫెన్స్ ఆర్గనైజేషన్ సంయుక్తంగా నిర్వహించిన సివిల్ డిఫెన్స్ వాలంటీర్స్ బేసిక్ ట్రైనింగ్ ప్రోగ్రాం నకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ ఇటీవల తరచుగా ఏదో విధమైన విపత్తులు జరుగుతున్నాయని వాటిని ధీటుగా ప్రతిస్పందించి ఎదుర్కొనేందుకు పౌరులు సిద్ధంగా ఉండే విధంగా ఈ సివిల్ డిఫెన్స్ వాలంటీర్స్ బేసిక్ ట్రైనింగ్ ప్రోగ్రాం శిక్షణలు ఎంతో ఉపయోగపడతా యన్నారు. సివిల్ డిఫెన్స్ ఆర్గనైజేషన్ శిక్షణా శిబిరం ద్వారా 70 మంది వాలంటీర్లకు 20 రోజులు పాటు సెర్చ్ రెస్క్యూ ఆపరేషన్లు, ప్రథమ చికిత్స, అగ్నిమాపక చర్య, వార్డెన్ సర్వీసెస్ కమ్యూనికేషన్ మొదలైనవి విపత్తుల సమయములో ఏ విధంగా స్పందించాలనే కార్యకలాపాలపై శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు. అత్యవసర సమయాలలో స్పందించి ప్రజలను సురక్షితంగా కాపాడడంతోపాటు ప్రభుత్వ అధికారులకు కావలసిన విధంగా సహకారాన్ని అందించడానికి ఈ శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. నగరంలోని పలు ప్రాంతాలకు చెందిన యువత, నేవీ సిబ్బంది ఈ శిబిరంలో శిక్షణ పొందారని తెలిపారు. ఈ సివిల్ డిఫెన్స్ వాలంటీర్లు కోవిడ్ 19, లిబి పాలిమర్స్ ఆపరేషన్, సింధూర్ యొక్క బ్లాక్ అవుట్ మరియు విమాన విపత్తులకు సంబంధించి మాకు డ్రిల్ ను ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ మరియు డిప్యూటీ సివిల్ డిఫెన్స్ కంట్రోలర్ మధుసూదన్ రావు, రిటైర్డ్ డిఎం ఓహెచ్ రామారావు, ఏ డి ఎఫ్ ఓ వరప్రసాద్, పోలీస్ శాఖ అధికారులు , జీవీఎంసీ అధికారులు తదితరులు పాల్గొన్నారు

## ఓ వృద్ధిడిని నడి రోడ్డులో వదిలేశారు.. !

### - అనాధలకు అండగా నిలుస్తున్న విశాఖ పోలీసులు

**విశాఖ క్రైమ్, ప్రభాతవార్త**



ఆపదలో ఉన్న అనాధలకు విశాఖ పోలీసులు అండగా నిలుస్తున్నారు. తాజాగా ఎంవీపీ పోలీస్ స్టేషన్ పరిధి పిఠా పురం కాలనీ ప్రాంతంలో ఓ వృద్ధిడిని వదిలి వెళ్లిపోయారు. స్థానికులు 112 ద్వారా ఈ సమాచరాన్ని పోలీసులకు తెలియజేసారు. దీంతో ఎంవీపీ ఎస్సై ధనుంజయ నాయుడు ఆధ్వర్యంలో ఎంవీపీ ఉమెన్ పిసి శాంతి ఆ వృద్ధిడిని జాగ్రత్తగా తీసుకెళ్లి పెద్ద వాల్తేర్ లో ఉన్న ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హోం లెస్ షెల్టర్ కు అప్పగించారు. సదరు వ్యక్తి సమాచారం తెలిసిన వాళ్ళు రెడ్ క్రాస్ ని సంప్రదించాలని పోలీసులు విజ్ఞప్తి చేసారు.

## యువత వ్యసనాలకు దూరంగా ఉండాలి

### : పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి

**విశాఖ క్రైమ్, ప్రభాతవార్త**






యువత వ్యసనాలకు దూరంగా ఉండాలని విశాఖ నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి సూచించారు. గురువారం యువతో సంభాషణ" పేరుతో యంగ్ ఇండియన్స్ (వైఐ) ఆధ్వర్యంలో ధూమపానం, మద్యం, మాదకద్రవ్యాల వ్యసనాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గీతం విశ్వవిద్యాలయం లోని డా. ఎల్లప్రగడ ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమాలు సీపీ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆయనతోపాటు మానసిక వైద్య నిపుణురాలు డా. నివేదితా వాసిరెడ్డి, ఫిట్‌నెస్ మెంటర్ పద్మిని, న్యాయవాది ఇందిరా పూసాపాటి వక్తలుగా పాల్గొన్నారు. మోటివేషన్ స్పీకర్ మిస్టర్ దేవార్యన్ నార్ల కార్యక్రమాన్ని మోడరేట్ చేశారు. ఈ కార్యక్రమం యంగ్ ఇండియన్స్ ఆరోగ్యం, యువ విభాగాల ద్వారా నిర్వహించారు.

## బెల్ట్ షాపులపై టాస్క్ ఫోర్స్ దాడి

### - 162 మద్యం సీసాలు స్వాధీనం.. ఒకరు అరెస్ట్

**విశాఖ క్రైమ్, ప్రభాతవార్త**





అక్రమంగా మద్యం విక్రయిస్తున్న బెల్టు షాపుల పై గురువారం టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడి చేశారు. ఆనంద పురం, సిర్లపాలెంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్నారనే సమాచారాన్ని అందుకున్న టాస్క్ ఫోర్స్ సీఐలు భాస్కరరావు ,అప్పలనాయుడు ల ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్స్ ఎస్సై భరత్ కుమార్ రాజు తమ సిబ్బంది తో కలిసి దాడి చేసారు. ఈ మేరకు 162 మద్యం సీసాలను స్వాధీనం చేసుకొని బెల్ట్ దుకాణ యజమాని బి. బంగార్రాజును అదుపులోకి తీసుకొన్నారు. తదుపరి విచారణ నిమిత్తం ఆనందపురం పోలీసులకు అప్పగించారు.

## రెయ్యి వెంకటరమణకు శ్రీకాకుళం జిల్లా వైసీపీ నేతలు సత్కారం

**మాధవధార, జూలై 24, ప్రభాతవార్త**



వైసీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు సుధాకర్ బాబు ఆదేశాలు మేరకు వైఎస్ఆర్సిపి రాష్ట్ర ఎస్సీ సెల్ వైస్ ప్రెసిడెంట్ రెయ్యి వెంకటరమణను శ్రీకాకుళం జిల్లా ఎస్సీ సెల్ ఇంచార్జిగా నియమితులైయ్యారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు, మాజీ ఉప ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణ దాస్, మాజీ మంత్రి ధర్మాన ప్రసాద్ రావు, మాజీ శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారామ్, శ్రీకాకుళం జిల్లా వైఎస్ఆర్సిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు ముంజేటి కృష్ణ మూర్తి ఆధ్వర్యంలో గురువారం శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. వైయస్సార్సీపి శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు ధర్మనా కృష్ణ దాస్ మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లాలో వైసీపీ ఎస్సీ సెల్ విభాగం బలంగా ఉందన్నారు. రానున్న రోజులలో పార్టీ పటిష్టత కృషి చేస్తానని రెయ్యి వెంకటరమణ అన్నారు. కార్యక్రమంలో శ్రీకాకుళం జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు సత్తివాడ రాంబాబు, స్టేట్ ఎస్సీ సెల్ జాయింట్ సెక్రెటరీ లక్ష్మణరావు, ఎచ్చర్ల నియోజకవర్గం నరసన్నపేట ఎస్సీ సెల్ అధ్యక్షులు కల్లేపల్లి లక్ష్మణరావు, చింతలి గడ్డయ్య గార మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ముకుంద రావు, జిల్లా జనరల్ సెక్రెటరీ, 51వ వార్డు ఎస్సీ సెల్ అధ్యక్షులు సారిక నూకరాజు, చిన్ని, భాను, గణేష్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## బంగారు గొలుసు అపహరణ

**విశాఖ క్రైమ్, ప్రభాతవార్త**

దేవుడు దర్శనానికి కెళ్తే బంగారు గొలుసు అపహరణకు గురైందని పోలీసులుకు ఫిరాయిదు అందింది. రామాటాకీస్ ,శ్రీ నగర్ లో నివాసం ఉండే రౌతు రాజేష్ దమ్పతులు తమ కుమారిని పుట్టినరోజు నేపథ్యంలో ఈ నెల 20వ తేదీన సంపత్ వినయకుడి ఆలయానికి వెళ్లారు.. ఆ సమయంలో వారి బాబు మేడలో ఉన్న సుమారు తులం బంగారు గొలుసు స్నాచింగ్ కు గురైంది .. దీంతో ఆలయ అధికారులకు ఈ విషయం తెలిసిజేసి సీసీ ఫుటేజ్ చూసి దొంగను కనిపెట్టాలని విజ్ఞప్తి చేసినా ప్రయోజనం లేకపోవడంతో రాజేష్ త్రీ టౌన్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేసారు. పోలీసులు సీసీ టీవీ ఫుటేజ్ లను పరిశీలించారు. దర్యాప్తు చేస్తున్నారు.

## విశాఖపట్నం స్టేషన్‌ను తనిఖీ చేసిన డిఆర్ఎం

**విశాఖపట్నం, జూలై 24, ప్రభాతవార్త**



వాల్తేర్ డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ లలిత్ బోహ్రా గురువారం విశాఖపట్నం స్టేషన్ ను డివిజన్ సీనియర్ అధికారులతో కలిసి ఆయన తనిఖీ చేశారు. డివిజనల్ రైల్వే మేనేజర్ పే యూజ్ టాయిలెట్లు, పార్కింగ్, వెయిటింగ్ హాల్స్, ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు, లిఫ్టులు, వాటర్ బూత్స్, క్యాటరింగ్ స్టాల్స్, ప్లాట్‌ఫారమ్‌లు, పార్శిల్ ఆఫీస్ వంటి వివిధ సౌకర్యాలను పరిశీలించారు. డిఆర్ఎం లలిత్ బోహ్రా సీనియర్ అధికారులతో కలిసి స్టేషన్‌లో జరుగుతున్న మోలిక సదుపాయాల పనులను సమీక్షించారు. విశాఖపట్నం స్టేషన్‌లో తనిఖీ సందర్భంగా జ్ఞానపురం వైపు స్టేషన్‌లోని వివిధ సౌకర్యాలను ఆయన పరిశీలించారు.

## అయ్యంకి వెంకటరమణయ్య సేవలు చిరస్మరణీయం

**గాజువాక, జులై 24, ప్రభాతవార్త**



గ్రంథాలయ ఉద్యమానికి పద్మశ్రీ అయ్యంకి వెంకట రమణయ్య చేసిన సేవలు చిరస్మరణీయం అని కళారత్న సుంకర చలపతిరావు అన్నారు. మల్కాపురంలోని శాఖ గ్రంథాలయంలో అయ్యంకి వెంకట రమణయ్య జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా ప్రసంగిస్తూ గ్రంథాలయాలను అయ్యంకి ప్రజలకు చేరువ చేసారని అన్నారు. ప్రజలంతా విజ్ఞానవంతులు కావాలి అన్నదే వారి లక్ష్యమని అన్నారు. ఆయన స్ఫూర్తితో యువత గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని, విజ్ఞానవంతమైన సమాజాన్ని నిర్మించాలని పిలుపునిచ్చారు. జాతీయ సేవా పథకం నోడల్ అధికారి ఇ పి ఎస్ భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన క్విజ్ పోటీ లలో జాతీయ సేవా పథకం వాలంటీర్లు పాల్గొని, పలువురి ప్రశంసలు పొందారు. తొలుత అయ్యంకి వారి చిత్రపటానికి పూలమాలలు వేసి అంతా అంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో టి.శ్రీరామ్మూర్తి, గ్రంథాలయాధికారి వి. అజయ్ కుమార్, ప్రముఖ చిత్రకారులు డి. శ్రీనివాస్ మనోహర్, స్థానిక ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయిని అరుణ, స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.



# మాధవ్‌తో సమావేశమైన పారిశ్రామికవేత్తలు

విశాఖపట్నం ప్రతినిధి, జూలై 24, ప్రభాతవార్త


బీజేపీ ఏపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ తో పారిశ్రామిక వేత్తలు గురువారం సమావేశం అయ్యారు. ఏపీ చాంబర్స్, ఎఫ్ఏపీసీసీఐ, హెచ్ఆర్ఏఏపీ, వీసీసీఐ సంయుక్త నిర్వహణలో ఈ సమావేశం జరిగింది. విశాఖ పట్నంలోని దసపల్లా హోటల్, వేదికా హాల్‌లో జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ చాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ, ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ చాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ, హోటల్ అండ్ రెస్టారెంట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్, మరియు విశాఖపట్నం చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ సంయుక్తంగా నిర్వహించాయి. విభిన్న రంగాల నుండి వచ్చిన వ్యాపార, 8వ పేజీలో

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో మెట్రో ప్రాజెక్టుల నిర్మాణాలు



8లో

# అలర్ట్.. ఏపీకి తుఫాన్ హెచ్చరిక



8లో

## నిబంధనలకు వ్యతిరేకంగా భవనం కూల్చివేత

# ఘటనపై చర్యలు



ఇద్దరు అధికారులు సస్పెన్షన్, ముగ్గురు అధికారులకు షోకాస్ నోటీసులు

విశాఖపట్నం, జూలై 24 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు భవనం కూల్చివేత ఘటనపై ప్రభుత్వం చర్యలు చేపట్టింది. గత ప్రభుత్వం హయాంలో గాజువాకలో పల్లా శ్రీనివాసరావుకు చెందిన భవనాన్ని నిబంధనలకు వ్యతిరేకంగా కక్షపూరితంగా కూల్చి వేశారని మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో దర్యాప్తు చేపట్టారు. వీటిపై ఇద్దరు అధికారులను సస్పెండ్ చేయగా, ముగ్గురు అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. ఆరోజుల్లో అప్పటి టిపిఎస్ వరప్రసాద్, పి పి ఓ వినయ్ ప్రసాద్ లను సస్పెండ్ చేస్తూ ,చీఫ్ సిటీ ప్లానర్ విద్యుల్లత, సిటీ ప్లానర్ ప్రభాకర్, జోనల్ కమిషనర్ శ్రీధర్ కు షోకాజ్ నోటీసులు ఇచ్చారు. జీవో నెంబర్ 707, 709,710 రాష్ట్ర మున్సిపల్ పరిపాలన విభాగం ప్రిన్సిపల్ సెక్రెటరీ ఏ సురేష్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. 2021 లో పల్లా శ్రీనివాసరావు షాపింగ్ మాల్ నిర్మాణాన్ని చేపట్టారు. అయితే అప్పటి ప్రభుత్వ అధికారు తగిన అనుమతులు తీసుకోలేదని భవనాన్ని కూల్చి వేశారు. అదే రోజు వేకువ జామునే భవనానికి నోటీసులు అంటించిన వెంటనే భవనాన్ని కూల్చివేసారని అప్పట్లోనే పల్లా శ్రీనివాసరావు ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పల్లా శ్రీనివాసరావు ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టారు.

# మలేరియా, ఇతర సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

విశాఖపట్టణం ప్రతినిధి, జూలై 24, ప్రభాత వార్త

వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, దోమలు వ్యాప్తి చెందకుండా చర్యలు తీసుకోవాలని జీవీఎంసీ అధికారులను, వైద్య సిబ్బందిని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. పారిశుద్ధ్య చర్యలు పక్కాగా చేపట్టాలని, డ్రెయిన్లు ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని, నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రధానంగా మలేరియా వ్యాప్తి చెందకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని చెప్పారు. గురువారం స్థానిక ప్రకాశరావుపేట వీధుల్లో జీవీఎంసీ ప్రధాన మెడికల్ అధికారి నరేశ్ కుమార్, ఇతర అధికారులు, వైద్య సిబ్బందితో కలిసి పర్యటించిన 8వ పేజీలో



పారిశుద్ధ్య పరిస్థితులను పరిశీలించిన కలెక్టర్ హరేంధిర ప్రసాద్ -అంగన్వాడీ చిన్నారులతో, ప్రకాశరావుపేట పాఠశాల విద్యార్థులతో మాటామంతి -అల్లిపురం అర్బన్ పీహెచ్సీ సందర్శన, రికార్డుల తనిఖీ.. రోగులతో వైద్య సేవలపై ఆరా

# స్టాండింగ్ కమిటీ ఎన్నికల నోటిఫికేషన్ నిలుపు చేయండి

## వైసీపీ జిల్లా అధ్యక్షులు కెకె రాజు



8లో

# విశాఖలో భారీ రికవరీ మేళా



గత నెలలో నమోదైన 84 కేసుల్లో 59 కేసులు ఛేదించిన క్రైమ్ పోలీసులు -73 మంది నేరస్తులు అరెస్ట్ -రూ.కోటి 6 లక్షల చోరీ సొత్తును స్వాధీనం- చాట్‌బాట్ / సీఈఆర్ ల ద్వారా 400 సెల్ ఫోన్లను రికవరీ -పలు ప్రాంతాల్లో 440 సీసీ కెమెరాల ఏర్పాటు -108 అవగాహన సమావేశాల నిర్వహణ -మీడియా సమావేశంలో పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి

విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త

విశాఖ నగరంలో గత జూన్ నెలలో నమోదైన డెకాయిటీ, దోపిడీ, ఇళ్ల చోరీలు, స్నాచింగ్స్, వాహనాల దొంగతనాలను ఛేదించడానికి ప్రత్యేక బృందాలను రంగంలోకి దించి నేరస్తులను జల్లెడేసి పట్టుకున్నట్టు పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి తెలిపారు.గురువారం పోలీస్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన వివరాలను వెల్లడించారు. గత జూన్ నెలలో నగరంలో మొత్తం 84 ఆస్తి నేరాలు నమోదైనట్టు సీపీ తెలిపారు. సాంకేతిక పద్ధతులను ఉపయోగించి కేసులను అన్ని కోణాల్లో దర్యాప్తు చేశామన్నారు. ఈ మేరకు 73 మంది నేరస్తులను అరెస్టు చేసి వారి నుండి రూ. కోటి 6 లక్షలు విలువైన చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. రికవరీ చేసిన వాటిలో 1.2 కేజీ బంగారం,427.8 గ్రాముల వెండి,రూ. 5,67,300 లక్షల నగదు,3 బైకులు,6 ఆటోలు ,430 సెల్ ఫోన్లు,3 లాప్ టాప్స్ ,2 ఐ ఫోన్స్,రూ. 93 వేలు విలువజేసిన కాపర్ మొదలైనవి ఉన్నాయి .. కాగా పోలీసులు ఛేదించిన 59 కేసుల్లో 3 రోబరీ , 1 పగటిపూట ఇళ్ల చోరీ ,3 రాత్రి ఇళ్ల చోరీలు , 5 స్నాచింగ్‌లు, 3 మోటార్ సైకిల్ దొంగతనాలు ,5 ఆటో దొంగతనాలు ,6 వైర్ దొంగతనాలు,33 ఇతర దొంగతనాలుగా తెలిపారు. ప్రత్యేక బృందాల కృషి కారణంగా నేరస్తులను అరెస్ట్ చేయగలిగామని చెప్పారు. అలాగే నగరంలో దొంగతనాల నివారణకు అనేక చర్యలను చేపడుతున్నట్టు చెప్పారు. నివారణ చర్యల్లో భాగంగా జూన్ నెలలో నగరంలో వివిధ ప్రదేశాలలో 440



# ప్రశ్నిస్తే అక్రమ కేసులా?

## శోభా హైమావతి



విశాఖపట్నం, జూలై 24, ప్రభాతవార్త

సుజాతనగర్ దగ్గర ఆర్ కె ఫంక్షన్ హాల్ లో న్వహించిన పెందుర్తి మండలం వైఎసాఆర్సీపీ విస్తృ స్థాయి సమావేశం , బాబు షూరిటీ మెఆసం గ్యారెంటీ కార్యక్రమంకు ముఖ్య అతిధులుగా విచ్చేసిన మాజీ ఎమ్మెల్యే అనకాపల్లి పార్లమెంటరీ పరిశీలకురాలు శోభ హైమంతి మాట్లాడుతూ ఈ కూటమి ప్రభుత్వం మహిళలకు రక్షణ కరువు గంజాయి ఆంధ్రప్రదేశ్ గా మారుస్తున్నారు. మాజీ ఎమ్మెల్యే అదీప్‌రాజ్ మాట్లాడుతూ ఈరోజు ప్రతి కార్యకర్త తల ఎత్తుకొని ఈ రోజుకు ప్రతి గడపకు వెళ్లి మన జగనన్న హయాంలో పథకాలు లబ్ధి పోందారు చెప్పవచ్చు మాజీ మంత్రి మహిళా నేత రోజా కోసం సమస్కరహేణంగా మాట్లాడుతున్నారు. ఈ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజలకు అభివృద్ధి చేయడం గాలికి వదిలేసి ప్రశ్నిస్తున్న వారికి అక్రమ కేసులు, భౌతిక దాడులు చేస్తున్నారు. బాబు షూరిటీ మెఆసం గ్యారెంటీ కార్యక్రమం ద్వారా ప్రతి నాయకులు కార్యకర్తలు గ్రామస్థాయి నుంచి ప్రతిఒక్కరికి ప్రజల్లోకి ఈ ప్రభుత్వం ఏ విధంగా ప్రజలను మెఆసం చేస్తున్నారో జనంలోకి తీసుకువెళ్లాలి. ప్రతి కార్యకర్తకు అని విధాలుగా అండగా ఉంటూ పార్టీని బలోపేతం చేయడానికి కృషి చేస్తాను అని అన్నారు. ఈకార్యక్రమం లో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బ్కెలపూడి భగవాన్ జయరాం మాజీ రూరల్ జిల్లా అధ్యక్షులు సర్గడం చిన్న అప్పలనాయుడు ఉప్పిలి కనకరాజు మండల పార్టీ అధ్యక్షులు గోరపల్లి శ్రీను, మాజీ పాక్స్ చ్కెర్మన్ గొర్ల రామనాయడు , మాజీ కార్పొరేటర్ చొప్ప నాగరాజు, వార్డు అధ్యక్షులు రాపర్తి మాధవరావు, మెంతి మహేష్ గండ్రెడ్డి మహాలక్ష్మీ నాయుడు, దాసరి సత్తిబాబు, బండి సత్తిబాబు, ఎతురాజుల నాగేశ్వరరావు, రాష్ట్ర యువజన విభాగం 8వ పేజీలో

## జాతీయ అందత్వ నివారణ కార్యక్రమం

విశాఖపట్నం జులై 24 ప్రభాతవార్త

జాతీయ అంధత్వ నివారణ కార్య క్రమం లో భాగంగా జిల్లా అంధత్వ నివారణ సంస్థ ప్రోగ్రామ్ మేనేజర్ డాక్టర్ మీనాక్షి ఆధ్వర్యం లో ప్రభుత్వ పాఠశాల లో చదువుతున్న మొదటి తరగతి నుండి 10 వ తరగతి విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు విశాఖపట్నం జిల్లా లో ప్రారంభం అయ్యాయి. దానిలో భాగంగా మధురానగర్ లో ఉన్న మున్సిపల్ ఉన్నత పాఠశాల లో నిన్న ఈ రోజు సుమారు 400 మంది విద్యార్థులకు పారా మెడికల్ ఆప్తాల్మిక్ ఆఫీసర్ ఆర్ సురేష్ కంటి పరీక్షలు నిర్వహించారు ఈ పరీక్షల్లో 40 మందికి దృష్టి దోషం ఉన్నట్లు నిర్ధారించారు వీరికి రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా కళ్లద్దాలు పంపిణీ చేస్తుంది అని అదే విధంగా జిల్లా లో ఉన్న మొత్తం 595 స్కూల్ లో కూడా క్షేత్ర స్థాయిలో పని చేయుచున్న ఆప్తాల్మిక్ ఆఫీసర్ లు చే ఉచిత పరీక్షలు నిర్వహించి వారిలో దృష్టి దోషం ఉన్న వారికి ప్రభుత్వం కళ్లద్దాలు పంపిణీ చేస్తుంది అని ఈ కార్యక్రమం అక్టోబర్ నెలాఖరు వరకు కొనసాగుతుందని జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ ప్రకటన లో తెలిపారు

## పేదలకు అందని సామాజిక భవనం..!

### రాజకీయ నాయకుల అండదండలతో దర్జాగా వ్యాపారం -వేలల్లో వసూలు పై జీవీఎంసీ కమిషనర్ కు ఫిర్యాదు

ఆరిలోవ, జులై 24, ప్రభాతవార్త





పేద ప్రజలకు పెళ్లిళ్లు ఇతర ఫంక్షన్లు భారం కాకుండా ఏ ప్రభుత్వ అధికారంలోకి ఉన్న ఆ ప్రభుత్వం ప్రతి వార్డుల్లో సామాజిక భవనాన్ని ఏర్పాటు చేసి వారికి తక్కువ డబ్బులతో సామాజిక భవనాలు అందుబాటులోకి ఉంచి అండగా నిలుస్తారు. ఇదే రీతిలో తూర్పు నియోజకవర్గం స్థానిక 11వ వార్డు గాంధీనగర్ లో ఉన్న సామాజిక భవనం మాత్రం పేదలకు అందని సామాజిక భవనంగా పేరుగాంచింది. పేరుకే సామాజిక భవనం... పెత్తనం మాత్రం గాంధీనగర్ కు చెందిన కొంతమంది రాజకీయ నాయకులు చేతుల్లో ఉండడంతో ఫంక్షన్ల చేసే వారి నుండి రూ. 20 వేలు చొప్పున వసూలు చేస్తున్నారని గ్రీవెన్స్ లో శాంతినగర్ గ్రామ అభ్యుదయ సేవా సంఘం అధ్యక్షులు ఒమ్మి శ్రీను జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ కు ఫిర్యాదు చేశారు. వివరాల్లోకి వెళ్తే ... స్థానిక పదో వార్డ్ శాంతినగర్ లో ఉన్న జీవీఎంసీ సామాజిక భవనాన్ని 11వ వార్డు గాంధీనగర్ కు చెందిన కొందరు రాజకీయ నాయకులు ఈ భవనం పై దర్జాగా వ్యాపారం కోసం వినియోగించుకుంటున్నారని ఫిర్యాదుల పేర్కొన్నారు. ప్రతి ఫంక్షన్ కు 20 వేలు చొప్పున వసూలు చేస్తున్నారని, జీవీఎంసీ కి చెందాల్సిన ఆ డబ్బులు గ్రామ సంఘం పేరుతో వసూలు చేస్తున్నారని.. ఈ సామాజిక భవనం పేదలకు భారం కావడంతో ఫంక్షన్ల చేసేందుకు అందుబాటులోకి లేకుండా పోయిందని ఫిర్యాదుల వివరించారు . సామాజిక భవనం శాంతినగర్ పేరుతో పేదలకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టాలని ఫిర్యాదిలో కమిషనర్ ను కోరారు. ఈ విషయంపై స్పందించిన కమిషనర్ జీవీఎంసీ కు చెందిన సామాజిక భవనాన్ని రాజకీయ నాయకులు పెత్తనం చేయడం పై విచారణ జరిపి చర్యలు చేపడతామని హామీ ఇచ్చినట్లు ఒమ్మి శ్రీను తెలిపారు.

## రాయల చెరువును పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పి వి ఎన్ మాధవ్ కి వినతి

గాజువాక,జులై 24,ప్రభాతవార్త:



బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పి వి ఎన్ మాధవ్ ఢిల్లీ పర్యటన ముగించుకొని విశాఖ వచ్చిన సందర్భంగా గాజువాక బీజేపీ మాజీ కన్వీనర్ కర్ణంరెడ్డి నరసింగరావు ఆధ్వర్యంలో బీజేపీ నేతలు గురువారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కూర్మన్నపాలెం రాయలచెరువు ను పర్యాటక కేంద్రంగా అభివృద్ధికి కేంద్రం నుండి నిధులు వచ్చేట్లు కృషి చేయాలని, గత ప్రభుత్వం పర్యాటక మంత్రి కిషన్ రెడ్డికి విన్నవించగా అప్పటి చీఫ్ సెక్రటరీ సమీర్ శర్మ కి లెటర్ వ్రాసినా ఫలితం లేదని అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉచిత యోగా శిబిరం కూడా ప్రారంభించామని సరయిన సౌకర్యాలు లేక ఆలయ ప్రాంగణంలో నిర్వహించడం జరుగుతుందని ప్రధాని మోడీ ఆశయం యోగ భారతదేశం నిర్మాణం జరగాలంటే యోగ, మెడిటేషన్ సెంటర్ నిర్మాణం చేపట్టాలని అన్నారు. దీనిపై పివిఎన్ మాధవ్ సానుకూలంగా స్పందించి తప్పనిసరిగా సహకారం అందిస్తామని అన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయలు చెరువు వాకర్స్ అసోసియేషన్ సభ్యులు,బీజేపీనాయకులు పాల్గొన్నారు.

## భద్రయ్యపేట కిడ్నీ వ్యాధిగ్రస్తులకు కూటమి ప్రభుత్వం బాసటగా నిలవాలి

పద్మనాభం, జూలై 24, ప్రభాతవార్త



మండలంలో భద్రయ్యపేటలో కిడ్నీవ్యాధి బారిన పడిన బాధితులకు కూటమి ప్రభుత్వం బాసటగా నిలవాలని బుదవారం విశాఖలో రాష్ట్ర బి జె పి అధ్యక్షుడు పి వి ఎన్ మాదవను కలిసిన గ్రామ ప్రజలు తమ గోడును వినవించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ గ్రామంలో కిడ్నీవ్యాధి సోకి మరణించిన కుటుంబాలను, ప్రస్తుతం కిడ్నీవాధి బారిన పడిన బాధితుల కుటుంబాలు ఆర్థికంగా పడుతున్న ఇబ్బందులను తొలగించాలని వారు కోరారు. దీనికి మాధవ స్పందించి మాట్లాడుతూ గ్రామ ప్రజలకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందని, గ్రామ ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించడానికి చర్యలు తీసుకుంటుదని అన్నారు. మండల బిజెపి అధ్యక్షురాలు నాగమణి, రాష్ట్ర వైద్య విభాగ కన్వీనర్ రూపాకుల రవికుమార్, కృష్ణారావు, సోమేశ్వరరావు, వెంకటరావు, శ్రీను పాల్గొన్నారు.

## ప్రమాద బాధిత బాలికకు వైద్యంకోసం ఆర్థికసహాయం అందజేత

గాజువాక,జులై 24,ప్రభాతవార్త



దువ్వాడ పోలిస్టేషన్ పరిధి బి డి ఎల్ కంపెనీ వద్ద ఈ నెల 22వ తేదీ న మాక్ డ్రిల్ జరుగుతున్న సందర్భంలో ప్రమాదవసాత్తు ఒక ఆరు సంవత్సరాల పాప గాయాలు పాలైంది. సదరు గాయపడిన పాపను వెంటనే దువ్వాడ పోలీసులు దువ్వాడ లోని విశాఖ హాస్పిటల్ లో చేర్పించి స్వంత ఖర్చులతో వైద్యం చేయించి పాపను ఇంటికి పంపించడం జరిగింది. దానిలో భాగంగానే గురువారం తదుపరి వైద్య ఖర్చుల నిమిత్తం రూ.25 వేల రూపాయలు అందించడం జరిగింది. పోలీసులు,ఎన్ ఎస్ జి,బీడీఎల్ లు కలసి మొత్తంగా రూ. 50,000 లను పాప వైద్య ఖర్చుల నిమిత్తం పాప కుటుంబ సభ్యులకు అందించటం జరిగిందని దువ్వాడ పోలీస్ స్టేషన్ ఎస్ ఐ శ్రీనివాసరావు తెలియజేసారు.

## సుంకరపేట గ్రామంలో ఘనంగా సుపరిపాలన.

పద్మనాభం, జూలై 24, ప్రభాతవార్త:



మండలంలో రెడ్డిపల్లి పంచాయతీ పరిధిలో ఉన్న సుంకరపేట గ్రామంలో గురువారం మండల టీడీపీ అధ్యక్షుడు కె.రమణ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు నాయకులు ,కార్యకర్తలు ఘనంగా సుపరిపాలన కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గన్న భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఇంటింటికి తిరిగి గ్రామ సమస్యలను, ప్రభుత్వం అందజేస్తున్న పలు సంక్షేమ పదకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. రానున్న రోజులలో ప్రజలకు మరింత సేవలను అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. నాయకులు దాము,నందీష్, ఎర్రినాయుడు, ఎర్రిబాబు, సత్యనారాయణ, పి ఎ సి ఎస్ అధ్యక్షుడు శ్రీరాములు, పాల్గొన్నారు.

## స్టాండింగ్ కమిటీ ఎన్నికల నోటిఫికేషన్

విశాఖపట్నం ప్రతినిధి, జూలై 24, ప్రభాతవార్త

స్టాండింగ్ కమిటీ ఎన్నికల నోటిఫికేషన్ నిలుపు చేయాలని వైసీపీ జిల్లా అధ్యక్షులు కెకె రాజు కోరారు. విశాఖపట్నంలో జి.వి.ఎం.సి ప్రధాన కార్యాలయంలో, పార్టీ జిల్లా అధ్యక్షులు కె.కె. రాజు ఆధ్వర్యంలో మాజీ శాసన సభ్యులు తైనాల విజయ కుమార్, డిప్యూటీ మేయర్ కటమురి సతీష్ , జి.వి.ఎం.సి ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాస రావుతో కలిసి జి.వి.ఎం.సి కమిషనర్ గారిని కలసి వినతిపత్రం సమర్పించారు . ఈ సందర్భంగా పార్టీ జిల్లా అధ్యక్షులు కె.కె. రాజు మాట్లాడుతూ ఏప్రిల్ నెలలో జరిగిన మేయర్ అవిశ్వాస ఎన్నికల్లో వై.యస్.ఆర్ పార్టీపై గెలిచిన కొందరు వార్డు కార్పొరేటర్లు పార్టీ విప్ ను ధిక్కరించి ఓటు వేసిన కారణంగా వారిని వార్డు కార్పొరేటర్లుగా అనర్హులుగా ప్రకటించాలని అప్పటి సమావేశపు ప్రోసిడింగ్ అధికారి మరియు జిల్లా కలెక్టరు వారిని పార్టీ విప్ ను ధిక్కరించిన వార్డు కార్పొరేటర్లుపై చట్ట ప్రకారం ఈ నెల 14 తేదిన వారి వివరణ కోరుతూ 7 రోజులో వివరణ ఇవ్వవలసిందిగా కోరడం జరిగిందని అన్నారు. ఈ విషయంపై జరుతున్న జాప్యంను హైకోర్టు నందు పిటిషన్ సమర్పించడం ద్వారా ప్రశ్నించడం జరిగిందని, మెంబర్లు ఇచ్చిన వివరణ పై తుది నిర్ణయం తీసుకోవలసిందిగా హైకోర్టు వారు సంబంధిత కేసు తుది తీర్పు ఇవ్వడం జరిగిందని అన్నారు. కావున పార్టీ విప్ ను ధిక్కరించిన అందరూ వార్డు కార్పొరేటర్లుగా చట్ట ప్రకారం అనర్హులు అని , అందువలన స్టాండింగ్ ఎన్నికలో వారి పేరులేకుండా మరో ఓటరు లిస్టు ఇవ్వవాలని లేదా నోటీసుపై తుది నిర్ణయం తీసునేవరకు స్టాండింగ్ కమిటీ ఎన్నికల నోటిఫికేషన్ నిలుపుదల చేయవలసినదిగా కోరడమైనది అని అన్నారు .

## మాధవ్‌తో సమావేశమైన పారిశ్రామికవేత్తలు

7వ తరువాయి ..

పారిశ్రామిక నాయకులు మాధవ్ ని హృదయపూర్వకంగా స్వాగతించి ఆయన రాష్ట్ర అధ్యక్షునిగా నియామకం కావడాన్ని అభినందించారు. ఆయన నాయకత్వంలో రాష్ట్రంలో వ్యాపార, పరిశ్రమల సమస్యలు రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో తగిన ప్రాధాన్యత పొందుతాయనే నమ్మకాన్ని వ్యక్తపరిచారు. ఈ సమావేశంలో వివిధ రంగాలను ప్రతినిధీకరిస్తూ సమస్యలు మరియు విధాన సూచనలతో కూడిన సమగ్ర నివేదికను మాధవ్ కి అందించారు. ముఖ్యంగా ప్రస్తావించబడిన అంశాలు ఏమిటంటే. అనకాపల్లి%–%ఆనందపురం రహదారిని 12 లైన్ల పారిశ్రామిక కారిడార్‌గా అభివృద్ధి చేయడం. “విజిట్ ఆంధ్రప్రదేశ్ 2026” గ్లోబల్ ప్రచార కార్యక్రమం ప్రారంభించడం, బౌద్ధ మరియు గిరిజన పర్యటనల అభివృద్ధి, విశాఖపట్నాన్ని మెడికల్ టూరిజం హబ్‌గా తీర్చిదిద్దడం, పర్యాటక విద్యా సంస్థల పురోగతి, మరియు సమానమైన జీఎస్టీ విధానం అమలు. ఫార్మా రంగంలో సింగిల్ విండో క్లియరెన్స్, డ్రగ్ లైసెన్సింగ్ అథారిటీని విశాఖకు మార్చడం, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు, సెజ్ సౌలభ్యాల పెంపు. అలాగే ఎంఎస్ఎంఈల ప్రోత్సాహకాల విడుదల, సీఎస్ఐఆర్ టెక్నాలజీ అనుసంధానం, ఏకరీత పవర్ టారిఫ్ తదితర అంశాలపై చర్చ జరిగింది. అలాగే రియల్ ఎస్టేట్ రంగంలో నాలా అవసరాన్ని తొలగించడం, సింగిల్ విండో బిల్డింగ్ అనుమతులు, ఎత్తు పరిమితుల సడలింపు, అనుమతుల వేగవంతమైన మంజూరు. ఐటీ రంగంలో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మరియు స్కిల్స్ అభివృద్ధి. సెజ్ లు, బ్రాండిక్స్ అపారెల్ పార్క్: రవాణా సమస్యల పరిష్కారం, విధాన మద్దతు. ఎలక్ట్రిక్ వాహనాలు ప్రధాన రహదారులపై 1 మెగావాట్ల సామర్థ్యంతో చార్జింగ్ స్టేషన్ల ఏర్పాటు. కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకులు, పాలక మండలి ఎన్నికలు, చట్ట మార్పులు, సిబ్బంది నియామకాలలో స్వతంత్రత తదితర అంశాలను ఆత్మీయంగా విన్న మాధవ్ పరిశ్రమల ప్రతినిధుల సూచనలను కొనియాడారు. రాష్ట్ర మరియు కేంద్ర స్థాయిల్లో సంబంధిత అధికారులతో వీటిని ప్రస్తావించి పరిష్కార మార్గాలు కనుగొంటానని హామీ ఇచ్చారు. ఈ సమావేశానికి పరిశ్రమలు, వాణిజ్య సమాఖ్యలు, ఎంటర్‌ప్రెనర్లు మరియు అనేక రంగాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరై, రాష్ట్ర అభివృద్ధిలో వ్యాపార సంఘాల పాత్రను మరోసారి ప్రతిబింబించాయి.

## ప్రశ్నిస్తే అక్రమ కేసులా?

7వ తరువాయి ..

ప్రధాన కార్యదర్శి పాలిశెట్టి సురేష్‌రాజ్, జిల్లా విద్యార్ధి విభాగం అధ్యక్షుడు బొడ్డపల్లి హేమంత్ కుమార్, మాజీ సోషల్ మీడియా జిల్లా అధ్యక్షులు చందు యాదవ్ , మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బల్ల రాంబాబు మాజీ సింహాచలం ట్రస్ట్ సభ్యులు సూరిశెట్టి సూరిబాబు, సర్పంచ్లు ఉగ్గిన గోవింద్ కోయిలాడ శ్రీను, బొడ్డు ప్రకాష్ వాలంటీర్ విభాగం అధ్యక్షులు అపగడ్డ శ్రీనివాస్, దాడి అర్జున్ కళ్ళ గంగాధర్ ఎస్టెడి శ్రీను, యువజన విభాగం అధ్యక్షులు దిలీప్ సాంబ, పెందుర్తి సోషల్ మీడియా కన్వీనర్ సాయిరాం పాత్రుడు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అలర్ట్.. ఏపీకి తుఫాన్ హెచ్చరిక

విశాఖపట్నం, జూలై 24, ప్రభాతవార్త

వాతావరణ కేంద్రం రాష్ట్రానికి తుఫాన్ హెచ్చరికలు జారీ చేసింది. బంగాళఖాతంలో అల్పపీడనం బలపడుతుందని దీని కారణంగా ఏపీలో భారీ వర్షాలు పడే అవకాశం ఉందని వెల్లడిరచింది. అలాగే అల్పపీడనానికి అనుబంధంగా ఉపరితల ఆవర్తనం ఏర్పడటందతో తుఫాన్ హెచ్చరికలు ప్రధానపోటర్టుల్లో మూడో నెంబర్ బలమైన ఈదురుగాలులు వీస్తుండగా సముద్రం అల్లకల్లోలంగా మారింది. మత్స్యకారులను సైతం వేటకు వెళ్లోద్ధని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు.

## మలేరియా, ఇతర సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



7వ తరువాయి ..

జిల్లా కలెక్టర్ అక్కడ పరిస్థితులను గమనించారు. స్థానికులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజల కూడా సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, తగు జాగ్రత్తలు తీసుకోవాలని హితవు పలికారు. ఈ క్రమంలో దోమలు వ్యాప్తి చెందకుండా స్ప్రేయింగ్, ప్రాథమిక వైద్య సేవలు, పారిశుద్ధ్య చర్యలపై కలెక్టర్ సమీక్షించారు. క్రమం తప్పకుండా అన్ని రకాల చర్యలు చేపడుతున్నారా లేదా అనే అంశాలను ఆరా తీశారు. తరచూ క్షేత్రస్థాయిలో పర్యటించాలని, పరిస్థితులను బేరీజే వేసుకొని తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. మలేరియా వ్యాప్తి కారకాలపై ప్రధాన దృష్టి సారించాలని, ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

### జీవీఎంసీ ప్రాథమికోన్నత పాఠశాల సందర్శన

ప్రకాశరావుపేటలోని జీవీఎంసీ ప్రాథమికోన్నత పాఠశాలను డీఈవో ఎన్. ప్రేమ్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ సందర్శించారు. అక్కడ పరిస్థితులను గమనించారు. విద్యార్థులకు అందుతున్న బోధన తీరును పరిశీలించారు. రెండో తరగతి, పదో తరగతి విద్యార్థులతో ప్రత్యేకంగా ముచ్చటించిన ఆయన లెర్నింగ్ ఔట్ కమ్స్ పై ఆరా తీశారు. ఈ క్రమంలో రెండో తరగతి విద్యార్థిని చేత ప్రాథమిక సంఖ్యలను బోర్డుపై రాసి చదివించారు. చిన్నారులకు నాణ్యమైన విద్యను అందించాలని ఈ సందర్భంగా అధికారులను, ఉపాధ్యాయులను ఆదేశించారు.

### అల్లిపురం అర్బన్ పీహెచ్సీ సందర్శన, రికార్డుల తనిఖీ

క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా కలెక్టర్ అల్లిపురం పరిధి భీమ్ నగర్ లో ఉన్న అర్బన్ పీహెచ్సీని సందర్శించారు. మందులు, సిబ్బంది విధులకు సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు. అక్కడకు వచ్చిన రోగులతో మాట్లాడి స్థానిక ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. ఈ క్రమంలో అక్కడ అధికారులతో మాట్లాడిన ఆయన పలు అంశాలపై మార్గదర్శకాలు జారీ చేశారు. సమయపాలన పాటించాలని, రోగులకు అందుబాటులో ఉండాలని, నాణ్యమైన సేవలు అందించాలని ఆదేశించారు. అనంతరం సమీపంలోని పితానిదిబ్బ అంగన్వాడీ కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. చిన్నారులతో కాసేపు ముచ్చటించారు. పిల్లలకు నాణ్యమైన పౌష్టికాహారం అందజేయాలని నిర్వాహకులను ఆదేశించారు. సంబంధిత రికార్డులను తనిఖీ చేశారు. పర్యటనలో కలెక్టర్ తో పాటు జీవీఎంసీ ప్రధాన మెడికల్ అధికారి నరేశ్ కుమార్, జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్. ప్రేమ్ కుమార్, ఐసీడీఎస్ పీడీ, స్థానిక జెడ్.సి. ఇతర అధికారులు, సిబ్బంది ఉన్నారు.

## విశాఖలో భారీ రికవరీ మేళా

7వ తరువాయి ..

సిసి కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. అలాగే క్రైమ్ పోలీసులు 108 అవగాహన సమావేశాలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించామన్నారు. నేరాలు జరిగే ప్రాంతాల్లో రాత్రి సమయంలో నగరంలోని వివిధ ప్రాంతాల్లో క్రైమ్ బృందాలతో ప్రత్యేక పెట్రోలింగ్ నిర్వహించామని తెలిపారు.. అలాగే .చాట్‌బాట్ / సీఈఆర్ ల ద్వారా దొంగిలించబడిన , కోల్పోయిన మొబైల్స్ ను రికవరీ చేసినట్టు చెప్పారు. ఈ నెలలో రూ.60 లక్షలు విలువజేసే 400 సెల్ ఫోన్లను రికవరీ చేశామన్నారు. ఇప్పటి వరకు రికవరీ రూ.9.80 కోట్లు విలువజేసే 6534 మొబైల్ ఫోన్లను రికవరీ చేసినట్టు తెలిపారు.

## కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్‌తో పాటు 143 హామీలు ఇచ్చి ఇప్పుడు ప్రజలను మోసం చేస్తున్నారు : కె.కె రాజు

విశాఖపట్నం, జూలై 24, ప్రభాతవార్త

విశాఖ ఉత్తర నియోజకవర్గ స్థాయి ‘బాబు ష్యూరిటీ – మోసం గ్యారెంటీ’ అనే కార్యక్రమం 51వ వార్డు గాంధీ నగర్ కమ్యూనిటీ హాల్‌లో వార్డు కార్పొరేటర్ రెయ్యి వెంకటరమణ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విశాఖ జిల్లా వైస్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయ కర్త కె.కె.రాజు పాల్గొని ముందుగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్ర పటానికి మరియు దివంగత మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కె.కె రాజు మాట్లాడుతూ ఈరాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల అమలు చేయలేక,రాష్ట్రాన్ని పరిపాలించలేక ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయలేక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డైవర్షన్ పాలిటిక్స్ పాల్పడుతూ ఈ రాష్ట్రంలో ప్రజలు గాని, ప్రతిపక్ష నాయకులు గాని, ఈ కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు గురించి గాని, అభివృద్ధి పలాల గురించి గాని ప్రజల హక్కుల గురించి గాని నిధులు గురించి గాని ప్రశ్నిస్తే ప్రజలు గొంతు నొక్కే విధంగా వ్యవహరిస్తూ ఈరోజు ప్రతిపక్ష నాయకులు మీద కార్యకర్తలు మీద దాడి చేస్తున్నారని అన్నారు. ఆడబిడ్డ నిధి సంక్షేమ పథకం అమలు చేయాలంటే ఆంధ్ర ప్రదేశేనే తాకట్టు పెట్టాలని టిడిపి మంత్రి అచ్చం నాయుడు అనడం ఆశ్చర్యంగా ఉందని సంక్షేమ పథకాలు అమలకు ఎగనాం పెట్టేందుకే కూటమి ప్రభుత్వం కుట్రలు పండుతుందని మండిపడ్డారు. ఈ రాష్ట్రంలో సంక్షేమానికి బాటలు వేసింది నాడు దివంగత మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని మరల 2019 నుండి 2024 వరకు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి హయాంలో ఈ రాష్ట్రంలో సంక్షేమం ఏ విధముగా అమలు చేశారో ఆంధ్రా రాష్ట్ర ప్రజలు చూసారని అన్నారు. మా వైసీపీ ప్రభుత్వ హయాంలో మా నాయకుడు వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు కంటే ఎక్కువ సంక్షేమ పథకాలు, అభివృద్ధి చేసి ప్రజలకు చూపించి గర్వంగా గడప గడపకు వెళ్లి ప్రజలు ఆశీస్సులు అందుకున్నామని కానీ నేడు ఈ కూటమి ప్రభుత్వ నాయకులు ప్రజల్లోకి వెళ్తే ప్రజలు తిరగబడుతున్నారని అన్నారు. కాబట్టి వార్డులో ఉన్న ప్రతి వైసీపీ కార్యకర్త, నాయకులు కూటమి నాయకులు చేసిన చేస్తున్న మోసాలను గడపగడపకు వెళ్లి వివరించాలని అన్నారు. అనంతరం బాబు షూరీటి – మోసం గ్యారంటీ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వార్డు నాయకులు, పైడి శ్రీను,బుడుమూరు తిరుమల రావు, పైడి ప్రతాప్,దమయంతి, నూకరాజు,తాడిపూడి రత్నం, వరలక్ష్మి,ధర్మవతి, రాణి , మిడతడ సూర్య నారాయణ, దామోదర్ సూర్య నారాయణ, అప్పారావు, అప్పలరాజు, వెంకట రమణ, కెవి రాజు, శేషు, పైడి రాజు ,సాధు, చిన్ని,భాను, గణేష్, భాస్కర్,సాయి కుమార్, జగదీష్ మరియు సీనియర్ నాయకులు యర్రంశెట్టి శీను, పద్మ శేఖర్, సీపాన రాము కార్యకర్తలు, బూత్ కన్వీనర్లు, బూత్ సభ్యులు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.



## జీవీఎంసీ ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా కాపాడండి

### నగర మేయర్ పీలా శ్రీనివాసరావు



విశాఖపట్నం జులై 24 ప్రభాతవార్త

జీవీఎంసీ ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు జీవీఎంసీ పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, జీవీఎంసీ ముఖ్య పట్టణ ప్రణాళిక అధికారి ప్రభాకర్ లతో కలిసి జీవీఎంసీ ప్రధాన కార్యాలయం సమావేశ మందిరంలో పట్టణ ప్రణాళిక అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ జీవీఎంసీ ఆస్తులు ఆక్రమణకు గురికాకుండా కాపాడవలసిన బాధ్యత పట్టణ ప్రణాళిక అధికారుల పై ఉందని తెలిపారు. జి వి ఎం సి పరిధిలో జోనల్ వారీగా ఎన్ని ఖాళీ స్థలాలు, పార్కులు ఉన్నాయని, వాటిలో ఆక్రమణకు గురైన స్థలాలు, కోర్టు కేసులు , తదితర అంశాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అన్ని జోన్లలో కలిపి 48 కోర్టు కేసులకు సంబంధించిన పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు. కోర్టు కేసులు ఉన్న స్థలాల యొక్క డాక్యుమెంటేషన్ సరైన పద్ధతిలో కోర్టులో ప్రవేశ పెట్టడం ద్వారా ఆయా స్థలాలను మనం కాపాడుకోగలుగుతామని పేర్కొన్నారు. జీవీఎంసీ పరిధిలో ఉన్న ఖాళీ స్థలాల పరిరక్షణకు ఆయా జోనల్ అధికారులు బాధ్యత తీసుకొని పరిరక్షించాలన్నారు. ఫుట్ పాతులు ఆక్రమించి వ్యాపారాలు నిర్వహిస్తున్నందున చాలావరకు రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని ఫుట్ పాత్ ల ఆక్రమణలను వెంటనే తొలగించాలని మేయర్ ఆదేశించారు. అనంతరం జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ జీవీఎంసీ ఆస్తుల పరిరక్షణకు పట్టణ ప్రణాళిక అధికారులు కృషి చేయాలని, ఖాళీ స్థలాలు, పార్కులు ఆక్రమణ జరగకుండా కాపాడాలని, కోర్టు కేసులో ఉన్న స్థలాల యొక్క వివరాల తోపాటు ఆక్రమణ జరిగిన ప్రాంతాల యొక్క ఫొటోలు మేయర్ తో కలిసి పరిశీలించడం జరిగిందని తెలిపారు. ఫుట్ పాత్ ల ఆక్రమణ వలన రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నందున ఫుట్పాతులు రోడ్లను ఆక్రమించే వ్యాపారాలు నిర్వహిస్తున్న వాటిని వెంటనే తొలగించాలని ఆదేశించారు. రోడ్డు ప్రక్కన ప్రభుత్వ స్థలం ఆక్రమించి వ్యాపారాల నిర్వహిస్తున్న వారికి భారీ స్థాయిలో అపరాధ రుసుము వసూలు చేసి ఆయా దుకాణాలను తొలగించాలని, భవన నిర్మాణదారులు రోడ్డుపై నిర్మాణ సామాగ్రి అయిన రాళ్లు,ఇసుక, సిమ్మెంటు వంటివి వేసేవారి నుండి అపరాధ రుసుము వసూలు చేసి వెంటనే ఆ డెబ్రీస్ ను తొలగించాలని ఆదేశించారు. ఆక్రమణలపై ప్రజా సమస్యల పరిష్కార వేదికలో చాలా ఫిర్యాదులు వస్తున్నందున ఆక్రమణలపై ప్రత్యేక దృష్టి చారించి వాటిని నియంత్రించాలని అధికారులను ఆదేశించారు. లే అవుట్ లలో జీవీఎంసీ నుండి ఎటువంటి అనుమతులు లేకుండా పార్కులు, జిమ్ లు,ఆట స్థలాలు ,టెన్నిస్ కోర్టు లాంటివి ఏర్పాటు చేసి ఫీజులు వసూలు చేసే వాటిని గుర్తించి వెంటనే తొలగించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిటీ ప్లానర్ లు మీనా కుమారి, ధనుంజయ రెడ్డి, డిసిపి లు హరిదాసు, రామ్మోహన్, ఏసీపీలు, టిపివోలు ఇతర పట్టణ ప్రణాళిక అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఓ వృద్ధిడిని నడి రోడ్డులో వదిలేశారు.. !

### అనాధలకు అండగా నిలుస్తున్న విశాఖ పోలీసులు

(విశాఖ క్రైమ్ – ప్రభాతవార్త)



ఆపదలో ఉన్న అనాధలకు విశాఖ పోలీసులు అండగా నిలుస్తున్నారు.. తాజాగా ఎంవీపీ పోలీస్ స్టేషన్ పరిధి పిఠాపురం కాలనీ ప్రాంతంలో ఓ వృద్ధిడిని వదిలి వెళ్లి పోయారు .. స్థానికులు 112 ద్వారా ఈ సమాచరాన్ని పోలీసులకు తెలియ జేసారు. దీంతో ఎంవీపీ ఎస్సై ధనుం జయ నాయుడు ఆధ్వర్యంలో ఎంవీపీ ఉమెన్ పిసి శాంతి ఆ వృద్ధిడిని జాగ్రత్తగా తీసుకెళ్లి పెద్ద వాల్తేర్ లో ఉన్న ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హెూం లెస్ షెల్టర్ కు అప్పగించారు. సదరు వ్యక్తి సమాచారం తెలిసిన వాళ్ళు రెడ్ క్రాస్ ని సంప్రదించాలని పోలీసులు విజ్ఞప్తి చేసారు.

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో ..

విశాఖపట్నం, జులై 24 ప్రభాతవార్త

మెట్రో ప్రాజెక్టులకు మరో ముందడుగు పడింది. మెట్రో రైలు ప్రాజెక్టులకు శుక్రవారం టెండర్లు పిలవాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో 40 శాతం పనులకు ముందుగా ఈ టెండర్లను పిలవనన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు భాగస్వామ్యంతో మెట్రో ప్రాజెక్ట్ రైలు కోసం ట్రాక్ నిర్మాణాలు చేపట్టాలని నిర్ణయించారు. విశాఖ మెట్రోకు రాష్ట్ర ప్రభుత్వ వాటాగా రూ.4,101 కోట్లు ఇవ్వాలని నిర్ణయం. విశాఖ మెట్రోకు వీఎంఆర్డీఏ నుంచి నిధులు ఇవ్వాలని నిర్ణయం విజయవాడ మెట్రోకు సీఆర్డీఏ నుంచి నిధులు ఇవ్వాలని నిర్ణయం. సీఆర్డీఏ నుంచి రూ. 3,497 కోట్లు రాష్ట్ర ప్రభుత్వ వాటాగా ఇవ్వాలని నిర్ణయం. విజయవాడ, విశాఖ మెట్రో రైలుకు రేపు టెండర్లు పిలవనున్న ప్రభుత్వం. రూ.21,616 కోట్లతో విశాఖ, విజయవాడ మెట్రో రైలు ప్రాజెక్టులకు టెండర్లు. రూ.10,118 కోట్లతో విజయవాడ మెట్రో రైలుకు టెండర్లు. రూ.11,498 కోట్లతో విశాఖ మెట్రో రైలుకు టెండర్లు.


వార్త VAARTHA CLASSIFIEDS

CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, VANKINA VENKATA SATISH S/O RAMA MOHAN RAO previously called VANKINA SATISH R/O 6-1-1/1/32, CHINNA WALTAIR, VIZAG now changed my name from VANKINA SATISH to VANKINA VENKATA SATISH Henceforth I will be called as **VANKINA VENKATA SATISH** for all purposes.
(Ro.15722)

★ I, VANKINA DHANA LAKSHMI W/O VANKINA VENKATA SATISH previously called DHANA LAKSHMI R/O 6-1-1/1/32, CHINNA WALTAIR, VIZAG now changed my name from DHANA LAKSHMI to VANKINA DHANA LAKSHMI Henceforth I will be called as **VANKINA DHANA LAKSHMI** for all purposes.
(Ro.No.15726)

★ I, AKULA VENKATA VARAHA RAMA KRISHNA S/O AKULA PYDI BABU previously called AKULA RAMAKRISHNA R/O 26-22-15/1, SIRIKIVARI STREET, ONE TOWN, VIZAG now changed my name from AKULA RAMAKRISHNA to AKULA VENKATA VARAHA RAMA KRISHNA Henceforth I will be called as **AKULA VENKATA VARAHA RAMA KRISHNA** for all purposes.
(Ro.No.15752

★ I, SIRIKI CHANDRASEKHAR S/O SIRIKI NARAYANA RAO, previously called SIRIKI CHANDRASHEKAR R/O 4-148, SHRIYA NIVAS, OLD DAIRY FORM, VIZAG now changed my name from SIRIKI CHADRASHEKAR to SIRIKI CHANDRASEKHAR Henceforth I will be called as **SIRIKI CHANDRASEKHAR** for all purposes.
(Ro.No.15754

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

# పైడితల్లి, బంగారమ్మ గ్రామదేవతలకు ఆషాడం సారె

సింహాచలం, జూలై 24, ప్రభాతవార్త



అడవివరం గ్రామ దేవతలు శ్రీ పైడితల్లమ్మ, బంగారమ్మ వార్లకు భక్తులు ఆషాడం సారే సమర్పించారు. అడివివరం పరిసర ప్రాంతాలు నుండి వంద లాది భక్తులు రకాల, రకాల పిండి వంటలుతో అమ్మవారికి అరగింపు చేయంచారు. బంగారమ్మ గుడి వద్ద ప్రారంభమై ఊరేగింపు ఘాట్ రోడ్డు, విగ్నేశ్వర స్వామి, సింహాద్రి అప్పన్న తొలిపావాంచా మీదగా పైడితల్లి అమ్మవారి ఆలయానికి చేరుకున్నారు. పిండి వంటలు, పట్టు వస్త్రాలు, ఫలాలు, అమ్మవారికి నివేదన చేసారు. అర్చకలు భక్తులు పేరున పూజలు చేశారు. అనంతరం పురాతలమ్మ, బంగారమ్మ, కుడా సారె సమర్పించారు. అనంతరం భక్తులు కి తదియ ఆరాధన జరిగింది.

# ఆరోగ్యం, పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన

సింహాచలం, జూలై 24,ప్రభాతవార్త



రాష్ట్రీయ బాల ఆరోగ్య రక్ష కార్యక్రమంలో భాగంగా విజినిగిరి పాలెం మండల పరిషత్ ప్రాథ మిక పాఠశాలను అడివివరం గ్రామీణ ఆరోగ్య కేంద్రం జూనియర్ డాక్టర్లు, హెల్త్ సూపర్వైజర్‌లు గురువారం సందర్శించారు.మధ్యాహ్న భోజన పథకం, వంట వారికి పిల్లల ఆరోగ్యం కోసం తీసుకోవలసిన జగ్రత్తలు,చేతుల పరిశుభ్రత పై అవగాహన కల్పించారు. ఆడపిల్లలకు మంచి,చెడు స్పర్శ పై అవగాహన కల్పించారు. జంక్ ఆహార పదార్థాలు తినకూడదు అని బలవర్ధకమైన ఆహారాన్ని తీసుకోవాలని చెప్పారు. నులిపురుగులు, దోమలు నివారణ చర్యలు, వర్షాకాలంలో తీసుకోవలసిన జాగ్రత్తలు విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు ఎస్ టి పి.విద్యావతి, సహా ఉపాధ్యాయుడు ఐ ఎస్ ఎన్ .రాజు, వైద్య బృందం,సూపర్వైజర్లు పాల్గొన్నారు.

# గంజాయి కలిగిన వ్యక్తి అరెస్ట్

## కొమ్మాది లో కొనుగోలు .. మారికవలసలో అమ్మకం -1.5 కేజీల గంజాయి స్వాధీనం

విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త



గంజాయి కార్యకలాపాలపై పీఎంపాలెం పోలీసులు దృష్టి సారించి నేరస్తులను కనిపెట్టి కటకటాల వెనక్కు నెడుతున్నారు. తాజాగా గంజాయి విక్రయానికి సిద్ధంగా ఉన్న ఓ వ్యక్తిని అరెస్ట్ చేసారు. మారికవలసలోని ఓజోన్ వ్యాలీ లేఅవుట్ ప్రాంతంలో గంజాయి కార్యకలాపాలు జరుగుతున్నట్టు పీఎం పాలెం ఎస్సై భాస్కరరావు కు సమాచారం అందింది. ఈ మేరకు నార్త్ ఏసీపీ అప్పలరాజు, పీఎంపాలెం సీఐ బాలకృష్ణ ల ఆదేశాల మేరకు సిబ్బందితో కలిసి గురువారం ఆ ప్రాంతానికి చేరుకొన్నారు. ఆ సమయంలో వీరఘట్టం మండలం, పివిపి మన్యం జిల్లాకు చెందిన ధమరసింగి నవీన్( 25) వ్యక్తి చేతిలో గంజాయి బ్యాగును గుర్తించారు. ఈ మేరకు అతనిని అదుపులోకి తీసుకొని విచారించారు. కొమ్మాది లో ఓ వ్యక్తి వద్ద గంజాయి కొనుగోలు చేసి మారికవలసలో విక్రయించడానికి సిద్ధమైనట్టు విచారణలో తేలింది. నిందితుడి నుండి 1. 5 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకుని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు.

# భద్రయ్యపేట కిడ్నీ బాధితులను ఆదుకుంటాం : భీమిలి ఎమ్మెల్యే గంటా హామీ

## గ్రామంలో ఆర్వో ప్లాంట్ పెట్టడానికి ముందుకు వచ్చిన కంచర్ల రాంప్రసాద్

పద్మనాభం, జులై 24, ప్రభాతవార్త



రెడ్డిపల్లి పంచాయతీ భద్రయ్యపేట గ్రామంలోని కిడ్నీ బాధితులకు అన్ని రకాలుగా అండగా ఉంటామని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు హామీ ఇచ్చారు. గురువారం ఎంపీపీ స్కూల్ వద్ద కిడ్నీ బాధితులతో పాటు గ్రామస్తులతో ఆయన మాట్లాడారు. కిడ్నీ సమస్యతో బాధపడుతున్న వారు ఎప్పటి నుంచి అనారోగ్యం బారిన పడ్డారు, ఆహారపు అలవాట్లు, తాగు నీటి నాణ్యత గురించి అడిగి తెలుసుకున్నారు. వైద్య పరీక్షలు చేయించుకున్న వారిలో ఒక వ్యక్తికే సీరం క్రియాటినైన్ 4 కు మించి ఉందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పి.జగదీశ్వరరావు చెప్పారు. గ్రామస్తులు తాగుతున్న నీరు నాణ్యత ప్రమాణాల స్థాయికి తగ్గట్టుగానే ఉందని.. అయినా నీటి నమూనాలను పరీక్షల నిమిత్తం రాజమండ్రి ల్యాబ్ కు పంపామని గ్రామీణ మంచినీటి సరఫరా అధికారులు ఎమ్మెల్యేకు తెలిపారు. భద్రయ్యపేట ప్రజలు కిడ్నీ సమస్యతో బాధ పడుతున్న నేపథ్యంలో వారికి రక్షిత మంచినీరు అందించేందుకు ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేయడానికి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు స్నేహితుడు కంచర్ల రాంప్రసాద్ ముందుకు వచ్చారు. రేవిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్లు, సిబ్బంది స్థానికంగా మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేసి అవసరమైన మందులు, వైద్య సాయం అందించారు. ప్రజలకు నడుం నొప్పి.. కాళ్ల నొప్పులు.. నీరసం వంటి లక్షణాలు ఉంటే రేవిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్లకు సమాచారమివ్వాలని ఎమ్మెల్యే గంటా సూచించారు. కాచి చల్లార్చిన నీటిని తాగాలని, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని డాక్టర్లు కోరారు. నాణ్యమైన వైద్యంతో పాటు ప్రభుత్వం తరపున ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని కిడ్నీ బాధితులు కోరారు. స్థానిక నాయకులు కె.దామోదరరావు, కోరాడ రమణ, కాళ్ల నగేష్ కుమార్, తాత్రాజు అప్పారావు, బి.ఆర్.బి. నాయుడు, కె.లక్ష్మీ, మొకర అప్పలనాయుడు, కాళ్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు అండగా ప్రభుత్వం : సుపరిపాలన ప్రచారంలో గంటా

పద్మనాభం, జులై 24, ప్రభాతవార్త:



పేద ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం అండగా ఉంటుందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివా సరావు చెప్పారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా గురువారం పద్మనాభం మండలం సుంకరపేటలో ఇంటిం టికి వెళ్లి ఆయన ప్రజలను కలుసు కున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే సంక్షేమం ఆగిపోతుందని ఎన్నికల్లో వైసీపీ విష ప్రచారం చేసిందన్నారు. అధిక పెన్షన్.. ఇంట్లో పిల్లలందరికీ తల్లికి వందనం.. మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు.. ఇలా చెప్పిన ప్రతి హామీ అమలు చేసి ప్రజల మన్ననలు పొందామని తెలిపారు. మొదటి ఏడాదిలో అందించిన సంక్షేమ పథకాలతో పాటు.. చేపట్టిన అభివృద్ధి పనుల గురించి వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. పథకాలు అందుతున్నాయా, లేదా అని ఆరా తీయడం సహా స్థానికంగా ఉన్న సమస్యలను కూడా అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు కోరాడ రమణ, కసిరెడ్డి దామోదరరావు, కాళ్ల నగేష్ కుమార్, తాత్రాజు అప్పారావు, బి.ఆర్.బి. నాయుడు, లక్ష్మీ, కాళ్ల సత్యనారాయణ, పాండ్రంగి అప్పలరాజు, రామరాజు, మొకర అప్పలనాయుడు, నందీశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డి ఆధ్వర్యంలో తుంగ్లాంలో శ్రమదానం

గాజువాక,జులై 24,ప్రభాతవార్త



జీవీఎంసీ 69వ వార్డ్ తుంగలం గ్రామంలో వార్డ్ కార్పొరేటర్ కాకి గోవింద రెడ్డి ఆధ్వర్యంలో గురువారం శ్రమదానం కార్యక్రమం నిర్వహిం చారు. పరిసరాలను శుభ్ర పరిచి వివిధ రకాల మొక్కలు నాటడం జరిగింది. పరిసరాలపరిశుభ్రత తోనేఆరోగ్యం అని,పర్యావరణపరిరక్షణలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు, కేజీఆర్ యువసేన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# మాక్ డ్రిల్ సమయంలో ప్రమాదవశాత్తు గాయపడిన బాలిక

## వైద్య ఖర్చుల నిమిత్తం రూ.25 వేలు అందజేత



(విశాఖ క్రైమ్ - ప్రభాత వార్త)

దువ్వాడ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఈనెల 22వ తేదీన బిడిఎల్ కంపెనీ వద్ద జరిగిన మాక్ డ్రిల్ సమయంలో ప్రమాదవశాత్తు ఆరేళ్ల బాలిక గాయపడింది. దీంతో గాయపడిన పాపను వెంటనే దువ్వాడ పోలీసులు ఆసుపత్రిలో చేర్పించి స్వంత ఖర్చులతో వైద్యం చేయించి పాపను ఇంటికి పంపించారు. తదుపరి వైద్య ఖర్చుల నిమిత్తం గురువారం బాలికకు రూ.25 వేలు అందించారు. పోలీస్, ఎన్ఎస్జి, బీడీఎల్ తరపున బాలిక వైద్య నిమిత్తం మొత్తం కలిపి రూ.50 వేలు అందించినట్టు దువ్వాడ పోలీసులు ప్రకటనలో పేర్కొన్నారు.

# నేరాల నివారణకు పోలీసులతో సహకరించండి : కంచరపాలెం సీఐ కె రవికుమార్

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



నేరాల నివారణకు పోలీసులతో సహకరించాలని సీఐ కె రవి కుమార్ విజ్ఞప్తి చేశారు. తిక్కవాని పాలెం కాలనీలో స్థానిక ప్రజలతో కంచరపాలెం పోలీసులు అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ మైనర్ల పట్ల తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని సూచిం చారు. ఇటీవల మైనర్లు మత్తు పదార్థాలకు బానిసలుగా మారిపోతున్నారని, ముఖ్యంగా గంజాయి మత్తులో వారేం చేస్తున్నారో వారికి తెలియడం లేదన్నారు. ఫలితంగా యువత బంగారు భవిష్యత్తు అగమ్యాగోచరంగా మారే అవకాశం ఉందని హెచ్చరించారు. చుట్టుపక్కల ఎవరైనా సరే మతపదార్థాలు, గంజాయి సేవించినట్లయితే వెంటనే తమకు సమాచారం అందించాలన్నారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని స్పష్టం చేశారు. సమావేశంలో తిక్క వాని పాలెం కాలనీ శ్రామికుల సంక్షేమ సేవా సంఘం గౌరవ అధ్యక్షులు వానపల్లి అప్పన్న, అధ్యక్షులు గనగళ్ళ శంకర్, గ్రామ పెద్ద గరికిన పరశియ్య, సంక్షేమ సేవా సంఘం సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

# మద్యం మాఫియాతో లింక్ ఉన్న నేతలు కటకటాలు లెక్కించాల్సిందే

## -ఏపీ టీడీపీ అధ్యక్షులు,గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్



గాజువాక,జులై24,ప్రభాతవార్త:

గాజువాకమద్యం మాఫియాతో కోట్లాది రూపాయలు వెనకేసు కున్న వైకాపా నేతలు కటకటాలు లెక్కించాల్సిందేనని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు. జీవీఎంసీ 72వ వార్డు, చినగంట్యాడ,ఎస్సీ కోలనీ ప్రాంతాల్లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి సంక్షేమాన్ని తెలియజేస్తూ కరపత్రాలను పంచిపెట్టారు.అనంతరం ఎమ్మెల్యే పల్లా మాట్లాడుతూ పాలనలో మార్పు తీసుకొస్తామని చెబుతూ గత ఐదేళ్లు అధికారంలో ఉన్న వైకాపా నేతలు కుట్రలు,కుతంత్రాలు విధ్వంశాలతోనే కాలం గడిపేసారని ఆరోపించారు.ప్రజలకు స్వచ్ఛమైన పాలన అందించకపోయి విధ్వంస పరమైన నిర్ణయాలు తీసుకుంటూ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టేసారని ఆరోపించారు.కేవలం ఒక మద్యం మాఫియా కాకుండా అన్నింటిలోనూ తల దూర్చి నిరంకుశ పాలన సాగించారని విమర్శించారు.కూటమి పాలనలో ప్రజలకు జరుగుతున్న మేలును చూడలేక తప్పుడు ప్రచారాలతో ప్రజల్లోకి వెళ్తున్న వైసిపిని ఎక్కడికక్కడ ప్రజలు అడ్డుకుని గత ఐదేళ్ల పాలనపై నిలదీయాలని సూచించారు.ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తూ అభివృద్ధి సంక్షేమాన్ని రెండు కళ్ళుగా భావించి ప్రజల్లోకి వస్తున్న కూటమి నేతలను మనస్ఫూర్తిగా ఆశీర్వదించాలని కోరారు. వార్డు అధ్యక్షుడు అక్కిన లక్ష్మణరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్, కార్యదర్శి కన్నారావు,రాపోలు శ్రీనివాస్,నేతలు సాలాపు రామారావు, విల్లా రామ్మోహన్ కుమార్,నాగేశ్వరరావు,విజయ్ సాయి, మాధవరావు,డివి సత్యారావు,యజ్ఞ, సాయి ప్రియ,వార్డు అబ్జర్వర్ కాకి స్వరూపారాణి,సంద్రాన లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ బ్యాండ్ ఇన్స్ట్రుమెంట్స్ ప్రారంభించిన సీపీ శంఖబ్రత బాగ్చి

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



విశాఖ సిటీ గత కొన్ని సంవత్స రాలుగా జాతీయ, అంతర్జాతీయ ఈవెంట్స్‌కు వేదిక అవుతూ వచ్చింది. దానికి అనుగుణంగా పోలీస్ బ్యాండ్ సామర్థ్యాన్ని నాణ్యతని పెంచడానికి అదనపు ఇన్స్ట్రుమెంట్లు ఉపయోగపడతాయనీ పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి అన్నారు. గురువారం నగర పోలీస్ బ్యాండ్‌కు సంబంధించిన మ్యూజిక్ ఇన్స్ట్రుమెంట్స్‌ను ఆయన ప్రారంభించారు. ఆర్మ్డ్ రిజర్వు ఇన్స్పెక్షన్‌కి వెళ్ళినప్పుడు బ్యాండునకు ఇంకొన్ని ఇన్స్ట్రుమెంట్స్ అదనముగా ఉన్నట్లయితే బ్యాండ్ ప్లే బాగా చేయగలమని బ్యాండ్ సిబ్బంది కోరారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ స్టేట్ పోలీస్ బ్యాండ్ స్థాయిలో ఉండాలని కొత్త బ్రాస్ బ్యాండ్ మ్యూజిక్ ఇన్స్ట్రుమెంట్స్ కొనుగోలు చేసి సిటీ పోలీస్ బ్యాండ్‌కు అందజేశారు. గతంలో పోలీస్ బ్యాండ్ అంతంత మాత్రమే ఉండేది, ఇప్పుడు రాబోయే సెరిమోనియల్ పేరాడ్ లకు, రాష్ట్ర స్థాయి కార్యక్రమాలకు స్వాతంత్ర్య దినోత్సవం, ఘనతంత్ర దినోత్సవం, పోలీసు అమరవీరుల దినోత్సవం, ఇతర కార్యక్రమాలు భవిష్యత్తులో రానున్నందున పోలీస్ బ్యాండ్‌కు అందజేసిన పరికరాలు ఎంతగానో ఉపయోగపడతాయని పోలీస్ బ్యాండ్ సిబ్బంది నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చికి తమ ధన్యవాదాలు తెలియజేసారు.

# మోకాలి ఇంప్లాంట్ శస్త్రచికిత్సతో తిరిగి మోకాలి కదలిక

జగదాంబ, జూలై 24, ప్రభాతవార్త

హైదరాబాద్‌లోని ఆరేటి ఆసుపత్రిలో ఆర్థోపెడిక్స్ డైరెక్టర్ డాక్టర్ ప్రభాత్ లక్షిరెడ్డి ఇటీవల 57 ఏళ్ల వయసున్న వ్యాపారవేత్త శ్రీ నాయుడుకు చికిత్సను నిర్వహించారు. ఆయన రెండు మోకాల్లో తీవ్రమైన ఆర్థరైటిస్, రూపభంగంతో బాధపడుతున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా మోకాలి నొప్పితో బాధపడుతూ, ఆయన కదలిక సామర్థ్యం, జీవన నాణ్యత తీవ్రంగా తగ్గిపోయాయి. మెట్లు ఎక్కడం వంటి సాధారణ పనులు కూడా కష్టంగా మారాయి. ముఖ్యంగా, ప్రతి రోజు ఉదయం నడక చేయడం లాంటి ఆయా అలవాట్లు చేయలేకపోవడం ఆయన కుటుంబానికి ఆందోళనకరంగా మారింది.వైద్య పరీక్షల తర్వాత, డాక్టర్ లక్షిరెడ్డి శ్రీ నాయుడికి పూర్తిస్థాయి మోకాలి మార్పిడి శస్త్రచికిత్స టోటల్ నీ రీప్లేస్‌మెంట్ అవసరమని నిర్ధారించారు. ఆయన తిరిగి సజీవమైన జీవనశైలిని పొందేందుకు, డాక్టర్ లక్షిరెడ్డి గారు ఈవల్యూషన్ మీడియల్-పివాట్ నీ అనే ఆధునిక ఇంప్లాంట్‌ను ఉపయోగించాలని నిర్ణయించారు. సహజ మోకాలి స్థిరత్వం,కదలికను అనుకరించే విధంగా రూపొందించబడిన ఈ ఇంప్లాంట్ ఫ్లెక్షన్ స్థిరత్వం, అనాటామిక్ మోషన్ వేర్-లిమిటింగ్ డిజైన్‌ను అందిస్తుందని . ఇది సహజ మోకాలి తత్సమమైన కదలికలు, పనితీరును ఆశించే రోగులకు ఉత్తమ ఎంపికగా నిలుస్తుందని డాక్టర్ లక్షిరెడ్డి పేర్కొన్నారు.

# బిజెపి జిల్లా కార్యదర్శిగా కరుభుక్త పద్మ



జగదాంబ, జులై 24, ప్రభాతవార్త

బిజెపి విశాఖపట్నం జిల్లా కార్యదర్శిగా నగరానికి చెందిన కరుభుక్త పద్మ నియమితులయ్యారు. ఈ మేరకు బిజెపి జిల్లా అధ్యక్షుడు ఎం ఎం పరశురామరాజు ఇటీవల నియామక పత్రం అందజేశారు. ఈమె విశాఖపట్నం జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శిగాను, ఓబిసి రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ గాను సేవలందించారు. గత దశాబ్ద కాలంగా ఈమె పార్టీ పటిష్టతకు, సేవలకు గాను ప్రతిష్టాత్మకమైన కార్యదర్శి పదవిలో నియమించడం విశేషం. ఈమె మనసు మమత స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకురాలుగా పలు సామాజిక సేవా కార్యక్రమాలు, నగరంలో పలు దేవాలయాల ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో సేవలందిస్తున్నారు. బాధ్యతాయుతమైన ఈ పదవిలో నియమించడానికి సహకరించిన ఏపీ రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు పివిఎన్ మాధవ్, ఉత్తర ఎమ్మెల్యే పి విష్ణుకుమార్ రాజు, బీజేపీ విశాఖ జిల్లా అధ్యక్షుడు ఎం ఎం పరశురామరాజు, బిజెపి నాయకులు ఎం సురేష్ బాబు, శ్యామల దీపిక, ఎం రవీంద్ర తదితరులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో గర్భవతులకు బేబీ కిట్లు పంపిణీ

విశాఖపట్నం, జూలై 24 ప్రభాతవార్త



రోటరీ క్లబ్ ఆఫ్ విశాఖ మెట్రో ఆధ్వర్యంలో "తల్లి మరియు శిశు ఆరోగ్య" మాసం సందర్భంగా కప్పారాడలోని అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ లో గర్భవతులైన మహిళలకు బేబీ కిట్లు పంపిణీ చేయడం జరిగింది. అదనంగా వారికి పండ్లు పంపిణీ చేసి, శారీరక మరియు మానసిక ఆరోగ్యంపై అవగాహన కల్పించే ప్రత్యేక వైద్య సెషన్లు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు డా. కుట్టికుప్పల రవి కిరణ్ ప్రసాద్, కార్యదర్శి పి.బి.ఎస్.ఎస్.ఎన్. రెడ్డి, ఉపాధ్యక్షురాలు శీలా గారు, మహిళా సాధికారత చైర్‌పర్సన్ సునిత లావణ్య, మెడికల్ డైరెక్టర్ డా. ఒమ్మి కిరణ్ కుమార్ గారు, శ్రీమతి హరిథా మరియు ఇతర సభ్యులు పాల్గొన్నారు. వైద్య అవగాహన సెషన్లో మూడు విభిన్న వైద్య రంగాలపై నిపుణులు తమ విలువైన సమాచారం అందించారు. గైనకాలజీపై డా.పి. శిరీష మానసిక ఆరోగ్యంపై సైకియాట్రిస్ట్ డా. సుష్మిత గజుల దంత ఆరోగ్యంపై డా.గంగాధర్ జూలై నెలను రోటరీ ఇంటర్నేషనల్ తల్లి శిశు ఆరోగ్య మాసంగా పాటిస్తున్నందున, ఈ కార్యక్రమం సమాజం పట్ల రోటరీ కలిగిన బాధ్యతను ప్రతిబింబిస్తోంది. ఈ సేవా కార్యక్రమం ప్రజల నుండి విశేష స్పందనను పొందింది. ఈ సందర్భంగా పాల్గొన్న ప్రతి ఒక్కరికి నిర్వాహకులు హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# మహిళా సాధికారత కేంద్రంలో ధ్రువపత్రాల పంపిణీ

విశాఖపట్నం జూలై 24 ప్రభాతవార్త



రొటరీ క్లబ్ ఆఫ్ విజాగ్ మెట్రో ఆధ్వర్యంలో, మహిళా సాధికారత కేంద్రంలో శిక్షణ పొందిన మహి ళలకు కుట్టు శిక్షణ పూర్తిచేసి నందుకు ధ్రువపత్రాల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించ బడింది. ఈ కార్యక్రమం మారి పాలెంలో ఉన్న మహిళా సాధికారత కేంద్రంలో జరిగింది. ఈ శిక్షణలో పాల్గొన్న 60 మంది మహిళలు శిక్షణకారిణి ఇందుమతి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. క్లబ్ అధ్యక్షులు కూటుకుప్పల రవికిరణ్ ప్రసాద్, కార్యదర్శి పి.బి.ఎస్.ఎస్.ఎన్. రెడ్డి ఈ సందర్భంలో హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి మహిళా సాధికారత జిల్లా చైర్మన్ సునితా లావణ్య ముఖ్య అతిథిగా విచ్చేసారు. అలాగే క్లబ్ మహిళా సాధికారత చైర్మన్ పద్మజ, కో-చైర్మన్ శ్రీమతి సుష్మా కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంలో కిరణ్ కుమార్ డా. గంగాధర్ కూడా హాజరై మహిళలకు ప్రోత్సాహం అందించారు. ఈ కార్యక్రమానికి అద్భుతమైన మద్దతు అందించిన ప్రాయోజకులు పద్మజ, మిరియాల వేణుగోపాల్ అడబాల సురేష్ గారుకి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ మనస్ఫూర్తిగా ధన్యవాదాలు. మహిళల సాధికారత కోసం అందిస్తున్న మద్దతుకు కృతజ్ఞతలు.

# వైభవంగా శ్రీ చింతాలమ్మ అమ్మవారి మహోత్సవం



గాజువాక,జులై 24,ప్రభాతవార్త:

జీవీఎంసీ 69 వ వార్డు కాపు తుంగ్లాం గ్రామంలో వేంచేసి ఉన్న గ్రామ దేవత శ్రీ చింతాలమ్మ అమ్మవారి పండగ మహోత్సవం వైభవంగా జరిగింది. ఈ అమ్మవారి పండుగ మహోత్సవంలో వార్డు కార్పొరేటర్ కాకి గోవింద రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అమ్మవారికి పసుపు కొమ్ములు, పసుపు కుంకుమలు, పూలమాలలు సమర్పించి అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం కార్పొరేటర్ గోవింద్ రెడ్డి మాట్లాడుతూ అమ్మవారి విశిష్ట తను తెలియజేసారు. చింతాలమ్మ తల్లి గ్రామంలో అందరూ చింతలు తీర్చే తల్లిగా పేరుగాంచిందని అమ్మవారి కృప ఈ గ్రామం మీద ఉందని తెలియజేశారు. అనంతరం గ్రామ పెద్దలు కమిటీ సభ్యులు కార్పొరేటర్ గోవింద రెడ్డిని సాలువాతో ఘనంగా సత్కరించారు. గ్రామ పెద్దలు విరోతు వరహాలు, సలాది అచ్చిబాబు, విరోతు అప్పారావు భవానీ ప్రసాద్, కోన హరి ,జనపరెడ్డి అప్పారావు, పాల్గొన్నారు.

# నీతి, నిజాయితీ, క్రమశిక్షణ, సేవాతత్పరితతో పని చేయండి

## క్షేత్ర స్థాయిలో విధి నిర్వహణ, పోలీసు స్టేషను రికార్డుల నిర్వహణ, కేసుల దర్యాప్తుపై అవగాహన పెంచుకోవాలి -ప్రొబేషనరీ ఎస్ఐలకు దిశా నిర్ధేశం చేసిన సీపీ శంఖబ్రత బాగ్చి

(విశాఖ క్రైమ్ - ప్రభాత వార్త)



క్షేత్ర స్థాయిలో విధి నిర్వహణ, పోలీసు స్టేషను రికార్డుల నిర్వహణ, కేసుల దర్యాప్తుపై అవగాహన పెంచుకోవాలని ప్రొబేషనరీ ఎస్ఐలకు పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి దిశా నిర్ధేశం చేశారు.పలు జిల్లాలలోని పోలీసు శిక్షణ కళాశాలలో శిక్షణ తదుపరి గ్రేహౌండ్స్ విభాగంలో కమాండో శిక్షణ పూర్తి చేసుకొని, నగరానికి కేటాయించిన 34 ప్రొబేషనరీ సబ్ ఇన్స్పెక్టర్లు(11 మహిళా ఎస్ఐలు, 23 ఎస్ఐలు), సిపి ని గురువారం మర్యాద పూర్వకంగా కలిసారు, అనంతరం సీపీ ప్రొబేషనరీ ఎస్ఐలతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా నగరానికి రిపోర్టు చేసిన ఎస్ఐలతో సీపీ మాట్లాడుతూ నీతి, నిజాయితీ, క్రమశిక్షణ, సేవాతత్పరితతో పని చేయాలన్నారు. కష్టపడి పనిచేస్తూ పోలీసు శాఖకు కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలనీ తెలిపారు. పోలీసు స్టేషనుకు వచ్చే బాధితులతో వినయముగా ప్రవర్తిస్తూ వారికీ న్యాయం చేయాలని, విధి నిర్వహణలో నిష్పక్షపాతంగా వ్యవహరించాలని తెలిపారు. దర్యాప్తులో సాంకేతికతను వినియోగించుకోవాలనీ, సైబర్ క్రైమ్ పై పూర్తి అవగాహనతో నైపుణ్యం పెంపొందించుకొని సైబర్ క్రైమ్ ను అదుపులో ఉంచాలని తెలియజేశారు.ఈ సమావేశంలో డి.సి.పి-1(ఎల్ అండ్ ఓ) అజితా వేజెండ్ల, డి.సి.పి-2(ఎల్ అండ్ ఓ) డి.మేరి ప్రశాంతి, డి.సి.పి(అడ్మిన్) కృష్ణ కాంత్ పటేల్, డి.సి.పి(క్రైమ్స్) కే.లతా మాధురి పాల్గొన్నారు.

# పిల్లల ఉన్నత చదువుల కోసం 'చారిటీ బాక్స్' ఆర్థిక సహాయం



జగదాంబ, జులై 24, ప్రభాతవార్త

ఇద్దరూ ఆడపిల్లలే పుట్టారన్న కారణంతో భర్త నిరాదరణకు గురైన ఓ తల్లి తన పిల్లల ఉన్నత చదువుల కోసం 'చారిటీ బాక్స్'ను ఆశ్రయిం చింది. పెద్దమ్మాయి బీఎస్సీ నర్సింగ్, రెండో అమ్మాయి హోటల్ మేనేజ్ మెంట్ చదువుతున్నారు. వీరిద్దరి చదువుల నిమిత్తం చారిటీ బాక్స్ ప్రతినిధులు గురువారం మొదటి దఫా రూ.యాభై వేల రూపాయల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా చారిటీ బాక్స్ కోశాధికారి పొట్నూరు వెంకట శివప్రసాద్ మాట్లాడుతూ ఎంతగా ఆధునికత వైపు పరుగులు పెడుతున్నా ఆలోచనలలో ఇంకా మార్పు రావడం లేదన్నారు. ఇప్పుడు ఆడ, మగ అనే తేడా లేదని చెప్పారు. అబ్బాయిలతో సమానంగా అమ్మాయిలు కూడా అన్ని రంగాలలో దూసుకుపోతున్నారన్నారు.చారిటీ బాక్స్ ప్రతినిధి పొట్నూరు వెంకట రమణ మాట్లాడుతూ తల్లిదండ్రుల నీడన ఆనందంగా బతకాల్సిన పిల్లలు ఇలా నిరాదరణకు గురికావడం బాధాకరమన్నారు. నిరాశ్రయులు, అభాగ్యుల కన్నీరు తుడవాలన్న ఉద్దేశంతో అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నామని లక్కోజు నూకరాజు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పెదవాల్తేరులో ఉన్న పట్టణ నిరాశ్రయుల వసతి గృహానికి చారిటీ బాక్సు ఆధ్వర్యంలో ఫ్యాన్ అందజేసినట్టు తెలిపారు.

# భద్రయ్యపేట కిడ్నీ వ్యాధిగ్రస్తులను అన్నివిధాల ఆదుకుంటాం

పద్మనాభం, జూలై24,ప్రభాతవార్త



మండలంలోభద్రయ్యపేట గ్రామంలో కిడ్నీ వ్యాధి సోకి బాదపడుతున్న బాదితులను అన్ని విధాల ఆదుకుంటారని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు కిడ్నీ వ్యాధిగ్రస్తులకు భరోసా ఇచ్చారు. గురువారం ఆయన గ్రామాన్ని సందర్శిం చి అక్కడే రేవిడి పి హెచ్ సి సిబ్బంది ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో ఉన్న కిడ్నీవ్యాధిగ్రస్తులను పరామర్శించి వారి ఆహారపు అలవాట్లు, పనిపాట్లును అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామ ప్రజలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కె జి హెచ్ కి చికిత్సలు నిమిత్తం వెళ్లిన ఏభై మందికి మెరుగైన వైద్య పరీక్షలు చేస్తున్నట్లు ఆయన అన్నారు. ప్రతి రోజు గ్రామంలో వైద్య శిభిరాలు కొనసాగుతాయని, ఎటువంటి ఆందోలన చెందనవసరం లేదని అన్నారు. ప్రజలు కోరిన మేరకు గ్రామంలో ఆర్ ఒ ప్లాంట్ ను, రక్షిత మంచినీటి ట్యాంకు, డ్రెయినేజీ ఏర్పాటు చేస్తారన్నారు. ఈ కిడ్నీ వ్యాధిగ్రస్తుల విషయం సి.ఎం దృష్టికి తీసుకెళతారని ఆయన చెప్పారు.ఆర్ ఎం పి వైద్యులు తెలిసితెలియని ఇచ్చిన మందులపై దృష్టి సారించాలని జిల్లా వైద్యాధికారి జగదీశ్వరరావును ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మండల టీడీపీ ,బి జె పి అధ్యక్షులు రమణ ,నాగమణి, నాయకులు దాము, నందీష్, రామరాజు, గంగరాజు, సత్యనారాయణ, నాగు, రవికుమార్, లీలావతి, బుచ్చిపంతులు, మహేష్,పి ఎ సి ఎస్ అధ్యక్షులు శ్రీరాములు, సత్యశ్రీనివాసరావు, గణేష్ పాల్గొన్నారు.

Main tab page 7_2_Main tab page 7_2.qxd 7/24/2025 10:58 PM Page 1






# 9 చైన్ స్నాచింగ్ కేసుల్లో ముగ్గురు నిందితుల అరెస్టు

*- 26 తులాల బంగారు ఆభరణాలు రికవరీ*
*- కసింకోట సిఐ, పోలీసు బృందాన్ని అభినందించిన డిఎస్పి శ్రావణి*

**కసింకోట, జులై 24, ప్రభాతవార్త**

అనకాపల్లి జిల్లా, అనకాపల్లి జిల్లాలోని కసింకోట, ఎలమంచిలి, ఎస్ రాయవరం, మాకవరపాలెం, బుచ్చయ్యపేట మండలాల పోలీస్ స్టేషన్ల పరిధిలో 9 చైన్ స్నాచింగ్ దొంగతనాలకు సంబంధించి ముగ్గురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి 26 లక్షల రూపాయలు విలువ చేసే 26 తులాల బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు. గురువారం కసింకోట పోలీస్ స్టేషన్లో జరిగిన మీడియా సమావేశంలో అనకాపల్లి డి.ఎస్.పి శ్రావణి వివరాలు వెల్లడించారు. నర్సీపట్నం దగ్గర శివపురం గ్రామానికి చెందిన కర్రీ నాని రెడ్డి, ఎస్ రాయవరం మండలం వాకుపాడు గ్రామానికి చెందిన తారుతురి రమేష్, మరో మైనర్ బాల నేరస్థుడు కలిసి ఐదు పోలీస్ స్టేషన్ల పరిధిలో 9 చైన్ స్నాచింగ్లు చేశారని వివరించారు. రోడ్డుపై నడిచే ఒంటరి మహిళలను టార్గెట్ చేసి నిందితులు చైన్ స్నాచింగ్ కు పాల్పడ్డారని వివరించారు. యూట్యూబ్లో చైన్ స్నాచింగ్ దొంగతనాలు ఎలా చేస్తారు చూసి వీరంతా చోరీలకు పాల్పడ్డారని డీఎస్పీ ఎం శ్రావణి వివరించారు. దొంగతనాలు కేసులు త్వరితవేగంగా ఛేదించడంలో కసింకోట సీఐ అల్లు స్వామి నాయుడు ఆధ్వర్యంలో ఎస్సైలు కే లక్ష్మణరావు, ఎం మనోజ్ కుమార్, కానిస్టేబులు డి. గోపి, బండారు శ్రీనివాసరావు, జి శ్రీనివాసరావు, బి. ఉమామహేశ్వరరావు, ఐటీ కోర్ కానిస్టేబుల్ బి దిలీప్ కుమార్ లతో మూడు టీములుగా విభజించి కసింకోట నుండి నర్సీపట్నం వరకు ఉన్న సీసీ కెమెరాలు పరిశీలించిన మీదట 23 రోజుల్లో దొంగతనాలకు పాల్పడ్డ ముద్దాయిలను పట్టుకోవడంలో



విజయం సాధించారని డిఎస్పి శ్రావణి తెలిపారు. దొంగతనం చేసిన ముద్దాయిలను త్వరితగతిన పట్టుకోవడంతో చొరవ చూపించిన సీఐ అల్లు స్వామి నాయుడు, పోలీసు సిబ్బందిని డీఎస్పీ శ్రావణి అభినందించారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో "సెక్సువల్ హరాస్మెంట్ "పై అవగాహన

**చోడవరం, జులై 24, ప్రభాతవార్త**



చోడవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం డబ్ల్యూ ఈ సి వారి ఆధ్వర్యంలో సెక్సువల్ హరాస్మెంట్ చట్టం పై అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ కిరణ్ కుమార్ సమన్వయకర్త డాక్టర్ లక్ష్మీ మంగమ్మ కమిషనర్ ఆఫ్ కాలేజీ ఎడ్యుకేషన్ ఆదేశాల మేరకు కళాశాలలో అధ్యాపకులకు విద్యార్థిని విద్యార్థులకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి కిరణ్ కుమార్ మాట్లాడుతూ ఉమెన్స్ ఎంపవర్ కమిటీ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం ఎంతో మేలు జరుగుతుందన్నారు. విద్యార్థులుగా ఈ చట్టాలను తెలుసుకొని జాగ్రత్త వహించాలని తెలియజేశారు. విద్యార్థినులకు ఎలాంటి సెక్సువల్ హెరాస్మెంట్ ఎదుర్కొన్నా మహిళా అధ్యాపక బృందానికి తెలియచేయాలని చెప్పారు. వైస్ ప్రిన్సిపాల్ ఐ వి వి సత్యవతి మాట్లాడుతూ విద్యార్థులు ముఖ్యంగా "గుడ్ టచ్ బ్యాడ్ టచ్ "అనే విషయాలు తెలుసుకొని జాగ్రత్త వహించాలని తెలియజేశారు. డాక్టర్ లక్ష్మీ మంగమ్మ మాట్లాడుతూ దేశంలోనూ, రాష్ట్రంలోనూ స్త్రీలపై జరుగుతున్న సెక్సువల్ హెరాస్మెంట్ పై వివరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం పాల్గొంది.

## మేజర్ పంచాయతీలో పి4 గ్రామసభ

**గొలుగొండ జులై 24, ప్రభాతవార్త**



వెనుకబడిన కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన పి4కార్యక్రమం పై అవగాహన కార్యక్రమం ఏ ఎల్ పురం మేజర్ పంచాయతీలో నిర్వహించారు. ఈ కార్యక్రమము సర్పంచ్ లోచల సుజాత అధ్యక్షతన నిర్వహించిన గ్రామ సభలో వెనుకబడి ఉన్న కుటుంబాల ఆర్థిక భరోసా అనుగుణమైన గుర్తింపు పై కార్యక్రమంలో వివరించారు. జీవనశైలిలో మార్పు చేకూరే విధంగా పి ఫోర్ కుటుంబాలను గుర్తించి అనుబంధ సంస్థలకు అనుసంధానం చేయడం జరుగుతుందన్నారు. వెనుకబడిన కుటుంబాల జీవన శైలిలో మార్పు తీసుకొచ్చేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమం చేపట్టిందని కార్యదర్శి శ్రీనివాస్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మేరీ రోజ్,ఎంపీటీసీ రుత్తల రామకృష్ణ, నర్సీపట్నం మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కమలాంభిక,టీడీపీ కమిటీ అధ్యక్షులు బొడ్డు జమీలు, చిటికెల చిట్టిబాబు, తదితరులు పాల్గొన్నారు

## వంట మాస్టర్ల ఆత్మీయ సమావేశం - నూతన కార్యవర్గం

**చోడవరం, జులై 24, ప్రభాతవార్త**



చోడవరం హోర్టింగ్ రెస్ట్ హౌస్లో వంట మాస్టర్ల ఆత్మీయ సమావేశం జరిగింది ఈ సందర్భంగా వారు నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు సంఘం గౌరవ అధ్యక్షులుగా పారుపల్లి రాంబాబు, అధ్యక్షులు షేక్ హుస్సేన్, ఉపాధ్యక్షులు దేవర అప్పలరాజు, సెక్రటరీ గూటాల అప్పలరాజు, జాయింట్ సెక్రటరీగా మైసూరు తాత నాయుడు, కోశాధికారిగా బొబ్బిలి నాగభూషణం, డైరెక్టర్లు షేక్ మదీనా, సాసుబిల్లి రాజు, అడిగర్ల వాసు, బొడ్డేడ రాంబాబు, పుట్టా రమణ బాబులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వంట మాస్టర్ల ఐక్యతకు మారుపేరుగా సంఘాన్ని నడిపిస్తూ, సంఘ అభివృద్ధికి తోడ్పడుతూ పలు సేవా కార్యక్రమాలు చేపడతామని ఈ సందర్భంగా తెలిపారు

## ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన డిసిహెచ్ఎస్

**- వైద్యులు పనితీరుపై సంతృప్తి.!**

**నక్కపల్లి, ప్రభాతవార్త**





మండల కేంద్రంలో ఉన్న 50 పడకల ఆసుపత్రిని గురువారం ఉదయం జిల్లా ప్రాంతీయ వైద్య శాఖ అధికారి శ్రీనివాసరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆ సందర్భంగా డిసిహెచ్ శ్రీనివాసరావు ఓపి పరిస్థితిలను పరిశీలించడమే కాకుండా వార్డుల్లో ఉన్న వారితో అందిస్తున్న వైద్య సేవలు పట్ల అభిప్రాయం అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఒక్కరు వైద్యులు పనితీరుపై మంచి అభిప్రాయం వ్యక్తపరచడంతో ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఆసుపత్రిలో ఉన్న పరిసరాలతో పాటు మందులు గదులను పరిశీలించి స్టాక్ వివరాలను ఫార్మసిస్ట్ ఇమామ్ లను అడిగి తెలుసుకున్నారు. అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ఆసుపత్రికి ఏ నమ్మకం పైన వస్తారో ఆ నమ్మకం ప్రకారం వైద్యం చేసి వారిని ఇళ్లకు పంపించేటట్లు ప్రతి ఒక్కరు కృషి చేయాలని, రోగులు పట్ల ఏమాత్రం నిర్లక్ష్యం వహించవద్దని సూచించారు. ముందుగా జిల్లా ప్రాంతీయ అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు కంటి వైద్య నిపుణులు ఇస్సాక్ అందిస్తున్న వైద్య సేవలు పట్ల ఆయనను అభినందించారు. ఆస్పత్రిలో ఉన్న పరిస్థితులను డాక్టర్ ఎస్. శిరీష పూర్తిస్థాయిలో ఆయన దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం వైద్యులు జమీమా, జయలక్ష్మి, హెడ్ నర్స్ బి. వరలక్ష్మి తదితరులు ఉన్నారు.

## బాల్య వివాహాలను ప్రోత్సహించవద్దు

**నక్కపల్లి, ప్రభాతవార్త**



బాల్య వివాహాలను ఎట్టి పరిస్థితుల్లో గ్రామీణ ప్రాంతాల్లో ఏ ఒక్కరు ప్రోత్సహించిన క్షమించేది లేదని, ఆ విధంగా ప్రోత్సహించే వారికి బాలికలే తగిన గుణపాఠం చెప్పాలని మండలంలోని గుడిచర్ల ఉన్నత పాఠశాలలో గురువారం ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో పలువురు పిలుపునిచ్చారు. బాలికలకు సమాజంలో ఉత్పన్నమవుతున్న పరిస్థితులను వివరించారు. లోవరాజు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమంలో సత్య కుమారి రమణ కార్తీక్ పలువురు ఏఎన్ఎంలు ఉన్నారు.

## 79వ వార్డులో ఇంటింటికి తొలి అడుగు కార్యక్రమం

**అగనంపూడి, ప్రభాతవార్త**



79వ వార్డు పరిధి అగనంపూడలో శ్రీనివాస్ నగర్లో కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి గురించి తెలుసుకోవడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన తొలి అడుగు సూపరిపాలన కార్యక్రమం రాష్ట్ర అధ్యక్షులు గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ఆదేశాల మేరకు సీనియర్ నాయకురాలు గొల్లవిల్లి కనకభవాని ఆధ్వర్యంలో డోర్ టు డోర్ కార్యక్రమం ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో బూతు కన్వీనర్ వెంకట్రావు, హరిబాబు, నాయుడు వెంకటరావు, రామారావు, రాము తదితరులు పాల్గొన్నారు.

## 17వ వార్డులో సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి టిడిపి

**ఎలమంచిలి, జూలై 24, ప్రభాతవార్త**



మున్సిపాలిటీ పరిధిలోని పట్టణంలోని 17వ వార్డు లోని సుపరిపాలనలో తొలు గడుగు కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ 17వ వార్డులో నీ, క్లస్టర్ కో కన్వీనర్ కరణం రవికుమార్ ఆధ్వర్యంలో నిర్వహిం చారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నియోజక వర్గ ఇన్చార్జి ప్రగడ నాగేశ్వరరావు, సీనియర్ నాయకులు పప్పల చలపతిరావు పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గొర్లె నానాజీ ఆదేశాల మేరకు 17వ వార్డులోని ప్రతి ఇంటికి వెళ్లి సంవత్సర కాలంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అభివృద్ధి వివరించామని రవికుమార్ తెలిపారు. కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జ్ సేనాపతి రాజా మహేష్,వార్డు అధ్యక్షులు శ్రీమంతుల శ్రీను, సెక్రటరీ పడాల చంద్రరావు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివి మాధవ్‌ను కలిసిన మండల నాయకులు

**మాకవరపాలెం జూలై 24 ప్రభాతవార్త**



రాష్ట్ర భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు పి.వి మాధవ్ ను కలిసిన మండల బిజెపి అధ్యక్షులు మర్రి నాయుడు, ప్రధాన కార్యదర్శి రుత్తల రమేష్. ఈ మేరకు గురువారం విశాఖపట్నం లో ఆయన కార్యాలయంలో మండల బిజెపి నాయకులు కలిసి అభినందనలు తెలియజేసారు. ఈ సందర్భంగా మండలం లో పార్టీ పరిస్థితిలపై చర్చించినట్లు మరి నాయుడు తెలిపారు. రాష్ట్ర పార్టీ అధ్యక్షులుగా నియమించబడిన మాధవ్ మండలాల్లో ఉన్న పార్టీ పరిస్థితులపై పూర్తి అవగాహన ఉందని, పార్టీ బలోపేతానికి చేపట్టవలసిన చర్యలపై అధినేత సలహా ఇచ్చినట్లు బిజెపి మండల ప్రధాన కార్యదర్శి రమేష్ తెలిపారు. విశాఖపట్నంలో బిజెపి రాష్ట్ర పార్టీ అధ్యక్షులు పీవీ మాధవను మర్యాదపూర్వకంగా కలిసి మండలంలో ప్రధాన సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లడం జరిగింది అన్నారు. మండల సమస్యలపై సానుకూలంగా స్పందించిన అధ్యక్షులు మాధవ్ కోటను ప్రభుత్వం నాయకులతో చర్చించి, సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు మండల పార్టీ అధ్యక్షులు మర్రి నాయుడు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్రీయ స్వయంసేవక్ సీనియర్ సేవకులు వబ్బులరెడ్డి చిన రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

## వెనకకు తగ్గలేదు.. రాజీనామాకే కట్టుబడిన బొలిశెట్టి.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఎంపీపీ పదవికి చేసిన రాజకీయ మాకు కట్టుబడి ఉన్నారని వెనుకకు తగ్గే ప్రసక్తే లేదని బొలిశెట్టి గోవిందు గురువారం ప్రకటించారు. యస్. రాయవరం మండలపరిషత్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రాజీనామా విషయాన్ని పూర్తి స్థాయిలో ధ్రువీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్త కన్నీరుకు కరగని అధిష్టానం తీరుపై మనస్థాపానికి గురై రాజీనామా నిర్ణయం తీసుకోవడం జరిగిందని చెప్పారు. పార్టీ సభ్యత్వానికి, మండలపార్టీ అధ్యక్ష పదవికి రాజీనామా చేస్తున్నట్లు మరోసారి ప్రకటన చేశారు. పార్టీ కార్యకర్తలు, నాయకుల అభిప్రాయం మేరకు నాలుగురోజులు నిర్ణయాన్ని వాయిదా వేశాను తప్ప ఆ నిర్ణయం వెనుకకు తీసుకోలేదని స్పష్టం చేశారు. పాతిక సంవత్సరాల కాలంగా కాంగ్రెస్ , వైయస్సార్ కాంగ్రెస్ పార్టీల జెండా భుజాన మోసాను ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నానని చెప్పారు. పార్టీలో సరైన గుర్తింపు లేకపోతే ఎందుకు పార్టీలో ఉండాలని ఆయన ఆవేదన వ్యక్తం చేస్తూ అన్నారు. రాజకీయాల్లో ఉన్న పరిస్థితులు బట్టి నిర్ణయం తీసుకోవడం జరిగిందని ఆరోగ్యరీత్యా వేరే పార్టీలో చేరే ఆలోచన లేదని బొలిశెట్టి తెలిపారు. తన రాజకీయ జీవితంలో తనకు సహకరించిన కార్యకర్తలకు, నాయకులకు, అభిమానులకు, అధికారులకు రాజీనామా చేస్తున్న సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## గూడుపమ్మను దర్శించుకున్న వీసం

**నక్కపల్లి, జూలై 24, ప్రభాతవార్త**



మండలంలోని రేబాక గూడుపమ్మతల్లి ఆలయాన్ని గురువారం వైసీపీ నేత, రాష్ట్ర కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ వీసం రామకృష్ణ, వైసీపీ నేత తళ్లా భార్గవ్ దర్శించుకున్నారు. అమ్మవారి ఆలయంలో వీసం రామకృష్ణ గోత్రనామాలతో పూజా కార్యక్రమాలు చేశారు. గ్రామ సర్పంచ్ సాదిరెడ్డి శ్రీను, కరణం ఈశ్వరరా వు తదితరులు వీసం రామకృష్ణకు ఘనస్వాగతం పలికారు. అనంతరం అమ్మవారి చిత్రపటం, శేషవస్త్రంతో సత్క రించారు. ఆషాఢమాసం చివరి రోజు కావడంతో అనేక ప్రాంతాల నుంచి భక్తులు అమ్మవారి ఆలయాన్ని దర్శించు కున్నారు. తునికి చెందిన చంద్రమోళి, సహాఅనేక మంది అమ్మవారి ఆలయాన్ని దర్శించుకున్నారు

## అయ్యంకి సేవలు మరువలేనివి

**చోడవరం, జూలై 24, ప్రభాతవార్త**



గ్రంథాలయ పితామహుడు అయ్యంకి వెంకట రమణయ్య సేవలు మరువలేనని పలువురు వక్తలు కొనియాడారు. గురువారం చోడవరం శాఖా గ్రంధాలయంలో గ్రంధాలయ పితామహుడు, గ్రంధాల యోద్యమకారుడు, పత్రికా సంపాదకుడు, ఆయుర్వేద, ప్రకృతి వైద్యంలో సిద్ధహస్తుడు అయిన పద్మశ్రీ అయ్యంకి వెంకటరమణయ్య జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంధాలయాధికారిని ఎం సాయి లక్ష్మి జోగేశ్వరి పద్మశ్రీ అయ్యంకి వెంకటరమణయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆంధ్రభారతి వంటి సాహిత్య పత్రికలను స్థాపించారనీ, భారతదేశం అంతటా ముఖ్యంగా దక్షిణ భారత దేశంలో వేలాది ప్రజా గ్రంధాలయాలను స్థాపించారన్నారు. రమణయ్య బరోడా మహారాజు వారినుండి గ్రంధాలయ పితామహ పురస్కారాన్ని అందుకొన్నారన్నారు. నేడు ఆ మహనీయుని జన్మదినము సందర్భంగా వారు గ్రంధాలయ రంగానికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయం పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

## అశోక్ గజపతిరాజును మర్యాదపూర్వకంగా కలిసిన ప్రగడ

**ఎలమంచిలి, జూలై 24, ప్రభాతవార్త**



ఇటీవల కొత్తగా ప్రకటించిన గవర్నర్ లోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి గోవా రాష్ట్ర గవర్నర్గా నియమితులైన సీనియర్ నాయకులు పూసపాటి అశోక్ గజపతిరాజు నివాసంలో మాజీ పార్లమెంట్ సభ్యులు పప్పల చలపతి రావు, రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగుదేశం ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## సీతంపాలెంలో పాండవులకు పూజలు

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలంలోని సీతంపాలెం గ్రామంలో గురువారం పాండవుల పండుగను గ్రామస్తులు ఘనంగా జరుపుకున్నారు. ప్రతీ ఏటా ఖరీఫ్ సీజన్ సమయంలో వర్షాలు కురవాలని కోరుతూ పాండవుల పండుగన జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. గురువారం సాయంత్రం మహిళలు గ్రామంలో వున్న ఆంజనేయస్వామి, దుర్గాదేవి అమ్మవార్లకు ముందుగా జలాభిషేకం చేశారు. అనంతరం అమ్మవారి ఆలయానికి ఆనుకుని వున్న పాండవుల విగ్రహాలకు కూడా జలాభిషేకం చేసి, పసుపు,కుంకుమలు, నైవేద్యాలు సమర్పించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు నాగ అప్పలరాజు, గొర్ల గోవింద్, ప్రసాదుల సత్యనారాయణ, ప్రసాదుల సింహాద్రి, బొట్టా నూకరాజు, గదుల శ్రీను, గొర్ల శ్రీను, బొట్టా కాసులు, కిల్లాడ కాసు, మేకల రమణ, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌హెచ్‌జి సభ్యులు తయారు చేసిన వస్తువులను మార్కెట్లో ప్రదర్శన

**- ప్రదర్శన ద్వారా ఆ వస్తువులకు డిమాండ్ పెరుగుతుంది: చైర్‌పర్సన్ రమాకుమారి**

**ఎలమంచిలి, జూలై 24, ప్రభాతవార్త**




పట్టణములో నీ పురపాలక సంఘ ఆధ్వర్యంలో మెప్మా అర్బన్ మార్కెట్‌ను గురువారం ఏర్పాటు చేశారు. ఈ అర్బన్ మార్కెట్‌ను మున్సిపల్ చైర్ పర్సన్ పిల్లా రమాకుమారి సందర్శించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ పిల్ల రమాకుమారి మాట్లాడుతూ పట్టణంలోని ఎస్ హెచ్ జి మహిళలు తాము తయారు చేసుకునే వస్తువులను ఎస్ హెచ్ జి సభ్యులు చేసే వ్యాపారానికి సంబంధించిన వస్తువులకు అర్బన్ మార్కెట్లో ప్రదర్శించి వలన భారీ వస్తువులకు గిరాకీ పెరుగుతుందని, ఆ వస్తువులకు మార్కెట్ డిమాండ్ కూడా ఉంటుందని ప్రతి ఎస్ హెచ్ జీ లోమార్కెట్ అణువుగా డిమాండ్ వస్తువులను తయారు చేసుకుని సభ్యుల ఆర్థికంగా అభి వృద్ధి సాధించాలని పిలుపునిచ్చారు. వస్తువులు తయారు చేసే సభ్యులు వివరాలు ప్రతి సంఘంలోని సభ్యులకు తెలిసే విధంగా కృషిచేయామని మెప్మా ఆర్పి లకు తెలియజేశారు. ప్రతి నెల మెప్మా అర్బన్ మార్కెట్లను నిర్వహిస్తూ పట్టణంలోని జనసంచారం ఎక్కువగా ఉన్న ప్రదేశాల్లో నిర్వహిస్తున్నామని తద్వారా ఎక్కువమందికి ఎస్ హెచ్ జి సభ్యులకు ఉపాధి కలిగిస్తున్నామని, అర్బన్ మార్కెట్లో ప్రదర్శించిన వస్తువులకు డిమాండ్ ఉంటుందని చిరుధాన్యాలతో తయారుచేసిన పౌడర్ జన్మన్ సిల్వర్ వస్తువులకు అర్బన్లకు కూడా వచ్చాయని సీఎం ఎం పద్మావతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తులసీ నగర్ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ఆడారి రమణబాబు, ఆడారి ఆదిమూర్తి, సి ఓ ఎస్ సుధా, సబిత సత్యకృష్ణవేణి ఆర్పీలు ఎస్‌హెచ్‌జి మహిళ సభ్యులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నేడు బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం

**- కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి: కరణం ధర్మశ్రీ**

**ఎలమంచిలి, జూలై 24, ప్రభాతవార్త**



పట్టణంలోని స్థానిక గుర్రప్ప కళ్యాణ మండపంలోని బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమానికి వైసీపీ నాయకులు కార్యకర్తలు మున్సిపాలిటీ పరిధిలోని మండలం పరిధిలోని ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమానికి హాజరుకావాలని వైయస్సార్సీపి నియోజకవర్గ ఇన్చార్జి కరణం ధర్మశ్రీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధానంగా గత ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలు నేటికీ అమలు చేయలేదని, అభివృద్ధి చేస్తున్నామని చెబుతున్న ఎక్కడా అభివృద్ధి అనేది లేదని, ప్రతిపక్షంలో ఉండి ప్రశ్నించినప్పుడే అధికార పక్షానికి వెళుతుందని కావున ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హాజరుకావాలని కోరారు.

## ఏపి ఐఐసికి మా భుములివ్వం.. తేల్చి చెప్పిన రైతులు

**నక్కపల్లి, ప్రభాతవార్త**



బల్బ్ డ్రగ్స్ కోసం ఏపీఐఐసీకి భూములు ఇచ్చే ప్రసక్తేలేదని యస్ రాయవరం మండలం గుర్రాజుపేట గ్రామానికి చెందిన రైతులు చేసి చెప్పారు. గురువారం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూబల్క్ డ్రగ్ కంపెనీలు మాకొద్దు పండే పొలాలను బీడు భూములుగా మార్చొద్దంటూ ముందుగా నినాదాలు చేశారు. మరో కోనసీమగా విరాజిల్లుతున్న రాయవరం మండలాన్ని గ్రీన్‌జోన్‌గా ప్రకటించిన ప్రభుత్వం నేడు రెడ్ జోన్ లోకి నెడుతుందా అంటూ ఈ సమావేశంలో రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. గుడివాడ రెవెన్యూ పరిధిలోని గుర్రాజుపేట గ్రామంలో సర్వే నెంబరు 206/2లో 172 ఎకరాల భూమికి నోటిఫికేషన్ ఇచ్చిన ప్రభుత్వం ఇప్పటి వరకు భూమిని నమ్ముకుని బ్రతుకుతున్న రైతులు, రైతు అనుబంధ వర్గ కార్మికుల పరిస్థితి ఏంటని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం. అప్పలరాజు ,పలువురు గ్రామానికి చెందిన రైతులు అన్నారు. 2013 భూ సేకరణ చట్టాన్ని, అత్యున్నత న్యాయస్థానం తీర్పులను తుంగలోకి తొక్కి కోస్టల్ రెగ్యులేటరీ జోన్ కు దగ్గర్లో ఉన్న భూములను ఎలా లాక్కుంటారంటూ ప్రశ్నించారు. అభివృద్ధి ఉపాధి పేరిట రైతుల భుముల్లో ఎక్కడో తగిలేసిన విష రసాయన కర్మాగారాలు తెచ్చి పచ్చని పంటపొలాల్లో పేట్టేందుకు మేం సిద్ధంగా లేమని రైతులన్నారు. ప్రభుత్వం ప్రకృతి సహకరించకపోయినా వ్యవసాయమే ప్రధాన వృత్తిగా బ్రతుకున్నామని, ప్రశాంతంగా బ్రతికే మా బ్రతుకులను తీసేయవద్దంటు రైతుల ఆందోళన వ్యక్తం చేశారు. భూములు తీసుకునే పరిస్థితి వస్తే ఆత్మ త్యాగానికైన సిద్ధమని చెప్పారు. నక్కపల్లి తాసిల్దార్ కార్యాలయం వద్ద ఆగస్టు 6 వ తేదీన జరిగే ప్రజాభిప్రాయ సేకరణను తక్షణమే రద్దు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

Main tab page 62_Main tab page 62.qxd 7/24/2025 10:59 PM Page 1






## కేజీబీవీ పాఠశాలను తనిఖీ చేసిన ఎపిసి డా, స్వామి నాయుడు

**హుకుంపేట,ప్రభాతవార్త**



మండలంలోని స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ) పై సమగ్ర శిక్ష అదనపు ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ (ఎపిసి) డా. స్వామినాయుడు గురువారం ఆకస్మిక తనిఖీ చేసారు. ఈ సందర్భంగా పాఠశాలలో విజయ పదం కార్యక్రమం నిర్వహణ జరుగుతున్న విధానం అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అందుతున్న ఆహార మెనూ, వంట గది స్వచ్ఛత, కూరగాయల నిల్వ గదులు (స్టాక్ రూమ్) ను గమనించి అవసరమైన సూచనలు ఇచ్చారు. అనంతరం, విద్యార్థులతో ప్రత్యక్షంగా మాట్లాడి పాఠ్య పుస్తకాలు, యూనిఫాంలు, బోధన పద్ధతులు తదితర అంశాలపై సమాచారం సేకరించారు. విద్యార్థుల విద్యా స్థాయిని మెరుగుపరచాలన్న దిశగా ఉపాధ్యాయులకు మార్గనిర్దేశం చేశారు. విద్యార్థుల సామర్థ్యాన్ని పెంచేలా బోధన కొనసాగించాలని సూచించారు. నాణ్యమైన విద్యతో పాటు రుచికరమైన భోజనాలు కూడా అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ప్రిన్సిపాల్ అనిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంపై మూడు రోజుల శిక్షణా కార్యక్రమం

### - మండల వ్యవసాయ అధికారి టి. మధుసూదనరావు

**చింతపల్లి జూలై 24 ప్రభాతవార్త**




మండలంలోని ఆచార్య ఎన్జీరంగా విశ్వవిద్యాలయంలో ప్రకృతి వ్యవసాయంపై వ్యవసాయ మరియు ఉద్యాన సహాయకులకు మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి టి మధుసూదన్ రావు తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఈ శిక్షణ కార్యక్రమాన్ని సహాయ వ్యవసాయ సంచాలకులు బివి తిరుమల రావు ఆధ్వర్యంలో ఏపీ సీఎం ఎఫ్ వారు మూడు రోజులు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రకృతి వ్యవసాయంపై వివిధ అంశాలను మెలకువలను శిక్షణ కార్యక్రమంలో వివరించినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఏపీ సీఎం ఎఫ్ ట్రైనింగ్ ఇన్చార్జి బాబుజి, కుమార్, డివిజన్ యూనిట్ ఇన్చార్జి వెంకట్ మరియు మూడు మండలాల వ్యవసాయ సిబ్బంది, ఎంపీఈవోస్ పాల్గొన్నారు.

## పశువులను తరలిస్తున్న వ్యాన్ స్వాధీనం

**రాజవొమ్మంగి, జూలై 24, ప్రభాతవార్త**



రాజవొమ్మంగి అల్లూరి జంక్షన్ వద్ద గురువారం వాహన తనిఖీల్లో ఏ.పి.05.. టి.ఎఫ్ 0455 నెంబర్ గల వ్యాన్ లో పశువులను తరలిస్తుండగా పట్టుకొన్నట్లు రాజవొమ్మంగి ఎస్. ఐ నరసింహామూర్తి తెలిపారు. పశువులతో వ్యాన్‌ను పోలీస్ స్టేషన్ కు తరలించి, రవాణాలో ఉన్న అడ్డతీగల మండలవాసిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్. ఐ వెల్లడించారు.

## రాజవొమ్మంగి సి. ఐ. బదిలీ

**రాజవొమ్మంగి, జూలై 24, ప్రభాతవార్త**



రాజవొమ్మంగి పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేసిన సన్యాసినాయుడు రంపచోడవరం బదిలీ అయినట్లు గురువారం ఆదేశాలు వచ్చాయి. రాజవొమ్మంగి సి.ఐగా ఎవరు వస్తున్నారనేది. స్పష్టత లేదు. రాజవొమ్మంగి సి.ఐ.గా సన్యాసినాయుడు సుమారు రెండు సంవత్సరాలు పాటు విధులను నిర్వహించారు. ప్రజలు కోసమే పోలీసులు అనే విధంగా వివాదాలకు చోటు లేకుండా శాంతి భద్రతలు పరిరక్షణకు కృషి చేశారు.

## 300 ఎకరాల్లో ఉద్యానవన పంటల మొక్కలు పంపిణీ

**రాజవొమ్మంగి, జూలై 24, ప్రభాతవార్త**



ఐ.టి.డి.ఎ, ప్రాజెక్టు అధికారి సహకారంతో ప్రాజెక్ట్ హార్టికల్చర్ ఆఫీసర్ ఎ. దేవదానం 300 ఎకరాల్లో సాగుకు జీడిమామిడి, సీతాఫలం మొక్కలను పంపిణీ చేయడం జరిగింది. కిమ్మలగడ్డ, సూరంపాలెం,వయ్యేడు సింగంపల్లి, శరభవరం, వనకరాయి, దాకరాయి, నెల్లిమెట్ల,కింద్ర గ్రామాలలో రైతుల పొలాలను దేవదానం పరిశీలించారు. కింద్ర కాలనీ గ్రామంలోని ఎత్తిపోతల పథకమును సందర్శించి అందరి మోటార్ల పనితీరును తెలుసుకున్నారు. జైన్ కంపెనీ వారు చేస్తున్న ఫారంపండ్లను పరిశీలన చేశారు. ఇదే గ్రామంలో ప్రకృతి వ్యవసాయ సాగు దారి అయిన గంపా నాగరాజు పొలములో గల 40 రకముల పండ్ల మొక్కలను చూసారు. గ్రామాలలో రైతులందరితో దేవదానం మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలని అన్నారు.. ఈ కార్యక్రమంలో తామ సూరిబాబు, గాంధీ, ఆదినారాయణ, నాగరాజు, హార్టికల్చర్ సిబ్బంది అప్పలస్వామి, శోభన్ బాబు, రామరాజు, గిరిజన రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రైతుసదస్సుల నిర్వహణపై తెలియజేయండి

### : ఎంపిడిఓ ఎల్. యాదగిరేశ్వరరావు

**రాజవొమ్మంగి, జూలై 24, ప్రభాతవార్త**



ఒకటో తేదీ నుండి ప్రారంభిస్తున్న రైతు సదస్సులపై సమాచారాన్ని రైతులకు ముందుగా తెలుపాలని సచివాలయ వ్యవసాయ సహాయకులకు రాజవొమ్మంగి ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు తెలిపారు. గురువారం రాజవొమ్మంగి మండల పరిషత్ కార్యాలయంలో అన్ని సచివాలయాల వ్యవసాయ సహాయకులతో సమావేశం వ్యవసాయాధికారి చక్రధర్ అధ్యక్షతన నిర్వహించారు. ప్రతీ పంట నాట్లు వేసిన తరువాత ఇ క్రాప్ నమోదు తప్పనిసరిగా చేయాలని ఏ. ఓ చక్రధర్ అన్నారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా పథకంలో ఒక్క ఎకరం వరి పంటకు రూ. 647 లు ప్రీమియంగా రైతులకు తెలిపి బీమా వివరాలను వివరించాలన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు, ఏ. ఓ చక్రధర్, ఏ. ఇ. ఓ భవాని, అన్ని సచివాలయాల వ్యవసాయ సహాయకులు, హార్టికల్చర్ అసిస్టెంట్స్ పాల్గొన్నారు.

## జాతి వైరం వదిలి స్నేహహస్తం

**రాజవొమ్మంగి, జూలై 24, ప్రభాతవార్త**



కోతులను చూస్తే కుక్కలు దాడి చేయడం సహజంగా జరుగుతాది. గురువారం జడ్డంగి గ్రామంలో జాతీయ రహదారి ప్రక్కనే కోతి, కుక్క కలిసి గంటపాటు ఆడుకోవడం అందరినీ విచిత్రం చూస్తూ ఉండిపోయారు. ఇప్పటికే కోతులు ఎక్కువగా గ్రామాల్లో సంచరించడంతో నివారంకు దోహదపడే కుక్కలు ఇలా స్నేహంగా ఉంటే కోతులే కోతులు అని జనాలు అంటున్నారు.

# కనీస అక్షర జ్ఞానం పొందాలి: జేసి డా. ఎం.జె. అభిషేక్ గౌడ

**పాడేరు, జూలై 24, ప్రభాతవార్త**



జిల్లాలో వయోజన విద్యా కార్యక్రమం క్రింద శిక్షణ పొందే వారికి కనీస అక్షర జ్ఞానం ఉండాలని జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ అన్నారు. ఉల్లాస్ అక్షర ఆంధ్రా కార్యక్రమంలో భాగంగా జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన జిల్లా సమన్వయ కమిటీ సమావేశం పాడేరు ఐటిడిఎ కార్యాలయంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉల్లాస్ కార్యక్రమం క్రింద చదవడం, రాయడం, పుస్తకాలు నిర్వహణ, ప్రయాణ సమయంలో అసౌకర్యానికి గురికాకుండా ఉండటం, ఫోన్ లో వచ్చే సమాచారం అర్థం చేసుకోవడం వంటి కనీస పరిజ్ఞానం ఉండాలని, అక్షర ఆంధ్ర కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేసి విజయవంతం చేయాలన్నారు. ఉల్లాస్ రెండవ దశలో (202426) 85,284 మంది నిరక్షరాస్యుల్ని ఇందులో చేర్చడం జరుగుతుందని ఆయన చెప్పారు. జిల్లా, మండల స్థాయి శిక్షణలు ఆగష్టు 8వరకు జరుగనున్నాయని అనంతరం నిరక్షరాస్యులకు బోధనా తరగతులు ప్రారంభం అవుతుందని అన్నారు. ఇందులో డ్వాక్రా మహిళా సంఘాల సభ్యులను ముందుగా తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు. డ్వాక్రా సంఘాల సభ్యుల్లో చదువుకున్న వారిని బోధించడానికి వాలంటీర్లుగా వినియోగించాలని ఆయన సూచించారు. ఒకరు పదిమందికి మాత్రమే చెప్పే విధంగా తరగతులు ఏర్పాటు చేయాలన్నారు. మండల స్థాయిలో విద్యాశాఖ, పంచాయతీ రాజ్, ఐసిడిఎస్ శాఖలు పర్యవేక్షణ అవసరం అన్నారు. వయోజనవిద్య ఉప సంచాలకులు ఎస్.ఎస్. వర్మ బోధనా తరగతులు సాయంత్రం ఐదు నుంచి ఏడు గంటల వరకు జరుగుతుందని ఆయన చెప్పారు. తరగతులు అంగన్వాడీ కేంద్రాలు, సామాజిక భవనాల్లో నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆయన చెప్పారు కార్యక్రమంలో ఐసిడిఎస్, మెప్మా, పంచాయితీ కార్యదర్శులు, విద్యాశాఖ అధికారులు, గ్రామ సచివాలయ సిబ్బంది ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాల్సి ఉంటుందని ఆయన అన్నారు. మండలాల వారీగా నిరక్షరాస్యులను గుర్తించి నిర్వహణకు ముందస్తు ప్రణాళికలు రూపొందించుకొని అక్షర జ్ఞానం పొందేలా అందరు సమన్వయంతో విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లావిద్యాశాఖాధికారి పి. బ్రాహ్మజీ, డ్వామా పి డి విద్యాసాగర్, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ మురళీ, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఝాన్సీ భాయ్, జిల్లా పంచాయతీ అధికారి కెపిచంద్రశేఖర్,వయోజనవిద్య నోడల్ అధికారిగంగన్న దొర, జిల్లా పౌర సంబంధాల అధికారి బాల మాన్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనచరిత్ర కలిగిన చింతపల్లిని నియోజకవర్గంగా ప్రకటించాల్సిందే

### - నిర్లక్ష్య వైఖరి పాలక ప్రభుత్వాలకు తగదు - భారత్ ఆదివాసి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ముట్టడం రాజాబాబు డిమాండ్

**చింతపల్లి జూలై 24, ప్రభాతవార్త**

ఎంతో ఘన చరిత్ర కలిగిన చింతపల్లి ప్రాంతాన్ని నియోజకవర్గంగా ప్రకటించాల్సిందేనని భారత్ ఆదివాసి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ముట్టడం రాజబాబు డిమాండ్ చేశారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతం క్రీస్తు శకం 600 నుండి 1572 వరకు తూర్పు చాళుక్యులు, శాతవాహనులు, కలింగ, కాకతీయ, కొండవీటి రాజులు, గోల్కొండ నవాబులు పరిపాలన చేశారన్నారు. 1773లో ఫ్రెంచ్ వారు, 1800 నుంచి 1947 వరకు బ్రిటిష్ పాలకులు పరిపాలించారన్నారు. మద్రాస్ రెసిడెన్షియల్ భద్రాచలం నియోజకవర్గం భద్రాచలం నుండి సాలూరు వరకు ఒకే నియోజకవర్గంగా ఉండేదని 1937లో బ్రిటిష్ హయాంలో మద్రాస్ ప్రెసిడెంట్ కు ఎన్నికలు జరిగితే ప్రస్తుత కొయ్యూరు మండలం శరభన్నపాలెం గ్రామానికి చెందిన పనసల పెద్ది పడాల్ కాంగ్రెస్ నుండి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారన్నారు. తర్వాత 1946లు ప్రస్తుత జికె వీధి మండలం పెదవలసకు చెందిన కంకిపాటి వీరన్న పడాలి ఎన్నికయ్యారన్నారు. అల్లూరి సీతారామరాజు మన్యంలోని గూడెం మైదానంలో గొలుగొండని పోరాట కేంద్రాలుగా చేసుకొని పోరాడరని స్వాతంత్రం అనంతరం 1952లో గొలుగొండ నియోజకవర్గంగా, 1955లో గూడెం నియోజకవర్గంగా ఏర్పాటు చేశారన్నారు. 1967లో గొలుగొండ నియోజకవర్గం కూడా చింతపల్లి నియోజక వర్గంలో కలిపారని అన్నారు. చింతపల్లి నియోజకవర్గంలో ఉన్న పాడేరు 1967లో పాడేరు నియోజకవర్గంగా ఏర్పడిందని చింతపల్లి నియోజకవర్గం పాడేరు నియోజకవర్గాలలో గల కొన్ని మండలాలతో 2009 పాడేరులో నియోజకవర్గం ఏర్పాటు అయింది అన్నారు. ప్రస్తుత పాడేరు అరకు నియోజకవర్గాలు 1955 గూడెం నియోజకవర్గంలో ఉండేవన్నారు. పాడేరు జిల్లా కేంద్రంగా అరకు జాతీయస్థాయిలో పర్యాటక కేంద్రంగా గుర్తింపు పొందగా గూడెం మండలం మాత్రం మండలం గానే ఉండిపోవడం చింతపల్లి నియోజకవర్గంలో ఉండిన పాడేరులో చింతపల్లి నియోజకవర్గాన్ని కలిపేసి ఈ ప్రాంతాన్ని పట్టించుకోకుండా తీవ్ర నిర్లక్ష్యం పాలకులు చేశారన్నారు. గతంలో ప్రభుత్వాలు పాడే ఐటీడీఏను చింతపల్లి ప్రాంతంలో గల సీలేరులో గాని వింటాడలో గాని ఏర్పాటు చేయాలని అనుకున్నప్పుడు అది అమలు కాక పాడేరులో ఐటీడీఏ అని పెట్టడం జరిగిందన్నారు. గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో జిల్లాల పునర్విభజన జరుగుతున్న సందర్భంగా అల్లూరి సీతారాముల జిల్లాకు నడిబొడ్డున ఉన్న చింతపల్లి ప్రాంతంలో జిల్లా కేంద్రంలో ఉండాలని ఈ ప్రాంతంలోని సీతారామరాజు మన్యంపుతురు జరిగిందని ఆ పోరాట చరిత్రకు చిహ్నంగా చింతపల్లి కేంద్రంలో జిల్లా కేంద్రం ఉండాలని, జిల్లా కేంద్రం ఏర్పాటుకు కావలసిన ప్రభుత్వ భూములు చింతపల్లిలో పుష్కలంగా ఉన్నప్పటికీ పాడేరులో జిల్లా కేంద్రాన్ని ఏర్పాటు చేయడం ఈ ప్రాంతీయ ప్రజలను తీవ్ర నిరాశలకు గురిచేసిందన్నారు. దీంతో చింతపల్లి, గూడెం కొత్త వీధి, కొయ్యూరు మండలాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి వచ్చింది అన్నారు. విశాఖపట్నం విమానాశ్రయము, తుని రైల్వే స్టేషన్లో ఈ ప్రాంతానికి దగ్గరగా ఉన్నాయని జిల్లా కేంద్రం ఏర్పాటుకు అనువైన ప్రదేశం అని ప్రభుత్వానికి తెలిపామని అన్నారు. చింతపల్లిని జిల్లా కేంద్రం చేయడం కాదు కదా డివిజన్ కేంద్రంగా కూడా ఇవ్వక పోవడం దురదృష్టకమని అన్నారు. చింతపల్లి ప్రాంతంపై ఇంటర్ నిర్లక్ష్యం ప్రభుత్వాలకు తగదని ఆయన హితోపలికారు. ఇప్పటికైనా చింతపల్లి నియోజకవర్గాన్ని ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.



## ఏకలవ్య భవన నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలి

### - జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె.అభిషేక్ గౌడ

**ముంచంగిపుట్టు, జూలై 24, ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం లబ్బురు లో నిర్మిస్తున్న ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ భవన నిర్మాణ పనులు వేగవంతం చేయాలని జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ సంబంధిత అధికారులకు ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ గురువారం ముంచంగిపుట్టు పెదబైలు మండలాల్లో తన పర్యటనలో భాగంగా ముంచంగిపుట్టు మండలం లబ్బురులో నిర్మిస్తున్న ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ భవన నిర్మాణ పనులు పరిశీలించి పనుల పురోగతిపై సమీక్షించారు. నేటికి చేపట్టిన పనులపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఆగస్టు 15వ తేదీ నాటికి పనులు పూర్తి కావాలని సంబంధిత ఇంజనీరింగ్ విభాగం అధికారులకు ఆదేశించారు. ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ విధులు నిర్వహించనున్న ఉపాధ్యాయులు వసతి సౌకర్యం ఏర్పాటు చేయవలసినదిగా కోరగా అందుకు సంబంధించి చర్యలు చేపడతామన్నారు. అనంతరం పెద్దబయిలులో ఉన్న ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థులు గదులు, కిచన్, డైనింగ్ హాల్ పరిశీలించి పలు సూచనలు అందజేశారు. విద్యార్థినీ, విద్యార్థులతో కొంత సమయం మాట్లాడుతూ మౌళిక సదుపాయాలపై ఆరాతీశారు.ఈ పర్యటనలో గురుకులం ఓఎస్డి మూర్తి, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ కె వేణుగోపాల్, ముంచంగిపుట్టు మండల తహసీల్దార్ త్రినాద్, ముంచంగి పుట్టు ఎంపీడీవో సూర్యనారాయణమూర్తి పెదబయలు ఎంపిడిఓ పూర్ణయ్య, కె. వేణుగోపాల్ కళాశాల ప్రిన్సిపాల్ తదితరులు ఉన్నారు.

## రోఫ్ వే వంతెనను మరమ్మతులు చేయరూ..గిరిజనులు విన్నపం

**రాజవొమ్మంగి, జూలై 24, ప్రభాతవార్త**



తంటికొండ పంచాయితీ సింగంపల్లి గ్రామానికి వెళ్ళడానికి సుమారు 12 సం. ల క్రితం మడేరు వాగుపై రోఫ్ వే వంతెన ను నిర్మించారు. ఈ గ్రామానికి వెళ్ళడానికి ఇదే రహదారి గా నడవడానికి ఉపయోగపడుతుంది. ఈ రోఫ్ వే వంతెనను మరమ్మత్తులను చేయించాలని గ్రామ గిరిజనులు కోరుతున్నారు. ఈవిషయంపై డి. ఇ గౌతమిని ప్రభాతవార్త ఫోన్ లో వివరణ కోరగా గ్రామస్తులు అర్జీ రూపంలో ఇస్తే సమస్యను పి.ఓ దృష్టికి తీసుకొని వెళ్తామన్నారు.



అనంతరం ప్రభాత వార్తతో డి. ఇ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాజవొమ్మంగి గిరిజన సంక్షేమ గురుకుల బాలికొన్నత పాఠశాలలో గిరిజన విద్యార్థినులు కోసం రూ. 2..68 కోట్లు వ్యయంతో డార్మటరి, మరమ్మతులు చేయనున్నట్లు తెలిపారు. బొడ్లగొంది, లోతావారివీధి గ్రామాల్లో నూతనంగా మంజూరైన అంగన్ వాడీ కేంద్రాలకు నూతన భవనాలు ప్రధానమంత్రి జన్ మన్ పథకంలో ఒక్కొక్క భవనం రూ. 12 లక్షలతో నిర్మించనున్నట్లు డి. ఇ గౌతమి వివరించారు.

## మన్యంలో వర్షం

**డుంబ్రిగుడ రూరల్, జూలై 24, ప్రభాతవార్త**



బంగాళాఖాతంలో అల్పపీడనం ద్రోణీ కారణంగా మన్యంలో ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తుంది. దీంతో దూర ప్రాంతాల నుంచి మండల కేంద్రానికి రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది. వర్షాల కారణంగా గెడ్డలు పొంగి ప్రవహిస్తున్నాడంతో గెడ్డలను దాటేందుకు ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గిరిజన రైతులు పండించిన కాయకూరలు వారపు సంతలకు విక్రయాలకు గడ్డలు అడ్డు రావడంతో విక్రాలు జరగక నష్టపోతున్నామని గిరిజన రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## పాడేరులో కురిసిన భారీ వర్షం

**పాడేరు, జూలై 24, ప్రభాతవార్త**



అల్లూరి జిల్లా పాడేరులో భారీ వర్షం గురువారం మధ్యాహ్నం కురిసింది. పాడేరు పట్టణాన్ని భారీ వర్షంతో కమ్మేసింది.ఈ భారీ వర్షంతో పట్టణంలో ఉన్న రహదారులు, డ్రైనేజీలు వర్షం నీరు పొంగి ప్రవహించాయి. అలాగే ఈ వర్షంతో వరి పొలాలు నీటితో నిండిపోయాయి. వ్యవసాయ పనులకు వర్షం రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. వర్షం కారణంగా పాడేరు పట్టణం అంతా చల్లటి వాతావరణం నెలకొంది.

## మా గ్రామానికి రహదారి..వంతెన నిర్మించండి..

## గ్రామ ప్రజల ప్రాణాలను కాపాడండి

### - పాలకులకు అధికారులకు జెర్రిల కొత్తూరు గ్రామస్తుల వేడుకోలు


**చింతపల్లి జూలై 24 ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం, పంచాయితీకి చెందిన జెర్రిల కొత్తూరు గ్రామంలో సోమవారం 40 నిమిషాల పాటు భారీగా వర్షానికి తాత్కాలికంగా నిర్మించుకున్న వంతెన కొట్టుకపోయిందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం గ్రామంలోని లోత బాలరాజు(40) అనే వ్యక్తికి గుండెపోటు రాగా ఆసుపత్రికి తరలించాలని ప్రయత్నం చేసినప్పటికీ సరైన రహదారి మరియు తాత్కాలికంగా నిర్మించుకున్న వంతెన కూలిపోవడంతో సకాలంలో ఆసుపత్రికి తీసుకు వెళ్ల లేకపోవడంతో ఆయన ప్రాణాలు విడిచారన్నారు. గ్రామంలోకి రహదారి మరియు వంతెన సౌకర్యాలు లేకపోవడంతో అంబులెన్స్ వాహనం గ్రామంలోకి రాలేని పరిస్థితి ఉందని వారు తెలిపారు. గ్రామంలోని నివసించే ప్రజలకు అత్యవసర పరిస్థితి వస్తే ఏమి చేయాలో తమకు అర్థం కాని పరిస్థితి నెలకొందని వారు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. చిన్నపాటి వర్షాలకి తమ గ్రామాల పరిస్థితి ఇలా ఉంటే తుఫానులు వంటివి సంభవిస్తే మా పరిస్థితి ఏమిటి అని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు నాయకులు స్పందించి గ్రామంలో ఇలాంటి సంఘటనలు జరగకుండా కాపాడాలని వారు వేడుకుంటున్నారు. స్పందన కార్యక్రమంలో పలుమార్లు జిల్లా కలెక్టర్కు రాతపూర్వకంగా దరఖాస్తులు అందించామని ఇప్పటివరకు ఎటువంటి సమాచారం రాలేదని జెర్రిల కొత్తూరు గ్రామస్తులు ఆవేదన చెందుతున్నారు. గడచిన రెండేళ్ల కాలంలో పాము కాటుకు గురైన వ్యక్తులు రహదారి సౌకర్యం లేకనే మరణించారన్నారు. తక్షణమే అధికారులు స్పందించి రహదారి సమస్య పరిష్కారం చేయాలని, తమ గ్రామస్తుల ప్రాణాలు అధికారులపై నే ఆధారపడి ఉన్నాయని సమస్యను సాధ్యమైనంత తొందరగా పరిష్కారం చేయాలని వారు కోరారు.

## ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలకు అనుబంధంగా వసతి గృహం ప్రారంభించాలి: ఎస్ఎఫ్ఐ డిమాండ్

**అరకులోయ, జులై 24, ప్రభాతవార్త**



అరకులోయ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల కు అనుబంధంగా వసతి గృహం ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేసింది. గురువారం స్థానిక మహిళ డిగ్రీ కళాశాలను జిల్లా జాయింట్ కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్ ఎఫ్ ఐ జిల్లా సహాయ కార్యదర్శి పి .రామన్న, ఎస్ ఎఫ్ ఐ మాజీ నాయకులు కె. రామారావు లు జాయింట్ కలెక్టర్ ను నేరుగా కలుసుకొని మహిళా డిగ్రీ కళాశాల వసతి గృహంపై వినతి పత్రం అందించారు. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల లో వసతి సౌకర్యం లేకపోవడం వలన, మహిళా డిగ్రీ కళాశాల నుండి, కో ఎడ్యుకేషన్ డిగ్రీ కళాశాల వరకు సుమారు కిలోమీటర్ దూరం విద్యార్థినీలు ప్రతిరోజు కాలినడకతో వెళ్లి అనేక ఇబ్బందులు ఎదుర్కొంటూ ఉదయం, సాయంత్రం భోజనం చేయడానికి వెళ్తున్నారని, ఈ సందర్భంలో గాలి, వర్షం వచ్చిన సమయంలో తడుచుకుంటూ వెళ్లవలసిన పరిస్థితి ఏర్పడుతుందని, ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నాయకులు జిల్లా జాయింట్ కలెక్టర్ కు తెలియజేశారు. అలాగే అరకులోయ పర్యటక కేంద్రం కావడంతో మహిళలకు రక్షణ సమస్య ఏర్పడే అవకాశం ఉంటుందని, ఇటువంటి సమస్య ఎదుర్కోకముందే మహిళా డిగ్రీ విద్యార్థినీలకు కళాశాలకు అనుబంధంగా వసతి గృహం ను వెంటనే ప్రారంభించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేయడం చేసారు. అదేవిదంగా కళాశాల లో ప్రహరీ గోడ వెంటనే నిర్మాణం చేపట్టాలని, కో ఎడ్యుకేషన్ డిగ్రీ కళాశాల వసతిగృహం ప్రహరీ గోడ నిర్మాణం చేయాలనీ, ప్రభుత్వ జూనియర్ జూనియర్ కళాశాలలో ప్రహరీ గోడ నిర్మాణం చేయాలనీ, జూనియర్ కళాశాల వసతి గృహం లో ప్రహరీ గోడ నిర్మాణం చేయాలని తదితర సమస్యలు తో కూడిన వినతి పత్రాన్ని జాయింట్ కలెక్టర్ కు అందజేశారు. దీనిపై జాయింట్ కలెక్టర్ స్పందిస్తూ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు ఎస్ఎఫ్ఐ నాయకులు తెలిపారు.

## 5 ఆశ పోస్టులకు 15 పేర్లు ప్రతిపాదనలు

**రాజవొమ్మంగి, జూలై 24, ప్రభాతవార్త**



రాజవొమ్మంగి పి.హెచ్.సి పరిధిలో ఐదు ఆశవర్కర్ల పోస్టుల భర్తీకి అర్జీలు రాగా 15 మంది పేర్లు ప్రతిపాదనలు చేసి పంపామని డా. పావని అన్నారు. వీరిలో ఐదుగురుని ఉన్నత అధికారులు ఎంపిక చేసి అర్హులు జాబితాను పంపుతారన్నారు. రాజవొమ్మంగి.. 1 సచివాలయం పరిధిలో ఇద్దరు, రాజవొమ్మంగి.. 2 సచివాలయం లో ఒక పోస్టు, కిమ్మలగడ్డ ఒకటి, దూసరపాము ఒకటి కలిపి ఐదు ఆశ వర్కర్ పోస్టులకు ప్రజాప్రతినిధులు, కమిటీ సమక్షంలో ఒక్కొ పోస్టుకు ముగ్గురు వంతున అర్జీలను అడి షినల్ డి. యం. అండ్ హెచ్. ఓ శిరీష కు పంపనున్నట్లు డా పావని తెలిపారు.

## బదిలీ ఉపాధ్యాయులకు ఘన సత్కారం



మెరకముడిదాం, జూలై 24, ప్రభాతవార్త

మండలంలో చినబంటుపల్లి అప్పర్ ప్రైమరీ స్కూల్లో ఇటీవల బదిలీ కాబడిన రెడ్డి నారాయణరావు, కెవిఎస్ ప్రసాద్, కేకేపి త్రివేణి ఉపాధ్యాయులను ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా సత్కరించారు. ప్రధానోపాధ్యాయులు అల్తి రాంబాబు మాట్లాడుతూ ఈ పాఠశాలలో 8 సంవత్స రాల బట్టి సేవలందించిన రెడ్డి నారాయణరావు మాస్టారు, అదేవిధంగా రెండు సంవత్సరాల పాటు సేవలందించిన ప్రసాద్ మాస్టారు, తెలుగు టీచర్ త్రివేణి సేవలను కొనియాడారు. ఎంతో అంకితభావంతో పనిచేసి విద్యార్థులను ఆకట్టుకున్నారని, వారి సేవలు ఎన్నటికీ మరువలేనివి అని అన్నారు. అనంతరం బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను సాలువతో ఘనంగా సత్కరించి మెమొంటో బహుకరణ చేశారు. ప్రధానోపాధ్యాయులు అల్తి రాంబాబు, ఉపాధ్యాయులు అప్పలనాయుడు, రఘునాథరాజు, సూర్య కుమారి, చంద్రశేఖర్, కబీర్, శంకర్రావు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సమాచారం ఇవ్వకుండా గిరిజనుల సాగు భూములు ఎలా స్వాధీనం చేసుకుంటారు : సిపిఎం పార్టీ బలస శ్రీను



రామభద్రపురం, జూలై 24, ప్రభాతవార్త

మండలం కొట్టక్కి రెవెన్యూ పరిధిలో గల కాకర్లవలస గ్రామాలకు చెందిన దాదాపు 365 ఎకరాల భూములను సంబంధిత గిరిజనులకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా ఎలా లాక్కుంటారు. రామభద్రపురం మండలం నాయకులు బలస. శ్రీను ప్రశ్నించారు. గిరిజనులకు నష్టం చేకూర్చే నిర్మాణాలను ఆపివేయాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తుంది. వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఎర్రం నాయుడు, జన్ని తవుడమ్మ, లక్ష్మణ, అప్పారావు, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## సేవలతోనే ఉన్నత స్థితి..దోమతెరలను పంపిణీ చేసిన కారుణ్య సంస్థ

రామభద్రపురం, జూలై 24, ప్రభాతవార్త




బొబ్బిలి యెస్ టి ఓ వెంకట పద్మనాభం సమాజానికి నిస్వార్థంగా సేవలందించే సంస్థ లైన, వ్యక్తులైన ఉన్నత స్థితిలో అందరి మన్ననలను పొందుతుంటారని బొబ్బిలి ఉపఖజానాధికారి వెంకట పద్మనాభం అన్నారు. గురు వారం నాయుడువలస యెస్‌సి కాలనీ వాసులకు బొబ్బిలికి చెందిన ప్రముఖ సామాజిక సేవా సంస్థ కారుణ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంస్థ చైర్మన్ జె రాజు ఆర్థిక సహకారంతో సమకూర్చిన దోమతెరలను పంపిణీ చేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. 30వేలు విలువచేసే 70 దోమతెరలను ముఖ్య అతిథిగా హాజరైన యెస్ టి ఓ పద్మనాభం, చైర్మన్ జె సి రాజు చేతుల మీదుగా పంపిణీ చేశారు. పంచాయితీ కార్యదర్శి రామ రాజు, ఏ ఎన్ ఎమ్ భవాని, పెద్దలు గురువులు, పైడి తల్లి పాల్గొన్నారు.



## నాసిరకం మద్యంతో కుటుంబాలు నాశనం

దత్తిరాజేరు జూలై 24 ప్రభాతవార్త

2019 నుండి 2024 మధ్యకాలంలో గత వైసిపి ప్రభుత్వ పాలనలో నాసిరకం జే బ్రాండ్ మద్యం తాగి తూర్పుగోదావరి జిల్లాలో 35 నుండి 45 సంవత్సరాల మధ్య ఉన్నవారు 7వేలు మంది యువకులు చనిపోయారని సిట్ దర్యాప్తులో వెల్లడైందని మండల టిడిపి ప్రధాన కార్యదర్శి మిత్తి రెడ్డి ఈశ్వరరావు అన్నారు గురువారం మండల రెవెన్యూ కార్యాలయం ఎదురుగా ఉన్న ప్రైవేట్ కిరాణా షాప్లో స్థానిక విలేకరులతో ప్రెస్ మీట్ ఏర్పాటు చేశారు.ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నో కుటుం బాలు నాశరకం మద్యం సేవించి ఆడబిడ్డల తాళి తెగే విధంగా 3200 కోట్ల మేరకు మద్యం కుంభకోణం జరిగినట్లు దర్యాప్తులో వెల్లడైందన్నారు. టిడిపి క్లస్టర్ ఇంచార్జీలు యూనిట్ ఇన్చార్జిలు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## సేవలందించిన సచివాలయ సిబ్బందికి ఘన వీడ్కోలు



మెరకముడిదాం, జూలై 24 ప్రభాతవార్త

బుదరాయవలస గ్రామ సచివాలయంలో ( 2019- 2025 ) సుమారు 6 సంవత్సరాలు పనిచేసి ఇప్పుడు వేరే సచివాలయంకి వెళుతున్న సందర్భంగా సేవలం దించిన సచివాలయ సిబ్బంది అందరికి గ్రామ నాయకుల, పెద్దలు, గ్రామ ప్రజలు, యువత ఘన సన్మానం చేసారు. 6 ఏళ్ళు పాటు తమ గ్రామ అభివృద్ధికి తోడ్పాటు అందించారని కొనియాడారు. ఎక్కడికి వెళ్లినా ఉన్నత స్థితిలో ఉండి ప్రజలకు సేవలు అందించాలని ఆకాంక్షించారు.



## అసాంఘిక చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు

చీపురుపల్లి జూలై 24 ప్రభాతవార్త

చీపురుపల్లిలోని ఆద్దులకు నడుపుతున్న వసతి గృహాల యజమానులు అసంగీక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని చీపురుపల్లి ఎస్సై ఎల్ దామోదర్ రావు హెచ్చరించారు. గురువారం నాడు చీపురుపల్లి పట్టణ పరిధిలోని పలు లాడ్జీలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. శాంతి భద్రతల దృశ్య చర్యలు చేపడుతున్నట్లు ఆయన వివరించారు. గుర్తు తెలియని వ్యక్తులకు లాడ్జి రూములను ఆద్దులకు ఇస్తే చర్యలు తప్పవన్నారు. అనుమానస్పద వ్యక్తులు ఎవరైనా వసతి గృహాలకు వస్తే తమకు సమాచారం అందజేయాలని ఈ సందర్భంగా నిర్వాహకులకు ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## కోన వ్యక్తి కేరళలో మృతి

మక్కువ జూలై 24 ప్రభాతవార్త:

మక్కువ మండలం లోని కోన గ్రామానికి చెందిన మడక గోవర్ధనరావు(29) గురువారం కేరళ రాష్ట్రంలో మృతి చెందాడు. కేరళా రాష్ట్రం కాసరగోడ్ జిల్లాలో ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. తల్లిదండ్రులు రామకృష్ణ, చిన్నమ్మలు మృతికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

## కొత్త రోగాలను గుర్తించడంలో అత్యాధునిక వైద్య పరికరాలు దోహదం

### సెంచూరియన్‌లో అంతర్జాతీయ సదస్సు



నెల్లిమర్ల, జూలై 24, ప్రభాతవార్త

కొత్త కొత్త రోగాలను గుర్తించడంలో అత్యాధునిక వైద్య పరికరాలు ఎంతగానో ఉపయోగపడుతున్నా యని సెంచూరి యన్ విశ్వవిద్యాలయం ఛాన్సలర్ ప్రొఫెసర్ జి.ఎస్.ఎన్. రాజు అన్నారు. గురువారం సెంచూరి యన్ విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసిన -ఇన్నేవేషన్స్ ఇన్ హెల్త్ కేర్: స్మార్ట్ అండ్ అడ్వాన్స్ డ్ అప్లికేషన్స్ (ఐహెచ్‌సిఎస్ఎఎ) అనే మూడు రోజుల అంతర్జాతీయ సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఆయన మాట్లాడుతూ అత్యాధునిక వైద్యపరికరాల రూపకల్పనలో ఇంజనీరింగ్, వైద్య రంగాలు కలిసి పనిచేయడం వల్ల అది సాధ్యపడుతుంద న్నారు. రానున్న కాలంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కూడా కీలక పాత్ర పోషించనుందన్నారు. ఇక్కడ ఇంజనీరింగ్ విద్యతోపాటు పారా మెడికల్ అండ్ అల్లీడ్ హెల్త్ సైన్స్ కోర్సులు నిర్వహిస్తొన్నందున ఈ సదస్సు విద్యార్థులకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని అభిప్రాయపడ్డారు. రిజిస్ట్రార్ డాక్టర్ పల్లవి, డీన్ డాక్టర్ విజయ్ బాబు, డాక్టర్ నాగ, డాక్టర్ నూకరాజు తదితరులతోపాటు సెంచూరియన్ విశ్వవిద్యాలయం విద్యార్థులు, విజ్ఞాన్ విశ్వవిద్యాలయం, గీతం విశ్వవిద్యాలయం, రామచంద్ర ఇంజనీరింగ్ కళాశాల, మోహన్ బాబు విశ్వవిద్యాలయం నుంచి పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యంకి వెంకటరమణయ్య జయంతి వేడుకలు

కోటబొమ్మాళి-ప్రభాతవార్త



గ్రంథాలయోద్యమ పితామహుడు అయ్యంకి వెంకట రమణయ్య 135వ జయంతి వేడుకలు గురువారం కోటబొమ్మాళి శాఖా గ్రంథాలయములో జరిగాయి. తొలుత ఆయన చిత్రపటానికి ఎంపీపీ స్కూల్ ప్రధానోపా ధ్యాయులు వెంకటరమణ పూలమాల వేసి నివాళులర్పిం చారు. గ్రంథాలయ అధికారి కె.రామక్రిష్ణ మాట్లాడుతూ అయ్యంకి వెంకటరమణ 24 జుల్కై 1890లో తూర్పుగోదావరి జిల్లా రామచంద్రాపురం తాలూకా బిక్కవోలు మండలంలో జన్మించారు. గ్రంథాలయ ఉద్యమంలో జీవితాంతము విశేష కృషి చేశారు. గ్రంథాలయ ఉద్యమకారుడుగా ,గ్రంథాలయ పితామహుడు గా పేరుగాంచారని అన్నారు. ఈ కార్యక్రమంలోఉపాధ్యాయులు దుర్గాప్రసాద్ గారు గ్రంథాలయ సహాయ కులు సూరమ్మ , విద్యార్థులు పాఠకులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం : ఏపి మార్క్ ఫెడ్ చైర్మన్ బంగార్రాజు



నెల్లిమర్ల, జూలై 24, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రజల సంక్షేమమే తమ కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఏపీ మార్క్ ఫెడ్ చైర్మన్, టిడిపి నెల్లిమర్ల నియోజకవర్గం ఇంచార్జ్ కర్రోతు బంగార్రాజు అన్నారు. మండలంలోని దన్నానపేట గ్రామంలో గ్రామంలో టిడిపి సీనియర్ నాయకుడు, పార్టీ జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు ఆధ్వర్యంలో గురువారం జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి బంగార్రాజు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల కరపత్రాలను బంగార్రాజు పంపిణీ చేశారు. ప్రజలతో ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పార్టీ సీనియర్ నాయకుడు, జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావుతోపాటు పార్టీ నాయకులు ఆకిరి ప్రసాదరావు, పోతల రాజప్పన్న, తాడ్డి సత్యనారాయణ, కోరాడ అప్పలనాయుడు, గేదెల అనిల్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం ఆగడాలను ఎండగడతాం: వైసీపీ నాయకుల హెచ్చరిక..



చీపురుపల్లి జూలై 24 ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వ పాలకుల ఆగడాలను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎండగడతామని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఇప్పిలి అనంతం, జిల్లా ప్రచార విభాగం అధ్యక్షులు వలిరెడ్డి శ్రీనివాస నాయుడు, మండల పార్టీ అధ్యక్షులు మీసాల వరహాల నాయుడు, యువజన విభాగం నాయకులు బెల్లానవంశీ, తదితరులు హెచ్చరించారు. గురువారం నాడు చీపురుపల్లి మండల రెవెన్యూ కార్యాలయం వద్ద వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు భారీ ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు. మాజీ ఏఎంసీ చైర్మన్ దన్నాన జనార్ధన్, ఎంపీటీసీ పతివాడ రాజారావు, కోరుకొండ దాలయ్య, గవిడి సురేష్, ప్రభాతు కుమార్, చీపురుపల్లి మండలంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## కాలనీ వాసుల ఇబ్బందులను తక్షణమే పరిష్కరించాలి..



చీపురుపల్లి జూలై 24 ప్రభాతవార్త

చీపురుపల్లి పట్టణ పరిధిలోని అంబేద్కర్ కాలనీ వాసుల ఇబ్బందులను తక్షణమే పరిష్కరించాలని జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రచార అధ్యక్షులు వలి రెడ్డి శ్రీనివాస నాయుడు అధికారులన కోరారు. గురువారం నాడు అంబేద్కర్ కాలనీ పరిధిలో నెలకొన్న సమస్యల పైన స్థానిక నాయకులు కనకరాజు చేసిన ఫిర్యాదు మేరకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సర్పంచ్ మంగళగిరి సుధారాణి శ్రీనివాస్ ఆధ్వర్యంలో పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకొని తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఎంపీటీసీ ప్రతినిధి కోరుకొండ దాలయ్య, ఇప్పిలి తిరుమల, బాయ్స్ స్కూల్ కమిటీ చైర్మన్ గవిడి సురేష్, నియోజకవర్గం సోషల్ మీడియా కో - కన్వీనర్ ప్రభాత్ కుమార్, కర్రోతు ప్రసాద్, వెంకీ, రౌతు కనక రాజు, రాము, చంటి కాలనీ వాసులు, మహిళాలు తదితరులు పాల్గొన్నారు.

## మైనర్ ఇరిగేషన్ సన్సస్‌పై శిక్షణ



తెర్లాం జూలై 24, ప్రభాతవార్త

గురువారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో 7వ మైనర్ ఇరిగేషన్, 2వ వాటర్ బాడీస్‌పై శిక్షణ తహసీల్దార్ జి. హేమంత్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహిస్తూ మైనర్ ఇరిగేషన్ ప్రాధాన్యత తెలియజేయడం జరిగింది మరియు గణన సకాలంలో పూర్తి చెయ్యివలసిందిగా గ్రామ రెవిన్యూ అధికారులును ఆదేశించారు. ఈ శిక్షణ తరగతులను డిప్యూటీ స్టాటికల్ ఆఫీసర్ యమ్.భానుమూర్తి, అసిస్టెంట్ స్టాటిస్టికల్ ఆఫీసర్ యు.సురేష్ నిర్వహించారు ఈ గణనకు ఎన్యూమరేటర్‌గా గ్రామ రెవిన్యూ అధికారులు, సూపెర్వై సర్‌లుగా హెడిటి జి.సత్యనారాయణ, ఏఎస్ఓ యు.సురేష్, మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ కృష్ణమూర్తి వ్యహరిస్తారు.

## జిందాల్ మోసాన్ని కోర్టును ఆశ్రయించాం-ఎమ్మెల్సీ రఘురాజు



శృంగవరపుకోట,జూలై24,ప్రభాతవార్త

జిందాల్ యాజమాన్యం భూనిర్వాసితులకు చేసిన మోసాన్ని కోర్టును ఆశ్రయించామని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు తెలిపారు.గురువారం ఎస్.కోట ఎంపీడీవో కార్యాలయంలో ఆయన విలేఖరులతో మాట్లాడుతూ మాసమస్యలు పరిష్కారించాలని గత నెల రోజుల నుండి జిందాల్ భూనిర్వాసితులు నిరసనలు వ్యక్తం చేస్తున్నా జిందాల్ యాజమాన్యం గాని ప్రభుత్వం గాని కనీసం పట్టించుకోలేదన్నారు.పరిశ్రమ వస్తే రైతు బిడ్డలకు ఉద్యోగాలు వస్తాయని బొడ్డవర ప్రాంతం అభివృద్ధి చెందుతుందని జిందాల్ సంస్థకు భూములు ఇచ్చామని నేటికీ 18ఏళ్ళు కావస్తున్నా పరిశ్రమ ఏర్పాటు చేయలేదని అందువలన మాభూములు తిరిగి అప్పగించాలని ఆయన డిమాండ్ చేశారు.స్థానిక ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి కూడా జిందాల్ రైతుల సమస్యలు పరిష్కారిస్తారని ఆశిస్తున్నామని ఆయన తెలిపారు. భూనిర్వాసితుల సమస్యలు పరిష్కారం జరిగే వరకు వారికి అండగా ఉంటామని అంతవరకు నిరసనలు కొనసాగిస్తామని ఎమ్మెల్సీ రఘురాజు తెలిపారు.

## కూటమి ప్రభుత్వం తోనే గిరిసీమల అభివృద్ధి : మాజి ఎఎంసి చైర్మన్ కోలా



కురుపాం, జూలై24, ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వం తోనే గిరిసీమలు అభివృద్ధి చెందుతున్నాయిని మాజీ ఎఎంసి చైర్మన్ కోలా రంజిత్ కుమార్ అన్నారు. గురువారం కురుపాం మండల&లో రస్తా కుంటుబాయ్ గ్రామంలో మండల కన్వీనర్ కె.వి.కొండయ్య ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన "సుపరిపాలన లో తొలి అడుగు" కార్యక్రమం జరిగింది. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు , అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు వివరించారు.సోషల్ మీడియా కన్వీనర్ సుకేష్ చంద్ర పండా, బలగ రాక్రిష్ణ , సాయి, గంగులు, మాసయ్య, పౌలు, ఆవిటి కురుపాం మండల నాయకులు పాల్గొన్నారు.

## 104 సంచార వైద్య శిబిరం పరిశీలన



పార్వతీపురం, జులై24, ప్రభాతవార్త

రోగులకు తనిఖీలు చేస్తున్న వైద్య పరికరాల పనితీరు సక్రమంగా ఉండాలని అలాగే పంపిణీ చేస్తున్న మందులు కూడా రోగులకు అందేలా చూడాలని జిల్లా ప్రోగ్రాం అధికారి పి.ఎల్ రఘు సూచించారు. సీతానగరం మండలం చినభోగిలి గ్రామంలో గురువారం 104 సంచార వైద్య శిబిరాన్ని జిల్లా ప్రోగ్రాం అధికారి పి.ఎల్ రఘు అకస్మికంగా సందర్శించారు. సీతానగరం పిహెచ్సి వైద్యాధికారి డా.ఉషారాణి, వైద్య సిబ్బంది 104 సిబ్బంది పాల్గొన్నారు.

## పీఎం జన్మన్ గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలి : కలెక్టర్ శ్యామ్ ప్రసాద్



కురుపాం, జూలై24, ప్రభాతవార్త.

జిల్లాలో పీఎం జన్మన్ కింద చేపడుతున్న గృహ నిర్మాణాలు మరింత వేగవంతం కావాలని జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ అధికారులకు సూచించారు. గురువారం కురుపాం మండలంలోని పీఎం జన్మన్లో మంజూరైన గృహ నిర్మాణాల ప్రగతిని పర్యవేక్షించారు. పీఎం జన్మన్ కింద 5 వేల వరకు గృహాలు మంజూరు కాగా, వాటిలో 1,600 గృహాలు వివిధ దశల్లో ఉన్నాయని, 130 వరకు గృహాలు పూర్తయినట్లు చెప్పారు. ఇంటికి అవసరమైన అన్ని పనులను వీలైనంత త్వరగా పూర్తిచేసి సిద్ధం చేయాలన్నారు. అనంతరం కురుపాం మండల పరిషత్ కార్యాలయాన్ని సందర్శించారు. కె.ఆర్.ఆర్.సీ.ప్రత్యేక ఉప కలెక్టర్ డా.పి. ధర్మచంద్రారెడ్డి, గిరిజన సంక్షేమశాఖ ఉప సంచాలకులు ఆర్.కృష్ణవేణి, ఎంపీడీవో జె.ఉమామహేశ్వరి,గృహ నిర్మాణ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నాలుగు సొసైటీ ల ద్వారా 96 మెట్రిక్ టన్నుల యూరియా పంపిణీ

గరివిడి జూలై,24 ప్రభాత వార్త



మండలంలోని తాటిగూడ,కోనూరు, కాపు శంబాము, బొండపల్లి పి ఏ సి ఎస్ ల ద్వారా 96 మెట్రిక్ టన్నుల యూరియా రైతులకు పంపిణీ చేశామని గరివిడి మండల వ్యవసాయ అధికారి పక్కి ప్రసాదరావు తెలిపారు. తోంద్రంగి, ఏనుగు వలస, కె.పాలవలస, చుక్కవలస,మందిర వలసగ్రామాలకు సంబంధించి యూరియా కోసం ఇండెంట్ పెట్టగా ఒక్కో గ్రామానికి 12 మెట్రిక్ టన్నుల యూరియా మంజూరు అయ్యిందన్నారు. ఎరువుల కొరత లేదని ఆయన స్పష్టం చేశారు.

## తెలుగుదేశం పార్టీ కార్యకర్తల కుటుంబాలను పరామర్శించిన ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే



పార్వతీపురం, జూలై 24, ప్రభాతవార్త

మన్యం జిల్లా, గరుగుబిల్లి మండలం, లఖనాపురం గ్రామంలో ఆరోగ్యం బాగోలేక మాజీ ఎంపిటిసి పుచ్చల నీలయ్య, టిడిపి కార్యకర్త తలచింతల పొట్టయ్య ఇటీవల కాలంలో స్వర్గస్తులయ్యారు. ఈ విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి గురువారం వారి స్వగృహాలకు వెళ్లి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ధైర్యం చెప్పారు. వారికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మీకు పార్టీ అండగా ఉంటుందని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట నాయకులు విజయంకుశం, నరేష్, సింహాచలం, భాస్కరరావు, స్థానిక నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## ప్రజాసహకారంతోనే అభివృద్ధి సాధ్యం : టిడిపి అధ్యక్షుడు యుగంధర్

పాచిపెంట ప్రభాతవార్త జూలై 24.



ప్రజా సహకారంతోనే అభివృద్ధి సాధ్యమని మండల టిడిపి అధ్యక్షుడు గూడెపు యుగంధర్ అన్నారు. మండలంలో సుపరిపాలనలో తొలి అడుగు భాగంగా రాయి గుడ్డు వలస పంచాయతీ భీమన్ దొర వలస బోతాడవలస తదితరు గ్రామాల, గురువు నాయుడుపేటలో దేశం పార్టీ ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ పథకాలపై నాయకులు కార్యకర్తలుఇంటింటికి వెళ్లి ప్రచారం చేసి కరపత్రాలు అందించారు. ప్రజలు సుభిక్షంగా ఉన్నారని సాలూరు మార్కెట్ కమిటీ చైర్మన్ ముఖి సూర్యనారాయణ, పాచిపెంట మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గూడేపు యుగంధర్ అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు అనే కార్యక్రమం గురువారం నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షులు యుగంధర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అభివృద్ధి సంక్షేమం కూటమి ప్రభుత్వంలోనే జరుగుతాయని అన్నారు . నీటి సంఘం అధ్యక్షులు గంగరాజు, డైరెక్టర్ పార్టీ సీనియర్ నాయకులు మతల బలరాము,మండల పార్టీ ఉపాధ్యక్షులు కే పోలినాయుడు,కే సురేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నర్సింగరావు, తాడూరు మాజీ ప్రెసిడెంట్ బలరాం, మోసూరు త్రీ మ్యాన్ కమిటీ చైర్మన్ పి సింహాచలం, ఎం మజ్జరావు, మండల టిడిపి నాయకులు పోసర్ల నర్సింగరావు కేసలి టిడిపి అధ్యక్షులు ఆకు శ్రీనివాసరావు ఆకులు సాయి తదితరులు పాల్గొన్నారు.

విజయనగరం పార్వతీపురం మన్యం వార్త 25 Glorious years

## సైబర్ క్రైమ్ నేరాలపట్ల అవగాహన : అంకీతా సురాన్



సాలూరు, జూలై 24 ప్రభాతవార్త

జిల్లా ఎస్పీ మాధవరెడ్డి ఆదేశాల మేరకు గురువారం సాలూరు పట్టణ శివాలయంలో రోడ్‌లో ఉన్న కోదండరామ కళ్యాణ మండపంలో జిల్లా సబ్ డివిజన్ పోలీస్ అధికారి అంకితా సురాన్ (ఐపీఎస్) శ్రీ సత్యసాయి కాలేజీ విద్యార్థులకు మత్తు పదార్థాలు డ్రగ్స్ వాటికి దూరంగా ఉండాలని అలాగే ఈగల్ క్లబ్స్ విధివిధానాలపై అవగాహన కల్పించారు. ఆమె మాట్లాడుతు సైబర్ క్రైమ్ నేరాలపట్ల అప్రమత్తంగా ఉండాలని, పోలీస్ యంత్రాంగం సేవలను విద్యార్థులు వినియోగించుకోవాలన్నారు. టౌన్ సీఐ అప్పలనాయుడు కాలేజ్ ప్రిన్సిపల్ ఇంకా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంలో ప్రజలు ఊపిరి పీల్చుకుంటున్నారు:ఎమ్మెల్యే

శృంగవరపుకోట,జూలై24,ప్రభాతవార్త



కూటమి ప్రభుత్వంలో ప్రజలు ఊపిరి పీల్చుకుంటున్నారని ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి తెలిపారు. గురువారం మండలంలోని తలారి గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే కోళ్ల పాల్గొని మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ప్రకారం కూటమి ప్రభుత్వం ఏర్పాటు జరిగి తొలి ఏడాదిలోనే పలు సంక్షేమ పథకాలు అమలు చేశారని తెలిపారు. మాజీ ఎంపీపీ రెడ్డి వెంకన్న,మండల టీడీపీ అధ్యక్షులు జీఎస్ నాయుడు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఆర్.చంద్రశేఖర్, క్లస్టర్ ఇంచార్జ్ ఇందుకూరి శ్రీనురాజు టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామాల్లో పారిశుద్ధ్యం మెరుగుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి :జడ్పీ సీఈవో సత్యనారాయణ



వేపాడ, జులై24, ప్రభాతవార్త

వర్షాలు పడుతున్నందున గ్రామాల్లో పారిశుద్ధ్యం మెరుగు పరచడానికి మండల పరిషత్ అధికారులు, సచివాలయాల సిబ్బంది అప్రమత్తంగా ఉండి, ప్రత్యేక చర్యలు తీసుకోవాలని విజయనగరం జిల్లా పరిషత్ సీఈవో డివి సత్యనారాయణ ఆదేశించారు. గురువారం వేపాడ పంచాయతీలో సీఈవో అకస్మిక పర్యటన జరిపారు.ఎంపీడీవో సిహెచ్ సూర్యనారాయణ, డిప్యూటీ ఎంపీడీవో రవికుమార్, స్వచ్ఛభారత్ మండలం కోఆర్డినేటర్ రాంబాబు, పంచాయతీ కార్యదర్శి, సచివాలయం సిబ్బంది, పాల్గొన్నారు.



## మోసకారి కూటమి ప్రభుత్వం

గజపతినగరం,. జులై 24, ప్రభాతవార్త

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం మోసగారితో మాటలతో ప్రజలను నయవంచనకు గురిచేసిందని జడ్పిటిసి గార తౌడు అన్నారు. బాబు షూరిటీ -మోసం గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని ఎం.గుమడాం, తమ్మ రాయుడుపేట గ్రామాల్లో విస్తృత ప్రచారం చేపట్టారు. ఇంటింటికి వెళ్లి ఎన్నికల సమయంలో చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ ఇచ్చిన హామీలు అమలు కాకపోవడం వల్ల ప్రజలకు జరుగుతున్న నష్టాన్ని వివరించారు. మండల పార్టీ అధ్యక్షులు బూడి వెంకటరావు, నియోజకవర్గ యూత్ కన్వీనర్ కే.పీ.నాయుడు, బెల్లాన త్రినాధరావు, కరణం ఆదినారాయణ, కనకల సుబ్రహ్మణ్యం, నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం : ఏపి మార్క్ ఫెడ్ చైర్మన్ బంగార్రాజు

నెల్లిమర్ల, జూలై 24, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రజల సంక్షేమమే తమ కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఏపీ మార్క్ ఫెడ్ చైర్మన్, టిడిపి నెల్లిమర్ల నియోజకవర్గం ఇంచార్జ్ కర్రోతు బంగార్రాజు అన్నారు. నెల్లిమర్ల నగర పంచాయతీ కీర్తి వీధి, చందక వీధిలతోపాటు జరజాపుపేట గ్రామంలో టిడిపి సీనియర్ నాయకుడు అవనాపు సత్యనారాయణ ఆధ్వర్యంలో బుధవారం జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి బంగార్రాజు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల కరపత్రాలను బంగార్రాజు పంపిణీ చేశారు. పార్టీ నాయకులు అవనాపు సత్యనారాయణ, అట్టాడ శ్రీధర్ (బుజ్జి),బైరెడ్డి కళ్యాణ్ చక్రవర్తి, కలిశెట్టి కన్నమ నాయుడు, చందక శంకరరావు, వాసు, కింతాడ కళావతి, కాళ్ల సత్యవతి, చందక గౌరీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీజన్ వ్యాధులు రాకుండా అప్రమత్తం : శానిటరీ ఇన్స్పెక్టర్



సాలూరు, జూలై 24 ప్రభాతవార్త

సాలూరు పట్టణ మున్సిపల్ కార్యాలయంలో గురువారం జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ ఆదేశాల మేరకు శానిటరీ ఇన్స్పెక్టర్ ఎల్ బాల కృష్ణ ఆధ్వర్యంలో సీజన్ వ్యాధులు రాకుండా ముందస్తు చర్యలో భాగంగా శానిటేషన్ సెక్రటరీలకు ఇంకా వైద్య సిబ్బంది ఏఎన్ఎం లకు అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు.ఆయన మాట్లాడుతు వర్షాకాలం దృష్టిలో పెట్టుకుని మలేరియా డెంగ్యూ వంటి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలన్నారు.ఏఎస్ఓ ఇంకా శానిటేషన్ సెక్రటరీలు సిబ్బంది పాల్గొన్నారు.

## అమ్మా సేవా సంస్థ ద్వారా మహిళలకు శిక్షణ



దత్తిరాజేరు జులై 24 ప్రభాతవార్త

అమ్మా సేవా ఫౌండేషన్ సంస్థ ద్వారా 20 మంది మహిళలకు కుట్టు మిషన్ ద్వారా ఉచిత శిక్షణ ఇవ్వడం జరుగుతుందని సేవా సంస్థ అధ్యక్షుడు దేవరపు ఈశ్వరరావు అన్నారు మండలంలోని రాజుల రామచంద్ర పురంలో జన శిక్షణ సంస్థ సహకారంతో మారుమూల గ్రామాల్లో ఉన్న నిరుపేద కుటుంబంలో నివసిస్తున్న మహిళలకు కుటుంబ ఉపాధి కొరకు 20 కుట్టుమిషన్లు కొని టైలరింగ్‌లో అనుభవం ఉన్న సత్యవతి 20 మందికి టైలరింగ్ లో వర్క్ నేర్పి శిక్షణ ఇవ్వడం జరుగుతుంది అన్నారు

## ఫోర్ట్‌సిటీ పాఠశాలలో ఫైర్‌మాక్ డ్రిల్‌పై అవగాహన




విజయనగరం, జూలై 24 ప్రభాతవార్త

ఫోర్ట్ సిటీ పాఠశాలలో బుధవారం అగ్నిమాపక సిబ్బంది ఫైర్ మాక్ డ్రిల్ కార్యక్రమం నిర్వహించారు. విజయనగరం అగ్నిమాపక కేంద్రం ఎడిఎఫ్ఓ సోమేశ్వరరావు విద్యార్థులకు అగ్నిప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. కరెంట్ ఫైర్, గ్యాస్ ఫైర్, వంట చేసేటప్పుడు ఆయిల్ ద్వారా వచ్చిన మంటలు అరికట్టేందుకు పలు రకాల పద్ధతులను ప్రయోగాత్మకంగా వివరించారు. అటువంటి ప్రమాదాలు మన ఇళ్లల్లో జరిగేటప్పుడు వాటిని అరికట్టే విధానం విద్యార్థులతో ప్రయోగాత్మకంగా చేయించారు.అగ్ని ప్రమాదాల్లో ఉన్న వ్యక్తులను హెచ్చరించి కాపాడడానికి, ప్రాణనష్ట తీవ్రతను తగ్గించడానికి, ఆస్తుల పరిరక్షణకు సంబంధించిన విషయాలపై అవగాహన కల్పించారు. ఈ అగ్నిమాపక సిబ్బంది, పాఠశాల చైర్మన్ కె.ఎ.పి.రాజు(శివ), వైస్ చైర్మన్ చంటి, ప్రిన్సిపాల్ డాక్టర్ రోయినాఖాన్, డైరెక్టర్లు మధు, అశోక్, నీలిమ, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## బాబు షూరిటీ మోసం గ్యారంటీ మాజీ ఎమ్మెల్యే జోగారావు

బలిజిపేట జులై 24 ప్రభాతవార్త



మండలం తుమరాడ గ్రామంలో బాబు సూరిటి మోసం గ్యారంటీ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అలజంగి జాగారం మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను గాలికి వదిలి కేవలం పదవుల కోసమే చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ ఆరాటపడ్డారని చేశారు ఆడపడుచులకు 18 సంవత్సరాల నిన్న ఆడపడుచులకు 1500 రూపాయలు నెలనెలా ఇస్తామని మోసం చేశారు సరైన ధ్రువపత్రాలు లేవని తల్లికి వందనం ఎగ్గొట్టారని రైతన్నలు మోసం చేసి నడ్డి విరిచారని వారికి ఇవ్వాల్సిన అన్నదాత సుఖీభవ నేటికి ఇవ్వలేదు ఎక్కడ మౌలిక సదుపాయాలు కల్పించకుండా మాటలు గారడీ మాత్రమే చేస్తున్నారు ఈ ప్రభుత్వమని హెగ్డేవా చేశారు ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ తూర్పు కాపు చైర్మన్ శ్రీకాంత్ మండల ఎంపీపీ గుడివాడ నాగమణి వైస్ ఎంపీపీ సాయిరాం పాలవలస మురళి జెడ్పిటిసి రవి, శ్రీరామ్మూర్తి మరియు వివిధ గ్రామాల నుండి వచ్చిన సర్పంచులు ఎంపీటీసీలు, అభిమానులు పాల్గొన్నారు

25-7P g7exHMNWJQE.qxd:25-7P g7exHMNWJQE.qxd 1/1/02 6:52 AM Page 1



# అప్రమత్తంగా ఉంటూ జిల్లాల్లో పర్యటించండి

## వరద ప్రభావిత ప్రాంతాల నుంచి గర్భిణులను తరలించాలి

### ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులను ఆదేశించిన మంత్రి దామోదర రాజనర్సింహ

**హైదరాబాద్, జూలై 24, ప్రభాతవార్త:** రాష్ట్రంలో వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు అప్రమత్తంగా ఉంటూ.. జిల్లాల్లో పర్యటిం చాలని వైద్య, ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులను మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశించారు. సంగారెడ్డి నుంచి వైద్య, ఆరోగ్య శాఖ కార్యదర్శి క్రిస్టినా జడ్ చొంగ్తు, ఇతర ఉన్నతాధికారులతో మంత్రి గురువారం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర రాజ నర్సింహ మాట్లాడుతూ.. హైరిస్క్ జోన్లలో ప్రివెంటీవ్ మెజర్స్‌పైన దృష్టి పెట్టాలన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల నుంచి గర్భిణులను తరలించాలని సూచించారు. హాస్పిటల్స్‌లో సానిటేషన్‌పై స్పెషల్ ఫోకస్ పెట్టాలని.. పరిశుభ్రత లోపిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. హాస్పిటల్స్‌లో ఉన్న క్యాంటీన్లలో తనిఖీలు చేయాలని ఫుడ్ ఇన్‌స్పెక్టర్లను మంత్రి ఆదేశించారు. హెల్త్ సెక్రటరీ క్రిస్టినా జడ్ చొంగ్తు, ఇతర ఉన్నతాధికారులతో గురువారం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. కేసులు ఎక్కువగా నమోదవుతున్న ప్రాంతాలను గుర్తించి, ఆయా ప్రాంతాల్లో పంచాయతీరాజ్, మున్సిపల్ డిపార్ట్‌మెంట్లను అలర్ట్ చేయాలని ఆదేశించారు. ఆయా ప్రాంతాల్లో అవేర్‌నెస్ క్యాంపులు, మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలన్నారు. ఈ ప్రాంతాల్లో యాంటిలార్వాల్ ఆపరేషన్స్, ఫాగింగ్, ఇండోర్ స్ప్రేయింగ్ విస్తృతంగా చేయాలన్నారు. క్రమం తప్పకుండా మంచి నీటి నమూనాలను పరీక్షి ంచాలన్నారు.

సీజనల్ వ్యాధులతో ప్రభుత్వ హాస్పిటళ్లలో ఓపీ, ఐపీ పెరిగే అవకాశం ఉన్నందున.. ఓపీ కౌంటర్లను పెంచాలని, అవసరమైతే ఓపీ టైమింగ్స్‌ను పొడిగించుకోవాలని మంత్రి ఆదేశించారు. అన్నిరకాల మెడిసిన్స్, డయాగ్నస్టిక్ ఎక్విప్‌మెంట్స్, టెస్టింగ్ కిట్స్ సరిపడా అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ఇన్‌పేషెంట్లు, అవుట్ పేషెంట్లకు అవసరమైన అన్ని టెస్టులు హాస్పిటల్స్‌లోనే చేయాలన్నారు. టీ-డయాగ్నస్టిక్ సెంటర్లపై పర్యవేక్షణ పెంచాలని, అన్ని రకాల టెస్టులు చేయడంతోపాటు, అదేరోజు పేషెంట్లకు రిపోర్టులు అందజేయాలన్నారు. ప్రభుత్వ హాస్పిటళ్లలో సానిటేషన్, డైట్ నిర్వాహణ సరిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఫుడ్ ఇన్‌స్పెక్టర్లు హాస్పిటళ్లలో తనిఖీ చేయాలని మంత్రి ఆదేశించారు. హాస్పిటల్స్‌లో వార్డులు, వాష్‌రూమ్‌లు పరిశుభ్రంగా లేకపోయినా, పేషెంట్లకు అందించే ఆహారంలో నాణ్యత లోపించినా హాస్పిటల్ సూపరింటెండెంట్, ఆర్ఎంవోలు, కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులను మంత్రి ఆదేశించారు. ప్రభుత్వ, ప్రైవేటు హాస్పిటళ్లలో జిల్లా, రాష్ట్రస్థాయి ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులు రెగ్యులర్‌గా తనిఖీలు చేయాలన్నారు. ప్రైవేటు హాస్పిటళ్లపై నిఘా పెంచాలని, డెంగీ, ప్లేట్‌లెట్స్ పేరిట ప్రజలను దోచుకునే ప్రయత్నం చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బిల్లులు అధికంగా వేసే హాస్పిటళ్లపై నిబంధనల ప్రకారం వ్యవహరించి, పేషెంట్లను దోచుకోకుండా చూడాలన్నారు. రాష్ట్రంలో వ్యవసాయ పనులు ఊపందుకున్న క్రమంలో రైతులు ఎక్కువ సమయం పొలాల్లోనే గడుపుతారని.. ఈ క్రమంలో పాము, తేలు కాటుకు గురయ్యే ప్రమాదం ఉంటుందని మంత్రి హెచ్చరించారు. ప్రైమరీ హెల్త్ సెంటర్ నుంచి టీచింగ్ హాస్పిటల్ వరకూ అన్ని హాస్పిటళ్లలో పాము, తేలు కాటు పేషెంట్లకు ట్రీట్‌మెంట్ అందించేందుకు అవసరమైన మెడిసిన్, ఇంజెక్షన్లు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. అత్యవసర పరిస్థితుల్లో వచ్చే రోగులకు, గర్భిణులకు తక్షణమే వైద్య సేవలు అందించాలని.. వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి ఆదేశించారు. వరద ముప్పు ఉన్న ప్రాంతాల్లో నివసిస్తూ.. ఎస్టిమేటెడ్ డెలివరీ డేట్ దగ్గరలో ఉన్న గర్భిణులను హాస్పిటల్స్‌లోని బర్త్ వెయిటింగ్ రూమ్స్‌కు తరలించి సేవలందించాలని మంత్రి సూచించారు. ఇంట్లోనే ఫ్రెష్‌గా వండుకుని తినాలని ప్రజలకు మంత్రి విజ్ఞప్తి చేశారు. మారిన వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో దగ్గు, జలుబు, జ్వరం, డెంగీ, మలేరియా వంటి సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు.



పోలీస్ విజేతలను అభినందిస్తున్న డిజిపి జితేందర్

## 'వరల్డ్ పోలీస్, ఫైర్ గేమ్స్' పోలీస్ విజేతలకు డిజిపి అభినందన

**హైదరాబాద్,జూలై24,ప్రభాతవార్త:** వరల్డ్ పోలీస్, ఫైర్ గేమ్స్‌లో విజేతలుగా నిలిచిన తెలంగాణ పోలీస్ క్రీడాకారులను గురువారం డిజిపి జితేందర్ అభినందించారు. జూన్ 27 నుంచి జూలై 6 వరకు అమెరికాలో జరిగిన క్రీడలో పోలీసులు 10 పతకాలు సాధించి సత్తా చాటారు. మూడు గోల్డ్, ఒక సిల్వర్, ఆరు బ్రాంజ్ మెడల్స్ వరించాయి. తెలంగాణ పోలీస్ టీమ్ వాటర్ స్పోర్ట్స్ కోచ్ పి.కృష్ణారావు (వనపర్తి హెడ్ కానిస్టేబుల్) రెండు బంగారు పతకాలు గెలిచారు. 50 ఏళ్ల కేటగిరీలో 2000 మీటర్లు, 500 మీటర్ల రోయింగ్ క్రీడలో విజేతగా నిలిచారు. అదేవిధంగా తెలంగాణ పోలీస్ అథ్లెటిక్స్ కోచ్ మహ్మద్ బాబా (కామారెడ్డి జిల్లాలోని పెద్దకొండపల్లి పీఎస్‌లో కానిస్టేబుల్) 35ప్లస్ కేటగిరిలో షాట్‌పుట్, 110 మీటర్ల హార్డిల్స్‌లో రెండు కాంస్య పతకాలు, తెలంగాణ పోలీస్ తైక్వాండో ప్లేయర్స్ గోపాలక్రిష్ణయ్య సైబరాబాద్ రాజేంద్రనగర్ హెడ్ కానిస్టేబుల్ 40 ఏళ్ల కేటగిరిలో 80 కిలోలలోపు క్యోరుగి ఈవెంట్‌లో ఒక రజతం, రికగ్నైజ్డ్ పూమ్‌సే , ఫ్రీస్టైల్ పూమ్‌సేలో పోటీపడి రెండు కాంస్యాలు దక్కాయి. రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని అంబర్‌పేట్ హెడ్‌క్వార్టర్స్‌లో పనిచేసే ఆర్మ్‌డ్ రిజర్వ్ కానిస్టేబుల్ డీ సంజీవ్ కుమార్ మూడు పతకాలు గెలిచారు. 30 ఏళ్ల కేటగిరీ క్యోరుగి క్రీడలో బంగారు పతకం, రికగ్నైజ్డ్ పూమ్‌సే, ఫ్రీస్టైల్ పూమ్ సేలో రెండు కాంస్యాలు వచ్చాయి. అభినందన కార్యక్రమంలో ఐజిపి స్పోర్ట్స్ ఎం రమేశ్, స్పోర్ట్స్ ఆఫీసర్, డిఎస్పి ఆర్వీ రామారావు పాల్గొన్నారు.

## బైక్‌పై ఒడిశా నుంచి హైదరాబాద్‌కు గంజాయి అక్రమ రవాణా

### 8.6 కేజీల సరకు స్వాధీనం చేసుకున్న ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు

**హైదరాబాద్, జూలై 24, ప్రభాతవార్త:** డెలెట్ సాఫ్టవేర్ కంపెనీలో సెక్యూరిటి గార్డు ఉద్యోగం.ఉద్యోగం చేస్తున్న కంపెనీ ఉద్యోగులకు గంజాయి అమ్మకాలు ప్రవృత్తిగా కొనసాగిస్తున్న అంజనీ దూబే అనే వ్యక్తిని, ఒరిస్సాకు చెందిన శంకర్‌దాస్‌ను 8.6 కేజీల గంజాయితో గురువారంఎస్‌టిఎఫ్ సి, డీ టీమ్‌ల సిఐలు సీఐలు పట్టుకున్నారు.బీహార్ రాష్ట్రాని చెందిన అంజనీ దూబె సాఫ్ట్వేర్ కంపెనీలో సెక్యూరిటీగార్డుగా ఉద్యోగం చేస్తున్నాడు.ఒరిస్సాలోని మల్కాన్‌గిరి జిల్లాకు చెందిన శంక ర్‌దాస్‌తో పరిచయం ఏర్పడింది.సాఫ్ట్‌వేర్ కంపెనీలో పనిచేసే ఉద్యోగులకు ఇద్దరుకలిసి గంజాయి అమ్మకాలు జరుపుతూ సొమ్ము చేసుకుంటున్నారు.గత కొంతకాలంగా ఇద్దరు కలిసి గంజాయి అమ్మకాలు చేస్తున్నారు.

గంజాయి కోసం భద్రాచలం ప్రాంతానికి సెక్యూరిటీ గార్డుగా పని చేస్తున్న అంజనీ దాస్ వెళ్లి తాను వచ్చినట్లు సమాచారం ఇస్తాడు.మల్కాన్ జిల్లా నుంచి బైక్‌పై గంజాయిని తీసుకువచ్చి సెక్యూరిటీ గార్డును గంజాయిని హైదరాబాద్‌లో బెక్‌పై తీసుకు వచ్చిన తనకు రావాల్సిన మొత్తాన్ని తీసుకెళతాడు.వీరిద్దరి గంజాయి రాకెట్‌ను చేధించడానికి స్టేట్ టాస్క్‌ఫోర్స్ సీ అండ్ డీ టీమ్‌ల సీఐలు వెంకటేశ్వర్లు, నాగరాజులు సిబ్బంది కలిసి స్థానిక ఎక్సైజ్ సిబ్బంది సహకారం తీసుకొని భద్రాచలం కూనవరం రోడ్డు ఆర్టీఓ చెక్‌పోస్టు వద్ద గంజాయితో బైక్ వస్తున్న ఇద్దరిని పట్టుకొని అరెస్టు చేశారు.నిందితుల వద్ద ఉన్న 8.6 కేజీల గంజాయితోపాటు రెండు సెల్ ఫోన్లను, గంజాయి రవాణకు వినియోగించిన బైక్‌ను స్వాధీనం చేసుకొని భద్రాచలం ఎక్సైజ్ స్టేషన్‌లో అప్పగించినట్లు సీఐలు తెలిపారు.

## నీటిపారుదల శాఖలో 127 మంది ఎఇఇ లకు పదోన్నతులు

**హైదరాబాద్, జూలై 24, ప్రభాతవార్త:** నీటిపారుదల శాఖలో పనిచేస్తున్న 127 మంది ఎ.ఇ.ఇ లు పదోన్నతులు పొందారు. పదోన్నతులకోసం ఏ.ఇ. ఇ లు గడిచిన 18 ఏళ్ల నిరీక్షణకు నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి జోక్యంతో ఎట్టకేలకు తెరపడింది.ఇంజినీరింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు బండి శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి నాగరాజు,కోశాధికారి సంతోష్ రెడ్డి ల ఆధ్వర్యంలో ప్రతినిధుల బృందం ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు.



నల్ల బాలు (శశిధర్ గౌడ్) కుటుంబసభ్యులతో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

## భయపడకండి.. మీకు నేనున్నా

### తప్పుడు కేసులకు బెదిరిపోవద్దు

### నల్ల బాలు కుటుంబసభ్యులకు కెటిఆర్ భరోసా

**పటాన్‌చెరు, జూలై 24,ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ సోషల్ మీడి యా కార్యకర్తలపై పెడుతున్న అక్రమ కేసులకు భయపడవద్దని, ప్రతి ఒక్కరికి తనతో పాటు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) భరోసా ఇచ్చారు. సోషల్ మీడియాలో ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం చేస్తున్న ఆరోపణలపై అరెస్టై బెయిల్‌పై తిరిగి వచ్చిన నల్ల బాలు (శశిధర్‌గౌడ్)ను సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గం తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలో పోచారం గ్రామంలో నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ కో ఆర్డినేటర్ వెన్నవరం ఆదర్శ్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులతో కలిసి మాజీ మంత్రి కేటీఆర్ పరామర్శిం చారు. ఈ సందర్భంగా శశిధర్ గౌడ్ ఇంటికి కేటీఆర్ చేరుకుని ఆయనతో పాటు కుటుంబసభ్యులకు ధైర్యం చెప్పారు. నల్ల బాలు కుటుంబ సభ్యులతో కలసి కేటీఆర్ కేక్ కట్‌చేసి తన జన్మదిన వేడుకను జరుపుకున్నారు. శశిధర్ గౌడ్ పిల్లలకు బహుమతులు అందించారు. వారితో కలిసి భోజనం చేశారు.

## కేంద్ర హోంమంత్రి అమిత్‌షాతో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు భేటీ



**హైదరాబాద్, జూలై 24, ప్రభాతవార్త:** కేంద్ర హోంమంత్రి అమిత్ షాను బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్‌రావు మర్యాదపూర్వకంగా కలిసారు. గురువారం ఢిల్లీలో అమిత్ షాతో భేటీ అయ్యారు. రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన తరువాత ఇప్పటికే పలువురు కేంద్ర మంత్రులు, జాతీయ అధ్యక్షులను కలిసిన రాంచందర్‌రావు, గురువారం అమిత్‌షాతో భేటి అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర పరిస్థితులను వివరించారు.

## రేవంత్ ప్యాకేజీ రాజకీయాలకు ప్రజాస్వామ్యం బలి

### కాంగ్రెస్ - బిఆర్ఎస్ కుమ్మక్కు రాజకీయాలు మళ్లీ బయటపడ్డాయి

### బిజెపి ఎంపి డికె అరుణ

**హైదరాబాద్, జూలై 24, ప్రభాతవార్త:** తెలంగాణలో మరోసారి బిఆర్ఎస్ - కాంగ్రెస్ కుమ్మక్కు రాజకీయాల అసలైన రూపం బయటపడిందని, రాష్ట్ర ప్రజలను మభ్యపెట్టే హైడ్ అండ్ సీక్ రాజకీయ నాటకం కొనసాగుతుందని బిజెపి ఎంపి డికె అరుణ విమర్శించారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. రేవంత్ రెడ్డి పిసిసి అధ్యక్షుడిగా ఉన్న సమయంలో బిఆర్ఎస్ ప్రభుత్వంపై ఫోన్ ట్యాపింగ్, వ్యక్తిగత నిఘా, గోప్యత ఉల్లంఘనలపై రేవంత్ రెడ్డి తీవ్రంగా ఆరోపణలు చేశారు. తనతో పాటు తన కుటుంబం ఫోన్లు ట్యాపింగ్‌కు పాల్పడ్డారని మాట్లాడారు. కానీ ఇప్పుడు ఆయన అవన్నీ మరిచినట్టుగా, ఫోన్ ట్యాపింగ్ జరిగి ఉంటే తనకు నోటీసులు వచ్చేవి కదా అనే వ్యాఖ్యలు చేస్తున్నారు. అలాంటప్పుడు గతంలో రేవంత్ రెడ్డి చేసిన ఆరోపణలు నాటకమా? లేక ఇప్పుడు బిఆర్ఎస్ పార్టీతో కుదిరిన ప్యాకేజీ డీలే కారణమా? అనే అనుమానం కలుగుతుందన్నారు. బిఆర్ఎస్-కాంగ్రెస్ మధ్య ప్యాకేజీ బేరాలు కుదిరాయనడానికి ఇది స్పష్టమైన నిదర్శనమని, కాంగ్రెస్ - బిఆర్ఎస్ పార్టీలు ప్రజల ముందు కేవలం మాటల యుద్ధం చేసుకుంటూ కుమ్ములాటలు చేసుకుంటూ, చీకట్లో ప్యాకేజీలు కుదుర్చుకుంటున్న విషయం మరోసారి స్పష్టమైందన్నారు. గత 19 నెలలుగా కాళేశ్వరం అవినీతి దర్యాప్తు పేరుతో కాలయాపన చేస్తూ అసలు దోషులను అరెస్ట్ చేయకుండా విమర్శలకే పరిమితమైందన్నారు. ఇప్పటికైనా కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతి కేసులో సిబిఐ విచారణకు కోరి కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధిని చాటుకోవాలన్నారు.

## మీరాలం ట్యాంక్‌పై ఐకానిక్ బ్రిడ్జి కోసం రూ.430కోట్లకు పరిపాలన అనుమతులు

**హైదరాబాద్, జూలై 24, ప్రభాతవార్త:**హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ మిరాలం ట్యాంక్‌పై నిర్మించ తపపెట్టిన ఐకానిక బ్రిడ్జికి పరిపాలన పరమైన అనుమతులు మంజూరు అయ్యాయి. బ్రిడ్జి నిర్మాణానికి రూ.430కోట్ల రూపాయలకు అనుమతులు ఇస్తూ ప్రిన్సిపల్ సెక్రటరీ ఇలంబర్తి ఉత్తర్వులు జారీ చేశారు. బెంగుళూరు హైవేపైన శాస్త్రీపురం నుంచి చింతల్‌మెంట్ వరకు ఈపిసి పద్దతిలో బ్రిడ్జిని నిర్మించనున్నారు.

## కాళేశ్వరం ఫోన్‌ట్యాపింగ్ నిందితులను వదలం

### ఏడు లక్షల కోట్ల అప్పులపాలైన ధనిక రాష్ట్రం

### ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**హైదరాబాద్, జూలై 24, ప్రభాతవార్త:** కాళేశ్వరం పై విచారణ జరుగుతోందని అందులోని సూత్రధా రులు, పాత్రధారులను ఫోన్ ట్యాపింగ్ నింది తులను వదిలిపెట్టే ప్రసక్తే లేదని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హెచ్చరించారు.గాంధీ భవన్‌లో గురువారం అందుబాటులో ప్రజాప్రతినిధులు కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి విజ్ఞప్తులను స్వీకరించారు. అనంతరం మీడియాతో మాట్లాడు తూ బిజెపి బిఆర్ఎస్ గల్లీలో లొల్లి ఢిల్లీలో దోస్తీ అనే వైఖరితో ప్రదర్శిస్తున్నారని వెనుకబడిన తరగతుల ప్రజలు గుర్తించాలని ఆయన కోరారు. తెలంగాణలో పదేళ్ల పాటు ఫోన్ ట్యాపింగ్ చేసి దొరికిపోయిన దొంగలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆడిపోసుకునే విధంగా సొంత ప్రత్రికలో రోత రాతలు రాస్తున్నారని ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్ దొంగల పాపం పండిదని ఆది అన్నారు. లోక్‌సభ ఎన్నికలో గుండు సున్నాకు పరిమిత మయ్యారు.

ఫోన్ ట్యాపింగ్ లో సూత్రధా రులు, పాత్రధా రులు పాత్ర తేలాల్సి ఉందని తెలి పారు. కలుగులో దాకున్న కూడా ఫోన్ ట్యాపింగ్ నిందితులను వదిలే ప్రసక్తే లేదని అన్నారు.కెటిఆర్ లోకేష్ తో భేటీ అయ్యారని సిఎం రేవంత్ చేసిన వ్యాఖ్యల్లో తప్పే ముందని ప్రశ్నించారు. వారి భేటీకి ఫోన్ ట్యాపింగ్ కి సంబంధం లేదని ఫోన్ ట్యాపింగ్ చేయాల్సిన కర్మ కాంగ్రెస్ ప్రభుత్వా నికి లేదని అన్నారు.ఫోన్ ట్యాపింగ్ బురద కాంగ్రెస్ పార్టీకి అంటించే ప్రయత్నం బిఆర్ఎస్ చేస్తోందని ఆయన అన్నారు.మా నాయకుడు దమ్మున్న నాయకుడు అని కీర్తించారు. మా పార్టీలో అంతర్గత ప్రజా స్వామ్యం ఎక్కువ, బిఆర్ఎస్‌లో నియంతృత్వ పోకడలు ఎక్కువ అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటే పేదల ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వంపై విష ప్రచారం చేసే బిఆర్ ఎస్ పార్టీకి స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎదురుదెబ్బ తప్పదని జోస్యం చెప్పారు.కెసిఆర్ ప్రతిపక్ష పాత్ర పోషించలేక ఫాం హౌస్ కి పరిమితమయ్యారని అన్నారు.మీ పత్రికల్లో మీరే రాసుకొని డబ్బా కొట్టుకోండని అన్నారు మీ పత్రికలో రోత రాతలు మానుకో కుంటే మంచిదని హితవు చెప్పారు.

ఫోన్ ట్యాపింగ్ తో సినీతారలు, జడ్జీలు, భార్య భర్తలు మాట్లాడుకున్న మాటలను విన్నారని కవితే బహిరంగంగా చెబుతున్నారని గుర్తుచేశారు.ఫోన్ ట్యాపింగ్ బురద మాకు అంటించే ప్రయత్నం చేస్తున్నారని ఆయన ఆవేదన చెందారు.ఫోన్ ట్యాపింగ్ సూత్రధారులు లెక్క తేలాల్సి ఉందని చెప్పారు బిఆర్ఎస్ పార్టీనుంచి తెలంగాణ పదం తొలగించిన రోజే పేగు బంధం తెగిపోయిందని అన్నారు.మహాలక్ష్మి పథకంతో మహిళలకు 237 కోట్ల ప్రయోజనం కలిగిందని వెల్లడించారు. బిఆర్ఎస్ పదేళ్ల హయంలో పది రేషన్ కార్డులు ఇవ్వలేదు,పదేళ్లలో ఏ ఒక్క నియోజకవర్గంలో ఒక్క డబుల్ బెడ్ రూం ఇచ్చిన పాపాన పోలేదని విమర్శించారు. ధనిక రాష్ట్రం కాస్తా 7 లక్షల కోట్లకు అప్పులు కట్టే దుస్థితి దాపురించింది. ఎస్సీ వర్గీకరణ, బిసికుల గణన చేపట్టి కాంగ్రెస్ ప్రభుత్వం చిత్త శుద్ధి నిరూపించుకుందని అన్నారు. ప్రశ్నించే గొంతులకు తెలంగాణ ప్రజలు పట్టం కట్టారు.

## పెన్షన్‌ల పంపిణీలో కొత్త టెక్నాలజీని అందిపుచ్చుకోవాలి

### మంత్రి సీతక్క

**హైదరాబాద్, జూలై 24, ప్రభాతవార్త:** పింఛన్ లబ్ధిదారులకు ఇబ్బంది కలగకుండా పెన్షన్ అందించేందుకు నూతన టెక్నాలజీని ఉపయోగిం చుకోవాలని, పింఛన్లు అందించడం సామాజిక బాధ్యత అన్నారు. చేయూత పెన్షన్ల పంపిణీపై ప్రజాభవన్‌లో మంత్రి సీతక్క గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. పేదరిక నిర్మూలన కోసం మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, ఇందిరా మహిళా క్యాంటీన్‌లు ఇస్తున్నామని వెల్లడించారు. ప్రమాద బీమా ద్వారా పేద కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని పేర్కొన్నారు మంత్రి సీతక్క. 15 సంవత్సరాల వయస్సు నుంచే మహిళా సంఘాల్లో సభ్యులుగా అవకాశం కల్పిస్తున్నా మన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదిగితే కుటుంబం బాగు పడుతుందన్నారు. ఆర్టీసీలో 200 కోట్ల మహిళా ప్రయాణాలు జరిగాయంటే.మహిళలకు ఫ్రీ బస్సు బాగా ఉపయోగపడుతోందని,వారు ఫ్రీ బస్సు ఎక్కడమే కాదని,మహిళలను బస్సు ఓనర్లను చేసింది తమ ప్రభుత్వమే నన్నారు. పేదరికం తగ్గించకపోతే సమాజంలో అంతరాలు పెరుగుతాయని,నిజమైన లబ్ధిదారులకు పింఛన్లు చేరే విధంగా అధికారులు కఠిన నిబంధనలు అమలు చేయాలని సూచించారు. అనర్హులు పెన్షన్ తీసుకుంటే పేదవారికి అన్యాయం చేసినట్లు అవుతుందన్నారు.సాంకేతిక కారణాలతో పింఛన్లు ఆలస్యం అయితే ముందే ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఫేషియల్ రికగ్నైజేషన్ ద్వారా అర్హులకే పింఛన్లు అందు తోందన్నారు.ప్రతీ నెల రూ.1000 కోట్ల పెన్షన్లు పంపిణీ చేస్తున్నామన్నారు.పిల్లలు వదిలేసిన తల్లిదండ్రులకు ప్రభుత్వం ఇచ్చే పెన్షనే చేయూ తని.. అదే వారి ధైర్యమన్నారు.ఈ క్రెడిట్ అంతా ఐఏఎస్ దివ్యాకే దక్కుతుందని,ప్రతీ అధికారి ప్రత్యేక గుర్తింపు తెచ్చుకోవాల న్నారు. అధికారు లూ పెన్షనర్ల కష్ట సుఖాలు తెలుసు కోవాలని, మానవ సేవే మాధవ సేవ అని మంత్రి సీతక్క పేర్కొన్నారు. సమావేశంలో సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్, డైరెక్టర్ గోపీ,జిల్లా ప్రాజెక్ట్ ఆఫీసర్స్, అసిస్టెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్స్ పాల్గొన్నారు.

## బిసి నాయకుడికి సిఎం పదవి అప్పగించండి

### సిర్పూర్ శాసనసభ్యుడు డా. పాల్వాయి హరీశ్‌బాబు

**హైదరాబాద్, జూలై 24, ప్రభాతవార్త:** బిసిల పట్ల నిజమైన చిత్తశుద్ధి ఉంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే రాజీనామా చేయాలని సిర్పూర్ శాసనసభ్యుడు డా. పాల్వాయి హరీష్ బాబు డిమాండ్ చేశారు. గురువారం ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. దమ్ముంటే బలహీన వర్గానికి చెందిన బిసి నాయకుడికి ముఖ్యమంత్రి పదవిని అప్పగించండి. బిసిలపై ప్రేమ చూపిస్తున్నట్టుగా నటిస్తున్న రేవంత్ రెడ్డి భారతీయ జనతా పార్టీపై విమర్శలు చేయడం సిగ్గుచేటు అన్నారు. బిసిలకు ఏ పార్టీ ఏమి చేసిందనే అంశంపై బహిరంగ చర్చకు బిజెపి సిద్ధంగా ఉందని, సిఎం రేవంత్ రెడ్డి దమ్ముంటే దీనిపై స్పందించాలని అన్నారు. భారతదేశంలో 50 ఏళ్లకుపైగా పాలించిన కాంగ్రెస్ పార్టీ ఒక్కసారి కూడా బలహీన వర్గాలకు చెందిన వ్యక్తిని ప్రధానిగా చేయలేదని అన్నారు.

ఒక్కసారైనా బిసిలకు రాష్ట్రపతి అయ్యే అవకాశం కల్పించలేద న్నారు. ఎమర్జెన్సీ అనంతరం దేశవ్యాప్తంగా కాంగ్రెస్‌ను ప్రజలు తిరస్కరించి నప్పటికీ, రాష్ట్రంలోని బడుగు,బలహీన వర్గాల ప్రజలు మెదక్ నుంచి ఇందిరాగాంధీ గారిని ఎంపిగా గెలిపించి రాజకీయ పునర్జన్మ ప్రసాదించారని అన్నారు. కానీ గెలిచాక కూడా బిసిలకు ప్రధాని, రాష్ట్రపతి, ముఖ్యమంత్రి పదవులు ఇవ్వకుండా అవమానించడమే కాంగ్రెస్ చరిత్రగా మిగిలింది.1989లో దేశవ్యాప్తంగా కాంగ్రెస్ ఘోర ఓటమి పాలైనప్పుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం కాంగ్రెస్‌కు 39 లోక్‌సభ స్థానాలు ఇచ్చిన తెలుగు ప్రజలను కూడా 2004, 2009లో ఎంపిలను గెలిపించినా కాంగ్రెస్ వంచించింది.

ఈ దేశంలో తొలిసారి బిసి వ్యక్తిని ప్రధానిగా చేసిన ఘనత భారతీయ జనతా పార్టీదే. మూడుసార్లు బిసి వ్యక్తిని ప్రధానిగా కొనసాగించి, కేంద్ర మంత్రివర్గంలో 27 మంది బిసిలకు స్థానం ఇచ్చిన ఘనత బిజెపిదే. అనేక రాష్ట్రాల్లో బిసిలను ముఖ్యమంత్రులుగా చేసిన ఘనత కూడా బిజెపిదే. దళిత, గిరిజన, మైనారిటీ వర్గాలకు అత్యున్నతమైన రాష్ట్రపతి పదవిని కల్పించిన ఘనత కూడా భారతీయ జనతా పార్టీదే.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో దాదాపు అర్ధ శతాబ్దం పాటు పాలించిన కాంగ్రెస్ ఒక్కసారి అయినా బిసిని ముఖ్యమంత్రిగా చేయలేదు.

రాష్ట్ర జనాభాలో సగం మంది బిసిలు ఉన్నా... రేవంత్ రెడ్డి కేబినెట్‌లో ఆ మేరకు ప్రాతినిధ్యం కల్పించారా? నామినేటెడ్ పదవుల్లోనూ బిసిలకు అన్యాయమే జరిగింది. అటువంటి కాంగ్రెస్ పార్టీ ఈరోజు బిసిల గురించి మొసలికన్నీరు కారుస్తుందన్నారు.

రానున్న రోజుల్లో తెలంగాణలోని బడుగు, బలహీన వర్గాల ప్రజలు కాంగ్రెస్‌కు తప్పకుండా చరమగీతం పాడుతారు.

## కెజిబివిల్లో స్పౌజ్, మ్యూచువల్ బదలీలకు అనుమతి

### 26లోగా ఎస్‌పిడి ఆఫీసుకు పంపించాలి

### డిఇఒలను ఆదేశించిన స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్

**హైదరాబాద్, జూలై 24, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కొనసాగుతున్న కస్తూర్బా గాంధీ బాలికా విద్యాల యాలు(కెజిబివి)ల్లో బదలీలకు అనుమ తిస్తూ సమగ్ర శిక్ష స్టేట్ ప్రాజెక్టు డైరెక్టర్(ఎస్‌పిడి) మెమో జారీ చేశారు. అయితే వీటిలో అన్ని రకాల బదలీలకు కాకుండా కేవలం స్పౌజ్, మ్యూచివల్ బదలీలకు మాత్రమే అవకాశం కల్పించారు. కెజిబివిల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులు స్పౌజ్, మ్యూచివల్ బదలీల్లో ఏదో ఒకదానికి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కెజిబివిల్లో బదలీలకు సంబంధించిన దరఖాస్తులను ఈ నెల 26 లోగా ఎస్‌పిడి ఆఫీసుకు అందించాలని మెమో నంబర్ 3638ను ఎస్‌పిడి జారీ చేశారు. జిల్లా విద్యాధికారులు(డిఈవో)లు కెజిబివిల్లో పనిచేస్తున్న కాం ట్రాక్ట్ ఉద్యోగుల నుంచి దరఖా స్తులను స్వీకరించి ఈ నెల 26 వరకు ఎస్‌పిడి ఆఫీసుకు పంపించాల్సి ఉంటుంది. కాంట్రాక్ట్ ఉద్యోగులు స్పౌజ్, మ్యూచు వల్‌లో ఏదో ఒకటి మాత్ర మే దరఖాస్తు చేసు కోవాలని మెమోలో స్పష్టం చేశారు.

**ఖాళీల్లో సాధారణ బదలీలకూ అవకాశం ఇవ్వాలి:యుటిఎఫ్**

కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయాల్లో దంప తులు(స్పౌజ్), పరస్పర(మ్యూచువల్) బదిలీలకు దరఖాస్తు చేసుకోవాలని, వారి వివరాలను ఈనెల 26లోగా ఎస్‌పిడి కార్యాలయానికి పంపాలని ఆదేశిస్తూ సమగ్ర శిక్ష, రాష్ట్ర ప్రాజెక్టు డైరెక్టర్ మెమో నెం 3638 ద్వారా ఉత్తర్వులు ఇచ్చారని.. ఈ ఉత్తర్వులను టిఎస్ యుటిఎఫ్ స్వాగతి స్తుందని సంఘం రాష్ట్ర అధ్యక్షులు చావ రవి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ వెంకట్ తెలిపారు. అయితే ఇటీవల పలు కెజిబివిలు అప్ గ్రేడ్ అయ్యాయని... కొందరు సిబ్బంది ఇతర ఉద్యోగాలకు పోవడంతో ఖాళీలు ఏర్పడ్డాయని తెలిపారు. పలువురు ఉద్యోగులు అతి తక్కువ వేతనంతో దూరప్రాంతాల్లో పని చేస్తూ బదిలీలు కోరుకుంటున్నారని.. గత మూడు సంవత్సరాల్లో బదిలీలు జరిగినా వారిలో చాలా మందికి అవకాశం రాలేదన్నారు. అటువంటి వారికి మేలు జరిగే విధంగా నూతనంగా మంజూరైన, ఖాళీగా ఉన్న పోస్టుల్లో సాధారణ ఉద్యోగు లకు కూడా బదలీ (షిఫ్టింగ్)కి అవకాశం కల్పించాలని, దరఖాస్తు గడువును మరో రెండు రోజులు పొడిగించాలని వారు డిమాండ్ చేశారు.




సమావేశంలో మాట్లాడుతున్న బాలగోని బాలరాజుగౌడ్, ఐలి వెంకన్నగౌడ్, యెలికట్టె విజయ్‌కుమార్‌గౌడ్ తదితరులు

## గౌడ్‌లకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

### వైన్స్, బార్లల్లో 25 శాతం రిజర్వేషన్లు కల్పించాలి

### రాష్ట్ర గౌడ, కల్లు గీత సంఘాల సమన్వయ కమిటీ డిమాండ్

**హైదరాబాద్, జూలై 24, ప్రభాతవార్త:** కాంగ్రెస్ ఎన్నికల ముందు గౌడ్‌లకు ఇచ్చిన హామీ మేరకు వైన్స్‌లు , బార్‌లల్లో 25 శాతం రిజర్వేషన్లు కల్పిం చాలని అలాగే రాష్ట్రంలో కల్లు గీత సొసైటీలకు వైన్స్‌లను 50శాతం సబ్సిడీతో ఇవ్వాలని తెలంగాణ గౌడ, కల్లు గీత సంఘాల సమన్వయ కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు గురువారం హైదరాబాద్ సోమాజి గూడ ప్రెస్‌క్లబ్‌లో కమిటీ చైర్మన్ బాలగోని బాలరాజు గౌడ్, రాష్ట్ర కన్వీనర్ అయిలి వెంకన్నగౌడ్, వర్కింగ్ చైర్మ న్ యెలికట్టె విజయ్ కుమార్ గౌడ్, వైస్ చైర్మన్ గడ్డమీది విజయ్‌కుమార్‌గౌడ్‌లు మాట్లాడుతూ.. త్వరలోనే వైన్స్‌లకు టెండర్లు ఆహ్వానిస్తారని తెలుస్తుందని ఈ క్రమంలోనే ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ గౌడ్లకు వైన్స్, బార్లలో 25శాతం రిజర్వేషన్లు కేటాయిస్తామన్న హామీని నెరవేర్చాలని కోరారు. అలాగే గత బిఆర్ఎస్ ప్రభుత్వం గౌడ్లకు వైన్స్‌లో 15శాతం రిజర్వేషన్‌లు కేటాయించిందని గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా గౌడ్స్‌కు 10 శాతం వైన్స్ లను 50 సబ్సిడీతో ఇవ్వడం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 20 నెలల పూర్తయినా ఇచ్చిన హామీలు నెరవేర్చుకోకపోవడం బాధాకరమని ప్రభుత్వం చిత్తశుద్ధి ఉంటే నూతన పాలసీకి నోటిఫికేషన్ ఇవ్వకముందే రిజర్వేషన్ సంబంధించిన గేజిట్లు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈసమావేశంలో గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు అంబాల నారాయణ గౌడ్, బీసీ సమైక్య అధ్యక్షులు ఎస్. దుర్గయ్యగౌడ్, అఖిల భారత గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కూరెళ్ల వేములయ్య గౌడ్, గౌడ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్, బత్తిని కీర్తి లత గౌడ్, కొత్త నవీన్ గౌడ్, సింగం నాగేశ్వర గౌడ్, పోతాగని ఐలన్ గౌడ్,గోదా వెంకటేష్ ,యాదగిరి పాల్గొన్నారు.

# రైల్వేలో ఆమె పాత్ర కీలకం !




**రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ (ఆర్పీఎఫ్)... ఇప్పటి వరకూ ఈ మగవారిదే అధిపత్యం..** ఆ చరిత్రను తిరగరాశారు సీనియర్ ఐపిఎస్ అధికారిణి సోనాలీ మిశ్రా. తాజాగా ఆర్‌పిఎఫ్‌నకు డైరెక్టర్ జనరల్‌గా నియమితులై, ఘనత సాధించిన తొలి మహిళగానూ నిలిచారు. ప్రయాణికుల భద్రత, రైల్వే ఆస్తులను చట్టవిరుద్ధంగా స్వాధీనం చేసుకున్న నేరస్థులను విచారించడం, అరెస్టు చేయటం... ఇలా కీలక బాధ్యతలెన్నో అందులో ఉంటాయి. మధ్యప్రదేశ్ పోలీస్ స్పెషల్ డైరెక్టర్ జనరల్‌గా పనిచేస్తూ సోనాలి... 1993 ఐపీఎస్ బ్యాచ్‌కు చెందినవారు. తన మూడు దశాబ్దాల అనుభవంలో ఎన్నో కీలక నాయకత్వ స్థానాల్లో పనిచేశారు. 2021లో పంజాబ్‌లోని భారత్ పాకిస్థాన్ సరిహద్దుల్లో... సరిహద్దు భద్రతా దళం (బీఎస్ఎఫ్) ఏర్పాటుకు నాయకత్వం వహించారు. ఈ బాధ్యత స్వీకరించిన మొదటి మహిళా కమాండర్ కూడా బిఎస్ఎఫ్ నిఘా నాయకత్వం వహించడంతోపాటు, ఇన్‌స్పెక్టర్ జనరల్‌గా ఉంటుంది, కశ్మీర్ లోయలో ఫోర్స్ ఏర్పాటుకీ నాయకత్వ బాధ్యతలు నిర్వహిస్తున్నారు, ప్రెసిడెంట్స్ పోలీస్ మెడల్ ఫర్ డిస్టిన్‌గ్విష్‌డ్ సర్వీస్ (పీపీఎంఎస్), పోలీస్ మెడల్ ఫర్ మెరిటోరియస్ సర్వీస్ (పీఎమ్ఎస్ఎమ్ఎస్) మెడళ్లూ అందుకుంటారు. జులై 31న పదవీ విరమణ చేయనున్న మనోజ్ యాదవ్ ఈమె 2026 అక్టోబర్ 31 వరకు ఈ పదవిలో కొనసాగనుంది.

# సకల శుభప్రదం శ్రావణం

**పరమ పవిత్రం శ్రావణ మాసం. శ్రావణ మాసము తెలుగు సంవత్సరంలో ఐదవ నెల పౌర్ణమి రోజున శ్రవణ నక్షత్రము (అనగా చంద్రుడు శ్రవణ నక్షత్రంతో కలిసిన రోజు) కావున ఆ నెల శ్రావణము. వర్షఋతువు మూలంగా విరివిగా వర్షాలు పడతాయి.**

స్థితికారుడు అయిన శ్రీమహావిష్ణువుకు, ఆయన దేవేరి శ్రీమహాలక్ష్మికి అత్యంత ప్రీతికరమైనది ఈ శ్రావణమాసం. ఈనెలలో వ్రతములు నోములు పూజలు చేయడం వలన విశేష ఫలితాలను సకల సౌభాగ్యాలను ప్రసాదిస్తుందని అందుకనే ఈ శ్రావణ మాసం ఆధ్యాత్మిక మాసం అని అంటారు. అంతేకాదు శ్రామణమాసం మహిళలకు ఎంతో పవిత్రమైన మాసం. కనుక ఈ నెలలో చేసే పూజలు అత్యంత విశిష్టమైనవి అని హిందువుల నమ్మకం. శివ కేశవులను అత్యంత భక్తి శ్రద్ధలతో పూజిస్తారు. శ్రావణ సోమవారం, శ్రావణ మంగళవారం, శ్రావణ శుక్ర, శని వారం ఇలా నెలలో ప్రతి రోజూ విశిష్టత గలవే. ఈ నెలలో చేసే పూజలు అనంత పుణ్యములను ఇస్తాయని నమ్మకం. . ఈ నెలలో వ్రతములు, నోములు పూజలు ఆచారించడం వలన విశేష ఫలితాలను, సకల సౌభాగ్యాలను ప్రసాదిస్తుందని అందుకనే మాసం అని అంటారు. అంతేకాదు శ్రావణ మాసం మహిళలకు ఎంతో పవిత్రమైన మాసం. ఎందుకంటే మహిళలు చేసే వ్రతాలలన్నింటిలో ఎక్కువ వ్రతాలు ఈ నెలలో ఉంటాయి. కనుక ఈ నెలను వ్రతాలమాసమని, సౌభాగ్యాన్ని ప్రసాదించే మాసమని శాస్త్ర వచనం. ఈమాసంలో చేసే దైవ కార్యాలకు ఎంతో శక్తి ఉంటుందని వేద పురాణాలు చెబుతున్నాయి. గొప్ప పవిత్ర మాసం. అంతేకాకుండా విశిష్ట పండుగలు కూడా వస్తాయి. వాస్తవానికి 'శ్రావణ' మనే ఈ పేరులోనే వేదకాలమనే అర్థం ఉంది. శ్రవణం అంటే వినుట అని అర్థం. వేదం గ్రంథమువలె పఠనం చేసేది కాదు. విని నేర్వదగినది. కనుక వేదాన్ని వినిపించే వారు గురువు. విని నేర్చుకొని వారు శిష్యుడు. వేదాధ్యయనం చేసి వ్యక్తికి మోహం తొలగి బ్రహ్మ స్వరూపం అర్థమౌతుందని రామాయణం ఉవాచ. కనుక శ్రావణ మాసం వేదాధ్యయన సమయమని త్రేతాయుగంలోనే పేర్కొన్నారు. పురుషులతో పాటు స్త్రీలకూ వేదపఠనంతో సమానమైన లలితా సహ స్రనామాది స్తోత్ర పఠనాలు, నోములు, వ్రతాలు, మోహమును తొలగించి సౌభాగ్యము నిచ్చేవి. శ్రావణ మాసంలో ఆచరించాల్సి న వ్రతాలలో ప్రధానమైనవి మంగళగౌరీ వ్రతం. శ్రాణమాసంలో వచ్చే 4 మంగళ వారాలపాటు ఈ మంగళగౌరీ వ్రతం పెళ్ళయిన మహిళలు ఈ వ్రతాన్ని ఆచరిస్తారు. ఈ వ్రతాన్ని ఆచరించడం వల్ల తమ కుటుంబం భోగభాగ్యాలతో తులతూగుతుందని పురాణాల్లో పేర్కొన్నారు. ముఖ్యంగా శ్రీకృష్ణుడు తన సోదరీ అయినా ద్రౌపదిని ఈ వత్రం గురించి చెప్పినట్లు మహాభారతంలో కూడా ప్రస్తావన ఉంది. ఇక ఈ మాసంలో అత్యంత భక్తి శ్రద్ధలతో వరలక్ష్మీదేవి వ్రతం అత్యంత ముఖ్యమైనది. శ్రావణ శుక్రవారం పూట మహిళలంతా భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీదేవి వ్రతం ఆచరిస్తారు. ముఖ్యంగా మహిళలు తమ చుట్టూ ఉన్న ముత్తైదువులను ఆహ్వానించి పేరంటం నిర్వహిస్తారు. అలాగే శ్రావణ మాసంలో నూతన గృహప్రవేశలు, వ్యాపార ప్రారంభం, వంటివి కూడా నిర్వహించడం ద్వారా ఆయా రంగాల్లో విజయం సాధించవచ్చు అని పండితులు చెబుతున్నారు.





### ముహూర్తాల తేదీలు ఇవే..

ఈ నెలలో 26, 30, 31 తేదీలో ఆగస్టులో 1, 3,5,7,8,9,10,11, 12, 13, 14, 17 తేదీల్లో ముహూర్తాలున్నాయి. అలాగే, ఆగస్టు 21 నుంచి సెప్టెంబరు 21 వరకూ భాద్రపద మాసం. ఇది శున్యమాసం కావడంతో ముహూర్తాలు లేవు. ఆ తర్వాత సెప్టెంబరులో 23 నుంచి ప్రారంభమై 24, 26, 27, 28 తేదీల్లో.. అనంతరం అక్టోబరు, నవంబరు నెలల్లో కూడా ముహూర్తాలు రికార్డు స్థాయిలో ఉన్నాయి. ఈ మాసాల్లో ఏకంగా 13 రోజుల చొప్పున శుభ ముహూర్తాలు ఉండటం విశేషం. అక్టోబరులో 1, 2, 3, 4, 8, 10, 11, 12, 22 24,29, 30, 31 తేదీలు: నవంబరులో 1, 2, 7, 8, 12, 13, 15, 22, 23, 28, 27, 29, 30 తేదీల్లో శుభ ఘడియలున్నాయి. అనంతరం డిసెంబరు 8 నుంచి ఫిబ్రవరి ఆరో తేదీ వరకూ ఇంచుమించు రెండు నెలలపాటు ముహూర్తాలు లేవు.

# తేగలు తిందామా !



తేగంటి బిడ్డ అంటే తెగ కావాలన్నాడట అనేది సామెత. అందుకే పిల్లల్ని ఎప్పుడంటే అప్పుడు తేగలతో పోల్చకూడదు. ఇవి చలికాలంలోనే దొరుకుతాయి మరి. తెగలెంత కమ్మగా ఉంటాయో మాటల్లో చెప్పలేం.. తిని ఆనందించాలంటే! అయితే.. సమంగా కాలిపోయినవాటిని ఎంచుకోవాలి.

ఐరన్, ఒమేగా ఒమేగా ఫ్యాటీ యాసిడ్స్, క్యాల్షియం, పొటాషియం, పొటాషియం, మెగ్నీషియం, విస్తారంగా. తేగలు తినడం వల్ల రోగనిరోధక శక్తి. నోటిపూతకు విరుగుడుగా. జీర్ణప్రక్రియ జీర్ణప్రక్రియ. శరీరంలో చేరిన మలినాలు. ఎముకలు, దంతాలు దృఢంగా. రక్తంలో చక్కెర స్థాయి. రక్తహీనత సమస్య. గర్భిణులు, వృద్ధులకు ఇవెంతో. తెల్లరక్త మోకాళ్ల నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది.

# డైనింగ్ టేబుల్‌పై అందంగా..



వంటంతా ఎంతో శ్రద్ధగా, రుచికరంగా వండుకుంటాం. మరి ఆ వంటకాలన్నింటినీ చూడచక్కగా సర్దుకుంటేనే కదా మనసుకీ తృప్తి. అందుకే ఇప్పుడు డైనింగ్ టేబుల్ కోసమే ప్రత్యేకించి రకరకాల వస్తువులు మార్కెట్లోకి వచ్చేశాయి. వాటిలోకొన్నే ఈ టేబుల్‌వేర్ స్పూన్ హోల్డర్లూ, స్టాండింగ్ గరిటెలూ, రైస్ కుకర్లు.. వంటివి. సాధారణంగా మనం వండడానికి ఉపయోగించిన కుకర్లను అట్టే టేబుల్ మీద ఉంచలేం. మళ్లీ వండిన ఆహార పదార్థాలను వేరే గిన్నెలోకి తీసుకున్న పెట్టుకోవడం అదనపు పని. అలాకాకుండా ఈ కుకర్లయితే నేరుగా టేబుల్‌మీద పెట్టేసుకోవచ్చు. అలానే వడ్డించుకున్న గరిటెలనూ పెట్టుకునేందు వీలుగా స్పూన్ హోలనడర్లూ, స్టాండింగ్ గరిటెలూ అందుబాటులో ఉన్నాయి. స్టెయిన్‌లెస్ స్టీల్, నాన్‌స్టిక్, గోల్డ్ కోటింగ్.. లాంటి అనేక రకాల మెటీరియల్లతో తయారుచేసిన ఇవి, విభినన రూపాల్లో లభిస్తున్నాయి. వీటివల్ల మనం తీనేటప్పుడు టేబుల్ మీద ఉన్న వస్తువులన్నీ క్రమపద్ధతిలో ఉండడమే కాకుండా, చూడ్డానికీ అందంగా, ఆకర్షణీయంగా అనిపిస్తాయి. అంతేకాదు, వీటిని మీ బంధువులూ, స్నేహితుల గృహప్రదేశం, పుట్టినరోజు, పండుగల వంటి ప్రత్యేక సందర్భాల్లో కానుక గానూ ఇవ్వొచ్చు. మీకూ నచ్చాయా మరి!





# గోరుమిటీలు..



**కావాల్సినవి :**
మైదా-కప్పు, ఉప్మా రవ్వ-పావు కప్పు, ఉప్పు-చిటికెడు, నెయ్యి-రెండు పెద్ద చెంచాలు, పంచదార-కప్పు, ఇలాచీ-అర చెంచా, నూనె-సరిపడా.

**తయారీ :** గిన్నెలో మైదా, ఉప్పు, రవ్వ, కరిగించిన నెయ్యి వేసి ఉండలు లేకుండా కలపాలి. దీంట్లో కొన్ని నీళ్ల పోసి చపాతీ పిండిలా కలపాలి. ఈ పిండి ముద్దను బొటనవేలి గోరుతో నొక్కుతూ చిన్న చిన్నగా చేసుకోవాలి. ఆ తర్వాత నూనెలో బంగారు రంగు వచ్చేవరకు వేయించి పక్కన పెట్టుకోవాలి. బాండీలో చక్కెర, యాలకుల పొడి వేసి తగినన్ని నీళ్ల పోసి పొయ్యి మీద పెట్టి తీగపాకం వచ్చేవరకు కలుపుతూ ఉండాలి. ఈ పాకంలో వేయించిన గోరుమిటీలను వేసి కాసేపు నానబెట్టాలి.


# మీ అంచనాలకు తగ్గట్టు లేరా?



**ఆలుమగల మధ్య అనుబంధానికి ప్రత్యేకమైన నిబంధనలేమీ ఉండవు. ఒకరినొకరు అర్థం చేసుకుంటూ, పొరబాట్లు సరిదిద్దు కుంటూ,** ఒకరికొకరు చేయూత నిచ్చుకుంటూ సాగాలి. అప్పుడే ఆ బంధం కలకాలం నిలుస్తుంది. మీరే నేర్పించండి.. మీరు చిన్నప్పటి నుంచి తక్కువ ఖర్చు, పొదుపు చేసే కుటుంబం నుంచి వచ్చి ఉండొచ్చు. ఎదుటివాళ్లలో నిర్లక్ష్యం, దుబారా కనిపించొచ్చు. మీరు పెరిగిన వాతా వరణం లోని పద్ధతు లు ఒకలా ఉండొచ్చు. మీ భాగస్వామి ఆ పనుల్ని మరోలా చేయొచ్చు. అలాగని మీరే కరెక్టనీ, వారిని ఎత్తిచూపడమే పనిగా పెట్టుకుంటున్నారా? ఇలా చేస్తే అవతలివారు మారడం సంగతి అలా ఉంచితే, మీ వల్ల వారు బాధపడే ప్రమాదం ఉంది. మీకు నచ్చినట్లు చేయాలంటే నెమ్మదిగా చెప్పి అలవాటు చేయించడమేసరైన పని. అలానే ప్రతి పనిలోనూ భాగ స్వామ్యం చేయడం వల్ల ఈ సమస్యను అధిగమించొచ్చు.

**మనసు విప్పి మాట్లాడండి...** కాపురంలో కలతలు సహజమే. అలాగని రోజూ గొడవపడుతుంటే ఎవరూ సంతోషంగా ఉండలేరు. కలతలకు కారణం దాపరికాలు, నిజాయతీ లేకపోవడం, అబద్ధాలు.. వంటివే కాదు.. సరైన సమయం ఇవ్వక పోవడం అని కూడా గుర్తించండి. అది మరిన్ని సమస్యలకు దారితీసి మీ బంధాన్ని చీల్చే యొచ్చు. దీన్ని పోగొట్టు కోవాలంటే భాగ స్వామితో మనసువిప్పి మాట్లాడడమే పరిష్కారం. అప్పటికీ అది సాధ్యం కాకపోతే నిపుణుల సాయం తీసుకోండి. కలిసి కౌన్సెలింగ్‌కి వెళ్లండి. మీ భాగస్వామిపై ప్రేమను వ్యక్తం చేసే తీరు ఒకలా ఉండొచ్చు. అవతలివారు మీపై చూపించే అప్యాయత మరోలా ఉండొచ్చు. కానీ అది తమ అంచనాలకు తగ్గట్లు లేనప్పుడు తీవ్రంగా కుంగిపోతారు. తమ ఉద్వేగాలతో ఎదుటివాళ్ల కాళ్లకు బంధం వేయాలనుకుంటారు. ఇది క్రమంగా మీ మధ్య అనుబంధానికి పెనుప్రమాదంగా మారొచ్చు. అలాంటప్పుడు కలిసి కూర్చుని మాట్లాడుకోండి. మా ఆలోచనల్ని స్పష్టంగా చెప్పగలిగితే సమస్య సద్దుమణిగిపోతుంది.

# మందుల విషయంలో, సొంత నిర్ణయాలు వద్దు!



వైద్యులు రాసిచ్చిన మందులు ఎలా వాడాలో ఒకటికి రెండుసార్లు అడిగి తెలుసుకుంటాం.. పరగడుపున వాడాలా? లేదంటే భోజనం తర్వాత వేసుకోవాలా? అనేదీ నోట్ చేసుకుంటాం. ఇంత జాగ్రత్తగా ఉండే మనం కొన్నిసార్లు 'ఏం కాదులే' అన్న నిర్లక్ష్యంతో, ఏమరపాటుతో ఏమీ తినకుండా ఖాళీ కడుపుతోనే వీటిని తీసుకుంటుంటాం. అయితే ఈ అలక్ష్యమే ప్రాణాల మీదికి తీసుకొస్తుందని బాలీవుడ్ నటి షెఫాలీ జరీవాలా మరణం హెచ్చరిస్తోందంటున్నారు నిపుణులు. ఆమె రోజంతా ఉపవాసం ఉండి ఏం తినకుండానే యాంటీ-ఏజింగ్ మందులు ఇంజెక్షన్లు తీసుకున్నట్లు, దీంతో బిపి పడిపోయి గుండె పోటుకు గురైనట్లు సమాచారం. ఈ క్రమంలో వివిధ రకాల మందులు వేసుకునేటప్పుడు కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం అవసరమంటున్నారు. నిపుణులు.

**ఈ దుష్ప్రభావాలు తప్పవ!** సాధారణంగా చాలావరకు మందులను ఏదైనా తిన్న తర్వాత మాత్రమే తీసుకుంటారు! అయితే కొన్ని రకాల మందులను మాత్రం పరగడుపునే డాక్టర్ వైద్యులు సూచిస్తున్నారు. ఎందుకంటే ఖాళీ కడుపుతో తీసుకోవడం వల్ల శరీరం వాటిని త్వరగా గ్రహించి, సత్వర అవి పనిచేస్తాయని చెబుతారు. నిజానికి కొన్ని మాటలకే ఈ నియమం వర్తిస్తుందన్న నిపుణులు. అదే నొప్పి నివారిణులు, వాపు తగ్గించే మందులు, జ్వరాన్ని తగ్గించే మందులు, గుండె సమస్యల కోసం వాడే మందులు.. వంటి వాటిని పరగడుపున తీసుకోవడం వల్ల కొన్నిసార్లు శరీరంలో ఇవి దుష్ప్రభావం చూపుతాయ! కడుపు ఖాళీగా ఉన్నప్పుడు వాటిని తీసుకోవడం వల్ల జీర్ణాశయ గోడలపై ప్రతికూల ప్రభావం పడుతుంది! అలాగే ఈ మందు శరీరం త్వరగా శోషించుకోవడం వల్ల.. బీపీ తగ్గడం, చక్కెర స్థాయుల్లో హెచ్చుతగ్గులు, హాట్‌బీడ్ మార్పులు, నీరసం, అలసట, గుండె సంబంధిత సమస్యలు.. వంటి లక్షణాలు సడన్‌గా తలెత్తే ప్రమాదం ఉంటుంది. ఇక యాంటీ ఏజింగ్ చికిత్స లు తీసుకునే వాడే మందులు, ఇంజెక్షన్లను ఖాళీ కడుపుతో తీసుకోవడం వల్ల వారు గుండెపోటుకు దారితీసే ప్రమాదం ఉందని చెబుతున్నారు. అంతేకాదు.. ఒక్కటి కంటే ఎక్కువ మందులను, ఇంజెక్షన్లను ఒకేసారి తీసుకోవడం కూడా ప్రమాదకరమే అంటున్నారు నిపుణులు.




**ఈ జాగ్రత్తలతో...** మనం తీసుకునే ఆహారం మన శరీరంలోని పీహెచ్ స్థాయుల్ని బ్యాలన్స్ చేస్తుంది. అలాగే మనం తీసుకున్న మందుల్ని శరీరం నెమ్మదిగా గ్రహించేలా.. ఎలాంటి దుష్ప్రభావాలు ఎదురవకుండా రక్షిస్తుంది. అందుకే చాలావరకు మందుల్ని భోజనం చేశాకే వేసుకోవడం మంచిదంటున్నారు నిపుణులు.

- ఇక థైరాయిడ్ మాత్రలు మొదలైన వాటిని ఖాళీ కడుపుతో వేసుకోవడమే శ్రేయస్కరమని, అవి శరీరానికి చక్కగా పడతాయని సలహా ఇస్తున్నారు.
- అలాగే ఇష్టం వచ్చినట్లుగా కాకుండా రోజూ నిర్ణీత వేళకు మందులు వేసుకోవడమూ ముఖ్యమే!
- ఇకపై ఒక చికిత్స కోసం మందులు వాడుతూ, మరో చికిత్స తీసుకోవడం, థెరపీలు చేయించుకోవడం వల్ల వారు వాడే మందుల విషయంలో మరింత జాగ్రత్తగా ఉండాలి. ఆరోగ్యంపై దుష్ప్రభావం చూపకుండా వాటిని ఎలా బ్యాలెన్స్ చేయాలో వైద్యులను అడిగి తెలుసుకోవాలి.
- ఏ ఆరోగ్య సమస్యకైనా సొంత వైద్యం పనికిరాదు. సంబంధిత డాక్టర్ను సంప్రదించి వాళ్ల సూచనలు పాటించడం వల్ల ఎలాంటి దుష్ప్రభావాలూ ఎదురుకాకుండా జాగ్రత్తపడచ్చు.
- అలాగే మందులు వాడే విషయంలో కూడా సొంత నిర్ణయాలు కాకుండా. వాటిని ఎప్పుడు, ఎలా తీసుకోవాలి అనేది సంబంధిత వైద్యులను అడిగి తెలుసుకోవాలి . వారి సలహాలను తప్పనిసరిగా పాటించాలి.

# నిద్ర కాదు కునుకు

**ఉద్యోగినుల పరిస్థితి భలే** విచిత్రంగా ఉంటుంది కదూ! మిగిలినరోజుల్లో ఇల్లు, ఆఫీసు పనులతో అలసిపోతాం. పోనీ నెల రోజుల్లో ఏమైనా విశ్రాంతి దొరుకుతుందా ఏంటి? మరుసటి వారానికి సిద్ధమవడం, ఇల్లు సర్దుకోవడం, కావాల్సినవి తెచ్చుకోవడం.. ఈ పరుగుల మధ్య సెలవు ఎలా వచ్చి పోయిందో కూడా అర్థమవడం. ఇంత ఉరుకుల పరుగుల మధ్య నిద్ర మాత్రం ఏం సరిపోతుంది. దీంతో భోజనం చేసాకో, పనితో అలసి పోయాకో ఆఫీసులో అప్పుడప్పుడూ కళ్లు మూతలు పడటం మామూలే. అలాగని నిద్రపోలేం. ఎలాగోలా ప్రయత్నిద్దామన్నా నిద్రను అపుకొంటూ చేద్దామన్నా పనీ ముందుకు సాగదు. అలాంటప్పుడు జపనీయులు ఏం చేస్తారో తెలుసా? 'ఇనెమురి'ని ప్రయత్నించారు. అంటే పడుకోవడమే కానీ ప్రస్తుతం ఉండటమని అర్థమట. అదెలాగంటారా? అలసటగా అనిపించినప్పుడు నిద్ర వస్తున్నప్పుడు కుర్చీలో వెనక్కి వాలో, ముందుకు వంగి బల్లమీద తల అన్చే పడుకోవడమే. అలాగని గాఢ నిద్రలోకి జారకూడదు. విశ్రాంతి తీసుకున్నా... పక్కనవాళ్ల పిలవగానే పలికే స్థితిలో ఉంటారు. దీన్నే ఇనెమురి అంటారు. ఈ చిన్న కునుకు మెదడుకు విశ్రాంతిని ఇవ్వడమే కాదు. ఉత్పాదకతను పెంచుతుందట. అందుకే అక్కడి కళాశాలలు, ఆఫీసుల్లో ఎవరైనా ఇలా చిన్న కునుకు వేస్తుంటే పనిచేయట్లేదు. బద్ధకి స్తున్నారు అనుకోరట. కష్టపడ్డారు. విశ్రాంతి తీసుకుంటున్నారనారట.



# జ్ఞాపకశక్తి పెరగాలంటే..



ఒకప్పుడు **పెద్దవాళ్లు** మాత్రమే మతిమరపుతో బాధపడేవారు. ఇప్పుడలా కాదు. అందరికీ జ్ఞాపకశక్తి తగ్గిపోతోంది. దీనికి ఒత్తిడీ, ఆందోళనే ముఖ్య కారణం. యోగా, వ్యాయామాలతో చాలావరకూ ఒత్తిడి తగ్గుతుంది. మెదడు ఉత్సాహంగా పనిచేయాలంటే.. జీవనశైలి కూడా సరిగ్గా ఉండాలి. రాత్రి పదింటిలోపు పడుకుని ఉదయం ఐదింటికల్లా నిద్ర లేవాలి. దాంతో పాటు ఈ ఆహార పదార్థాలనూ క్రమం తప్పకుండా తింటుండాలి.

- ఆకలి తీరితే చాలనుకుని అన్నంలో పచ్చడో, రసమో కలిపి తినడం వల్ల ఎలాంటి ఉపయోగం ఉండదు. ప్రొటీన్లు ఉన్న పప్పుధాన్యాలు తినాలి. మంచి పోషకాహారం అందితే మెదడు చురుగ్గా పనిచేస్తుంది.
- . ఒమేగా3 ఫ్యాటీ యాసిడ్స్, యాటీ ఆక్సిడెంట్స్ ఉన్న బాదం, పిస్తా, వాల్‌నట్స్, జీడిపప్పు లాంటివి తినడం వల్లమెదడులో కణాలు పాడుకావు. దాని పనితీరూ మెరుగవుతుంది.
- . బ్రొకోలీలో మెదడుకు చాలా అవసరమైన కె-విటమిన్ విస్తారంగా ఉంటుంది. ఇది జ్ఞాపకశక్తి తగ్గకుండా కాపాడుతుంది.
- . నేరేడు, స్ట్రాబెర్రీస్, రేగుపండ్లు, ఉల్లి, వెల్లుల్లి, అవొకాడోల్లో యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఉన్నాయి. ఇవి మెదడు పనితీరు బాగుండేలా చేస్తాయి. అప్పుడప్పుడూ డార్క్ చాక్లెట్ తిన్నా మెదడు పనితీరులో సమస్య రాదు.
- చివరగా మరో విషయాన్ని గుర్తుంచుకోవాలి. ఏదో తప్పదన్నట్టుగా కాకుండా. ఆస్వాదిస్తూ తినడం వల్ల ఆహారం చక్కగా వంటబడుతుంది.

25-7-25 Tera page-8.qxd:25-7-25 Tera page-8.qxd 1/1/02 5:57 AM Page 1



# తెర

# ఏదీ శాశ్వతం కాదు



తాజాగా రష్మీ పంచుకున్న ఓ పోస్ట్ అభిమానులకు షాక్ ఇచ్చింది. మళ్లీ కలుద్దాం అంటూ ఆమె ఇన్‌స్టాలో పోస్ట్ పెట్టారు. అయితే ఆమె ఇలా ఎందుకు పోస్ట్ పెట్టిందని అంతా ఆశ్చర్యపోయారు. రష్మీ గౌతమ్ గురించి ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేదు. బుల్లితెరపై ట్రెండీ యాంకర్‌గా, అప్పుడప్పుడు సినిమాల్లో కథానాయికగా మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. తను చెప్పాలనుకున్న విషయాన్ని సోషల్ మీడియా వేదికగా సూటిగా చెబుతుంటారు. నెగటివ్ కామెంట్స్ చేసే వాళ్లపై ఆమె మాటలు కాస్త ఘాటుగానే ఉంటాయి. అలాగే హాట్‌హాట్ లుక్స్‌తో ఎంటర్‌టైన్ చేయడంలోనే ముందుంటారు. తాజాగా ఆమె పంచుకున్న ఓ పోస్ట్ అభిమానులకు షాక్ ఇచ్చింది. ఏదీ శాశ్వతం కాదు. ఈ కాలం కూడా గడిచిపోతుంది. మళ్లీ కలుద్దాం అంటూ ఆమె ఇన్‌స్టాలో పోస్ట్ పెట్టారు. అయితే ఆమె ఇలా ఎందుకు పోస్ట్ పెట్టిందని అంతా ఆశ్చర్యపోయారు. ఆ పోస్ట్‌లోనే అసలు విషయం ఏంటో కూడా చెప్పారు. ఇక సోషల్ మీడియాకు గుడ్ బై అనేది రష్మీ పోస్ట్ సారాంశం. హాలో ఆల్.. ఒక నెల రోజులపాటు డిజిటల్ డీటాక్స్ పాటించాలనుకుంటున్నా. వ్యక్తి గతంగా, వృత్తిపరంగా కొన్ని ఒడుదొడుకులను ఎదుర్కొం టు న్నాను. సోషల్ మీడియా కూడా అందులో ఓ భాగమే. కొన్ని సార్లు అది మన ఆలోచనలను చాలా ప్రభావితం చేస్తుంది. ఒక విషయంలో మాత్రం మాట ఇస్తున్నా. కచ్చితంగా నేను డబుల్ ఎనర్జీతో తిరిగి వస్తా. నా శక్తియుక్తులను రీ బిల్ట్ చేసుకోవాలి. ఎలాంటి ప్రేరణ, డిజిటల్ ఎఫెక్ట్ లేకుండా నాకు నేను ఆత్మ పరిశీలన చేసుకోవాలి. నేనెప్పుడూ బలంగా ఉంటానని అందరూ అనుకుంటారు. కానీ కొన్నిసార్లు నేనూ కుంగిపో తున్నాను. కొన్ని విషయాలను సరిదిద్దుకోవడానికి ఇది నాకు సరైన సమయం. అభిమానులకు అందుబాటులో ఉన్నా లేకపోయినా మీ ప్రేమ మద్దతు కంటిన్యూ అవుతుందని ఆశిస్తున్నాన్మ అని అన్నారు. ఉన్నటుండి రష్మీ ఇలాంటి పోస్ట్ పెట్టడంతో ఫ్యాన్స్ తనకు ఏమైందంటూ ఆరాలు తీస్తున్నారు.



# సలసల మరిగే...

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన తాజా చిత్రం హరిహర వీరమలు గురువారం జనం ముందుకొచ్చింది. ఎంపిక చేసిన కొన్ని థియేటర్లలో ఒక రోజు ముందే రాత్రి ప్రీమియర్ షోస్‌నూ వేశారు. ప్రముఖ నిర్మాత ఎ.ఎం. రత్నం ప్రతిష్మాత్మకంగా నిర్మించిన హరిహర వీరమల్లు సినిమాను క్రిష్‌తో పాటు జ్యోతికృష్ణ డైరెక్ట్ చేశారు. 17వ శతాబ్దానికి చెందిన కథతో రూపుదిద్దున్న హరిహర వీరమల్లుఖికు ఆస్కార్ విజేత ఎం.ఎం. కీరవాణి సంగీతం అందించారు. ఈ సినిమా నుండి తాజాగా మరో లిరికల్ వీడియో విడుదలైంది. సలసల మరిగే.. అంటూ సాగే ఈ అర్థవంతమైన పాటను ప్రముఖ గీత రచయిత చైతన్య ప్రసాద్ రాశారు. దీనిని సాయిచరణ్ భాస్కరుని పాడారు. అతనితో పాటు లోకేశ్వర్ ఈదర, హౌమత్ మహమ్మద్, పీవీఎన్ఎస్ రోహిత్ తదితరులు గానం చేశారు. నప్రపంచ వ్యాప్తంగా విడుదలైన ఈ సినిమాలో నిధి అగర్వాల్ హీరోయిన్‌గా నటించింది. రూ. 250 కోట్లకు పైగా బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ సినిమా ప్రీమియర్ షోకు కలెక్షన్ల వర్షం కురిసి నట్లుగా తెలుస్తోంది. ప్రీమియర్స్ ద్వారానే సినిమా రూ. 11 కోట్లకు పైగా కలెక్ట్ చేసినట్లుగా చెబుతున్నారు. ఇందులో తెలుగు రాష్ట్రాల్లో రూ. 7 కోట్లు, ఓవర్సిస్‌లో రూ. 4 కోట్లు రాబట్టి నట్లుగా సమాచారం. అలాగే సినిమా మొదటి రోజే రూ. 80 కోట్లకు పైగా కలెక్ట్ చేస్తుందని సినీ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

## కొల్లాగొట్టినాదిరో..



వారం రోజులుగా సోషల్ మీడియాలో ఎక్కడ చూసినా నిధి అగర్వాల్ హవానే కనిపిస్తుంది. పవన్ కళ్యాణ్ సరసన నిధి నటించిన హరిహార వీరమల్లు చిత్రం రిలీజ్ అయింది. దీంతో వారం రోజులుగా ప్రమోషన్స్‌లో ఫుల్ బిజీగా ఉంది నిధి. ఇక ఎక్కడికి వెళ్లినా సరే పాపలకే పాప నిధి పాప అంటూ హీరోయిన్‌ని ఆకాశానికి ఎత్తేస్తున్నారు ఫ్యాన్స్. పవన్ కళ్యాణ్ కూడా వీరమల్లు ప్రమోషన్స్‌ని నిధి తన భుజాలపై మోసిందంటూ కొనియాడారు. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, డార్లింగ్ ప్రభాస్ ఇలా ఇద్దరూ బడా స్టార్లతో వర్క్ చేసే అవకాశం కొట్టేసి శభాష్ అనిపించుకుంది ఈ ముద్దుగుమ్మ.

కెరీర్‌లోనే అతి పెద్ద ప్రాజెక్టులైన ఈ రెండింటిలో హరిహర వీరమల్లు చిత్రంలో కొల్లగొట్టినాదిరో అంటూ కుర్రాళ్ల గుండెల్ని నిజంగానే కొల్లగొట్టేసింది నిధి. సినిమాలోనే కాకుండా బయట సోషల్ మీడియాలో కూడా ఫ్యాన్స్‌కి ట్రీట్ ఇస్తుంది. తాజాగా ఆమె తన ఫొటోలను షేర్ చేసింది.

# వార్ 2లో.. ఆల్ఫా బ్యూటీస్



బాలీవుడ్ స్పై యాక్షన్ మూవీస్‌లో మరో సంచలనం సృష్టించేందుకు సిద్ధమవుతోంది వార్ 2 మూవీ. యశ్ రాజ్ ఫిల్మ్స్ బ్యానర్‌లో భారీ బడ్జెట్‌తో రూపొందుతున్న ఈ చిత్రంలో మ్యాన్ ఆఫ్ మాసెస్ జూనియర్ ఎన్టీఆర్ , హృతిక్ రోషన్ కలిసి తెరపై సందడి చేయనున్నారు. ఈ సినిమా కోసం అభిమానులు ఉత్కంఠతో ఎదురు చూస్తున్నారు. ఇది ఆగస్టు 14న థియేటర్లలో సందడి చేయడానికి సిద్ధంగా ఉంది. ఇద్దరు సూపర్‌స్టార్ల కలయిక కారణంగా ఈ సినిమాపై అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి.

మరోవైపు జూలై 26న మేకర్స్ ట్రైలర్ రిలీజ్ చేసేందుకు రెడీ అవుతున్నారు. టీజర్‌లో కనిపించిన భారీ యాక్షన్ సన్నివేశాలు, ఎన్టీఆర్ హృతిక్ మధ్య జరిగే హైఇంటెన్సిటీ ఫైట్ సీక్వెన్సెస్ ప్రేక్షకులను థ్రిల్‌కు గురిచేశాయి. ఇదిలా ఉంటే ఆస్ట్రేలియా మెల్ బర్న్‌లో యంగ్ టైగర్ ఫ్యాన్స్ ఆకాశంలో స్మోక్‌తో ఎన్టీఆర్ వార్ 2 అంటూ రాసిన వీడియోలు వైరల్ అవుతున్నాయి. ఇదే సమయంలో మేకర్స్ మరో భారీ సర్‌ప్రైజ్‌ను ప్లాన్ చేస్తున్నట్లు బాలీవుడ్ వర్గాల్లో జోరుగా చర్చ జరుగుతోంది.

వార్ 2 సినిమా క్లైమాక్స్ తర్వాత, యశ్ రాజ్ ఫిల్మ్స్ నిర్మిస్తున్న మరో స్పై యాక్షన్ చిత్రం ఆల్ఫాకు సంబంధించిన ఒక సీక్వెన్స్‌ను స్క్రీన్‌పై చూపించనున్నారట. అలియా, శార్వరీ వార్ 2 చివరిలో కనిపించనున్నట్లు తెలుస్తోంది. ఈ సీక్వెన్స్ ప్రేక్షకులను థియేటర్లలో కేరింతలు కొట్టించేలా ఉంటుందని సినీ వర్గాలు చెబుతున్నాయి. ఆల్ఫా మూవీ రెండు వేర్వేరు నేపథ్యాల నుంచి వచ్చిన యువతులు స్పై ఏజెంట్లుగా చేసే హై ఓల్టేజ్ యాక్షన్ డ్రామాగా రూపొందుతోంది.

ఈ చిత్రం డిసెంబర్‌లో విడుదల కానుంది. అంతకు ముందు, వార్ 2లో షారుఖ్ ఖాన్ గెస్ట్ రోల్‌లో కనిపిస్తాడని లేదా క్లైమాక్స్ తర్వాత ఓ సీక్వెన్స్ ఉంటుందని ఊహాగానాలు వచ్చాయి. అయితే... ఇప్పుడు ఆల్ఫా సీక్వెన్స్‌తో సినిమాకు శుభం కార్డు పడుతుందని అంటున్నారు. వార్ 2 తర్వాత స్పై యూనివర్స్ నుండి వచ్చేది ఆల్ఫానే అని యశ్ రాజ్ ఫిలిమ్స్ ఈ సీన్స్‌తో చెప్పకనే చెబుతునట్టు అవుతోంది. వార్ 2 చూసి థియేటర్ల నుండి బైటకు వెళ్ళే ప్రేక్షకుల మనసుల్లో ఆల్ఫాను చూడాలనే కోరిక కలిగేలా యశ్ రాజ్ ఫిలిమ్స్ ఈ నిర్ణయం తీసుకుందని అంటున్నారు.

# పొలిటికల్ గ్రౌండ్ వర్క్



కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ కూడా రాజకీయాల వైపు ఆసక్తి కనబరుస్తున్నాడని సమాచారం. అభిమానులందరినీ క్రోడీకరించి, వారిని పార్టీ కార్యకర్తలుగా మార్చే వ్యూహానికి ధనుష్ శ్రీకారం చుట్టబోతున్నట్టు తెలుస్తోంది. నిజానికి తమిళనాడు రాజకీయాలు, సినిమా రంగం చెట్టపట్టాలేసుకునే కొన్ని దశాబ్దాలుగా తిరుగుతున్నాయి. కరుణానిధి, ఎంజీఆర్, జయలలిత వీళ్లంతా ముఖ్యమంత్రులు కాకముందు... రాజకీయాలలో క్రియాశీలక పాత్ర పోషించిన వారే. అలానే ఎంజీఆర్ భార్య జానకీ రామచంద్రన్ తో పాటు శివాజీ గణేశన్, టి. రాజేందర్, శరత్ కుమార్ వంటి వారు కొన్ని పార్టీలలో ప్రధాన పదవులను నిర్వహించారు. మరి కొందరు సొంత పార్టీలు పెట్టారు. చిత్రం ఏమంటే... రజనీకాంత్ వంటి సూపర్ స్టార్ పాలిటిక్స్‌లోకి అడుగుపెడతానని, సొంత పార్టీ పెడతానని చెప్పి... చివరకు యూ టర్న్ తీసుకున్నారు. అందరితో మంచిగా ఉండాలనుకునే రజనీకాంత్ లాంటి వారికి పాలిటిక్స్ పడవని సన్నిహితులు చెబుతుంటారు. అయితే... రజనీకాంత్ సమకాలీనుడైన కమల్ హాసన్ మాత్రం సొంత పార్టీ పెట్టాలనే కోరికను తీర్చుకున్నారు. రాజకీయ నేతగా గొప్ప విజయాలను అందుకోలేకపోయినా, ఎదురు దెబ్బలు తగిలినా... ఇప్పటికీ పార్టీని నిర్వహిస్తున్నారు.

ఆ మధ్య జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో తమిళనాడులో అధికార డీఎంకెకు మద్దతు పలికాడు కమల్ హాసన్. దాంతో తాజాగా ఆయనను డీఎంకే పార్టీ రాజ్యసభకు పంపింది. ఇదే సమయంలో స్టార్ హీరో విజయ్ పార్టీ పెట్టడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. జయలలిత మరణానంతరం అన్నా డీఎంకే చీలిపోవడంతో దానిని భర్తీ చేసే క్రమంలో తాను పార్టీ పెట్టి లబ్ది పొందొచ్చని విజయ్ భావించి ఉండొచ్చు. ఈసారి జరగబోయే తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీ పోటీ చేస్తుందని విజయ్ చెబుతున్నారు. అందుకే పొంగల్ కానుకగా రాబోతున్న జన నాయగన్ తర్వాత ఇక సినిమాలు చేయనని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో రజనీకాంత్ చేయని పనిని ఆయన మాజీ అల్లుడు ధనుష్ చేయబోతున్నాడని సమాచారం. ధనుష్‌కు సైతం రాజకీయాల మీద ఆసక్తి ఉందని, అందుకే అతను అందుకోసం ఇప్పటి నుండే రంగాన్ని సిద్ధం చేసుకుంటున్నాడని వార్తలు వస్తున్నాయి. సహజంగా హీరోలు తమ అభిమానులను తరచూ కలుసుకోవడం, వారి అవసరాలను తీర్చడం అనేది చేస్తూనే ఉంటారు. అయితే కొందరు మాత్రం ప్రత్యేకంగా వారికోసం కొంత సమయం కేటాయించి ఫోటోలు దిగుతుంటారు. తమ సినిమాల విడుదల సమయంలో ఇలా హీరోలు చేయడం పరిపాటి. కానీ ధనుష్ మాత్రం ఇందుకు భిన్నంగా ఇకపై 25 వారాల పాటు ప్రతి ఆదివారం అభిమానులను కలుసుకుని, వారితో చర్చించి, ఫోటోలు దిగాలనే నిర్ణయం తీసుకున్నాడట. ప్రతి వారం 500 మంది అభిమానులతో ఆయన ఇంటరాక్ట్ కాబోతున్నాడట. ఈ కార్యక్రమానికి గత ఆదివారమే శ్రీకారం చుట్టాల్సి ఉన్నా... ధనుష్ కాలికి దెబ్బ తగలడంతో దానిని 27వ తేదీకి వాయిదా వేశాడట. కేవలం సినిమాలు, వాటి ప్రమోషన్స్ కోసమైతే... ఇంత సమయం వెచ్చించాల్సిన పనిలేదని, ధనుష్ రాబోయే రోజుల్లో రాజకీయాల్లోకి అడుగు పెట్టాలనే ఆలోచనతోనే ఇంత గ్రౌండ్ వర్క్ చేస్తున్నాడని అంటున్నారు. గతంలోనూ కొందరు స్టార్ హీరోలు ఫోటోల పేరుతో అభిమానులకు ఎర వేసి ఆ తర్వాత వారిని పార్టీ కార్యకర్తలుగా మార్చేసిన వైనాలు తమిళనాట ఉన్నాయి.



## కింగ్డమ్‌కీ హైక్

విజయ్ దేవరకొండ హీరోగా నటించిన లేటెస్ట్ మూవీ కింగ్డమ్. గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో ఈ పాన్ ఇండియా చిత్రం తెరకెక్కుతోంది. మరో వారం రోజుల్లో ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. జులై 31న ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. ప్రమోషన్స్‌లో భాగంగా ఈ నెల 26న ట్రైలర్‌ను రిలీజ్ చేయడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. అయితే ఇప్పుడు ఈ సినిమాకి ఏపీ సర్కార్ గుడ్ న్యూస్ చెప్పింది. టికెట్ రేట్లు పెంచుకోడానికి ప్రభుత్వం అనుమతిచ్చింది. కింగ్డమ్ సినిమాకి టికెట్ రేట్స్ హైక్ కోరుతూ చిత్ర బృందం ఇటీవల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. దీనికి గవర్నమెంట్ సానుకూలంగా స్పందించింది. సినిమా విడుదలైన రోజు నుంచి 10 రోజుల పాటు ధరల పెంపునకు పర్మిషన్ ఇచ్చింది. ఈ మేరకు జీవో జారీ చేసింది. జీఎస్టీతో కలిపి సింగిల్ స్క్రీన్స్‌లో రూ.50, మల్టీప్లెక్స్‌ల్లో రూ.75 పెంచుకునేందుకు ప్రభుత్వం వీలు కల్పించింది. దీంతో భారీ ఓపెనింగ్స్ తెచ్చుకోడానికి ఈ సినిమాకి అవకాశం కలుగుతుంది.

## సైకో కిల్లర్..

ఎప్పటిలాగే ఈ శుక్రవారం (జూలై 25) కూడా పలు కొత్త సినిమాలు, వెబ్ సిరీస్ లు ఓటీటీలోకి రానున్నాయి. తెలుగుతో పాటు ఇతర భాషలకు చెందిన సినిమాలు, సిరీస్‌లు స్ట్రీమింగ్‌కు రానున్నాయి. ఇందులో ఇటీవలే థియేటర్లలో రిలీజై సూపర్ హిట్‌గా నిలిచిన ఓ సినిమా కూడా ఉంది. క్రైమ్ థ్రిల్లర్ అండ్ ఇన్వెస్టిగేషన్ కాన్సెప్ట్‌తో వచ్చిన ఈ చిత్రం ఆడియెన్స్‌ను బాగా మెప్పించింది. బాక్సాఫీస్ వద్ద ఓ మోస్తరు వసూళ్లు రాబట్టింది. అయితే నెల తిరక్కుండానే ఓటీటీలోకి రానుంది. సినిమా కథ విషయానికి వస్తే.. ఇదొక డిఫరెంట్ క్రైమ్ థ్రిల్లర్. అమ్మాయిల హత్యల చుట్టూ తిరిగే స్టోరీ. రమ్య అనే అమ్మాయి హత్యతో ఈ సినిమా కథ మొదలవుతుంది. గుర్తు తెలియని వ్యక్తి ఓ మండే స్వభావం ఉన్న డ్రగ్‌ను ఆమెలోకి ఇంజెక్ట్ చేసి చంపేస్తారు. ఈ కేసును ఛేదించేందుకు పోలీస్ ఆఫీసర్ ధృవ రంగంలోకి దిగుతాడు. పదేళ్ల క్రితం అతని కూతురు కూడా ఇలాగే హత్యకు గురవడంతో ధ్రువ ఈ కేసును పర్సనల్‌గా తీసుకుని ఇన్వెస్టిగేట్ చేస్తారు. అలా తనకు దొరికిన ఆధారాలతో అరవింద్ అనే యువకుడిని అదుపులోకి తీసుకుంటాడు. అతడిని విచారిస్తే.. ఎవరూ ఊహించలేని కొన్ని సంచలన నిజాలు బయటకు వస్తాయి. అరవింద్ వింత ప్రవర్తన, అతీంద్రయ శక్తికి ధృవ ఆశ్చర్యపోతాడు. మరి అరవింద్ కు, అమ్మాయిల హత్యలకు సంబంధమేంటి? ధృవ కూతురిని చంపింది ఎవరు? అసలు కిల్లర్ మోటివ్ ఏంటి? ధ్రువ ఈ కేసును సాల్వ్ చేయగలిగాడా? కిల్లర్‌ను పట్టుకున్నాడా? అనే ప్రశ్నలకు సమాధానాలు తెలుసుకోవాలంటే ఈ సినిమా చూడాల్సిందే. ఈ క్రైమ్ థ్రిల్లర్ పేరు మార్గన్. బిక్షగాడు ఫేమ్ విజయ్ ఆంటోని హీరోగా నటించాడు. అజయ్ దిశాన్, బ్రిగిడా, దీప్శిఖ తదితరులు ప్రధాన పాత్రలు పోషించారు.

శుక్రవారం మార్గన్ సినిమా టెంట్ కొట్టలో స్ట్రీమింగ్ కానుంది.



## అతడిని క్షమించకూడదు..

బాలీవుడ్ హీరోయిన్ జాన్వీ కపూర్ తాజాగా జాన్వీ కపూర్ చేసిన ఓ పోస్ట్ నెట్టింట వైరలవుతోంది. మహారాష్ట్రలోని ఠాణె జిల్లాలోని ఓ ఆసుపత్రిలో రిసెప్షనిస్ట్‌పై ఓ వ్యక్తి అమానుషంగా దాడి చేసిన ఘటనపై ఆమె రియాక్ట్ అయ్యింది. అతడి తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. అతడిని ఎప్పటికీ క్షమించకూడదని రాసుకొచ్చారు. ఇలాంటి ప్రవర్తన సరైందని ఎవరైనా ఎందుకు అనుకుంటారు ? ఎదుటివాళ్లపై చేయి ఎలా వేస్తారు. ? మానవత్వం లేకుండా చేసిన ఈ పనిపై కనీసం పశ్చాత్తాపం, అపరాధభావం ఉండదా.. ? ఇలాంటి మీ ప్రవర్తన చూసి ఎవరైనా మీతో కలిసి ఉండాలనుకుంటారా..? ఇది చాలా అవమానకర చర్య. ఇలాంటి ప్రవర్తనను మనం ఎప్పటికీ క్షమించకూడదు. ఈ ఘటనను ఖండించి అతడిని శిక్షి ంచకపోతే అది మనకే సిగ్గుచేటు. ఈ వ్యక్తి జైలుకు వెళ్లాల్సిందే " అంటూ తన ఇన్ స్టా స్టోరీలో పోస్ట్ చేశారు. ఈ క్రమంలో ఘటన విషయానికి వస్తే.. ఠాణె జిల్లాలోని శ్రీబాల చికిత్సాలయంలో సోమవారం ఓ వ్యక్తి తన బిడ్డను డాక్టర్ కు చూపించేందుకు క్యూ పద్ధతి పాటించకుండా ముందుకు వెళ్లేందుకు ట్రై చేశాడు. దీంతో రిసెప్షనిస్ట్ అతడిని అడ్డుకుని అపాయింట్ మెంట్ లేకపోతే లైనులో రావాలని సూచించారు. దీంతో ఆగ్రహించిన ఆ వ్యక్తి ఆమెపై విచక్షణారహితంగా దాడి చేశాడు. ఆమెను కాలితో తన్నడమే కాకుండా జుట్టు పట్టుకొని నేలపై ఈడ్చుకుంటూ వెళ్లాడు. ఇందుకు సంబంధించిన విజువల్స్ సిసి కెమెరాల్లో రికార్డ్ అయ్యాయి. బాధితురాలి ఫిర్యాదు మేరకు నిందితుడిని మంగళవారం అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచారు. జాన్వీ కపూర్ ఇప్పుడు తెలుగులో బ్యాక్ టూ బ్యాక్ సినిమాల్లో నటిస్తున్న సంగతి తెలిసిందే. డైరెక్టర్ కొరటాల శివ, జూనియర్ ఎన్టీఆర్ కాంబోలో వచ్చిన దేవర సినిమాతో టాలీవుడ్ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చింది. ఫస్ట్ మూవీతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్న జాన్వీ.. ఇప్పుడు రామ్ చరణ్ జోడిగా పెద్ది చిత్రంలో నటిస్తుంది. కొన్ని నెలలుగా ఈ మూవీ షూటింగ్ వేగంగా జరుగుతుంది.



## రావణాసురుడిగా టాలీవుడ్ విలన్



రామాయణంపై ప్రస్తుతం పలు సినిమాలు, వెబ్ సిరీస్‌లు తెరకెక్కుతున్నాయి. అందులో ప్రధానంగా చెప్పుకోవాల్సింది రణ్ బీర్ కపూర్, సాయి పల్లవిల రామాయణ్. ఇందులో కన్నడ స్టార్ యశ్ రావణుడిగా కనిపించనున్నాడు. అయితే ఇదే రామయాణాన్ని ఆధారంగా చేసుకుని మరికొన్ని భాషల్లో సినిమాలు, వెబ్ సిరీస్ లు తెరకెక్కనున్నాయని తెలుస్తోంది. ఈ నేపథ్యంలో టాలీవుడ్ ప్రముఖ నటుడు రావణాసురుడి గెటప్‌లో కనిపించి అందరినీ ఆశ్చర్యపరిచాడు. విలన్‌గా, క్యారెక్టర్ ఆర్టిస్టుగా పలు తెలుగు సినిమాల్లో నటించి మెప్పించారాయన. అలాగే హిందీ సినిమాల్లోనూ మెరిశారు. తెలుగులో అయితే పవన్ కల్యాణ్, బాలకృష్ణ, రవితేజ, కల్యాణ్ రామ్, నాగ చైతన్య తదితర హీరోల సినిమాల్లో నటించాడు. కేవలం నటుడిగానే కాకుండా నిర్మాతగానూ మెరిశాడు. తమిళం, కన్నడ, మరాఠీ భాషల్లోనూ నటించి అక్కడి ప్రేక్షకుల అభిమానాన్ని సొంతం చేసుకున్నాడు. ఇప్పుడు ఏకంగా రావణాసురుడిగా కనిపించి ఫ్యాన్స్‌కు షాక్ ఇచ్చారు. ఆయన మరెవరో కాదు అశుతోష్ రాణా. మాస్ మహారాజ్ హీరోగా చేసిన వెంకీ సినిమాలో విలన్ రోల్‌తో ఆయన బాగా ఫేమస్ అయ్యారు. అంతకు ముందు పవన్ కల్యాణ్ నటించిన బంగారం సినిమాలో భూమారెడ్డి పాత్రలోనూ అదరగొట్టారు.

## వచ్చే యేడాది మైఖేల్ బయోపిక్

గ్లోబల్ ఆడియన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న మూవీ ఖిమైఖేల్. పాప్ మహారాజు మైఖేల్ జాక్సన్ జీవిత కథను వెండితెరపై ఆవిష్కరించనున్న ఈ భారీ చిత్రం 2026 ఏప్రిల్ 24న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఆంటోయిన్ ఫుక్వా దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా అనేక విశేషాల సమహారంగా రూపొందుతూ ఆసక్తిని రేపుతోంది. మైఖేల్ జాక్సన్ మేనల్లుడు జాఫర్ జాక్సన్ తన మామ పాత్రలో నటిస్తుండటం ఈ సినిమాకు హైలెట్ గా నిలవనుంది. నటులు కోల్మన్ డొమింగో, నియా లాంగ్ మైఖేల్ తల్లిదండ్రులుజో, కాథరిన్ జాక్సన్ పాత్రల్లో కనిపించబోతున్నారు. మైల్స్ టెల్లర్.. జాన్ బ్రాంకాగా, లారెంజ్ టేట్ బెర్రీ... గోర్డీగా, లారా హారియర్... సుజాన్ డి పాస్‌గా, కాట్ గ్రాహం... దయానా రాస్‌గా, జెస్సికా సులా.. టోయా జాక్సన్‌గా కనిపించబోతుండడం ఈ సినిమాకు అడ్వాంటేజ్‌గా మారుతోంది.

మైఖేల్ జాక్సన్ బాల్యం నుంచి ప్రపంచ స్థాయి పాప్ సింగర్‌గా ఎదిగిన ప్రయాణాన్ని మైఖేల్ మూవీలో చూపించబోతున్నారు.

25-7pg10exCR.qxd:25-7pg10exCR.qxd 1/1/02 7:10 AM Page 1






## ఆసియా స్కేటింగ్ ఛాంపియన్‌షిప్‌లో..
# స్వర్ణంతో చరిత్ర సృష్టించిన శ్రేయసి

**న్యూఢిల్లీ:** ఆసియా రోలర్ స్కేటింగ్ ఛాంపియన్‌షిప్-2025లో భారతదేశంలోని అగ్రశ్రేణి ఇన్‌లైన్ స్కేటర్లలో ఒకరిగా ఎదిగిన శ్రేయసి జోషి సంచలన ప్రదర్శన చేసింది. దక్షి ణ కొరియాలో గురువారం జరిగిన ఆసియా రోలర్ స్కేటింగ్ ఛాంపియన్‌షిప్‌లో ఇన్‌లైన్ ఫ్రీస్టైల్‌క్లాసిక్ స్లాలోమ్ ఈవెంట్‌లో శ్రేయసి జోషి స్వర్ణం సాధించి చరిత్ర సృష్టించింది. సీనియర్ బాలికల విభాగంలో ఆమె 83.33 పాయింట్లతో అత్యధిక స్కోరును నమోదు చేసింది. ఫలితంగా 21 ఏళ్ల ఈ స్కేటర్ ఆసియా టైటిల్ గెలుచుకున్న తొలి భారతీయురాలిగా నిలిచింది. కాగా పూణేలో జన్మించిన శ్రేయసి మరియు 9 సార్లు జాతీయ ఛాంపియన్ అయిన ఆమె సోదరి స్వరాలి చిన్న వయసులోనే స్కేటింగ్ ప్రారంభించారు. ఆరేళ్ల వయసులోనే ఈ జంట జాతీయ స్థాయిలో విజయం సాధించింది. 10 సార్లు జాతీయ ఛాంపియన్ అయిన శ్రేయసి, 2022 హాంగ్‌జౌ ఆసియా క్రీడలలో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించిన పూణే నుండి ఏడుగురు స్కేటర్లలో ఒకరుగా ఉంది. 12 సంవత్సరాల వయస్సులో, శ్రేయసి చైనాలోని నాన్జింగ్‌లో జరిగిన 2017 ప్రపంచ రోలర్ క్రీడలలో ఫ్రీస్టైల్ మరియు స్పీడ్ స్లాలోమ్‌లలో పోటీ పడింది. ఆమె వరుసగా 20వ మరియు 22వ స్థానాల్లో నిలిచింది. శ్రేయసి మరియు ఆమె సోదరి స్వరాలి ఆగస్టు 7-17 తేదీలలో పీపుల్స్ రిపబ్లిక్ ఆఫ్ చైనాలోని చెంగ్డులో జరగనున్న 2025 ప్రపంచ క్రీడలపై దృష్టి సారించారు.



## వరల్డ్ స్క్వాష్ ఛాంపియన్‌షిప్..
# అనాహత్ వరుసగా మూడో విజయం

న్యూఢిల్లీ: ప్రపంచ జూనియర్ స్క్వాష్ ఛాంపియన్‌షిప్-2025లో భారత్ క్రీడాకారిణి అనాహత్ సింగ్ దూసుకుపోతోంది. ఈజిప్టులోని కైరోలో జరిగిన ప్రపంచ జూనియర్ స్క్వాష్ ఛాంపియన్‌షిప్‌లో మహిళల సింగిల్స్ విభాగంలో అనహత్ తన ఆధిపత్య ప్రదర్శనను కొనసాగించి క్వార్టర్ ఫైనల్‌కు చేరుకుంది. రెండో సీడ్ భారత క్రీడాకారిణి ప్రీ క్వార్టర్ ఫైనల్స్‌లో బ్రెజిల్‌కు చెందిన లారా డా సిల్వాను 11-5, 11-2, 11-6 తేడాతో ఓడించి, టోర్నమెంట్‌లో వరుసగా మూడో గేమ్ విజయాన్ని నమోదు చేసింది. అంతకుముందు 17 ఏళ్ల భారత క్రీడాకారిణి మరో స్ట్రెయిట్‌గేమ్ మ్యాచ్‌లో ఫ్రెంచ్ క్రీడాకారిణి ఇనెస్ గుయోట్‌తో (11-1, 11-6, 11-1) తన రౌండ్ ఆఫ్ 32 మ్యాచ్‌ను గెలుచుకుంది. మహిళల సింగిల్స్ రౌండ్ ఆఫ్ 16లో మిగిలి ఉన్న ఏకైక భారత ప్రతినిధి ఆమె. మిగిలిన నలుగురు పోటీదారులు అనికా దుబే, రుద్ర సింగ్, ఆరాధ్య పోర్వాల్ మరియు నవ్య సుందరరాజన్ రెండవ రౌండ్‌లోనే ఓడిపోయారు. అనాహత్ ఇప్పుడు పతకానికి కేవలం ఒక అడుగు దూరంలో ఉంది, ఆమె ఈజిప్టుకు చెందిన మలికా ఎల్కరాక్సీ మరియు అమెరికాకు చెందిన సమంతా జాఫీ మధ్య జరిగే మ్యాచ్ విజేతతో తలపడనుంది. మరోవైపు మూడో రౌండ్ మ్యాచ్‌లలో అరిహంత్ కెఎస్, యుషా నఫీస్, ఆర్యవీర్ దివాన్ అనే ముగ్గురు ఆటగాళ్లు ఓడిపోవడంతో భారత పురుషుల సింగిల్స్ ప్రచారం ముగిసింది.

# ఆసియాకప్‌లో హైవోల్టేజ్ మ్యాచ్

## పాకిస్థాన్‌తో భారత్ ఢీ.. తటస్థ వేదికల్లో ఆడేందుకు బిసిసిఐ గ్రీన్‌సిగ్నల్

**న్యూఢిల్లీ:** ఈ ఏడాది ఆసియా కప్ జరగనుంది. ఈ టోర్నమెంట్‌కు సంబంధించిన షెడ్యూల్ ఇంకా ప్రకటించాల్సి ఉంది. ఈ టోర్నీలో భారత్, పాకిస్తాన్ ఒకే గ్రూప్‌లో ఉండొచ్చని తెలుస్తున్నది. భారత క్రికెట్ నియంత్రణ బోర్డు (బీసీసీఐ) ఈ టోర్నమెంట్‌ను తటస్థ వేదికలో నిర్వహించడానికి అంగీకరించింది. ఆసియా క్రికెట్ కౌన్సిల్ (ఏసీసీ) నుంచి ఉటంకిస్తూ బీసీసీఐ సెప్టెంబర్‌లో యునైటెడ్ అరబిక్ ఎమిరేట్స్ (యూఏఈ) ఆసియా కప్‌ను నిర్వహించే అవకాశం ఉంది. టోర్నీలో భారత్, పాక్ మధ్య మ్యాచ్ జరిగే అవకాశం ఉందని పేర్కొంది. ఇదిలా ఉంటే ఆసియా కప్‌కు సంబంధించి కొద్దిరోజుల్లే ప్రకటన వెలువడే అవకాశం ఉందని బీసీసీఐ కార్యదర్శి దేవ్‌జిత్ సైకియా తెలిపారు. ఆసియా కప్‌ను యూఏఈ నిర్వహిస్తున్నందున భారత జట్టు పాక్‌తోను బీసీసీఐ ఆడుతుందని ఏసీసీ వర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియా తెలిపింది. ఆసియా కప్ వేదికపై చర్చించేందుకు ఏసీసీ సభ్యదేశాలన్నీ సమావేశమైన






విషయం తెలిసిందే. బీసీసీఐ ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా వర్చువల్‌గా సమావేశంలో పాల్గొన్నారు. సెప్టెంబర్‌లో పక్షం రోజుల పాటు ఈ టోర్నీ జరుగనున్నది. ఇదే నెల చివరి వారం నుంచి వెస్టిండిస్‌తో భారత్ టెస్ట్ సిరీస్ ఆడనున్నది. ఢాకాలో ఏసీసీ చైర్మన్, పాకిస్తాన్ బోర్డు చీఫ్ మొహ్సిన్ నఖ్వీ కూడా ఈ కాంటినెంటల్ ఈవెంట్‌లో ఇండోపాక్ మ్యాచ్‌పై ప్రశ్నించగా త్వరలోనే వివరాలను ప్రకటిస్తామన్నారు. బీసీసీఐతో చర్చలు జరిపామని కొన్ని సమస్యలు త్వరలోనే కొన్ని సమస్యలు పరిష్కారమవుతాయని చెప్పారు. 25 మంది సభ్యుల్లో డైరెక్టర్‌గా కొందరు, మరికొందరు వర్చువల్‌గా పాల్గొన్నారని నఖ్వీ తెలిపారు. అయితే బీసీసీఐ ఒత్తిడి నేపథ్యంలో ఎజెండాలోని పది అంశాల్లో కేవలం రెండింటిపై మాత్రమే చర్చించినట్లు సమాచారం.



# సన్‌రైజర్స్ హైదరాబాద్ విస్తరణ

## నార్తర్న్ సూపర్ ఛార్జర్స్ కొనుగోలు
## వరల్డ్ క్రికెట్‌లో తదుపరి అడుగు
## ఇప్పటికే సన్‌రైజర్స్ ఈస్టర్న్ కేప్

**న్యూఢిల్లీ:** ఐపీఎల్ టోర్నమెంట్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు యజమానిగా ఉన్న కావ్య మారన్ ప్రస్తుతం తన సామ్రాజ్యాన్ని ఇంగ్లాండ్ వరకు విస్తరించారు. ఇంగ్లాండ్ అండ్ వేల్స్ క్రికెట్ బోర్డు నిర్వహించే "ది హండ్రెడ్" క్రికెట్ టోర్నమెంట్‌లో పాల్గొనే నార్తర్న్ సూపర్ ఛార్జర్స్ జట్టును సన్ టీవీ నెట్‌వర్క్ అధికారికంగా కొనుగోలు చేసింది. ఈ మెగా ఒప్పందం విలువ సుమారు 100.5 మిలియన్ పౌండ్లు అంటే భారత విలువలో దాదాపు రూ.1.161 కోట్లు. ఈ అతిపెద్ద కొనుగోలు ద్వారా సన్‌రైజర్స్ గ్రూప్ ప్రపంచ క్రికెట్ రంగంలో తన తదుపరి అడుగు వేసింది. నార్తర్న్ సూపర్‌ఛార్జర్స్ జట్టు గత ఆర్థిక సంవత్సరం ఆదాయం కేవలం రూ.22 కోట్లు ( 1.89 మిలియన్లు) మాత్రమే. అయితే, సన్ టీవీ గ్రూప్ అంతకంటే 53 రెట్లు ఎక్కువ ధర చెల్లించి, అంటే రూ.1,161 కోట్లకు కొనుగోలు చేసింది. ఇది చాలామందికి ఆశ్చర్యం కలిగించినప్పటికీ, దీని వెనుక ఒక బలమైన కారణం ఉంది. ఈ జట్టు ఇప్పటికే లాభాల్లో నడుస్తోంది. అంతేకాకుండా, 100 బంతులు మాత్రమే ఉన్న "ది హండ్రెడ్" టోర్నమెంట్, ప్రపంచ వ్యాప్తంగా అభిమానులలో వేగంగా ప్రాచుర్యం పొందుతోంది. దీని భవిష్యత్ వృద్ధిని పరిగణనలోకి తీసుకునే సన్ టీవీ ఈ పెట్టుబడిని పెట్టింది. ఈ ఒప్పందానికి సంబంధించిన అన్ని పనులు డిసెంబర్ 31, 2025 లోపు పూర్తవుతాయని ఆశిస్తున్నారు. కాగా సన్ టీవీ గ్రూపునకు క్రికెట్ జట్లను నిర్వహించడం కొత్తేమీకాదు. ఇప్పటికే ఐపీఎల్ టోర్నమెంట్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టును, దక్షిణాఫ్రికాలో జరిగే ఎస్ఏ20 టోర్నమెంట్‌లో సన్‌రైజర్స్ ఈస్టర్న్ కేప్ జట్టును విజయవంతంగా నిర్వహిస్తోంది. ఈ క్రమంలో ప్రస్తుతం మూడో ఖండంలో మూడో జట్టుగా నార్తర్న్ సూపర్ ఛార్జర్స్ జట్టును కొనుగోలు చేసింది. ఈ విషయంపై స్టాక్ ఎక్స్ఛేంజ్‌కు అందించిన నివేదికలో క్రీడా రంగంలో మా ప్రపంచ స్థానాన్ని విస్తరించే లక్ష్యంతో ది హండ్రెడ్‌టోర్నమెంట్‌లో భాగంగా ఉన్ననార్తర్న్ ఛార్జర్స్ క్లబ్‌లో పెట్టుబడిపెట్టాం అని సన్‌టీవీ పేర్కొంది.

# చైనా ఓపెన్‌లో ప్రణయ్ నిష్క్రమణ

## క్వార్టర్ ఫైనల్స్‌కు సాత్విక్-చిరాగ్

**న్యూఢిల్లీ:** చైనా ఓపెన్-2025 టోర్నమెంట్‌లో హెచ్ఎస్ ప్రణయ్ మళ్ళీ అస్థిరతతో ఇబ్బంది పడ్డాడు. మొదటి రౌండ్‌లో కష్టపడి గెలిచినా రెండో రౌండ్‌లో పోరాడి ఓడి నిష్క్రమించాడు. చైనాలోని చెంగ్జౌలో జరిగిన గురువారం జరిగిన రెండవ రౌండ్‌లో ప్రణయ్ చైనీస్ తైపీకి చెందిన చౌ





టియెన్ చెన్ చేతిలో 21-18, 15-21, 8-21 తేడాతో ఓడిపోయాడు. మొదటి గేమ్‌లో ప్రణయ్ బలంగా ఆడి ప్రారంభంలో 4 పాయింట్ల ఆధిక్యాన్ని సాధించాడు, చౌ ఆలస్యంగా ఆధిక్యంలోకి వెళ్ళినప్పటికీ అతను దానిని అంతటా కొనసాగించాడు మరియు మొదటి గేమ్‌ను కైవసం చేసుకున్నాడు. రెండవ గేమ్‌లో అతను చాలా గట్టి ఆరంభాన్ని పొందాడు, ఇద్దరు ఆటగాళ్లు దగ్గరగా ఉండటంతో స్కోరు 13-13తో సమంగా ఉంది. అయితే, ప్రణయ్ ఆ తర్వాత వరుసగా ఆరు పాయింట్లు కోల్పోయాడు. ఇది ఆట వేగాన్ని పూర్తిగా మార్చివేసింది. ఈ మ్యాచ్ నిర్ణయాత్మక మ్యాచ్‌లోకి ప్రవేశించింది, ప్రపంచ 6వ నంబర్ ఆటగాడు చౌ, రెండు తీవ్రమైన మరియు హోరాహోరీగా జరిగిన ఆటల తర్వాత ప్రణయ్ ఇబ్బందులు పడటంతో అతనిపై సులభంగా గెలిచాడు. ఇక చివరి సూపర్ 1000 టోర్నమెంట్ ఆఫ్ ది ఇయర్, చైనా ఓపెన్‌లో భారత పురుషుల డబుల్స్ జోడీ సాత్విక్ సాయిరాజ్ రాంకిరెడ్డి-చిరాగ్ శెట్టి క్వార్టర్ ఫైనల్‌కు చేరుకున్నారు. 16వ రౌండ్ పోరులో సాత్విక్ మరియు చిరాగ్ ద్వయం 21-19, 21-19 తేడాతో ఇండోనేషియాకు చెందిన ఉన్నత శ్రేణి జంట లియో కర్నాండో మరియు బాగాస్ మోలానాపై వరుస గేమ్‌లను గెలుచుకుంది. గత నెలలో ఇండోనేషియా ఓపెన్ మొదటి రౌండ్ మ్యాచ్‌లో లియో మరియు బాగాస్‌లపై విజయం సాధించిన తర్వాత భారత జంటకు ఇది వరుసగా రెండో విజయం.



# ఇండో-బ్రిటన్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం

## ఫార్మా, వ్యవసాయం, వస్త్ర పరిశ్రమకు ఎంతోమేలు!

**లండన్,జూలై 24:** బ్రిటన్ భారత్‌లమధ్య జరిగిన స్వేఛ్ఛా వాణిజ్య ఒప్పందంతో వ్యవసాయం, ఫార్మారంగాలకు మంచి బూస్ట్ లభిస్తుందని మార్కెట్‌నిపుణుల అంచనా. రెండుదేశాలమధ్య ఆర్థికపరస్పర భాగస్వామ్యంకోసం స్వేఛ్ఛా విపణి వాణిజ్యఒప్పందంపై ఇరువురుప్రధానులు నరేంద్రమోడీ,కీర్ స్టార్మర్లు సంతకాలుచేసారు. అధికారికంగా గురువారమే ఈ పత్రాలు విడుదలయ్యాయి. కొన్నేళ్లపాటు సమగ్ర చర్చలు సంప్రదింపులు జరిపిన తర్వాత నరేంద్రమోడీ చొరవతో ఈ ఒప్పందం కార్యరూపంలోకి వచ్చింది. భారత ఫార్మారంగం ఈ ఒప్పందంతో భారీ ప్రయోజనాలు రాబట్టుకుంటుందని అంచనా.

స్వల్పస్థాయిలో మాత్రమే సుంకాలుంటాయి. భారత ఫార్మా ఎగుమతులు ప్రస్తుతం బ్రిటన్‌కు 100 కోట్ల డాలర్లుగా ఉనానయి. అలాగే యుకె దిగుమతులు 30 బిలియన్ డాలర్ల విలువైనవి ఉన్నాయి. జనరిక్స్, మెడ్‌టెక్ విభాగాల్లో ఈసుంకాల తొలగింపులవల్ల ఫార్మారంగానికి భారీ ప్రయోజనం చేకూరుతుందని అంచనా. ఇక వ్యవసాయ రంగం పరంగా 95శాతం డ్యూటీ ఫ్రీ విభాగంలోకి వస్తాయి. ఆహార గింజ ఉత్పత్తులు అంటే పసుపు, మిరియాలు, యాలకులు, మామిడి గుజ్జు, జలచరాల ఉత్పత్తులు ష్రింప్, తునా రొయ్యలు, చేపల ఉత్పత్తులకు భారీ ప్రయోజనం చేకూరుతుంది. ఈ ఒప్పందం వల్ల భారత్‌నుంచి వ్యవసాయ ఎగుమతులు పెరుగుతాయి. వచ్చే మూడేళ్లలోనే 20శాతంపెరుగుతాయని అంచనా. అంతేకాకుం బనారసి, చందేరి వారసత్వ ఉత్పత్తులు, వస్త్రాలు వంటివాటికి పూర్తి స్థాయిలోమేలుజరుగుతుంది. చేతివృత్తులు, హస్తకళల తయారీలకు మంచి ప్రయోజనమని చెపుతున్నారు. ఇక వస్త్రపరిశ్రమలకు ఈ సుంకాల భారం తగ్గుతుంది. అంతకుముందు 12శాతంగా ఉన్న సుంకాలు పూర్తిగా తొలగించారు. బంగ్లాదేశ్, పాకిస్తాన్‌లు కొంతమేర పోటీ ఇచ్చినప్పటికీ ఈ సుంకాల తొలగింపుతో భారత్‌కు ఎంతోమేలు జరుగుతున్నది. అలాగే ఆభరణాల రంగానికి భారీ ఊతం లభించిఇ. భారత జ్యూయెలరీ రంగానికిసుంకాల సడలింపులు ఉన్నాయి. వచ్చే రెండుమూడేళ్లకుగాను ఎగుమతులు రెట్టింపు అవుతాయని అంచనా. 3బిలియన్ డాలర్ల ఆభరణాలను సాలీనా యుకె దిగుమతిచేసుకుంటున్నది. ప్రస్తుతం 941 మిలియన్ డాలర్లుగా ఈ ఆభరణాల ఎగుమతులు ఉంటాయని అంచనా. ఇక స్కాచ్ విస్కీ ధరలు కూడా తగ్గుతాయి. భారత్‌కు ఎక్కువగా బ్రిటన్‌తయారీ స్కాచ్ వస్తుంది. దీనివల్ల భారత్‌లో ధరలు తగ్గే అవకాశం ఉంది. అలాగే ఎక్సైజ్ రాబడులుకూడా పెరుగుతాయని అంచనా. వచ్చే 12 నెలల్లో వీటి ధరలు తగ్గి అన్ని వర్గాలకు స్కాచ్ అందుబాటులోకి వస్తుందని అంచనా. ఇక భారత్ ఎగుమతిమార్కెట్‌కు బ్రిటన్ కూడా తోడు కావడంతో సేవలరంగానికి మంచి ఊతం లభిస్తుంది. భారతీయ ఐటి, ఫైనాన్స్, విద్య ఇతర సేవారంగా నిపుణులకు యుకెలో మంచి మార్కెట్ లభిస్తుంది. డిజిటల్ సేవల్లో భారత్ ఇప్పటికే ప్రపంచస్థాయిలో గుర్తింపు పొందింది. భారతీయ చెఫ్‌లు, యోగా శిక్షకులు, సంగీతకారులు యుకె జాబ్ మార్కెట్‌కు సులువుగా చేరుకోగలుగుతారని నిపుణుల అంచనా.

## బజాజ్ ఫైనాన్స్‌కు నికరవడ్డీ
# ఆదాయం బూస్ట్!

**ముంబయి,జూలై 24:** బజాజ్‌ఫైనాన్స్‌కు తొలిత్రైమాసికంలో నికరవడ్డీ ఆదాయం భారీవృద్ధిని నమోదుచేసింది. 22శాతం వృద్ధితో మొత్తం నికర లాభం రూ.4765 కోట్లు ఆర్జించినట్లు కంపెనీ గురువారం ప్రకటించింది. మార్చితోముగిసిన తొలిత్రైమాసికంలో గత ఏడాది 3940 కోట్లుమాత్రమే ఆర్జించింది. అదే జూన్‌త్రైమాసికంలో 22శాతం పెరిగి 10,227 కోట్లు ఆర్జించింది.గత త్రైమాసికంలో 8910 కోట్లు ఆర్జించింది. స్థిరాస్తిప్రమాణాలు మాత్రం క్షీణించాయి. స్థూల నిరర్ధక ఆస్తులు 1.03శాతంగా ఉంటే గత త్రైమాసికంలో 0.96శాతం మాత్రమే ఉన్నాయి. నికర నిరర్థక ఆస్తులు 0.5శాతంగా ఉన్నాయి. గత త్రైమాసికంతోపోలిస్తే స్వల్పంగాపెరిగాయి. నాన్‌బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీ అయిన బజాజ్‌ఫైనాన్స్ ఈ త్రైమాసికంలో కేటాయింపులు 26శాతంపెరిగి 2120 కోట్లుగా ఉన్నాయి. క్రమానుగతంగా 2300 కోట్లవరకూ ఉన్నట్లు కంపెనీ ప్రకటించింది.




ప్రస్తుత నిర్వహణలో ఉన్న బజాజ్‌ఫైనాన్స్ ఆస్తులు 25శాతంపెరిగి 4.41 లక్షలకోట్లకు పెరిగాయి. పెరుగుదలకు ఎక్కువగా తనఖా ఆస్తులు వాటా ఎక్కువ ఉంది. 1.09 లక్షలకోట్లు ఇవే ఉన్నాయి. పట్టణ బిజినెస్ రుణాలు 29శాతంపెరిగి 71,628 కోట్లకు చేరాయి. ఎస్ఎంఇ రుణపరపతి కూడా 29శాతంపెరిగి 40,791 కోట్లకు చేరింది. త్రీవీలర్‌ఫైనాన్స్ 20శాతం క్షీణించి 19,689 కోట్లుగా ఉంటే గ్రామీణప్రాంతాల్లో బి2సి రుణాలు 20శాతంపెరిగి 17,770 కోట్లకు చేరాయి. కార్లరుణాలు 44శాతంపెరిగి 8710 కోట్లకు చేరాయి. బంగారం తాకట్టు రుణాలుకూడా 82శాతంపెరిగి 5494 కోట్లవరకూ ఉన్నట్లు కంపెనీ ప్రకటించింది. నాన్‌బ్యాంక్ సంస్థ అయిన బజాజ్‌ఫైనాన్స్‌లో డిపాజిట్లు కూడా 15శాతంపెరిగి 72,109 కోట్లకు చేరాయి.

# వాణిజ్యం




# కేంద్రానికి ఎల్ఐసి డివిడెండ్ రూ.7324 కోట్లు

**న్యూఢిల్లీ,జూలై 24:** ప్రభుత్వరంగంలోని జీవితభీమా సంస్థనుంచి కేంద్ర ప్రభుత్వానికి ఈఏడాది 7324 కోట్లరూపాయలు డివిడెండ్‌రూపంలో అందుతున్నది. దేశంలోనే అతిపెద్ద బీమా కంపెనీ డైరెక్టర్ల బోర్డు ఈమేరకు ప్రభుత్వంనికి ప్రతి వాటాకు 12రూపాయలుచొప్పున డివిడెండ్ ఇవ్వాలనినిర్ణయించింది. 2025 మార్చి 31వ తేదీతోముగిసే ఆర్తికసంవత్సరానికిగాను ఈ డివిడెండ్ అందుతుంది. అయితే కార్పొరేషన్ సర్వసభ్యసమావేశంలో ఆమోదం పొందాల్సి ఉంది.

ఆగస్టు 26వ తేదీ ఎల్ఐసి సర్వసభ్య సమావేశం జరుగుతుందని స్టాక్ ఎక్ఛేంజిలకు నివేదిక్ఛింది. అలాగే అర్హులైన వాటాదారులకు జులై 25వతేదీ గడువుతేదీగా డివిడెండ్‌చెల్లింపునకు నిర్ణయించింది. అర్హులైన వాటాదారులందరూ ప్రతి వాటాకు 12రూపాయలుచొప్పున డివిడెండ్ పొందుతారు. బిఎస్ఇవద్ద అందుబాటులో ఉన్న గణాంకాలను పరిశీలిస్తే కేంద్రానికి ఎల్ఐసిలో 96.50శాతం షేర్లు ఉన్నాయి. అంటే 6,10,36,22,781 ఈక్విటీ వాటాలు కేంద్రానికి ఉన్నట్లు తెలిసిందే. ఇపుడు ఈ వాటాలన్నింటినీ కలిపి గణించి మొత్తం డివిడెండ్‌రూపంలో రూ.7324 కోట్లు అందించేందుకు ఎల్ఐసి నిర్ణయించింది.

# ది ఎగ్జిక్యూటివ్ ఇండియా రూ.2600 కోట్ల నిధుల సమీకరణ

**బెంగళూరు,జూలై 24:** బెంగళూరుకేంద్రంగాపనిచేస్తున్న ది ఎగ్జిక్యూటివ్ సెంటర్ కంపెనీ తాజాగా 2600 కోట్లరూపాయలు నిధులు సమీకరటించాలని నిర్ణయించింది. ఈమేరకు సెబీ వద్ద డిఆర్‌హెచ్‌పి దాఖలుచేసింది. ఎన్ఎస్ఇ, బిఎస్ఇల్లో లిస్టింగ్‌చేసేందుకు కూడా కంపెని నిర్ణయించింది. టెక్ అబుదాబిలో ఈ నిధులను పెట్టుబడులుగాపెట్టాలని, కంపెనీకి అనుబంధంగా దుబాయి యూనిట్ పనిచేస్తున్నందున మరింత విస్తరణకు ఈనిధులు వెచ్చించాలని నిర్ణయించింది. టిఇసి సింగపూర్(ఎస్‌జిపి), టెక్‌దుబాయి, రెండు అనుబంధ సంస్థలు కూడా ముందు టెక్ సింగపూర్‌పరిధిలోనే పనిచేస్తున్నాయి. కోటక్ మహీంద్ర క్యాపిటల్‌కంపెనీ, ఐసిఐసిఐ సెకూనయరిటీస్, నోమురా ఫైనాన్షియల్ అడ్వ యిజరీ సెక్యూరిటీస్, సంస్థలు బుక్‌రన్నింగ్ లీడ్‌మేనే జర్లుగా వ్యవహరిస్తున్నాయి. ఆఫర్‌ఫర్‌సేల్ కంపెనీపరంగా ఇప్పటివరకూ వెల్లడికాలేదు. అయితే సెబీకి మాత్రం దరఖాస్తుచేసింది. కొన్ని ప్రత్యేక సెక్యూరిటీలనున జారీచేసి ప్రాధాన్యతా ఆఫర్ లేదా నిర్దేశిత మరే ఇతర విధానం లో అయినా సరే 5200 మిలియన్ రూపాయలు సమీకరిం చేందుకు నిర్ణయించింది. అయితే డిఆర్ఎహెచ్‌పితోపాటు రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీలవద్దకూడా దాఖలుచేసింది. ఐపిఒ ప్లేస్‌మెంట్‌కకు ముందస్తుప్రక్రియగానే కంపెనీ చెపుతోంది. కంపెనీ ఎండి మనిష్ ఖేడియా మాట్లాడుతూ వచ్చే మూడేళ్లలో గణనీయమైన వృద్ధిని సాధిస్తామని, 25నుంచి 30 శాతం సిఎజిఆర్‌సాధించగలమని చెపుతున్నారు. ప్రస్తుతం 18నుంచి 20శాతం వృద్ధిసాధించామని, అదనంగా మా పెట్టుబడులను ఈ కాలంలో మరింతగా పెంచుకుంటామని ఎండి వెల్లడించారు. కంపెనీ ప్రీమియం ఫ్లెక్సిబుల్ స్పేస్ సొల్యూషన్స్‌ను అందిస్తోంది. భారత్; సింగపూర్; మధ్యప్రాచ్యం, దుబాయి, అబూదుబాయి, యుఎఇ, ఆసియా, ఇండోనేసియాలోనిజకార్తా, వియత్నంలోని హోచిమిన్‌సిటీ, ఫిలిప్పైన్స్‌లోని మనిలా, శ్రీలంకలోని కొలంబో నగరాల్లో ప్రీమియం స్పేస్ వాణిజ్యకార్యకలాపాలునిర్వహిస్తోంది.





# అదానీ నికరలాభం రూ. 512.48 కోట్లు

**ముంబయి,జూలై 24:** ఆదానిఎనర్జీ సొల్యూషన్స్ తొలిత్రైమాసికంలో 512.48 కోట్ల నికరలాభం నమోదుచేసింది. గత ఏడాది ఇదేకాలానికి 823.92 కోట్లునష్టం చవిచూసిన కంపెనీ క్రమేపీ కోలుకుంది. అయితే లాభం మాత్రం వార్షిక పద్ధతిలోచూస్తే 20.8శాతం తగ్గింది. నాలుగోత్రైఆమిసంలో 647.15 కోట్లుగా ఉన్నట్లు తేలింది. లావాదేవీలద్వారా కంపెనీల రాబడులు 26.78శాతంపెరిగి 6819.28 కోట్లకు చేరాయి. ఇదే తొలిత్రైమాసికం వరకూ చూస్తే 5378.55 కోట్లుగా ఉంది. గతనాలుగోత్రైమాసికంలో 6347.58 కోట్ల నుంచి 7.4శాతంపెరిగినట్లు కంపెనీ ప్రకటించింది. కంపెనీ ఖర్చులు తొలిత్రైమాసికంలో 32శాతంపెరిగి 5863.55 కోట్లకు చేరాయి. గత ఏడాది ఇదేకాలంలోచూస్తే 4443 కోట్లు కాగా నాలుగోత్రైమాసికంలో 5411.6కోట్లుగా ఉన్నాయి. అంటే 8.35శాతంపెరిగాయి. పన్నులచెల్లింపులకు ముందు రాబడులు 14శాతంపెరిగి 2017 కోట్లుగా ఉన్నాయి. తొలిత్రైమాసికంలో ఆదాని ఎనర్జీ మూడు ట్రాన్స్‌మిషన్‌ప్రాజెక్టులను ప్రారంభించింది. ఖావ్‌డా ఫేజ్2 పార్ట్-ఎ గురజాత్, ఖావ్‌డా పూలింగ్‌స్టేషన్‌వన్; కెపిఎస్‌వన్, సంగోడ్ (రాజస్థాన్)లలో ప్లాంట్లను ప్రారంభించినట్లు వెల్లడించింది. అలాగే తాలేగాంవ్‌లైన్‌లో కొత్త ట్రాన్స్‌మిషన్ ప్రాజెక్టుకూడా ప్రస్తుతం పూర్తికావచ్చే దశలో ఉంది. దీనితో కంపెనీ ఆర్డర్‌బుక్ 59,304 కోట్లుగా ఉంది. ఆదాని ఎనర్జీ సొల్యూషన్స్ 849.4 చొప్పున బిఎస్ఇలో ట్రేడ్ అయ్యాయి. ప్రతిషేరుకు రాబడి రూ.4.27గా కంపెనీ గణించింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.